కర్నాటక ప్రభుత్వం

# సమాజ విజ్ఞానం

# SOCIAL SCIENCE

(పరిష్కృత పాఠ్యపుస్తకం)

## భాగం - 2

# 9

## తొమ్మిదవ తరగతి

## Ninth Standard

©KTBS Not to be republished

కర్నాటక పాఠ్య పుస్తక సంఘం (రి)
100 అడుగుల రింగ్ రోడ్డు, బనశంకరి 3వ స్టేజి
బెంగళూరు - 560 085

# విషయ సూచిక



| అధ్యాయం సంఖ్య | అధ్యాయం పేరు | పుట సంఖ్య |
|---|---|---|
| | **చరిత్ర** | |
| 5 | మొగలులు – మరాఠులు | 1 |
| 6 | భక్తి మార్గం | 14 |
| 7 | మధ్య యుగంలో యూరప్ | 20 |
| 8 | ఆధునిక యూరప్ | 24 |
| 9 | విప్లవాలు దేశాల ఏకీకరణం | 37 |
| | **రాజనీతిశాస్త్రం** | |
| 4 | న్యాయ వ్యవస్థ | 47 |
| 5 | భారత దేశ ఎన్నికల వ్యవస్థ | 55 |
| 6 | దేశ రక్షణ | 62 |
| 7 | జాతీయ సమైక్యత | 71 |
| | **సమాజ శాస్త్రం** | |
| 3 | సామాజిక మార్పులు | 76 |
| 4 | సముదాయం | 80 |
| | **భూగోళ శాస్త్రం** | |
| 6 | కర్నాటక – ఖనిజ వనరులు | 89 |
| 7 | కర్నాటక – రవాణా | 92 |
| 8 | కర్నాటక – పరిశ్రమలు | 98 |
| 9 | కర్నాటక – ప్రముఖ పర్యాటక ప్రదేశాలు | 104 |
| 10 | కర్నాటక – జనాభా | 108 |
| | **అర్థ శాస్త్రం** | |
| 3 | పేదరికం మరియు ఆకలి | 111 |
| 4 | శ్రమ మరియు ఉద్యోగం | 119 |
| | **వాణిజ్య శాస్త్రం** | |
| 2 | ఆర్థిక నిర్వహణ | 127 |
| 3 | వాణిజ్య శాస్త్రంలో అకౌంటింగ్ | 134 |



©KTBS Not to be republished

చరిత్ర
# అధ్యాయం-5
# మొఘలులు మరియు మరాఠులు

**ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.**

- *ఉత్తర భారతదేశంలో పరిపాలన చేసిన మొఘల్ సుల్తానులు.*
- *సాహిత్యం, కళలు వాస్తుశిల్ప క్షేత్రాలలో మొఘలుల సేవలు.*
- *మరాఠ రాజ్య అవిర్భావం, శివాజి పరిపాలన.*

సా.శ. 16 వ శతాబ్ధం మొదటి భాగంలో మొఘల్ సామ్రాజ్యం స్థాపించబడింది. ఇప్పటికీ అధ్యాయం మూడులో తెలిపిన ఢిల్లి సుల్తానుల ఆధిపత్యం బలహీనం చెందిన తరువాత బాబర్ సా.శ. 1526లో మొఘల్ సామ్రాజ్య పరిపాలన ప్రారంభమైంది.

## భారతదేశంలో మొఘలుల పరిపాలన (సా.శ.1526-1707)

### బాబర్

భారతదేశంలో మొఘల్ సామ్రాజ్యం స్థాపించిన బాబర్ తుర్కిస్థాన్ కు చెందినవాడు. ఇతని తండ్రి ఉమరోపేక్ మిర్జా అఫ్ఘనిస్తాన్ లోని చిన్న రాజ్యంలో వుండే ఫర్ఘానాకు పరగణాకు అధికారిగా వుండేవాడు. తండ్రి మరణించిన తరువాత బాబర్ తన పదకొండు సంవత్సరాల వయస్సులో ఫ్రఘా సింహాసనాన్ని అధిష్టించాడు. తరువాత కొంతకాలానికి రాజ్యంను పోగొట్టుకొని దేశ దిమ్మరి జీవితం గడుపుతున్న సమయంలో భారతదేశం మీద దాడి చేయడానికి దొరికన ప్రేరణతో ఐదు సార్లు దాడి చేశాడు. ఢిల్లీ సుల్తానుగావున్న ఇబ్రహీం లోడిని సా.శ.1526లో జరిగిన మొదటి పానిపట్టుయుద్ధమని పిలుస్తారు. ఢిల్లీ ఇతని రాజధాని అయింది. ఇతను నాలుగు సంవత్సరాల పరిపాలన కాలంలో మేవాడ రాజు రాణాప్రతాప్ సింగ్, రాజపుత్రరాజు చాందే రిమేదినరాయ మరియు ఇబ్రహీం లోడి సహోదరుడైన మమమ్మద్ లోడిని ఓడించాడు. ఉత్తర భారతదేశ విశాలమైన ప్రదేశంలో సామ్రాజ్యాన్ని స్థాపించాడు.

> **మీకిది తెలిసుండనీ :**
>
> ***బాబర్ నామ (తుజాక్ -ఇ- బాబరి)***
>
> *బాబర్ తన ఆత్మ చరిత్రను తుర్కి భాషలో రచించాడు. ఈ గ్రంథంలో రాజకీయ సంఘటనలతో పాటు వివిధ నాడుల ప్రాకృతిక స్వరూప సౌందర్యం అక్కడ ప్రాణుల సమూహం సస్యవర్గం, పక్షులుతోటలు గురించి వర్ణించాడు, బాబర్ కవి మరియు ఉత్తమ చిత్రకారుడు. అబ్దుల్ రహిమ-ఖాన్ దీనిని పర్షియన్ భాషలోకి అనువాదించాడు.*

### హుమయూన్

మొఘల్ సామ్రాజ్యానికి బాబర్ పెద్ద కుమారుడైన హుమయూన్ అధికారానికి వచ్చాక, అనేక సవాళ్ళను ఎదుర్కొన్నాడు. ఆఫ్ఘనిస్థానుల దాడులు అసంఘటిత సామ్రాజ్యమును గుజరాత్‌రాజు

©KTBS Not to be republished

బహద్దూర్ షాతో వైరత్వం, పోరురుల నుంచి సహాయం లేక పోవటం, ముఖ్యమైనవి. కలింజర్ కోట దౌరా, జానపురం, చునారకోట, మండసర్ ప్రదేశాలను వశపరుచుకొన్నాడు. షేర్‌షా చేతిలో పరాభవం చెందిన హుమాయూన్ సింధ్ ప్రాంతంలో ఆశ్రయం పొంది, షేర్‌షా చనిపోయిన తరువాత తిరిగి అధికారానికి వచ్చాడు.

**షేర్‌షా (సా.శ. 1540-1545)**

షేర్‌షా సూర్ వంశానికి చెందినవాడు. ఇతని మొదటి పేరు ఫరీద్. ఇతని బాల్యజీవనం సుఖంగా వుండలేదు. తల్లి దండ్రుల వాత్సనికి వంచితుడై తన భవిష్యత్తును తీర్చిదిద్ధు కోవడానికి దిమ్మరి జీవనం గడిపేవాడు. దక్షణ బీహార్‌కు చెందిన బహరఖాన్ లోడి దగ్గర వున్న సందర్భంలో ఒక్కడే పులిని వధించడంతో, దీంతో ఫరీద్ షేర్ ఖాన్ అనే బిరుదు ధరించాడు. బాబర్ భారత దేశంలో అధికారం చేపట్టిన తరువాత బాబర్ దగ్గర సేవకునిగా చేరి మహత్వ పాత్రవహించాడు.

హుమయూన్‌ను ఓడించిన షేర్‌షా పంజాబ్, సింద్, ముల్తాన్, గ్వాలియర్, మాళ్వా, రైసిన్‌దుర్గా మార్వాడ మరియు కళింజర్ కోటను వశపరుచుకొన్నాడు.

**షేర్ షా పరిపాలన వ్యవస్థ :** అతని ప్రాధాన్యత పాలనా వ్యవస్థను గట్టిపరచడం షేర్ షా మొత్తం పరిపానకు ప్రధానాధికారి అయ్యాడు. అలాగే మంత్రి మండళి సహాయంతో నిజాయతీగల పరిపాలన సాగించేవాడు. రాజు పౌరులు మరియు సైనిక రంగాలు రెండింటి అధికారాలను తనలోనే కేంద్రీకరించుకున్నాడు. సైన్యంను అనేక పోజులుగా విభజంచి వీటి పర్యవేక్షణకు అధికారిగా పోజుదారున్ని నియమించాడు. సైన్యం సంఘటన యుద్ధ సామగ్రీలు, సైనికుల క్రమ శిక్షణ విషయంలో షేర్‌షా స్వయంగా అసక్తి చూపించాడు. సైన్యం ప్రయాణించే సమయంలో రైతులకు నష్ట పరిహారం ఇచ్చేది, ఢిల్లీ రోహతాస్, కనోజ్ మరియు పాట్నాలలో కొత్తగా కోటలను నిర్మించాడు.

సామ్రాజ్య భూమిలో వాటి దిగుబడిని బట్టి ఉత్తమ, మధ్యమ, కనిష్టం అనే మూడు భాగాలుగా విభజించాడు. రైతులు తాము పండించిన పంటలో వంతు పన్నును ప్రభుత్వానికి చెల్లించేవారు.

షేర్‌షా నిష్పక్షపాత న్యాయ విధానంలో మంచి పేరు సంపాదించాడు. దీన్నుంచి అతనికి న్యాయనిష్ట సుల్తాన్ అనే బిరుదు లభించింది. సుల్తానే సామ్రాజ్యంలో వరిష్ట న్యాయాదీశుడిగా వుండేవాడు. అంతిమ తీర్పు చక్రవర్తిదే ప్రతిబుధవారం సాయంకాలం న్యాయ దర్బారు నడిచేది.

షేర్‌హా "దామ్" అనే కొత్త వెండి నాణ్యమును అమల్లోకి తెచ్చాడు. ఇతని వెండిరూపాయి నాణ్యతూకము 180 గులగంజి. దీనిని మొఘల్ చక్రవర్తులందరూ. అమలు పరిచారు.

**మీకిది తెలుసుండనీ:**

*నాల్గు ప్రముఖ రాజమార్గాలు :*

1. *సోనార్గాం నుంచి ప్రారంభించి ఆగ్రా డిల్లీ మరియు లాహోర్ మీదనుంచి సిందూనది తీరంవరకు ఈ మార్గంను నడక్ - ఇ - అజం అని పిలిచేవారు.*
2. *ఆగ్రానుంచి బర్హానపుర్* 3. *ఆగ్రానుంచి చిత్తోడ్ వరకు* 4. *లాహోర్ నుండి ముల్తాన్ వరకు*

©KTBS Not to be republished

రాజ మార్గపు రెండు వైపుల నీడనిచ్చు వృక్షాలు మరియు 1700 విశ్రాంతి గృహా(సరాయి)లను పర్యాటకులకు సహాయపడటానికి నిర్మించాడు.

**అక్బర్**


అక్బర్

మొఘల్ రాజులలో ప్రసిద్ధ చెందిన అక్బర్, సిందూలోని అమర్ కోటలో జన్మించాడు. హుమయూన్ ఇతని తండ్రి అక్బర్ అధికారానికి వచ్చే సమయాన, అతనివయస్సు కేవలం 14 సంవత్సరాలు. హుమయున్ మరణాంతరం, బెంగాల్ రాజు మహమ్మద్షా అబ్దలి దండనాయకుడైన హేము ఢిల్లీ మరియు ఆగ్రాలను వశపరుచుకొన్నాడు. దీంతో 1556 లో హేము మరియు మొఘులులమధ్య పానిపట్టులో భీకరమైన యుద్ధం నడిచింది. దీనికి రెండవపానిపట్టు యుద్ధం అని పేరు. ఈ యుద్ధంలో అక్బర్ విజయశాలి అయ్యాడు. ఈ సందర్భంలో అక్బర్ సంరక్షణకు ఇతని రాజ ప్రతినిధి మరియు ప్రధానమంత్రి అయిన బైర్ రాఖాన్ వచ్చాడు.

తన బలమైన సైన్యంతో మాళ్వా, జైపూర్ గుండవాన్, చిత్తోడ్, రణతంబోర్ కలింజర్, గుజరాత్ బెంగాల్ రాజ్యాలమీద దాడిచేసి విజయం సాధించాడు. మధ్యకాల భారత ఇతిహాసంలోనే ఇది మహత్తర ఘట్టం. చిత్తోడ్ రాజు రాణా ఉదయ్ సింగ్ మరణాంతరం ఇతని పుత్రుడు రాణా ప్రతాపసింగ్ రాజైవాడు, అక్బర్ దండనాయకుడైన మాన్ సింగ్ మరియు అసఫ్ ఖాన్ నేతృత్వంలో బలమైన సైన్యమును రాణాప్రతాప్‌కు విరుద్ధంగా పంపించాడు. ఉభయ సైన్యాల మధ్య హళిదిఘాట్ పోరాటంలో మొఘల్ సైన్యం విజయం సాధించింది.

మిగిలిన ప్రదేశాలు కాశ్మీర్, సింద్ ఒరిస్సా బలూచిస్తాన్, కొందహార్, అహమ్మదాబాద్ నగరాలు అక్బర్ వశమయ్యాయి. ఈ విధంగా మొదటి సారి మొఘల్ సామ్రాజ్యం విస్తరించింది.

**అక్బర్ ధార్మిక పద్ధతి** : అక్బర్ హిందువుల విషయంలో సహాయ దోరణి అవలంభించాడు. తన రాజపుత్ర భార్యలకు రాజభవనంలోనే దేవతారాధనకు అనుమతినిచ్చాడు. హిందువులపైవున్న జిజియావన్నును రద్దు చేశాడు హించూ దేవాలయాల నిర్మానానికి ధన సహాయం చేశాడు హోందూ ధర్మ గ్రంథాలను పర్షియన్ భాషలోకి అనువదింపచేశాడు. హిందువులకు ఉన్నత పదవులిచ్చి గౌరవించాడు. రాజతోడరమల్లు ప్రసిద్ధ ఆర్థిక మంత్రి భగవాన్ దాన్, మానసొగ్, తోడరమల్లు, రాయసొగ్ రాజ్య పాలకులుగా వుంపేవారు. పన్నెండు ప్రాంతీయ అర్థమంత్రులలో ఎనిమిది మంది హిందువులుండేవారు. తన ఆస్థానంలో రాకి, దీపావళి, శివరాత్రి మొదలైన పండుగలు ఆచరించుటకు ఆదేశం యిచ్చాడు.

©KTBS Not to be republished




©KTBS
Not to be republished

> **మీకిది తెలిసుండనీ**
>
> దీన్ -ఇ-ఇలాహి ఒక రక్త బీపాసులైన ప్రాథమిక వర్గాన్ని నియంత్రించడం. ఈ క్రొత్త మార్గం స్థాపన ముఖ్య ఉద్దేశ్యాలలో ఒకటి.

**దీన్-ఇ-ఇలాహి** : బాల్యంలో అక్బర్ ఉదార నీతి సంప్రదాయ తత్వాలతో ప్రభావం చెందాడు. అన్ని మతాలలోని ఉత్తమ విషయాలను తన జీవనానికి అలవరుచుకొన్నాడు. సా.శ. 1582 లో దీన్ -ఇ-ఇలాహి అనే కొత్త మతాన్ని స్థాపించాడు. ఈ మతము శాంతి (సల్-ఇ-కుల్) అనే తత్వాన్ని కల్గినది. ఈ మతం అన్ని మతాల ఉత్తమ అంశాలను కల్గివుండేది. అబుల్ ఫజల్ ఈ మత వరిష్ట పురోహితుడై వుండేవాడు. ఇది విచారశీలత అనుభావ మరియు నిసర్గశక్తి ఆధారల సమ్మిశ్రమైవుండేది.

**అక్బర్ పరిపాలనా పద్ధతి** : పరిపాలను అనుగుణంగా అక్బర్ తన రాజ్యాంను కేంద్ర ప్రభుత్వం, ప్రాంతీయ ప్రభుత్వం పరగణాలు అనే భోగాలుగా విభజించాడు. ముస్సబ్‌దారి పద్ధతి అక్బర్ పరిపాలనలో విశిష్టమైనది. అక్బర్ విశాల సామ్రాజ్య చక్రవర్తి. సైన్యదండనాయకుడు, న్యాయ విషయంలో వరిష్టనిగా వుండేవాడు. అక్బర్ పరిపాలనకు సహాయం చేయడానికి వకీల్, దివాన్, మీర్ భక్తి మరియు ముఖ్య సదర్ అనే నలుగుట మంత్రులు ఉండేవారు. సామ్రాజ్యమును అనేక ప్రాంతాలుగా విభజించాడు. వీటిని సుభాలని పిలచేవారు. ఈ విధంగా మొత్తం పదహైదు సుభాలుండేవి. ఒక్కొక్క సుభాలో ఒక సిపాహసాలార (రాజ్యపాలకుడు) ఒక్కదివాను, భక్షి సదర్, ఖాజి, కోత్వాల్ మరియు వకీల్ నవీస్ వుండేవారు. ప్రతి ఒక్క జిల్లాలో పౌజుదారు అమల్ గుజార్, బతిక్చి ఇద్దరు వుండేవారు. పరగణ

పరిపాలనను శికదార్, అమీర్, పోరదార్. కానుంగూ, చూచుకోనేవారు. అక్బర్ తన సైనాన్ని అనేక శ్రేణులుగా చేశాడు వాటికి మన్సబ్ అని వాటి ముఖ్య స్తునికి మనసబ్ దారు అని పిలిచేవారు. మొఘల్ సైన్యంలో అశ్వదళం, కాల్బళం, పిరంగిదళం మరియు గజదళంవుండేవి గుర్రాలకు ముద్రవేయడానికి దాగ్ మహలీ అనే ప్రత్యేక సంస్థవుండేది.

**మీకిది తెలుసుండనీ**

**అక్బర్ ఆస్థానంలోని నవరత్నాలు:** తోడర్‌మల్లు , పైజి బీరబల్, తాన్ సేన్, అబ్దుర రహిం, ఖాన-ఇ-ఖాసన, మమిామహుమామ్, ముల్లా దూపయ్యాజ మరియు మాన్‌సింగ్.

**భూమి శిస్తు విధానం:** అక్బర్ ప్రముఖ సాధనలలో ఇది ఒకటి. జుబ్తి పద్ధతి (రైతువారి పద్ధతి) జారికి తెచ్చాడు. భూమికొలవడానికి ఇనుప కొంఢీలను ఉపయోగించేవారు. భూమి దిగుబడిని బట్టి వాటిని పోలజ్ పరౌతి, చచర్ మరియు బంజరు భూమి అని విభజించారు. బంజరు భూమిని వదలి మిగిలిన దాని ఉత్పత్తి అనుగుణంగా ఉత్తమ, మద్యమ మరియు కనిష్టమని విభజించారు. ప్రతి ఒక్క రైతుకు భూమి పట్టాలు ఇచ్చేవారు.


ఫతేపూర్ సిక్రిలోవున్న పంచమహల్

అక్బర్ కాలంలో పోలీస్ (కొత్వాల్) వ్యవస్థ సమర్ధవంతంగా వుండేది. జిల్లాలో పోజుదారులు పరగణలో భూమి శిస్తు అధికారులు సహాయాన్ని అందించేవారు. జిల్లా రాజమార్గాల్లో మంచిభద్రత ఏర్పాటు చేసేవారు పరగణాలలో రక్షక భటుల నిలయం వుండేది. ఈ విధంగ మొదటి సారిగ మధ్య కాల చరిత్రలో అక్బర్ కలా మరియు వాస్తు శిల్పానికి ప్రత్యేకమైన ఉత్తేజాన్నిచ్చాడు. పతేపూర్ సిక్రిలో వుండే ప్రముఖ స్మారకాలు దౌలత్ ఖానా, ఖ్వాజాభాషు, దస్తరఖానా, ఇబదత్ ఖానా, ముక్త బఖానా, జోదబాయి రాజభవనము, పంచమహల్ బీరబల్ ఇల్లు, కబు తరఖానా మొదలైనవి. అక్బరు తరువాత పెద్ద కుమారుడైన జహంగీర్ మొఘల్ సామ్రాజ్యంలో ఉత్తమ పరిపాలన అందించాడు. ఇతని తరువాత ఈయన కుమారుడైన షాజహాన్ అధికారానికి వచ్చెను.

**షాజహాన్**

మొఘల్ సామ్రాజ్యానికి అధికారానికి షాజహాన్ ఇతని తండ్రి జహంగీర్ మరణించిన తరువాత రాజైనాడు. అమూల్యమైన వజ్రములతో మయూర సింహాసనాని నిర్మించాడు. ఇతని పుత్రుడు ఔరంగజేబును దక్కన్ రాజ ప్రతినిధిగా నియమించాడు. ఇతను సా.శ. 1636 లో పోర్చుగీసులు ఓడించి అహమ్మద్ నగర్‌ను వశపరుచుకొన్నాడు. దక్కన్ భూభాగంలో భూమాపన మరియు మౌల్యమాపన పద్ధతిని అమలులోనికి తెచ్చాడు. అనంతరం సంభవించిన తిరుగు బాటులలో ఔరంగజేబు సుల్తాను అయ్యాడు. షాజహాన్ కాలంలో భారత మరియు పశ్చిమ ఆసియా యూరప్ దేశాలనడుమ వ్యాపారం అభివృద్ధి చెందింది. షాజహాన్ తన ప్రియురాలైన ముంతాజ్ జ్ఞాపకార్ధం, ఆగ్రాలో తాజ్ మహల్ నిర్మించాడు. ఢిల్లిలో ఎర్రకోట దానిలో వున్న కట్టడాలు షాజహాన్ అద్భుత నిర్మాణాలు. అందుకే ఇతని కాలంను మొఘులుల కళ మరియు వాస్తుశిల్పుల సువర్ణయుగమని పిలుస్తారు.

SCERT TS Not to be republished



తాజ్ మహల్

**తాజ్ మహల్ :** తాజ్ మహల్‌ను మొఘుల్ రాజు షాజహాన్ తన భార్య ముంతాజ్ మహల్ గుర్తుగా, ఇప్పటి ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో ఆగ్రాలో యమునా నది ఒడ్డున నిర్మించారు. సుమారు 1632 లో దీని నిర్మాణం ప్రారంభమై సుమారు 1653 వరకు కొనసాగింది, దీనిని తెల్ల మార్బల్ రాళ్లతో నిర్మించారు. ఇది ప్రపంచంలోవున్న ప్రముఖ స్మారకాలలో ఒకటిగా యునెస్కో స్మారక పట్టికి చేర్చడం జరిగింది.

**ఔరంగజేబు**

ఇతను బాల్యంలోనే ఉత్తమ సైనిక శిక్షణ తీసుకొని సమర్థవంతమైన సైనికుడయ్యాడు. తండ్రి షాజహాన్‌ను బంధించి అధికారాన్ని స్వీకరించి అలంగీర్ అనే బిరుదును ధరించి సింహాసనాన్ని అదిష్టించాడు. ఔరంగజేబు ఖురాన్ నియమాలను అచరించడానికి, విచారణ చేయడానికి మహ్తసిబ్‌లను ప్రముఖ పట్టణాలలో నియమించాడు. సామ్రాజ్యంలో సతి ఆచరణ, సంగీత కచేరీలను, జూదము మధ్యపానము మరియు గంజాయి పండిచడాన్ని నిషేధించాడు.

ఔరంగజేబు అక్రమ పరిపాలన విరుద్ధంగా ఉత్తరభారతదేశంలో జాటులు, సత్నామీలు, బుందేలురు, మరియు సిఖ్‌లు పోరాటం ప్రారంభించారు. సిఖ్‌ల తొమ్మిదవ గురువు అయిన గురుతేజ్ బహద్దుర్‌ను బంధించి, చిత్రహింస చేసి చంపించాడు. భారతదేశంలో ప్రబల శక్తి వంతులైన రాపుత్రులతో వైరత్వం పెంపొందించుకొని, తన మొఘులు పరిపాలన క్షీణించడానికి కారణమైనాడు. మరాఠరాజ్య అస్తిత్వాన్ని సహించలేని ఇతను శివాజితో నిరంతర పోరాటం చేశాడు. శివాజి తరువాత శంబాజిని బంధించి చిత్రహింస చేసి చంపడం జరిగింది. దక్షిణ భారతదేశరాజ్యాలయిన విజయాపుర అదిల్‌షాహి, గోల్కొండ నిజాను షాహీలతో పోరాడి వాటిని తనరాజ్యంలో విలీనం చేసుకొన్నాడు.

**మొఘులుల సేవలు**

**పరిపాలన :** మొఘులుల పరిపాల వంశపారం పర్యంగా కొనసాగింది. నిరంకుశ రాజరికం అమలులో ఉండేది. వారు తమను సామ్రాట్‌లని చెప్పకొని ''బాదశహ'' అనే బిరుదు కల్గివుండేవారు. పరిపాలనలో సలహాలు సూచనలు ఇవ్వడానికి మంత్రులు మరియు అధికారులు వుండేవారు. పర్షియన్ భాష పరిపాలన భాష అయ్యివుండేది. దక్ష పరిపాలన చేయడానికి సామ్రాజ్యంను ప్రాంతం జిల్లా, నగరాలుగా విభజించారు. వీటి విచారణకు పరిపాలన అధికారలు వుండేవారు. సుల్తాను న్యాయ మూర్తిగా, వుండేవాడు. సేవాపతులను మంత్రులను నియమించుట, తొలగించు అధికారము మొఘల్ రాజులకు వుండేది. మన్సబ్ దారుల నియామకం, జాగీర్ ఇచ్చుట, చట్టాలను తయారు చేయుట, రాజుకర్తవ్యం, దివాన్ మీర్‌బక్షి వకీయా నవీస్ కోత్వాల్ పౌజుదారు అమల్‌గుజార్ మరియు బతిక్చి అనే అధికారులు చూచుకొనెవారు.

**భూమి శిస్తు విధానం :** వ్యవసాయం మొఘల్ సామ్రాజ్య ప్రజల ముఖ్యవృత్తి. భూమి దిగుబడిని బట్టి భూమి శిస్తును వసూలు చేసేవారు. వ్యవసాయ భూమిని సంపూర్ణంగా కొలిచి పన్నును నిర్ణయించేవారు.

Not to be republished ©KTBS

**సమాజం :** సమాజంలో రాజు, మంత్రులు అధికారులు, ఉద్యోగులకు గౌరవస్థానముండేది. ఔరంగజేబు మినహా మిగిలిన వారంత సంగీత కచేరి, మనరంజనం, మద్యపానం, జూదం ఆటలలో సమయం వెచ్చించేవారు. రాజభవనంలో రాజుల యోగక్షేమం చూచుకోవడానికి అనేక మంది సేవకులుండే వారు. ప్రజులు ముత్యాలు, రత్నాలు, మరియు లోహలతో చేసిన ఆభరణాలను ధరించేవారు. రాజతోడరమల్ల భూకొలత భూవర్గీకరణము చేసి ఉత్తమ పద్ధతి ఏర్పాటు చేశాడు.

**మరియు ఆర్థిక వ్యవస్థ :** ఉత్తర భారత దేశంలో అనేక నదులు వుండటువల్ల వ్యవసాయ యోగ్యవైఎన భూమి నైసర్గికంగా వుండేది. నీటి పారుదల వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడింది.

లాహోర్, ఆగ్రా, పతేపూర్ సిక్రి మరియు అహమ్మదాబాద్‌లలో ప్రభుత్వ ఖార్కానాలుండేవి. అక్కడ ప్రసిద్ధ చెందిన బట్టల పరిశ్రమలు, బెనారస్, పాట్నాడాకా, చాబస్సుర, సోనార్ లాహోర్, పతేపూర్ సిక్రి ఆగ్రాలలో ప్రముఖ పరిశ్రమలుండేవి. కాశ్మీరు శాలువాలు ప్రసిద్ధ చెంది వుండేవి. మొఘులుల కాలంలో భారతదేశం ఆసియా మరియు యుప్‌లలో అనేక దేశాలతో వాణిజ్య సంబంధాలుండేవి. కచ్చారేష్మ లోహలు, గుర్రాలు సుగంద ద్రవ్యాలు, బంగారం మరియు వెండి దిగుమతి చేసుకొనెవారు. పత్తి, మెణసు, అఫమ్, పెట్లుప్పు మొదలైనవి ఎగుమతి చేసేవారు.

**సాహిత్యం :** మొఘులుల కాలంలో పర్షియన్ అరబిక్, టర్కి, హింది, సంస్కృత భాషలలో గ్రంథాలు రచించారు. బాబర్ మరియు జహంగీర్, విద్వాంసులై తమ ఆత్మ కథలైన బాబర్ నామా మరియు తుజిక్-ఇ-జహంగీరిలను రచించారు. అక్బర్ ఆస్థానంలో అబుల్ పజుల్ ఐవి -ఇ-అక్బరి మరియు అక్బర్ నామాలను పర్షియన్ భాషలోకి అనువాదించాడు. బదౌని రామాయనంను, ఫైజి లీలావతి అనే గణిత గ్రంథమును, రాజతోడరమలల్లు భాగవత పురాణంను పర్షియన్ భాషలోకి అనువాదించారు. తులసిదాస్ రామచరిత మానస్, సూరదాస్ సూరసాగర మొదలైన గ్రంథాలను రచించారు.

**కళ-వాస్తుశిల్పం :** మొఘులుల కాలంలో కళా మరియు వాస్తుశిల్పానికి అమోఘమైన సేవచేశారు. అక్బర్ మరియు షాజహాన్ నిర్మించిన అద్భుతమైన కట్టడాలు ఫతేపూర్‌సిక్రి ఆగ్రా మరియు ఢిల్లీలో వున్నాయి. మొఘులుల రాజధానులు అయ్యివుండేవి. షాజహాన్ ఆగ్రాలో అక్బరిమహల్ తాజ్‌మహల్, జహంగీర్ మహల్ మరియు కోటలను నిర్మించారు. లాహోర్ మరియు అలహాబాద్‌లలో ఆగ్రా లాంటి కోటలను నిర్మించారు.

ఎర్రకోటను నిర్మించి దానిలో దివాన్-ఇ-ఖాన్, రంగమహల్, తాజ్మహల్ మొది మసీదు, నక్కరేఖానా ఖాసమహల్ మొదలగు కట్టడాలను నిర్మించడం జరిగింది. ఇవే కాక దేశంలో అత్యంత పెద్ద జామియా మసీదును కూడా షాజహాన్ కాలంలో ఢిల్లీలో నిర్మించారు.


ఎర్రకోట

**చిత్రకళలు :** హుమాయున్ కాలంలో మొఘులుల చిత్రకళ ప్రారంభ మయింది పర్షియన్ దేశానికి చెందిన

మిర్ సయ్యద్ అలి మరియు అబ్దుస్ సమద్‌ల సహాయంతో చిత్రకళ హస్తప్రతి రచించారు. అక్బర్ ఆస్థానంలో పదనైదు చిత్రకారులలో పదమూడు మంది చిత్ర కారులు హిందువులు, వీరిలో ప్రసిద్ధులు దస్వంత్ బనవాస, లాల మరియు ముకుంద జహంగీర్ ఆస్థానంలో ఉస్తాద్ మన్సూర్ మరియు అబ్దుల హసన అనే చిత్రకారులుండేవారు. వీరు ఎక్కువగా మొఘల్ రాజుల, రాణుల పెద్ద పరిమాణంలో చిత్రాలను గీసేవారు.

## మరాఠులు

17వ శతాబ్దంలో దఖ్ఖన్ భాగంలో మరాఠ రాజ్యం ఉదయించడం ఒక ప్రముఖ ఘట్టం, ఇది ఒకప్పటి ఉత్తరభారత దేశంలో విస్తరించింది. 17వ శతాబ్దంలో మహారాష్ట్ర అహమ్మద్ నగర, నిజామ్‌షాహి మరియు విజయాపురం అదిల్ షాహి ఆధీనంలో వుండేది. ఈ సుల్తానులు స్థానిక మరాఠులను సైన్యంలో నియమించుకొన్నారు. దేశపాండే మరియు దేశముఖ్‌లు భూమిశిస్తు వసూలుచేసేవారు. వీరిలో షాజిభోశంస్లె విజయాపురం సుల్తానుల పరిపాలన అధికారిగావుండి సుల్తానులనుండి కొన్ని జాగీరులను తీసుకున్నాడు.

### శివాజి

మరాఠుల సామ్రాజ్య స్థాపన భారతదేశ చరిత్రలో ఒకొత్త అధ్యయమును ప్రారంభించింది. దేశాన్ని రక్షించడానికి మరాఠులు మొఘలులతో పోరాడారు. మరాఠులలో శివాజి గొప్పరాజు, సామ్రాజ్య విస్తరణతో పాటు ఉత్తమ పరిపాలన చేయటంలో శివాజి విజయం సాధించాడు. మహారాష్ట్ర సుప్రసిద్ధ సన్యాసుల బోధనలు హిందూ ధర్మరక్షణ మరియు మరాఠ రాజ్య స్థాపనకు ఎక్కువ ప్రభావం చూపాయి.


శివాజి

శివాజి పూణే జిల్లా శివసేరిలో జన్మించాడు. ఇతని తండ్రి షాజిభోంస్లే, అహమ్మద్ నగర, మొఘలుల మరియు విజయాపురం సుల్తానుల దగ్గర ఉన్నతోద్యోగిగా వుండేవారు. జీజాబాయి ధర్మ శ్రద్ధవున్న అభివృద్ధి చేసింది. దాదాజికొ ండదేవ్ శివాజిగురువు, శస్త్రాస్త్ర మరియు శాస్త్రాలలో శిక్షణను ఇచ్చాడు. శివాజి అంగ సాధన, ఖడ్గ ప్రయోగం, గుర్రపుసవ్వారి మొదలైన క్షాత్రకళలో పరిణితి సంపాధిచాడు. శివాజి బాల్యంలోనే స్వతంత్ర్య రాజ్యమును పాలించాలనే కలలు కల్గివుండేవాడు. దీనితో పూణెను కేంద్రంగా చేసుకొని రాజ్యాన్ని విస్తరించే పనిలో వుండేవాడు. ఈ దశలో సివాజి తనస్వ స్థలములో వున్న మావళి యువకుల గుంపును ఏర్పాటు చేసి వారికి గెరిల్లా యుద్ధ తంత్రాలలో సైనిక శిక్షణ ఇచ్చాడు. శివాజి విజయాపురం సుల్తాన్ నుంచి తోరణకోట, పురందరకోట, చకనకో; సింహఘుడ జవళికోటను వశపరుచుకొన్నాడు. తోరణకోటకు దగ్గరగావున్న హౌసదుర్గాన్ని రాయఘుడ్ అని పిలిచాడు ప్రతాపఘుడ్ అనే కొత్తకోటను నిర్మించాడు. ఈ విధంగా శివాజి విజయాపురం సుల్తానుల విరుద్ధ పోరాటం జరపటంవల్ల ఇతని తండ్రి షాజిభోంస్లే సుల్తాను బంధించాడు. మరల పోరాటం జరపడు అనే ఆస్వాసంతో షాజిని విడి చిపెట్టడం జరిగింది.

©KTBS Not to be republished

**మొఘలులు మరియు శివాజి సంబంధం**

శివాజి అనేక సంవత్సరాలకాలం మొఘల్ సుల్తాన్ ఔరంగజేబుతో పోరాటం జరిపాడు. దక్షిణ భారతదేశంలో షియా రాజ్యాలను ఓడించడంతో పాటు మరాఠ రాజ్యంతో సహా సంపూర్ణంగా నాశనం చేయాలని ఔరంగజేబు నిశ్చయించుకొన్నాడు. దీనికి సయిస్తాఖాన్, జైసింగ్‌ను నియమించాడు. జైసింగ్ శివాజిని ఓడించి పురంధర్‌లో ఒప్పందం చేసుకొన్నాడు. దీనికి పరిహారంగా శివాజి తన 23 దుర్గాలను, దీంతోపాటు 16 లక్షల వరమానం వచ్చే ప్రదేశాలను ఇచ్చాడు. మొఘలుతో నిష్ఠావంతునిగా వుండమని చెప్పి తన పుత్రుడు శంభాజి నేతృత్వంలో 5000 అశ్వదళంతో ఢిల్లీకి పంపాడు. బీజాపుర్ అదిల్‌షా గోల్కొండ కుతుబ్ అతనిని ఆగ్రాకు రమ్మని జైసింగ్ తెలుపాడు. ఔరంగజేబు తన దర్బారులో శివాజిని గౌరవించక అవమానం చేశాడు. దీనిని ప్రతిఘటించినందుకు శివాజి అతని పుత్రుడు శంభాజిని ఆగ్రాసెలో బందిచాడు. అయితే కొన్ని దినాలలో చెరసాల శివాజి, తన పుత్రునితో మిఠాయి బుట్టలో కుర్చొని చెరనుంచి తప్పించుకొని రాయఘడ్‌కు చేరుకున్నాడు. తన సైన్యంను శక్తివంతంగా చేసుకొని తాను అప్పగించిన ప్రాంతాలను కోటలను తిరిగివశపరుచుకొన్నాడు. శివాజి మొఘలులనుంచి చౌత (భూమి శిస్తు ¼ వంతు ) మరియు తనరాజ్యంలో సరదేశముఖి (భూమి 1/10 శిస్తు వంతు) సంగ్రహించేవాడు. 1674 లో రాయఘడలో శివాజి పట్టాభిషేకం జరిగింది. అక్కడ శివాజికి **ఛత్రపతి** అని బిరుదు ఇచ్చి గౌరవించారు.




©KTBS Not to be republished

**శివాజి పరిపాలన** : శివాజి తన విశాల సామ్రాజ్యంలో ఉత్తమ పరిపాలన సాగించాడు. తన సామ్రాజ్యాన్ని అనేక ప్రాంతాలుగా విభజించాడు. ప్రభుత్వ ప్రధానాధికారియైన రాజుకు పరిపాలనలో సహాయం చేయడానికి అష్ట ప్రధానులు అనే మంత్రులుండటంతోపాటు సహాయం కొరకు ఇతర అధికారులుండేవారు. ప్రాంత్యం, జిల్లా, గ్రామ పరిపాలనా కేంద్రాలుండేవి.

**శిస్తు వ్యవస్థ :** శివాజి శిస్తు పద్ధతి రైతులకు అనుకూలంగవుండేది. అతడు జాగీరుదారి శిస్తుపద్ధతిని రద్దు చేశాడు. శిస్తును డబ్బు మరియు వస్తు రూపంలో చెల్లించడానికి ఆదేశాన్నిచ్చాడు. చౌత్ మరియు సరదేశ్ ముఖి అను భూశిస్తులుండేవి.

**న్యాయ వ్యవస్థ:** శివాజి పరిపాలనలో పరంపరానుగత న్యాయ వ్యవస్థ అమల్లో ఉండేది. గ్రామాలలో పంచాయతీలు ఇచ్చేవి. బ్రాహ్మణ న్యాయమూర్తులు స్మృతుల ఆధారంగా తీర్పులిచ్చేవారు.

**సైన్యం** : మరాఠా సైన్యంలో కాల్బళం, గజదళం, అశ్వదళం మరియు ఫిరంగిదళాలుండేవి. రాయగడ్, రాజగడ్, తోరణగడ్, ప్రతాపగడ్ మరియు సింహగడ్‌లలో ప్రముఖ కోటలుండేవి. హవాల్దార్ కోట పర్యవేక్షకుడిగా ఉండేవాడు. సైన్యంలో అనేక చిన్న కేంద్రాలుండేవి. గెరిల్లా యుద్ధ తంత్రంలో శివాజి సైనికులు విశేష తర్ఫీదు పొందేవారు.

> **గెరిల్లా యుద్ధం**
> *కొండ -గుట్టా అడవి ప్రాంతాలలో గుంతలు తవ్విదానిపై ఆకులుకప్పి శత్రువులను వదించే కళ.*

**శివాజి ఉత్తరాధికారులు** : శివాజీకి మరణ సమయంలో అతని భార్య సాయిబాయి (సాంబాజి తల్లి), సోయ్రాబాయి శిర్కె (రాజారాముని తల్లి) గారి మధ్య అంతర్గత కలహం ఏర్పడింది. సాంబాజి తన శక్తితో మరాఠా సామ్రాజ్యాన్ని వశపరచుకొని పరిపాలన ప్రారంభించాడు. ఇతనికి దూరదృష్టి మరియు వివేకం లేదు దానివలన రాజ్యాన్ని సంరక్షించడానికి బదులు ఔరంగజేబు దాడికి లోనై చంపబడ్డాడు. అతని భార్య మరియు చిన్న కుమారుడు శాహును కారాగృహంలో బంధించడమైంది. ఇందువలన రాజారామ శాహు (సాంబాజి కుమారుడు) రాజప్రతినిధిగా పరిపాలనా సూత్రం వహించుకున్నాడు. రాజారామ మొగలులతో తిరిగి పోరాటం చేసి గుజరాత్, మాళ్వా, ఖానదేశ్, బిరార్‌లు మరియు కొన్ని కోటలను వశపరచుకున్నాడు. రాజారామ సా.శ. 1700లో మరణించినందున అతని భార్య తారాబాయి మొహితె తన పది సంవత్సరాల పుత్రుడు రెండవ శివాజీని పట్టాభిశక్తున్నిచేసి, అధికారం ప్రారంభించింది. ఆమె సా.శ. 1700 నుండి 1708 వరకు రాజప్రతినిధిగా పనిచేసింది. ఆమెకూడా ఔరంగజేబుతో యుద్ధం ప్రారంభించింది. ప్రారంభంలో మొగలులు విజయశాలులు కాగా, తరువాత మరాఠులు తాము పోగొట్టుకున్న కోటలను తిరిగి వశపరచుకున్నారు. ఔరంగజేబు ఉత్తరాధికారియైఎన ఒకటవ బహదూర్ షా సాంబాజి పుత్రుడు శాహును బంధనం నుండి విడుదలచేసి, దక్షిణంలోని మొగలుల సుభాలనుండి చౌత్ మరియు సరదేశి ముఖులను సేకరించాడానికి అనుమతినిచ్చాడు.

©KTBS Not to be republished

అది తారాబాయి మరియు శాహుల మధ్య అంతర్గత కలహానికి కారణమై, తారాబాయి పరాభవం చెందింది. అయితే శాహూ కూడా సామర్థ్యం కలిగిఉండలేదు. దానివలన తన పరిపాలనను పేష్వాకు (ప్రధాన మంత్రి) అప్పగించవలసివచ్చింది. ఆ విధంగా మరాఠా రాజ్యంలో పేష్వాల పాలన ప్రారంభమైంది.

## పేష్వాలు

### బాలాజి విశ్వనాథుడు (సా.శ. 1713-1720)

శాహు సైన్యాధిపతిగా ప్రసిద్ధి చెందిన అతడు మరాఠా నాయకుడై రూపుచెందాడు. నిజాయితి మరియు సామర్థ్యాన్ని గుర్తించి బాలాజి విశ్వనాథున్ని పేష్వాగా నియమించడమైంది. ఇతడు శాహు మరియు అతని తల్లిని మొఘలుల బంధనంనుండి విడుదల చేయడంలో ప్రముఖ పాత్ర వహించాడు. మొగల్ సుల్తాన్ సయ్యద్ సోదరస్నేహం సంపాదించి శివాజి ఆధీనంలోనున్న మొగలులు వశపరచుకున్న ప్రదేశాలలలోని భూసిస్తు సేకరించు అధికారం పొందాడు. మరాఠా కూటమి ముఖ్యస్థుడైన భోన్స్లే, గాయకవాడ, హోళ్కర్, సింధియా మొదలగువారిని కలిపి మరాఠుల కీర్తిని తిరిగి స్థాపించాడు.

**ఒకటవ బాజీరావ్ (సా.శ. 1720-1740)** : బాలాజి విశ్వనాథుని మరణానంతరం అతని పెద్ద కుమారుడైన ఒకటవ బాజీరావ్ పేష్వాగా నియమించబడ్డాడు. కేవలం 19 సంవత్సరాల యువకుడై నప్పటికీ అతడు అప్రతిమ వీరుడైనాడు. మరాఠా రాజ్యాన్ని ఉత్తర భారతదేశంలో విస్తరించాలనే ఉద్దేశ్యంతో గుజరాత్, మాళ్వాలను వశపరచుకొని చౌత్ మరియు సరదేశిముఖిలను సేకరించు అధికారం పొందాడు. కర్నాటకలోని చిత్రదుర్గ, శ్రీరంగపట్టణం మీద దండయాత్రచేశాటు. బాజీరావ్ మొగల్ దొరకు వ్యతిరేకంగా యుద్ధం ప్రకటించినప్పుడు నిజామ్ - ఉల్ -ముల్క మొగలులకు సహాయం చేయు ఉద్దేశ్యంతో తన సైన్యంతో డిల్లీకి బయలుదేరు సందర్భంలో భూపాల సమీపంలో జరిగిన యుద్ధంలో మరాఠులనుండి పరాభవం చెందాడు. దానివలన నర్మదా చంబల్ నదుల మధ్య విశాలమైన ప్రదేశం మరియు యాభై లక్షల రూపాయలు యుద్ధం పరిహారంగా బాజీరావ్‌కు లభించింది. అంతేకాకుండా పోర్చుగీసువారినుండి సాల్సెట్, చేసిన మరియు సిద్ధీలనుండి జంబిరా వశపరచుకున్నాడు. పూనా అతని పరిపాలనా కేంద్రం అయింది. అదే సమయంలో మరాఠుల కూటమిలోనున్న గ్వాలియర్ కు చెందిన బోన్సలే బరోడాకు చెందిన గాయక్‌వాడ్‌గార్లు పరస్పరం స్వతంత్రులు కావాలని నిర్ణయించుకున్నారు. ఒకటవ బాజీరావ్ దక్షత వలన పరిపాలన చేయడమేగాక మరాఠా సామ్రాజ్య కీర్తిని తిరిగి స్థాపించడంలో విజయవంతుడైనాడు. దానివలన అతనికి రెండవ శివాజీగా పేరు వచ్చింది.

**బాలాజి బాజీరావ్ (సా.శ. 1740-1761)** : ఇతడు తన ఇరవైయవ ఏట అధికారంలోనికి వచ్చినందున పరిపాలనలో మార్గదర్శకుడుగా సమీప బంధువైన సదాశివ బావును నియమించుకున్నాడు.

©KTBS Not to be republished

అతడు మరాఠుల కీర్తిని పెంచడానికి శ్రమించాడు. రాజ్యంలోని ఆర్థిక స్థితిని సంస్కరించడానికి చర్య చేపట్టాడు. బుందేల్ ఖండ్ మీద మరాఠుల సార్వభౌమత్వం స్థాపించడానికి సా.శ. 1742లో హోళ్కర్ మరియు సింధియా సైన్యంతో ప్రయాణం సాగించాడు. ఆఫ్ఘనిస్తాన్ నుండి అహ్మద్ షా అబ్దాలి మొగల్ ప్రదేశం మీద ఆక్రమణ చేసి లాహోర్, ముల్తాన్, కాశ్మీర్ లను వశపరచుకున్నాడు. అప్పుడు మొగల్ రాజు సఫ్దర్‌జంగ్ అంతర్గత మరియు బాహ్యదాడులకు సంబంధించి మరాఠులతో ఒప్పందం చేసుకున్నాడు. నిరీక్షించినట్లుగా అహ్మద్ షా అబ్దాలి భారదేశం మీద దండయాత్ర చేశాడు. బాలాజి బాజీరావ్ తన సైన్యంతో పాణిపట్‌లో శత్రువులతో పోరాడి పరాభవం చెందాడు.

**ఒకటవ మాధవరావ్**: బాలాజి బాజిరావ్ రెండవ కుమారుడైన ఇతడు తండ్రి మరణానంతరం పేష్వా అయ్యాడు. అప్రాప్త యువకుడైనందువలన తన చిన్నాన్నను రాజప్రతినిధిగా నియమించుకున్నాడు. మూడవ పానిపట్ యుద్ధంలో పరాజయం తరువాత ఆశ్చర్యకర రీతిలో అవమానంగా భావించి దక్షిణ మరియు ఉత్తర భారతదేశంలో బలమైన శక్తిని స్థాపించాడు. పానిపట్ ఓటమో లాభం పొందడానికి నిజామ్ ప్రయత్నించడం నిర్ణయించినప్పుడు అతనిని అహ్మద్ నగర్ సమీపంలో జరిగిన యుద్ధంలో ఓడించాడు. మైసూరుకు చెందిన హైదర్ ఆలిని కూడా ఓడించాడు. రెండవసారి మైసూరు మీద యుద్ధం చేసి, శ్రీరంగ పట్టణం మీద విజయం సాధించి శివాజి వశపరచుకున్న ప్రదేశాలను పొందడమేగాక, అపారమైన యుద్ధ పరిహార డబ్బును పొందాడు. ఉత్తర భారతదేశంలో రాజపుత్రులు, జాటలు మరియు రోహిలులను ఓడించాడు. రాజు అవినీతిపరుడై పరిపాలిస్తున్న మొఘల్ చక్రవర్తి రెండవ షా ఆలిమ్‌ను ఢిల్లీ సింహాసనం మీద నుండి దింపేయుద్ధంలో సహాయ పడ్డాడు. మూడవ ఆంగ్లో-మరాఠా యుద్ధంలో ఆంగ్లేయులు మరాఠులను నిర్ణాయకంగా ఓడించిన తరువాత మరాఠుల పరిపాలన చాలామటుకు అంతమైంది.

## అభ్యాసాలు

**I. ఈ కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. మొఘల్ సామ్రాజ్య స్థాపకుడు ________________ .
2. మొఘులులలో ప్రసిద్ధ రాజు ________________ .
3. ఆగ్రాలో తాజ్ మహల్‌ను కట్టించినవాడు ________________ .
4. దీన్-ఇ-ఇలాహీ అనే కొత్తమతాన్ని స్థాపించిన మొఘల్‌రాజు ________________ .
5. శివాజి తల్లి పేరు________________ .

©KTBS Not to be republished

**II. కంది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, జవాబులు రాయండి.**

1. బాబర్ సైనిక సాధనను వివరించండి.
2. షేర్ షా పరిపాలన పద్ధతితో ఈ కాలంలోని పరిపాలన వ్యవస్థకు వ్యత్యాసం తెల్పండి.
3 అక్బర్ గెలిచిన ప్రదేశాలను వ్రాయండి.
4. షాజహాన్ కాలంలో కళలు -వాస్తు శిల్పానికి చేసిన సేవను వివరించండి.
5. శివాజి పరిపాలన వ్యవస్థను రాయండి.
6. ఒకటవ బాజీరావు సాధనలను వివరించండి.

**III. కార్య చరనాలు.**

1. భారతదేశ పటంలో అక్బర్ గెలచిన రాజ్యాలను గుర్తించండి.
2. శివాజి దేశ ప్రేమ పెంచుకోనుటలో తల్లి జీజాబాయి ఏవిధంగా సహాయం చేశారు. దీని గురించి వ్యాసం రాయండి.

**IV. యోజనా కార్యం.**

తమ ప్రదేశంలో పరిపాలన ఘటక గురించి నివేదిక వ్రాయండి.

★★★★

©KTBS
Not to be republished

# అధ్యాయం-6
# భక్తి మార్గం

**ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.**

- *శ్రీ రమానందుడు, చైతన్యుడు, గురునానక్‌లను గురించి.*
- *కర్ణాటకలో భక్తి మార్గం.*
- *భక్తి ఉద్యమం పరిణామాలు.*
- *భక్తి ఉద్యమం ప్రముఖ లక్షణాలు.*

భక్తి ఉద్యమ అభివృద్ధి మధ్యకాలీన భారతదేశ ఒక ప్రముఖ లక్షణం. ముక్తి కల్పన భారతీయ ధార్మిక మరియు ఆధ్యాత్మిక పరంపరలలో చాలా ప్రముఖ స్థానం పొందింది. భారతీయ ఆధ్యాత్మిక పరంపరలో ముక్తిని పొందడానికి వివిధ రకాల అనుసంధానాలను జరపబడింది. దాని పరిణామంగా జ్ఞాన మార్గం, భక్తిమార్గం, కర్మమార్గం, యజ్ఞయాగాదులు మొదలగు ధార్మిక ఆచరణలు చాలా ముఖ్య మార్గంగా ఎక్కువ ప్రసిద్ధి పొందాయి. దానిలో భక్తి మార్గానికి విశిష్ట స్థానం ఉంది. వివిధ మత సంస్కర్తలు మరియు దార్శనీకులు ఉదారమైన భక్తిమార్గాన్ని ప్రతిపాదించారు. భక్తి అనగా దేవుడిలో పరిశుద్ధమైన నమ్మకం ఉంచడం దేవతలలో భక్తి మరియు శరణాగతిని నొక్కి చెప్పారు. ప్రజలలో భాతృత్వ భావన పెంచడానికి ప్రయత్నించారు. వారు ఏ విధి - విధానాలను ఆచరించలేదు. రాముడు, కృష్ణుడు మరియు అల్లా అను చాలా పేర్లతో గుర్తించబడిన భగవంతుణ్ణి ఆరాధించారు. వారు ముక్తిని పొందడానికి భక్తిమార్గం సూచించారు. పరిశుద్ధ మనస్సు మరియు దేవతలకు సంపూర్ణ శరణా గతియే భక్తి మార్గ మూల తత్వం. సా.శ. 13వ శతాబ్దం తరువాత ఉత్తర భారతదేశంలో వ్యాపించింది. భక్తి మార్గానికి సమాంతరంగా ఇస్లాం మతంలో సూఫి సంప్రదాయం వృద్ధిచెందింది. వాటిలో పరస్పర ప్రభావాలను గుర్తించవచ్చు.

భక్తి మార్గం, సమాజంలోని అన్ని రకాల ప్రజలకు చేర్చి ఎక్కువ సమాజముఖి కాగానే సార్వత్రీకరణ చెందింది. ఆకాలంలో సమాజంలోని వివిధ సముదాయాల నుండి వచ్చి భక్తి సాదువులు తమ స్థానిక భాషలోనే భక్తి పారవశ్యాన్ని వ్యక్త పరస్తూ, భక్తి పరికల్పనను ఎక్కువ సమాజ ముఖంగా పరిచయం చేశారు. వారిలో ఉత్తర భారతదేశానికి చెందిన శ్రీరమానందుడు, కబీరు, గురునానక్, మీరాబాయి, శ్రీచైతన్యుడు, నామదేవుడు, రవిదాస్, సూర్‌దాస్, ముఖ్యమైనవారు. కర్నాటకలో సమాజంలోని వివిధ చోట్ల నుండి వచ్చిన పురందరదాసు, కనకదాసు, శిశునాళ షరీఫ్ మొదలగు చాలామంది భక్తి సాధువులను చూడవచ్చు.

**శ్రీరమానందుడు**

శ్రీ రమానందుడు అలహాబాద్ లోని బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. రామానుజ తత్వాలను అనుసరిస్తూ వుండేవారు. వారు భక్తి ప్రేమ ఆధారంగా వైష్ణవ ధర్మ పాఠశాలను ప్రారంభించారు. ఉత్తర భారతదేశంలో కొన్ని ప్రాంతాలలో సంచరించి సీతా-రాములను పూజించడాన్ని ప్రచారం చేశారు. వారణాసి వారి కేంద్రకార్యాలయం వారు జాతి పద్ధతిని ఖండించి, అన్ని జాతులవారిని తమ మతంలోనికి చేర్చుకున్నారు. వారిలో ప్రసిద్ధి చెందిన వారు కబీరు.

©KTBS Not to be republished

**మీకిది తెలిసుండనీ:**

శ్రీ రమానందుడు ప్రజలకు ప్రత్యేక సందేశాన్ని కింది విధంగా ఇచ్చారు.

జాతిగీతిని ప్రశ్నించవద్దు

హరిని స్మరించండి. హరిలో ఒక్కరుగా చేరండి.

ఏ ఏ జాతి వారని ప్రశ్నించరాదు. దేమన్ని ఎవరు స్మరిస్తారో వారిని దేవుడు ఆశీర్వదిస్తాడు.


శ్రీ రమానందుడు


కబీరు

**కబీరు (సుమారు సా.శ. 1440-1510) :** ఉత్తర భారతదేశంలో ఈ భక్తి ఉద్యమ కాలంలో ఉన్న మరొక ప్రసిద్ధ సన్యాసి కబీరు. రామానందుని శిష్యునిగా వున్న వీరు అనేక సంవత్సరాల కాలం వారణాసిలో గడిపారు. ఈయన నూతన తత్వాలను బోధించడం ప్రారంభించారు. జాతి వ్యవస్థ అనేక దేవతలను పూజను ఖండించారు. దేవుడు ఒక్కడే, హిందూ-ముస్లిం లకు ఆ దేవుడు ఒక్కడే అని ప్రచారం చేశారు. ఈ రెండు మతాల వారిలో సౌహార్ధం సమానతను పెంచడానికి ప్రయత్నించారు.

కబీరు దోహాలు అను పద్యాలను రచించారు వాటిని హిందూ ముస్లింలు ఉత్తర భారతదేశంలో ఇప్పటికి పఠిస్తారు కబీరు అనుచరులను "కబీరు పంథాలు అని పిలుస్తారు. అనగా కబీరు మార్గంలోని అనుచరులు అని అర్థం. కబీరు ప్రముఖ ధార్మిక సామాజిక సంస్కర్తలుగా వుండిరి.

**శ్రీ చైతన్యుడు (సుమారు సా.శ. 1486-1533) :** భక్తి ఉద్యమంలో ప్రసిద్ధ సన్యాసులలో శ్రీ చైతన్యులు ఒకరు. శ్రద్ధతో జాతి మొదలైన బేధాలు పోతాయని భక్తి వలన మానవుడు పరిశుద్ధుడు అవుతాడని ఉపదేశాన్ని ఇచ్చారు. కృష్ణుని ఆరాధనమూ ప్రజాదరణ పొందునట్లు చేశాడు కృష్ణుని గురించి అనేక భక్తి గీతాలను రచించారు. వీరు ప్రజలలో జాతి పద్ధతిని నిరోధించి సోదర భావాన్ని ప్రచారం చేయడానికి ప్రయత్నించారు. వారి ఆధ్యాత్మిక చింతన బోధనలనూ **చైతన్య చరితామృత** అనే గ్రంథంలో సంగ్రహింప బడింది.


శ్రీ చైతన్యుడు


గురునానక్

**గురునానక్ (సుమారు సా.శ. 1469-1539) :** ఈ భక్తి ఉద్యమ కాలంలోని మరొక భక్తి మార్గ ప్రతిపాదకుడు గురునానక్, చిన్న వరస్సులోని ధార్మిక ప్రవృత్తిని కలిగి వుండేవాడు. దేవుడు ఒక్కడే అని బోధించడమే కాకుండా విగ్రహారాధనను ఖండించారు. సత్కార్యాలు పరిశుద్ధ నీతియుక్తమైన బోధనకు ఎక్కువ మహత్వాన్ని ఇచ్చారు. వీరికి హిందూ, ముస్లింలు శిష్యులుగా వుండిరి. వారి శిష్యులను **సిక్కులు** అని పిలిచారు వారి బోధనలను **గురుగ్రంథనానక్** లో సంగ్రహించారు. ఇది సిక్కుల పవిత్ర గ్రంథం.

©KTBS Not to be republished

**మీరాబాయి:** భక్తిమార్గానికిపేరుగాంచిన మీరాబాయి మేవాడ రాజకుమారి విలాసవంతానికి స్వస్తి చెప్పి శ్రీకృష్ణుని పరమభక్తురాలుగామారింది. శ్రీ కృషుడి గురించి భక్తితో కీర్తనలు రచించారు. ఈ కీర్తనలను భజనలు అని జనప్రియ మయ్యాయి. భారతదేశంతటా ఈ భజనలను పాడుచున్నారు. భారతదేశంలోని అనేక భాగాలలో హిందూ-ముస్లిం మతాల మధ్య అంతరాన్ని తగ్గించడానికి అనేక సంస్కర్తలు ప్రయత్నించారు.


మీరాబాయి

మహారాష్ట్రలోని భీమానది తీరంలో పండరీపురంలోని విఠోబా దేవాలయం భక్తి మార్గానికి కేంద్రంగా వుండేది. జ్ఞానేశ్వర, నామదేవ, ఏకనాథ, తుకారామ్, మరియు రామదాసులు కొత్త భక్తిమార్గపు ప్రముఖులైరి పురందరదాసు నూతన మార్గం అనుసరించిన సన్యాసులుగా ప్రఖ్యాతి చెందారు.

**సూఫీ సన్యాసులు :** సూఫీ సన్యాసులు పర్షియానుండి భారతదేశంలోని వివిధ భాగాలలో స్థిర పడ్డారు. వారిని పీర (గురువు) అని పిలుస్తారు. **సూఫ్** అనుసాదా ఉన్నబట్టలు ధరిస్తున్నందున ముస్లిం సన్యాసులను సూఫి అని పిలిచారు. ప్రేమ, భక్తితో పరమాత్మను లేదా అల్లాను చేరుటకు సాధ్యమని బోధించారు. అన్ని వర్గాల ప్రజలను గౌరవించి జీవించడం అనే మహత్వాన్ని నొక్కి చెప్పారు. భక్తితో కూడిన ప్రవర్తన సంతీతం మనలను దేవుడే దగ్గరకు తీసుకొనిపోతుంది అని సూఫీ మతస్థులు నమ్మారు వారు ఉర్దూ, హిందీ భాషలలో భక్తి మహత్వాన్ని తెలియచేయడానికి అనేక కావ్యాలను రచించారు. కుతుబన్ అనునతడు **మృగావత్తి** మరియు మల్లిక్ మహమ్మద్ జయసే **పద్మావత్** అను గ్రంథాలు సూఫి కవి పరంపర ఉత్తమ ఉదాహరణలు అయ్యాయి. సూఫి పరంపరకు కూడా అఖిత భారతీయ వ్యాప్తిఉంది. సూఫి మర్గంలో సుమారు 12 రకాల తెగలున్నాయి. వాటిలో నాలుగు చాలా ముఖ్యమైనవి. ఉత్తర కర్నాటకలోని బీదర్, కలబురగి, విజయపురం మొదలగునవి. ఈ పరంపరమొక్క ముఖ్య కేంద్రాలు. ఉరుసు ఆచరణలలో హిందూ మరియు ముస్లిం సమాజాలు భక్తిలో పాల్గొంటారు. ఇప్పుడు కూడా ఈ ఆచరణ సజీవంగా ఉంది.

**శిశునాళ షరీఫ్ ( సుమారు సా.శ.1819-1889)**

వీరి తల్లిదండ్రులు ఇమామ్-హజూమా వీరు ఇప్పటి హావేరి జిల్లాలోని శిగ్గావి తాలూకా శిశునాళల్ 1819లో జన్మించారు. ఖాజిసలహా మేరకు తండ్రి ఇమామ్ సాహెబ్ పుత్రునికి మహమ్మద్ శరీఫ్ అని నామకరణం చేశాడు.


శిశునాళ షరీఫ్

శరీఫ్ ఫారసి శబ్దం ఉదార ధ్యేయాలు లేదా ఉత్తమ శీల స్వభావం కలిగి ఇతరుల నుండి గౌరవించబడు వ్యక్తి అని అర్థం. పేరుకు తగ్గట్లుగానే శరీఫ్ తయారయ్యారు.

శిశునాళ శరీఫ్ బాల్యంలోనే ఇస్లాం వీరశైవ మరియు వైదిక తత్వ సిద్ధాంతాలకు ప్రభావితుడైనాడు వీరి గురువు త్రికాల జ్ఞాని అయిన గోవింద భట్టా శిశునాళ పిల్లలకొరకు శరీఫ్. స్థానిక చంద్రేశ్వర దేవాలయంలో పాఠశాల తెరవడం ద్వారా వారిలో ధార్మిక విశాల మనోభావం పెరగడానికి కారకులయ్యారు.

©KTBS Not to be republished

సంఘ జీవియైన శరీఫ్ శిశునాళ ప్రదేశంలో జరుగుతున్న జాతరలు, ఉత్సవాలు క్రియాశీలకంగా పాల్గొని ప్రజలకు స్ఫూర్తి నింపేవారు. మొహరం నేపథ్య చారిత్రాత్మక విషయాలను అనుసరించి, రివాయత్ జరపడం ద్వారా రివాయత్ సాహిత్యపు హరికారుడయ్యాడు.

**పురందర దాసు (సుమారు సా.శ. 1484-1564)**

దాసు అంటే పురందరదాసయ్యా-అని గురువు గారైన వ్యాసరాయుని నుండి ప్రశంసకు పాత్రుడైన పురందర దాసు వైష్ణవ భక్తి పారవశ్యపు హరి సంకీర్తనల ద్వారా కన్నడ సాహిత్యం, కర్నాటక సంగీతానికి మౌఖిక సేవ చేసి, కర్నాటక సంగీత పితామహుడు గా పేరు కెక్కాడు.


పురందర దాసరు

పురందరుడు ఇప్పటి మహారాష్ట్రలోని పురంగడలో సంపన్న వర్తక కుటుంబంలో జన్మించాడు. వరదప్ప నాయకుడు మరియు లక్ష్మీదేవి వీరి తల్లిందండ్రులు వారి పూర్వాశ్రమ పేరు శివప్పనాయకుడు బంగారం వ్యాపారం చేస్తున్న శివప్పనాయకుడు కట్టుదిట్టమైన వ్యవహారస్థుడు ఆ తరువాత తమ్మ భార్య సరస్వతిబాయి అకాల మరణంతో పరివర్తన చెంది. పురందరదాసుగా ఆధ్యాత్మికం వైపు సాగారు. మఖధ్యమత ప్రచారాన్ని తన కీర్తనల ద్వారా చేపట్టిన పురందరదాసు చాలా పవిత్ర క్షేత్రాలను చుట్టివచ్చారు. తిరుపతి శ్రీరంగపట్టణం, అరుణగిరి ఉడుపి, కంచి, కనకాచలం, కాశి కుంభకోణం కూడలిపురం, హస్తిగిరి శ్రీకాళహస్తి, శ్రీశైలం ఘటికాచలం, గదగ్ పండరపురం, బేలూరు, మన్నూరు, మళూరు, మేలుకోటె, హంపి, హరిహర మొదలగు పుణ్య క్షేత్రాలు సందర్శించిన పురందర దాసు సామాన్య ప్రజలకు భక్తి మార్గం బోధించారు.

పురందర దాసు తన సంకీర్తనలలో ముఖ్యంగా వైష్ణవ భక్తి పారవశ్యం-ప్రపక్తితోపాటు సామాజిక వినయం, వైష్ణవ భక్తి పారవశ్యం- ప్రపక్తితోపాటు సామాజిక వినయం, డాంభిక భక్తిభావన జీవన తత్వాల గురించిన వ్యక్తపరచడం చూడవచ్చు. వారు కులమతాలను ఖండించారు. యజ్ఞ-యాగాదులను తిరస్కరించి, మూఢ నమ్మకాలను పారద్రోలాడు. భక్తిని ప్రదర్శించడాన్ని తిరస్కరించిన వారు ఆంతరిక వెతుకులాటకు ఆత్మశోధనకు ప్రాముఖ్యతనిచ్చారు. అంతరంగ శుద్ధి కాకుండా బహిరంగ శుద్ధి వ్యర్థమని తెలిపారు. మనస్సు శుభ్రపరచుకోకుండా మలమును కడగడం వలన ఏమి ప్రయోజనమని ప్రశ్నించారు. నీటిలో కూర్చొని ధ్యానం చేయు ఢాంభికులను కొంగలతో పోల్చినాడు. మనస్సులో దృఢమైన భక్తిలేకుండా తనువు నీటిలో ఉంచడం వ్యర్తమని స్పష్టంచేశాడు.

ఈదాలి లేచి నిలబడాలి మానవ జన్మ పెద్దది. దీనికి హాని కల్గించవద్దు హచ్చప్పగలిరా (పిచ్చోడు) లాంటి జీవన తత్వజ్ఞానాన్నిచ్చి పౌరుషవాదాన్ని నూరిపోసి, అందరి మనసులలో నాటి-పోషించాడు. పురందరుడి ఒక్కొక్క సంకీర్తన కూడా మనావ కులానికి జ్ఞాన దీపాలై మానవ జీవితాన్ని సార్థకం చేయు వరి స్థావరమైంది. వారి జ్ఞాన భండారమంతా కన్నడ పురందరోపనిషత్తుగా దాసు అంటే పురందరదాసయ్య లాగనే ప్రఖ్యాతికి కారణ మయింది.

©KTBS Not to be republished

**కనకదాసు :**


కనకదాసు

వీరి తల్లిదండ్రులు బీరప్ప మరియు బచ్చమ్మ. శ్రీ వైష్ణవ మతానుచరులు. తమకు జన్మించిన ఏకైక పుత్రునికి తమ కులదైవం వెంకటపతి పేరుపెట్టాలని తిమ్మప్పగా నామకరణం చేశారు.

తిమ్మప్పకు ఒకసారి భూగతమైన అపారమైన ధనరాశి కనబడటం చూపి, అతనిని ప్రజలు అదృష్టవంతునిగా పిలిచారు. కనకడు తనకు దొరికిన పదార్థాన్ని దుర్వినియోగం చేయకుండా కాగినెలెలో ప్రసిద్ధ ఆదికేశవ దేవాలయాన్ని నిర్మించాడని చెప్పబడుతోంది.

చాడ మరియు బంకాపుర స్థానిక నాయకుడైన కనకడు బాల్యంనుండే యుద్ధ ప్రవీణుడయ్యాడు. ఒకసారియుద్ధ రంగంలో తీవ్రంగా గాయపడిన కనకడు అధికారం మరియు మొత్తానికి జీవన అనిశ్చితి గురించి జిగుప్స చెంది లెఖిక సుఖాలను వదలేసి, దాస మార్గాన్ని అనుసరించి కనకదాసుగా ప్రసిద్ధికెక్కాడు.

కనకదాసు ఒక భక్తి సాదువుగా సమాజంలోగల మంచి-చెడు, ఉన్నత-నీచ పరిభావనలను నిర్మూలించడానికి పోరాడినారు. ఢాంభిక భక్తిని విమర్శించారు. నిజమైన భక్తిమార్గంతో ప్రజలు దైవసాన్నిధ్యాన్ని పొందవచ్చునని బోధించారు. భక్తి మార్గపు సరళత్వాన్ని చూపారు. ముఖ్యంగా దైవ సాక్షాత్కారికి ఉన్నత కులంలోనే జన్మించి ఉండాలనెడి అర్హతను ప్రతిపాదిస్తున్న పౌరోహిత వర్గాలను తమ కీర్తనల ద్వారా కడిగిపారేశారు

కనకదాసు ఒక భక్తి కవియైయుండి అసంఖ్యాకమైన సంకీర్తనలతోపాటు చాలా సాహిత్య గ్రంథాలను రాశారు. అవి మోహని తరంగిణి, నళచరిత్ర, రామధాన్య చరిత్ర మరియు హరిభక్తసారం ముఖ్యమైనవి.

**భక్తి మార్గపు పరిణామాలు**

హిందూ ఆచారాల, సంస్కరణలు హిందూ-ముస్లింలలో మధుర భాందవ్యాన్ని కల్పించడం, భక్తి మార్గపు రెండు ముఖ్య ఉద్దేశ్యాలుగా కలవు. హిందూ సమాజంలో అనేక లోపాలను భక్త సంస్కర్తలు సరి చేసారు. భారతదేశ ప్రాంతీయ భాషలు వికాసం చెందాయి. వారు దేశ భాషలలో రచించి, వాటి అభివృద్ధికి సహాయపడ్డారు. ఇది భారతీయ సంస్కృతి వికాసానికి కారణమయింది.

**మీకిది తెలిసుండనీ :**

భక్తి మార్గాలలో సన్యాసులు వారు పాటలను పాడే భాషలోన కీర్తనలను భజనలను రచించారు. దీని వలన భారతీయ భాషలలో దేశ సాహిత్యం అభివృద్ధి చెందింది. హిందిలో సూరదాస్‌రు **సుర్‌సాగర్** తులసీదాసు **రామచరిత మానస్** ను రచించారు. మరాఠ భాషలో **అభంగాగళు** అను కీర్తనలతో పాటు జ్ఞానదేవర **జ్ఞానేశ్వరి** అను కావ్యాలు రచించబడ్డాయి.

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరియైన పదాలతో పూర్తి చేయండి**

1. భక్తి అంటే దేవునిపై శుద్ధ ________________ .
2. రమానందుని శిష్యులలో ప్రసిద్ధ చెందినవారు ________________ .
3. కబీరు అనుచరులను ________________ అని పిలుస్తారు.
4. శ్రీ చైతన్యుడి ఆధ్యాత్మిక చింతన సంగ్రహణ ________________ .

**II. కింది ప్రశ్నలకు మిత్రులలో చర్చించి సమాధాన మివ్వండి**

1. కబీరుని బోధనలేవి?
2. సిఖ్ఖులు ఎవరు ? వారి పవిత్ర గ్రంథం ఏది?
3. పురందరుడు భక్తిని గురించి ప్రస్తావించిన అంశాలను వివరించండి.
4. భక్తి ఉద్యమం వలన కలిగిన పరిణామాలు ఏవి?

**III. కార్యాచరణాలు:**

1. భక్తి సంస్కర్తల జీవిత చరిత్రలను తెలుసుకోండి.
2. మీ పాధ్యాయుల నుంచి సంస్కర్తల పూర్తి వివరాలను తెలుసుకోండి.

**IV. కార్య ప్రణాళికలు :**

1. భక్తి ఉద్యమ సంస్కర్తలలో ఒకరి గురించి విపులంగా ఒక ప్రణాళికను తయారు చేయండి.
2. కనకదాసు, పురందరదాసు కీర్తనలలో ఉన్న విలువలను గురించి ఉపాధ్యాయులతో చర్చించండి.
3. కనకదాసు, పురందరదాసు కీర్తనలను పాడండి, తెలుసుకోండి.

©KTBS Not to be republished

# అధ్యాయం-7
# మధ్యయుగంలో యూరోప్

**ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.**

- *మధ్యయుగంలో యూరోప్ స్థితిగతులు*
- *భూస్వామ్య పద్ధతి అర్థం*
- *భూస్వామ్య పద్ధతి వివిధ రూపాలు*
- *భూస్వామ్య పద్ధతి గుణదోషాలు*
- *భూస్వామ్య పద్ధతి పతనం*

**రోమన్ సామ్రాజ్య పతనం**

సా.శ.పూ. 395 వరకు ఏకీకృతమైన రోమన్ సామ్రాజ్యం తరువాత రెండు సామ్రాజ్యాలైంది. సా.శ.పూ. 395 నుండి 476లో రోమ్యులస్ ఆగస్టులస్ పదవీచ్యుతి వరకు పశ్చిమ సామ్రాజ్యం ఉనికిలో ఉండేది. సా.శ.పూ. 395 నుండి 1453 వరకు తూర్పు రోమన్ సామ్రాజ్యాన్ని **బైజాంటైన్** సామ్రాజ్యం అని పిలువబడేది. సా.శ.పూ 5వ శతాబ్దం నుండి 15వ శతాబ్దం వరకు యూరప్ యొక్క మధ్యయుగంగా గుర్తించబడింది. పశ్చిమ రోమన్ సామ్రాజ్య పతనంతో మధ్యయుగ ప్రారంభాన్ని గుర్తించబడింది. సాధారణంగా టర్కులు కాన్‌స్టాంటినోపల్‌ను సా.శ.పూ. 1453 లో వశపరచుకొన్న సంవత్సరాన్ని మధ్య యుగపు చివరిదిగా భావించబడింది.

మొదటి మొత్తం మధ్యయుగాన్నే అంధకార యుగంగా పిలువబడేది. మధ్యయుగాన్ని ప్రారంభ, మధ్య మరియు చివరి అను మూడు కాలాలుగా విభజించిన తరువాత ప్రారంభకాలాన్ని మాత్రం ఈ విధంగా గుర్తించబడింది.

గ్రీస్ నగర రాజ్యాల విధానంలోనే రోమ్ కూడా **పెట్రిషియన్‌లు** అను జమీన్దారి పాలక వర్గ పట్టులో ఉండేది. రాజకీయ హక్కులన్నింటిని సెనెట్ పేరుతో వారు కేంద్రీకరించుకున్నారు. రోమ్‌లోని పేదలను ప్లెబియన్‌లు అని పిలిచేవారు. వారికి ఎటువంటి రాజకీయ హక్కులు ఉండేవికావు. వారు బానిసలుగా ఉండేవారు.

బానిసత్వం పేరుతో పరిపాలించు బానిసత్వ యజమానులు బానిసలను తమ ప్రైవేట్ ఆస్తిగా చేసుకొన్నారు. బానిసల శ్రమను ఈ యజమానులు దోచుకునేవారు. ప్రతి బానిస కూడా ఒక నిర్దిష్ట యజమాని ఆస్తి అయ్యాడు. బానిసల పని చాలా నికృష్టంగా ఉండేది. భీతితోనే పనిచేయాల్సివుండేది. కళలు, సంస్కృతి మరియు తత్వ జ్ఞానం లాంటివన్నియు బానిసల శ్రమవల్లనే సాధ్యమయ్యేవి. ఎందుకనగా, బానిసలు శ్రమించేవారు అలాగే బానిసల యజమానులు విశ్రాంతిగా ఉండేవారు.

రోమన్ సామ్రాజ్య పతనానంతరం యూరప్‌లో మధ్యయుగం ప్రారంభమైంది. గ్రీస్, రోమన్ల సత్యయుత సాంస్కృతిక సాధనల తరువాత ఒక వెయ్యి సంవత్సరాల ఐరోపా చరిత్రలో సాంస్కృతికంగా

©KTBS Not to be republished

శూన్యత కనబడింది. దానిని అంధకారయుగం అనికూడా పిలుస్తారు. అది ప్రపంచ చరిత్రలో మహత్తర స్థిత్యంతర కాలం. ఈ కాలంలో సంపన్న వర్గాల పుట్టుకలో భూస్వామ్య పద్ధతి ఉదయించింది.

**భూ స్వామ్య పద్ధతి**

రోమ్ సామ్రాజ్య పతనాంతరం యూరప్‌లోని అనేక దేశాలలో రాజకీయ స్థిరత్వం కోల్పోయింది. రోమ్ చక్రవర్తి చార్ల్‌మన్ మరణాంతరం పరిస్థితి ఇంకా తీవ్రమయింది. రాజకీయ స్థిరత్వం లేక ప్రాణ, ఆస్తి-పాస్తులకు రక్షణ, లేకుండా పోయింది. ఇలాంటి సందిగ్ధ పరిస్థితులలో కొత్తరాజకీయ మరియు ఆర్థిక వ్యవస్థ పశ్చిమ యూరఫ్‌లో ఉదయించింది. ఇదే భూస్వామ్య వ్యవస్థ(ఫ్యూడలిజం).

> **కార్యాచరణం:**
> మీగ్రామంలో గ్రామలెక్కాధికారిని సందర్శించి భూమి యజమాన్యం విధానం గురించి వివరాలు సేకరించండి.

భూస్వామ్య పద్ధతి సాంఘిక రాజకీయ ఆర్థిక జీవనానికి పునాది. భూస్వామ్యం లేక వ్యవసాయ భూమి దీని ఆధారం మధ్యయుగంలో ఒక వ్యక్తి స్థాన మానం అతనికివున్న భూ ప్రమాణం మీద ఆధారపడి వుండేది. వారి ఆధాయానికి మూలం భూమి. సహజంగా ఆ సమయంలో రోజు తనవ్యాప్తికి వచ్చే భూమికి యజమాని అయ్యేవాడు. రాజు భూమిని నోబలరిసు (భూస్వాములకు) పంచేవాడు. భూస్వాములు కౌలుదారులకు భూమిని ఇచ్చేవారు. మొత్తం మీద భూస్వామ్య పద్ధతి నిర్ధిష్ట సేవలను పొందడానికి పుట్టుకొన్న ఒక వ్యవస్థ. భూ స్వామ్య పద్ధతి శక్తివంతులకు మరియు అశక్తి మంతులకు మధ్య ఏర్పడిన ఒక ఒప్పందం అనవచ్చు శక్తి పంతులు భూమి యజమాని అయువుండేవారు. వారిని ధనవంతులు అని పిలిచేవారు. శక్తి వంతునినుంచి భూమిని సాగుచేయడానికి తిసుకొన్న అశక్తివంతున్ని కౌలుదారులు అని పిలిచేవారు శక్తివంతమైన నోబల్ అశక్తున్ని రక్షించే బాధ్యతను కలిగివుండేవాడు అశక్తునినుంచి నిర్దిష్ట సేవలను పొందేవాడు.

ప్రముఖంగా భూస్వామ్య వ్యవస్థ పరస్పరం ఇచ్చిపుచ్చుకోనె వ్యవస్థ మధ్యయుగంలో యురోప్‌లోని అన్నివర్గాలలో, సంఘ సంస్థలలో ఈ వ్యవస్థను అనుసరించారు. అయితే ఈ వ్యవస్థలో స్వరూపాలు, విధానాలు ఒకే విధంగ వుండలేదు.

**భూస్వామ్య పద్ధతి స్వరూపాలు మరియు విధానాలు**

వ్యవసాయదారుడు పొందిన భూమిని ఉంబలి అని పిలిచేవారు. ఈ వ్యవస్థ రెండు ప్రమాణవై ఎన సంప్రదాయ విధి విధాలను కలిగివుంది. మొట్ట మొదటిది పదగ్రహణం (Investiture).. అ విధానంలో యజమాని కౌలుదారునికి న్యాయరక్షణకు భరోస ఇచ్చేవాడు. భూమి ఇచ్చేటప్పుడు రెండవ విధానం గౌరవార్పణం (Homage) (అధికారాన్ని న్యాయబద్ధంగా కల్పించేది) ఈ విధానంలో రైతు మరియు స్వామి సేవను కలిగివుండేవాడు. నోబల్‌లలో అనేక వర్గాలుండేవి. దీనిలో ప్రముఖవైనవి. డ్యూక్, అర్ల్, బ్యారెన్స్ మరియు నైట్స్ మొదలైనవి. కౌలుదారులు రైతుల సహాయంతో వ్యవసాయం

©KTBS Not to be republished

చేసేవారు, కౌలుదారుని జీవనాధారానికి కావలసిన భూమిని వారు పని చేసినంత కాలం ఇచ్చేవారు. వీరికి డబ్బుల రూపంలో జీతం ఇచ్చేవారు కాదు.

**భూస్వామ్య వ్యవస్థ పరిణామాలు**

స్వతంత్రులైన రైతులు సాగుచేయడానికి కొంత భూమి కల్గియుండేవారు. అలాగే వస్తురూపంలో అద్దె చెల్లించేవారు. మిగిలిన వారు తమ జీవనం గడపడానికి కొద్ది ప్రమాణపు భూమిలో పనిచేస్తూ జమీనుద్దారుల భూమిలో వెట్టిచాకిరి చేయాల్సివచ్చేది. ప్రభుత్వంలో భాగమైన వారు పరిపాలించు వర్గాల నుండి వచ్చేవారు. సైన్యశక్తిలో వారికి ఆధిపత్యం ఉండేది. అందువలన రాజకీయ మరియు ఆర్థిక శక్తి ఒకే వర్గం చేతిలో ఉండేది. గ్రామాలలో న్యాయం లార్డ్స్ జాగీర్ల **మెమోరియల్** కోర్టుల్లో ఉండేది.

సరళము మరియు సిద్ధమైన పరిపాలన వ్యవస్థ భూస్వామ్య వ్యవస్థ బహుమానము, మనష్యుల రక్షణ మరియు విశ్వాసం ఈ వ్యవస్థలో చూడవచ్చు. నోబల్స్ మిలిటిరి సేవను కౌలుదారుల మీద నుండి పొందేవారు. అందుకే పరిపాలన వర్గం ఇష్టం వచ్చిన రీతిలో నడుచు కోవడానికి సాధ్యంకాలేదు. ఆర్థిక వ్యవస్థలోను ప్రగతి పరమైన అభివృద్ధిని చూడవచ్చును. బార్‌చేరియన్‌లను అట్టహాసంగా నిలువరించడం జరిగింది. ముఖ్యంగా మనుష్యలు తమ హక్కులు, బాధ్యతను మరియు కర్తవ్యాలను ఈ వ్యవస్థనుంచి తెలుసుకొన్నారు. దీనితోపాటు ఇంగ్లండ్ , ఫ్రాన్స్ మరియు జర్మనీలలో సాహిత్య అభివృద్ధిని ఈ వ్యవస్థ ప్రోత్సహించింది. విశేశ బహుమానము ఏమనగా నియమావళి (చట్టాలు) రచన. ఈ నియమానుసారం నోబలరు శిక్షణ తీసుకునేవారు. దీనినుంచి నోబలరు, మహిళలలను క్రైస్తవ మతమును రక్షించింది.

ఈ వ్యవస్థ పరిణామం నుంచి ఉన్నత ప్రభువర్గాలు పుట్టాయి. ప్రభువర్గ కౌలుదారులు మరియు ధనవంతుల మధ్య వాదా-వివాదాలు ప్రారంభమయ్యాయి. ఈ వివాదాల నుంచి భూ స్వామ్య పద్ధతి ఒప్పందాలు రద్దయ్యాయి. కొంతమంది నోబలరు ప్రభువుకు పైపోటి ప్రారంభమయింది. అనేక మంది దేశద్రోహులయినందు వలన తమ ప్రాంతానికి ముప్పు ఏర్పడింది. చివరికి న్యాయ వ్యవస్థ కూడా దోష పూరితమైంది. దీనితోపాటు చర్చి మరియు రాజ్యాల మధ్య కలహాలు ఏర్పడ్డాయి.

**భూ స్వామ్య వ్యవస్థ పతనం**

సా.శ. 15వ శతాబ్దం వరకు అనేక ఘటనలు ఈ వ్యవస్థ పతనానికి కారణమయ్యాయి. ఇంగ్లండ్, ఫ్రాన్స్, స్పెయిన్ దేశాలలో పుట్టిన శక్తివంతమైన రాజుల నుంచి భూస్వామ్య వ్యవస్థ విధానం (సౌదము) కూలి పోవడానికి కారణమయింది. ప్రాంతీయ భాషల అభివృద్ధి, జాతీయ మనోభావన, రాజుల నిరంకుశ పరిపాలన, ఆకాంక్ష, భూస్వామ్య వ్యవస్థ పతనానికి కారణమయినాయి. ప్రేలుడు పదార్థాల ఉపయోగం భూస్వామ్య కోటలను నాశనంచేసి, వారి శక్తిని తగ్గించింది. మరో ప్రక్క మధ్యయుగంలో క్రైస్తవ మతయుద్ధాలు వ్యవస్థ వినాశనానికి కారణమయినాయి. ముందు యూరప్ సుధారణలు మరియు పునరుజ్జీవన ఉద్యమం భూస్వామ్య వ్యవస్థ నాశనానికి కారణమయినాయి.

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. యూరొప్‌లో సాంస్కృతిక శూన్యతను ______________ యుగమంటారు.
2. భూమి యజమానితనము పొందినవారిని ______________ అంటారు.
3. కౌలుదారు పొందిన భూమిని ______________ అని పిలుస్తారు.
4. భూమిని కౌలుకు తీసుకొన్న బలహీన వ్యక్తిని ______________ అంటారు.

**II. కింది ప్రశ్నలకు సమాధానం రాయండి.**

1. భూ స్వామ్య పద్ధతి అనగా నేమి?
2. భూ స్వామ్య పద్ధతి గుణ, దోషాలు పట్టీ చేయండి.
3. భూ స్వామ్య వ్యవస్థ పరిణామాలను వివరించండి.
4. భూ స్వామ్య పద్ధతి పతనానికి గల కారణాలు వ్రాయండి.

**III. కార్యాచరణం**

భూస్వామ్య వ్యవస్థ గురించి వ్యాస రచన పోటీ ఏర్పరచండి.

©KTBS Not to be republished

# అధ్యాయం-8

# ఆధునిక యూరోప్

**ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.**

- *పునరుజ్జీవనానికి కారణాలు, పరిణామాలు*
- *భౌగోళిక అన్వేషణలు, పరిణామాలు*
- *మత సంస్కరణోద్యమానికి కారణాలు, పరిణామాలు*
- *పారిశ్రామిక విప్లవం, పరిణామాలు*

## పునరుజ్జీవనం (The Renaissance)

ప్రాచీన యూరప్‌లోగల పశ్చిమ రోమన్ సామ్రాజ్యం సా.శ. 5వ శతాబ్ధంలో అనాగరికుల దాడి వలన నాశనమయింది. ఇలాంటి దాడుల వలన క్రైస్తవ మతాన్ని రక్షించుకోవడానికి రోమన్ క్యాథొలిక్కులు పోప్ నాయకత్వంలో సంఘటితులైరి. దానితోపాటు తమహితాసక్తిని కాపాడుకోవడానికి చర్చిలు ప్రజలలో మౌఢ్యాన్ని నింపు పనులుచేశాయి. మొత్తానికి వాటి పరిణామం వలన అన్ని రంగాల ప్రగతి క్రుంగి పోయింది. ఈ నేపథ్యంలో మొత్తం కాలాన్ని చీకటి యుగంగా పిలువబడింది బలహీనవైఎన రాజ ప్రభుత్వం ఫలితంగా భూస్వామ్య రాజులు ప్రవర్ధమానంలోనికి వచ్చారు. యూరప్‌కు చెందిన మధ్యమ మరియు కిందివర్గంలోని సమాజం దద్దరిల్లిపోయింది. 15వ శతాబ్ధం మధ్యభాగంలో నూతన యుగం ప్రారంభమైంది.

**అర్థం** : ల్యాటిన్ భాషలోని రినెసెరె అను పదం నుండి రినైసాన్స్ అను ఇంగ్లీష్ పదం రూపుగొంది. రినైసాన్స్ అనగా పునర్జన్మ లేదా పునరుజ్జీవనం లేదా నవోదయం అని అర్థం. ప్రాచీన గ్రీకు మరియు ల్యాటిన్ సాహిత్య పునర్ చదవడంతో ఏర్పడిన బౌద్ధిక వికాసాన్ని పునరుజ్జీవనం అంటారు. ఈ వికాసంతో యూరప్‌కు చెందిన ప్రజా సరళం, విచారశీలం, మనవీయం మరియు విజ్ఞాన చింతనలో ప్రగతిని సాధించి, చీకటి యుగాన్ని అంతంచేసి, ఆధునిక యుగాన్ని ప్రారంభించారు.

**పుట్టుక** : మధ్యయుగపు ఇటలీకి తనదే అయిన గొప్ప సాంస్కృతిక వైభవం ఉండేది. ఇటలీలోని సంపన్న నగరాలైన రోమ్, వెనిష్, జెనీవాలలో ల్యాటిన్ సాహిత్య అధ్యయనానికి అనుకూలకరవైఎన వాతావరణం ఉండేది. యూరఫ్‌లో జరిగిన విప్లవం మరియు ఆక్రమణల వలన యూరప్‌కు చెందిన ఇతర భాగాలలో బుద్ధి జీవులు అనగా కవులు, విజ్ఞానులు, చిత్రకారులు, మానవతావాదులు, విచారశీలులు ఇటలీలోని సంపన్న నగరానికి చేరుకున్నారు. అందువలన పునరుజ్జీవనం మొదటిసారి ఇటలీలో ప్రారంభమైన తరువాతి రోజులలో యూరప్‌కు చెందిన ఇతర భాగాలకు విస్తరించింది.

**కారణాలు**

1. మధ్యయుగం అంతం సమయానికి యూరప్‌కు చెందిన పీటర్ అబ్ లార్డ్, రోజర్ బెకన్, జాన్ వైక్లిక్ మొదలగు విచారశీరులు క్యాథొలిక్ చర్చియొక్క మూఢ నమ్మకాలు మరియు పెత్తనాన్ని ప్రశ్నించడం ద్వారా తరువాతి ఉద్యమానికి దారి అయింది.

©KTBS Not to be republished

2. సా.శ. 1453లో ఆటోమన్ తురుష్కులు రోమన్ సామ్రాజ్య వ్యాపార మహాద్వారమైన కాన్ స్ట్యాంటినోపల్ నగరాన్ని ఆక్రమించారు. టర్కుల శోషణ సహించలేక అక్కడున్న బుద్ధిజీవులు తమ గ్రంథాలతోపాటు ఇటలీలాంటి దేశాలలో స్థిరపడి పునరుజ్జీవనానికి కారకులైరి.

3. సా.శ. 1455లో జర్మనీకి చెందిన గుటన్ బర్గ్ అను నతడు ముద్రణాయంత్రాన్ని కనిపెట్టాడు. దానివలన యూరప్ అంతటా జ్ఞాన ప్రసార వేగం పెరిగింది.

4. యూరప్ లోగల బుద్ధి జీవులకు రాజులు, పోప్‌లు, సంపన్నులు ఆశ్రయమిచ్చారు. పోప్ 13వ నికోలస్ పోప్ 10వ లియో ఫ్లారెన్స్‌కు చెందిన వెండెసి కుటుంబం, రాణి 1వ ఎలిజబత్ మొదలగువారు జ్ఞానాభివృద్ధికి అవకాశం కల్పించారు.

5. యూరప్‌లో ప్రారంభమైన భౌగోళిక అన్వేషణలు మరియు మత యుద్ధాల వలన యూరోపియన్లకు తూర్పు దేశాల పరిచయం అయింది. ఈ క్రొత్త ప్రదేశాల వలన జ్ఞానం మరియు సంపదను పొంది, వాటిని పునరుజ్జీవనానికి ఉపయోగించారు.

పునరుజ్జీవన పదానికి అర్థం పునర్ జన్మ లేదా పనర్ జాతృతి ఇది యూరోప్‌లో మధ్యయుగం చివరిలో ఏర్పడిన అన్ని బౌద్ధిక మార్పులను ఒక్కటిగా సూచించు పదం అని అనవచ్చు 14, 15వ శతాబ్దంలో పశ్చిమ యూరోప్‌లు కళ వాసతుశిల్పం మతం, తత్వశాస్త్రం. విజ్ఞానం, రాజకీయ విషయాలు అభివృది చెందడాన్ని సూచిస్తాయి. ఇటలీలో జ్ఞాన పునరుజ్జీవన విప్లవం మొదటి ప్రారంభమయినది తరువాత అది యూరోపియనుల ఇతర భాగాలకు వ్యాపించింది. అందువలన ఇటలీని పునరుజ్జీవనపు పుట్టనిల్లు అని పిలుస్తారు.

**పునరుజ్జీవన లక్షణాలు**

1. పునరుజ్జీవన కాలంలో ప్రజల దృష్టి మధ్యయుగం కంటే భిన్నంగావుండేది ప్రపంచం మానవులను గురించి ప్రజల అభిప్రాయంలో మార్పు కలిగింది. దీనినే మానవతావాదం అని పిలిచారు మానవతావాదులు ఉత్కృష్ట సాహిత్యం గురించి ఆసక్తి కలిగి వుండిరి. మానవ జీవనానికి సంబంధించిన విహాయాలకు ప్రాధాన్యతను ఇచ్చు ప్రయత్నాలు నడిచాయి.
2. పునరుజ్జీవన కాలంలోని రచయితలు ఇంగ్లీష్, ఇటాలియన్, జర్మన్ భాషలలో రచించిన సాహిత్యం ప్రఖ్యాతిగాంచింది.
3. ఆర్థిక, సామాజిక జీవనంలో మార్పులు కలిగాయి వ్యవసాయ జీవనం వాణిజ్యం, పారిశ్రామిక రంగాలలో మార్పులు కలిగాయి. సామాజిక సంబంధాలలో మౌలికంగా మార్పులను కలిగించాయి.
4. పునరుజ్జీవన ముఖ్య లక్షణం ఏమిటంటే ప్రజల ప్రసిద్ధ సంస్కృతిని గురించిన ఆసక్తి ఏది శ్రేష్టం అనిపించుకమంటుందో దానినే అనుకరించు. ప్రవృత్తి. దీనినే శ్రేష్టానుకరణం అని అంటారు.
5. పునరుజ్జీవన లక్షణాలు మొట్ట మొదటి ఇటలీలో కనిపించాయి. దీనికి కారణం గ్రీకు, రోమన్ విద్వాంసులు ఇటలీకి వచ్చి స్థిరపడ్డారు.

©KTBS Not to be republished

### పునరుజీవన సాహిత్యం

ఇటలీ అనేక సాహితీవేత్తల పుట్టినిల్లుగా ఉండేది. ఫ్రాన్స్, ఇంగ్లాండు, జర్మనీ స్పెయిన్ దేశాలు కూడ అనేక సాహిత్య సుధను పోత్సహించాయి. ఈ కాలం సాహిత్య ధర్మం నుంచి లౌకిక విషయాలవైపుకు మరలింది. మానవుని దేహం మొదలైన విషయాలను గురించి రచించారు. ల్యాటిన్ భాషకు బదులు యూరోపియనుల ప్రాదేశిక భాషలు ఆచరణలోనికి వచ్చాయి.

### పెట్రార్క్ : (సా.శ. 1304 - 1374)


పెట్రార్క్

హెట్రార్క్‌ను పునరుజ్జీవన పితామహుడు అని పిలుస్తారు. ఇతను సుమారు 200 ల్యాటిన్ గ్రీకు భాషలలో రచించిన హస్తప్రతులను సంగ్రహించారు. ఆఫ్రికా ఇతని ప్రసిద్ధ కావ్యం ఇది ల్యాటిన్ భాషలో కలదు. అనేక గీతాలు, సానెట్‌లను రచనలలో ప్రఖ్యాతి చెందారు మానవుడు భూలోకాలలో కనిపించు సుఖ దుఃఖాల దీర్ఘ చింతనను హెట్టార్క్ కవితలలో చూడవచ్చు.

బొకాషియో ఇటాలియన్ భాషలో రచించిన నూరు కథల సంగ్రహణమే డెకమెరాన్ డాంటే రచించిన ప్రసిద్ధ కృతి డివైన్ కామెడి ఇంగ్లాండు ఛాసర్ రచించిన క్యాంటర్ బరిటీల్స్ స్పెయిన్ సర్వారిటిస్ రచించిన డాన్ క్విక్సాట్ ఇంగ్లాడులో థామస్‌మోర్ రచించిన యుటోపియా ప్రసిద్ధి కావ్యాలూ ఇదే విధంగా ఇంగ్లాండుకు చెందిన షేక్స్‌పియర్ ఒక గొప్పకవి నాటక రచయిత అతను ప్రసిద్ధ దుఃఖ సుఖాంత సాహిత్యంను రచించారు. లండన్‌లో స్థాపించిన సైంట్ పాల్ పాఠశాల నూతన జ్ఞాన అధ్యయనానికి కేటాయించబడింది.

### పునరుజ్జీవన కాలంలో కళలు (వాస్తుశిల్ప, శిల్పకళలు)

ఈ కాలంలో కళలు అత్యంత సరళంగానూ, స్వాభావికంగానూ ఉండేది పౌరాణిక వ్యక్తులు దేవపుత్రుడు ఏసుక్రీస్తు, వారి శిష్యులను మానవ సహజ భావనలను శిల్ప చిత్రాలలో కళాకారులు చిత్రించారు.


పునరుజ్జీవన కాలపు చిత్రం

16వ శతాబ్దంలో ఇటలీలో అనేక కళాకారులు వుండిరి మైఖలేంజల్, రాఫెల్, లియోనార్డ్-డ-విన్స్ టిటియాన్ అను ప్రముఖ కళాకారులు వుండిరి. ఆడం, ఆఖరి తీర్మానం లియోనార్డ్ -డ-విన్సి లాస్ట్‌సప్పర్ మొనాలిసా రాఫెల్ సిస్టైన్ మడొన్న టిటియాస అసంప్షన్ ఆఫ్ వర్జిన్ అనునవి ముఖ్యమైన వర్ణచిత్రాలు కలవు.

©KTBS Not to be republished

**పునరుజ్జీవన కాలంలో విజ్ఞానం : (ఆధునిక విజ్ఞాన జననం)**

పునరుజ్జీవన కాలంనుండి ఆధునిక విజ్ఞానం ప్రారంభమయింది, విజ్ఞానం, మతం మూఢ నమ్మకాలను తోసి పుచ్చి కొత్త పరిశోధనలను ప్రకటించింది. మానవుని గురించి తెలుసుకొను విషయం ఈ కాలంలో నూతన ఆవిర్భావానికి నాంది అయింది. మధ్యకాలంలో ప్రజలు దేనిని ప్రశ్నించకుండా అన్నింటిని ఒప్పుకున్నారు అవశ్యకత ప్రశ్నించు మనోభావన పెరిగినట్లే వైజ్ఞానిక పరిశోధనలు పెరిగాయి ఫ్రాన్సిస్ బేకన్‌ను ప్రాచీన వైజ్ఞానిక తీర్మానాలు పరిపూర్ణ జ్ఞానాన్ని ప్రతిపాదించడంతో పాటు ప్రకటించారు. ముందు ప్రశ్నించు అను విషయాన్ని గురించి తెలెయచేశారు. పోలెండుకు చెందిన కోపర్నికస్ గ్రీసుస్ టాలెమియా భూకేంద్ర వాదాన్ని అబద్దమని చూపించి, గ్రహాలసౌరకేంద్ర సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు.

**కెప్లర్**


కెప్లర్

కెప్లర్ ఒక జర్మన్ విజ్ఞాని. గ్రహాలు సూర్యుని చుట్టూ అండాకారంలో తిరుగుతాయని తెలియ చేశారు.

**గెలీలియో**


గెలీలియో

గెలీలియో టెలిస్కోపును కనుగొన్నారు. కోపర్నికస్ చెప్పిన విషయాలను తోసిపుచ్చి గ్రహాలను గురించి అనేక విషయాలను తెలియచేశారు. అందువలన రోమన్, చర్చి ఒత్తిడికి లొంగి తన మాటలను వాపస్ తీసుకున్నాడు.

**న్యూటన్**


న్యూటన్

న్యూటన్ గురుత్వాకర్షణకు నియమాలను కనిపెట్టాడు అదే విధంగా అంతరిక్షంలో అన్ని గ్రహాలు గురుత్వాకర్షణకు లోబడివున్నాయని తెలిపారు.

రసాయన శాస్త్రం, వైద్యశాస్త్రం, దేహరచనా శాస్త్రం గురించి ఎక్కువ ఆసక్తిని చూపించారు అండ్ర్యువసాలియస్ శరీర శస్త్ర చికిత్సను చేసి అస్తిపంజరం, మాంస ఖండాలు మొదుడు, జీర్ణాశయం, జననేంద్రియాలను పరిణామకారి చికిత్సను చేయవచ్చున్న విషయాలను దేహరచనాశాస్త్రం గురించి వైజ్ఞానిక గ్రంథాన్ని రచించారు.

**పునరుజ్జీవన పరిణామాలు**

1. పునరుజ్జీవనం యూరప్ యొక్క మధ్యయుగపు అజ్ఞాన చీకటిని అంతంచేసి ఆధునిక జ్ఞానాన్ని పరిచయం చేసింది.

©KTBS Not to be republished

2. పునరుజ్జీవనం మత సంస్కరణలకు నాంది అయింది. క్యాథోలిక్ చర్చి మూఢనమ్మకాలు మరియు పెత్తందారీని అంతంచేసి మానవీయ మరియు వ్యక్తి స్వాతంత్ర్యానికి ప్రాధాన్యతనిచ్చింది.

3. పునరుజ్జీవన కాలపు కళలు, సాహిత్యం మరియు విజ్ఞాన ప్రగతి విశాలమైన చింతనల అభివృద్ధికి దారి అయింది.

4. పునరుజ్జీవనం మానవుని సహజ కుతూహలం మరియు జ్ఞానదాహాన్ని పెంచి భౌగోళిక అన్వేషణాలకు కారణమైంది.

5. యూరప్ దేశీయ బాషలైన ఇంగ్లీష్, జర్మన్, స్పానిష్, ఫ్రెంచ్, ఇలూలియన్ మరియు ఇతర భాషలు అపారమైన అభివృద్ధి సాధించాయి.

### భౌగోళిక అన్వేషణలు

సా.శ. 16 శతాబ్దాన్ని **భౌగోళిక అన్వేషణల యుగం** అని పిలుస్తారు. మధ్యకాలంలో చివరివరకు యూరోపియనులకు భౌగోళిక జ్ఞానం అంతగా లేదు, తరువాత జరిగిన మార్పులలో యూరోపియనులు ప్రపంచంలోని అనేక ప్రదేశాలకు సముద్ర మార్గాన్ని కనుగొన్నారు కొత్త ఖండాలయన ఉత్తర అమెరిక, దక్షిణ అమెరిక ఆస్ట్రేలియాలు ప్రపంచానికి తెలిశాయి.

### భౌకోళిక అన్వేషణలకు కారణమయిన అంశాలు

1. సా.శ. 1453 తురుష్కులు కాన్‌స్టాంటినోపల్ నగరాన్ని వశపరచుకొనడం వలన తూర్పు పఏమర దేశాల మధ్య వ్యాపారం నిలిచిపోయింది. దీనివలన భారతదేశంనుంచి దిగుమతి చేసుకుంటున్న మసాలా పదార్థాల వలన ఎక్కువ లాభం టర్కు దేశస్థులకు కలిగింది. అందువలన యురోపియనులకు భారతదేశానికి నూతన సముద్ర మర్గాన్ని కనుగొను పరిస్థితి ఏర్పడింది.

2. స్పెయిన్, పోర్చుగల్ దేశాలు సముద్ర వ్యాపారస్తులు అయిన అరబ్బులకు విరుద్ధంగా పోరాడటానికి ఆసక్తి కలిగివుండేవి.

3. కొత్త దేశాలను కనిపెడితే, అక్కడ క్రైస్తవ మతాన్ని ప్రచారం చేయవచ్చు అన్న ఉద్దేశ్యం కూడ కలదు.

4. తూర్పుదేశాలకు సముద్ర ప్రయాణం సాహసానికి ప్రయత్నించడాన్ని యోరోపియనులలో కుతూహలాన్ని కలిగించింది.

5. నావికుల దిక్సూచి ఆస్ట్రోలోబ్ పరికరాలు నావికులకు సముద్రంలో ప్రయాణించడానికి సహాయకారిగా ఉన్నాయి. దిక్సూచి, భూపటాలు నావికులకు సులభంగా లభించాయి.

6. యూరోపియనులు లాభం పొందడానికి చైనాదేశం అనుకూలమైనదని భావించారు.

©KTBS Not to be republished



దిక్సూచి

నావికులు చేరవలసిన ప్రదేశానికి దూరం, మార్గాలను తెలుసుకొనడానికి ఉపయోగించు సాధనం.



ఆస్ట్రోలోబ్

సూర్యుడు, గ్రహాలు నక్షత్రాలు భూమి నుంచి ఉన్న దూరం కాలాన్ని తెలియచేయు సాధనం.

Not to be republished ©KTBS

**భౌగోళిక పరిశోధనలు**

మధ్యయుగం తరువాత భౌగోళిక పరిశోధనలు చేయుచున్న సమయంలో ముఖ్య దేశాలు అయిన పోర్చుగల్, స్పెయిన్ నావికుడైన హెన్రి పంపించిన నావికులు దీర్ఘకాలం ప్రయాణించి ఆఫ్రికా ఖండం పశ్చిమ తీర ప్రాంతాన్ని దక్షిణం వరకు పరిశీలించారు. బార్థలోమియా డయాస్ అను నావికుడు ఆఫ్రికా దక్షిణ భాగాన్ని చేరి దానికి కేఫ్ ఆఫ్ గుడ్‌హోఫ్ అని పిలిచాడు. సా.శ. 1498లో వాస్కోడిగామా ఆఫ్రికాలోని కేఫ్ ఆఫ్ గుడ్‌హోఫ్‌ను చుట్టి హిందూ మహాసముద్రాన్ని దాటి భారతదేశంలోని కల్లికోటను చేరాడు. సముద్ర మార్గం ద్వారా భారతదేశాన్ని చేరాలన్న యురోపియనుల కల నిజమయింది.




ప్రపంచ పటం (క్రొత్త సముద్ర మార్గం)

జెనోవానగర వికుడు క్రిస్టోఫర్ కొలంబస్ స్పెయిన్ రాజు సహాయంతో సా.శ. 1492 లో అట్లాంటిక్ సరుదాన్ను దాటి వెస్ట్ ఇండీస్‌కు చెందిన బహామా ద్వీపాన్ని చేరాడు.

పోర్చుగీసు దేశస్తుడయిన కబ్రాల్ సా.శ. 1500 లో బ్రెజిల్ చేరుకున్నాడు బల్బోవా పద్చిమ జలసంధి దగ్గర పర్వతాన్ని ఎక్కి పశ్చిమవైపు విశాల మహాసముద్రాన్ని చూసాడు ఇదే పెసిఫిక్ మహాసముద్రం కనుగొన్నాడు. మరొక పోర్చుగీసు నావిజుడు ఫర్నినాండ్ మెగల్లన్ భూ ప్రపంచాన్ని చుట్టివచ్చిన మొదటవాడు సుమారు 5 నెలలు ప్రయాణించి సా.శ. 1520 లో దక్షిణ అమెరికాను చేరాడు. ఈస్ట్ ఇంటస్ (ఇండోనేషియా) ద్వీపాల మధ్యనుంచి ప్రయాణించి భూ ప్రదక్షిణ చేసి కేప్ ఆఫ్ గుడ్ హోప్ మార్గం ద్వారా స్పెయిన్‌ను చేరుకున్నారు.

**భౌగోళిక పరిశోధనల పరిణామాలు**

1. యూరోపియన్లు అమెరికా, ఆఫ్రికా, అసియా దేశాలతో నేరుగా సంపర్కం సాధించి అపారమైన సంపద పొందడమే కాకుండా జ్ఞానాన్ని సంపాధించారు.
2. వలస ప్రాంతాలు యూరోప్ కంపెనీలకు కావలసిన ముడి పదార్థాలకు నిలయం అయినందువలన యూరోపియన్ కంపెనీలు ఐశ్వర్యవంతమయ్యాయి.
3. ఐరోపా దేశాలలో పెట్టిబడి పెట్టడానికి పోటి ఏర్పడి పారిశ్రామిక విప్లవానికి దారి తీసింది.
4. క్రైస్తవ మత ప్రచారకులు ప్రపంచలోని అన్ని దేశాలకు వెళ్ళి మత ప్రచారాన్ని ప్రారంభించారు.
5. వలస స్థాపరాలకు మరియు సామ్రాజ్యం విస్తరించడానికి ఏర్పడిన పోటీ దేశీయ-విదేశీయుల మధ్య మన స్పర్థలకు కారణమయింది.
6. మెగల్లన్ యానం వలన భూమి సమతలంగా లేదు. గుండ్రంగా ఉందని ప్రయోగాత్మకంగా నిరూపించబడింది.
7. ఉత్తర అమెరికా ఆర్థికాభివృద్ధికి ఆఫ్రికాలోని నీగ్రో ప్రజలను వినియోగించడం ప్రారంభించినందున బానిసల వ్యాపారం ఉనికిలోనికి వచ్చింది.

## మత సంస్కరణోద్యమం

యూరోప్‌లో ఆధునిక యుగంలో ఏర్పడిన అత్యంత పెద్ద మత ఉద్యమం అంటే రోమన్ క్యాథోలిక్ చర్చి ఏకస్వామ్యాన్ని ప్రశ్నిస్తూ జరిగిన తిరుగుబాట్లే మత సంస్కరణోద్యమం, బహుశః మధ్యయుగం సంస్థలలో చర్చి అత్యంత ప్రధానంగా వుండేది. మత సంస్కరణోద్యమం కొత్తయుగం ఉదయించడాన్ని ప్రకటించింది మార్టిన్ లూథర్ అరంభించిన మత ఉద్యమం మత సంస్కరణోద్యమం అని పేరును పొందింది అ ఉద్యమం క్రైస్తవ మతంలో ప్రొటెస్టెంట్ మతం అను పేరును పొందింది. ఈ ఉద్యమానికి అనేక అంశాలు కారణమయ్యాయి.

©KTBS Not to be republished

**కారణాలు**

1. అనేక క్రైస్తవ సన్యాసులు, పోపులు త్యాగ జీవనాన్ని జీవించడానికి బదులు లౌకిక సుఖంలో మునిగి పోయారు. అనేక మంది నీతి బాహ్యమైన కృత్యాలను నడిపారు. పోపుల దైవ కార్యాలను వదలి రాజకీయాలలో ఆసక్తిని చూపారు ఇటలీకి చెందిన బొకాషియా పోలెండుకు చెందిన ఇరాన్ మస్ ఇంగ్లాండుకు చెందిన జాన్ వైక్లిఫ్ ఇటువంటి కార్యాలను ఖండించారు.

2. మతాధికారులందరూ విద్వాంసులు చర్చిలనమ్మకం విధానాలను విమర్శించు వారికి విరుద్ధంగా వాదించి గెలుచుసామర్థ్యం వీరికి లేకుండెను.

3. మధ్యయుగంలో పావులు చక్రవర్తి మధ్య జరిగిన కలహాలు చక్రవర్తి ఆత్మాభిగౌరవాన్ని కించపరచాయి.

4. జాతీయ ప్రభుత్వాలు పెరిగి ప్రబలమైనాయి, తమరాజ్యంలోని ఆంతరిక వ్యవహారంలో రోమన్ క్యాథలిక్ చర్చి పోపులు కలుగ జేసుకోవడానికి ఇష్టపడలేదు.

5. నవోదయం వలన కలిగిన వైజ్ఞానిక దృష్టి ఆసక్తి యూరోపియనుల ప్రజలలో ఇవి తమ మత సమస్యలకు అన్వయించవచ్చునన్న భావనలకు వచ్చునట్లు చేసింది.

6. మూల (గ్రీకు) భాషలోవుండిన బైబిలును ఇతర భాషలకు అనువాదం చేసిన దానికి చర్చి విరోధించింది.

**మార్టిన్ లూథర్ (1483-1546)**

మార్టిన్ లూథర్ ప్రారంభించిన మత ఉద్యమానికి మత సంస్కరణ అని పేరు వచ్చింది మార్టిన్ లూథర్ క్యాథొలిక్ చర్చి వారి బోధనని తిరస్కరించారు. సా.శ. 1517లో వారు పాపక్షమా పత్రాలను అమ్మడాన్ని చర్చితి వ్యాతిరేహన్ని తెలిపారు. ప్రజలు చేసిన పాపాలకు శిక్షను తగ్గించు అధికారం పోపులకు దేవుని నుంచి లభించినదని ప్రచారం చేశారు. ఏసుక్రీస్తు మత ప్రచారకులు చేసిన మంచి పనులకు ఇటువంటి అధికారం లభించింది. అని క్యాథోలిక్ చర్చివారి అభిప్రాయంగా ఉండేది. ఈ విధంగా పాపక్షమను పొందడానికి వ్యక్తి తసంతట తానుగా లేసేమంచి పనులు చేయాల్సిన సందర్బాలలో ఈ విదంగా చేసిన చర్చికి డబ్బు సంపాదించు మార్గాన్ని అనుసరించి, ఈ పాప క్షమా పత్రాలను అమ్మటం చేశారు. పాపక్షమా పత్రాలు ఇండల్ జన్సస్ చర్చి వాటి అమ్మడాన్ని ప్రబలంగా లూథర్ విరోధించారు. ఈ విధంగా మార్టిన్ లూథర్‌ను అనుచరులకు ప్రొటెస్టెంట్ అని పేరువచ్చింది. జర్మన్ జనాభాలో సుమారు అర్థం వరకు ప్రజలు ప్రోటెస్టెంట్‌లుగా మారారు.



మార్టిన్ లూథర్

©KTBS Not to be republished

మత సంస్కరణ యూరోప్‌లో వేరే మార్గాన్ని అనుసరించింది మతం వాతావరణం కలుషితమైంది యూరోపియనులు ప్రజలందరి మత నమ్మకాలకు ప్రాణం అర్పించారు. వీరందరు బైబిల్ బంధించబడ్డారు. లేదా ఆస్తిహక్కును కోల్పోయారు. రోమన్ క్యాథోలిక్‌లు తమ ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రదేశాలో ప్రొటెస్టెంట్‌లకు కష్టాలను కల్పించసాగారు. క్యాథలిక్ ప్రొటెస్టెంట్‌ల ద్వేషం, పోరాటల ఫలంగా ముప్పై సంవత్సరాల యుద్ధం జరిగింది.

**మత సంస్కరణల పరిణామాలు :**

1. మత సంస్కరణ పరిణామంగా క్రైస్తవ ప్రపంచ ఐక్యతను దెబ్బ తగిలింది. క్రైస్తవ మతం ముఖ్యంగా మూడు శాఖలుగా విభజింపబడింది.
2. యూరోప్‌లోని అనేక దేశాల రాజులు పోపు అధికారనుంచి స్వాతంత్ర్యాన్ని పొందారు.
3. మతసంస్కరణలు జాతీయోద్యమాలకు దారి తీసింది.
4. తమ అధ్యయనంలోనికి తీసుకొన్న చర్చి ఆస్తిని ఆర్థికాభివృద్ధి కోసం వినియోగించారు.
5. దేశీయ భావనలు మరింత బలపడ్డాయి. యూరోప్ రాజులు మత సహానాన్ని అలవరచుకొన్నారు.
6. ఈ ఉద్యమం వలన సాహిత్యం కూడ అభివృద్ధి చెందింది. ప్రాంతీయ భాషలు యూరోప్, ఆసియా ప్రజల మనస్సుపై ప్రభావాన్ని చూపాయి.
7. కాథొలిక్ చర్చిలోనే సంస్కరణలు జరిగి, దాని తరువాత ప్రతి సంస్కరణోద్యమానికి దారి తీసింది.

**ప్రతి సంస్కరణోద్యమం**

ప్రొటెస్టెంట్‌ల మార్గం త్వరగా ప్రభావాన్ని చూపాయి. అన్ని వైపుల వ్యాపించడం ప్రారంభమైంది. దీని వలన క్యాథొలిక్కులు మేలుకొన్నారు. తమ అస్థిత్వాన్ని కాపాడుకోవడానికి సంస్కరణలు అవసరమని తెలుసుకున్నారు ప్రొటెస్టెంట్ వాదం ప్రజల దృష్టిలో పరిణామకారిగా ప్రభావితం చేసింది. ఈ ఘటన చర్చి అస్తి త్వానికి స్థిరపడడానికి పెద్ద నష్టాన్ని కలిగించింది. చర్చిల ప్రతిరక్షణకు వెంటనే ఏదైనా చేయవలసి వుండేది. ఇటువంటి అవసరమే ప్రతిసంస్కరణోద్యమానికి జననిచ్చింది ప్రొటెస్టెంట్‌ల అభివృద్ధిని అడ్డుకొనిరోమన్ చర్చిలకు అయిన నష్టాన్ని సాధ్యమయినంతవరకు సరిచేయాలన్నదే ఈ ఉద్యమ ఉద్దేశ్యంగా ఉండేది. అందువలన చర్చిలలో అంతర్గత మార్పులను చేసి కొన్ని సమస్యలకు కనిపెట్టు ప్రయత్నం జరిగింది అధికార దురుపయోగాన్ని అడ్డుకొనడమైంది చర్చిల పరిపాలన విధానాన్ని సరిపరచడమైంది.

©KTBS Not to be republished

ఈ ప్రతి సంస్కరణోధ్యమ నాయకుడు ఒక స్పానిష్ శ్రీమంతుడు అయిన ఇగ్నేషియస్ లయోలా ఇతడు సా.శ. 1540లో జీసస్ సొసైటీని అంత మొందించాడు ఇతని ముఖ్య గురి రోమన్ క్యాథలిక్ చర్చికి అధికారాన్ని గడిచిపోయిన దాని వైభవాన్ని పున: స్థాపించడంగావుండేది ఈ సంఘం అనుచరులకు విద్య తర్ఫీదును ఇచ్చి, సమాజ సేవకు తమ జీవితాలను అర్పించడమే ఉద్దేశయంగావుండేది.

చర్చి నియమాలను ఉల్లంఘించే వారిపై విచారణ జరిపి శిక్షించుటకు ఇంక్విజీషన్ అను మత విచారణా పద్ధతిని అమలు చేశారు. సా.శ. 1542నుంచి ఇది అమలు లోనికి వచ్చింది అంతేకాకుండా ఇది క్యాథొలిక్కులు ప్రొటెస్టెంటు మతాన్ని స్వీకరించడానికి తప్పించింది.

**పారిశ్రామిక విప్లవం**

వస్తువులను ఉత్పాదించు క్రియలో మానవ శక్తికి బదులు యాంత్రిక శక్తిని వినియోగించిన ప్రక్రియను పారిశ్రామిక విప్లవం అంటారు. ఇది ఈ ప్రపంచ జనజీవనం చూసిన అత్యంత పరిణామకారి విప్లవం. అది 18వ శతాబ్దంలో ఇంగ్లాండులో ప్రారంభమై తరువాత యూరప్ లోని ఇతర దేశాలకు వ్యాపించి ప్రపంచ మంతటా విస్తరించింది.


స్పిన్నింగ్ జెన్ని అను యంత్రం

వలస స్థావరాల వలన వ్యాపారం అభివృద్ధిచెంది సిద్ధవస్తువులకు గిరాకీ ఎక్కువయింది. పూర్వనుంచి అనుసరిస్తున్న ఉత్పాదనా పద్ధతులు అధిక గిరాకీని పూరించడానికి సాధ్యం కాలేదు ఇదే సమయానికి మేధావి వర్గ జాతృతి రకడమే కాకుండా అధికలాభాలను ఆశించడం ప్రారంభమయింది. ఈ విషయాల వలన ప్రిశ్రమలలో పనిచేయుకార్మిక వర్గం ఉత్పాదనా విధానాలను అభివృద్ధి చెందించడానికి ప్రేరేపించారు. 18వ శతాబ్దంలో ఉత్తరార్థ గోళంలో నూతన విధానాలు పారిశ్రామిక రవాణా రంగాలలో మార్పులను కలిగించాయి.

**కారణాలు**

1. పునరుజ్జీవన ప్రభావం వలన ఇంగ్లాండులో వైజ్ఞానిక ఆవిష్కరణలు జరిగి పారిశ్రామిక విప్లవానికి కారణమయింది.

2. భౌగోళిక అన్వేషణల వలన యూరప్‌కు చెందిన బలమైన దేశాలు తమ స్థావరాల నుండి పొందిన అధిక లాభాలను పరిశ్రమలలో పెట్టుబడి పెట్టి విప్లవానికి కారకులయ్యారు.

3. యూరప్‌లో జనాభా మరియు వినియోగదారుల అభిరుచులు పెరిగేకొద్దీ అవసరమైన వస్తువుల గిరాకీ పెరిగి వైజ్ఞానిక పరిశోధనలు అనివార్యమయ్యాయి.

©KTBS Not to be republished

4. ఇంగ్లాండులోని రాజకీయ స్థిరత్వం ఉత్తమ జలమార్గం, సంపర్కం, సహజ వనరులు పారిశ్రామిక విప్లవానికి కారనమైనాయి.

5. యూరప్‌లో మత యుద్ధాల వలన విసుగుచెందిన శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు మరియు చేతివృత్తులవారు ఇంగ్లాండులో స్థిరపడి, పారిశ్రామిక విప్లవంలో పాల్గొన్నారు.

ఇది మొదట ఇంగ్లండులో ప్రారంభమయింది తరువాత ప్రపంచంలోని అనేక దేశాలకు వ్యాపించింది. విప్లవం అంటే సామాన్యంగా రాజకీయ రంగంలో త్వరితగతిన హింసాత్మకంగా కలుగు భారీ మార్పులు అయితే ఇంగ్లాండులో పారిశ్రామిక విప్లవం వల్ల ఈ విధమైన త్వరితగతిన హింసాత్మకవై ఎన మార్పులేవి ఉండలేదు. ఈ మార్పులు ప్రధానంగా క్రమ పద్ధతిలో అవిచ్ఛన్నంగా జరిగాయి అయితే అవి ప్రచార ముక్తంగాను, గొప్పంవిగానుఉండేవి.

సా.శ. 1760 కన్నా ముందు ఇంగ్లాండు వ్యవసాయ దేశంగావుండి ఉన్నిబట్టలు, ప్రత్తితో తయారైన వస్త్రాల పరిశ్రమలు అభివృద్ధి చెందాయి. వ్యాపారం అభివృద్ధి చెందడం వలన సిద్ధ వస్తువులకు గిరాకీ ఎక్కువయింది అయితే అవసరాలకు తగిన విధంగా ఉత్పాదన జరగలేదు చేతిపనివారు ముడి పదార్థాలపై ఎక్కువ పెట్టుబడి పెట్టి ఉత్పాదనా విధానాన్ని త్వరితగతిలో అభివృద్ధిని సాధించడం సాధ్యంకాలేదు. అందువలన కొంతమంది. శ్రీమంతులు చేతి పనివారిని కూలీలుగా నియమించుకొని వారికి ముడిపదార్థాలను ఇచ్చి, వారు పరిశ్రమలలోను, పెద్ద కర్మాగారాలలోనూ పని చేయునట్లు చేశారు. ఆ తరువాత కర్మాగార పద్ధతికి నాంది అయింది. ఈ కర్మాగారాల లోని కార్మికులు ఇక్కడ తయారయిన వస్తువులను అమ్మి, అధిక లాభాన్ని గడించినమా చేతి పనివారు ఇతర కార్మికులు పేదవారి గానే మిగిలిపోయారు.

సా.శ. 1760 నుండి 1830 కాలంలో ఇంగ్లాండులో బట్టల తయారు పరిశ్రమలలో గొప్ప మార్పులు సంభవించాయి. సా.శ. 1764 లో జేమ్స్ హార్‌గ్రీవ్స్ అనునతడు స్పిన్నింగ్ జేన్ అను నూలు యంత్రాన్ని కనుగొన్నాడు కొన్ని సంవత్సరాల తరువాత రిచర్డ్ ఆర్క్‌రైట్ అనునతడు స్పిన్నింగ్ జెన్‌ను అభివృద్ధి చేశాడు. 1769లో నీటి చౌకట్టును కనిపెట్టాడు.

సా.శ. 1779లో స్యామ్యుయల్ క్రాంప్టన్ అనునతడు మ్యూల్ అను యంత్రాన్ని కనుగొన్నాడు. జాన్‌కే అనునతడు ఒక ప్రక్కనుంచి మరొక ప్రక్కకు జరుగు కండెను కనుగొన్నాడు. సా.శ. 1785 లో ఎడ్మండ్ కార్ట్‌రైట్ అనునతడు పవర్‌లూమ్ అను నూలు వస్త్రాలను నేయు యంత్రాన్ని కనుగొన్నాడు. దీని వలన ఎక్కువ బట్టలను స్వల్ప సమయంలో ఉత్పాదించుటకు సాధ్యమయింది.

సా.శ. 1763లో ఎలి విట్నీ అనునతడు కాటన్ జిన్ అను యంత్రాన్ని కనుగొన్నారు. ఈ యంత్రాలను కనుగొనుట వలన నూలు తీయుట, నేయుట పత్తినుంచి గింజలను వేరుపరచటమే కాకుండా త్వరితగతిలో ఉత్పాదానకు కారణమయ్యాయి.

ఆవిరి యంత్రాన్ని కనుగొనడం పారిశ్రామిక విప్లవంలో మరొక మైలురాయి అయింది సా.శ.1705లో థామస్ న్యూకోమెన్ ఒక ఆవిరి యంత్రాన్ని కనుగొన్నారు. సా.శ. 1774 లో జేమ్స్‌వాట్ అనునతడు ఈ ఆవిరి యంత్రాన్ని అభివృద్ధి చేశాడు. సా.శ. 1801 లో రిచర్డ్ ట్రెవెథిక్ అనునతడు

©KTBS Not to be republished

వ్యాట్ ఆవిరి యంత్రాన్ని రైలు బండికి జతపరచి నడుచునట్లు చేశాడు. తరువాత కమ్మిలపై స్వయంగా చలించు ఆవిరి ఇంజన్‌ను కనుగొన్నారు. జార్జ్ స్టీవన్ సన్ అనునతడు సా.శ. 1815లో గూడ్సు బండిని కనుగొన్నారు. ఇంగ్లాండుకు చెందిన స్వాక్టన్, డార్లింగ్టన్ పట్టణాల మధ్య ప్రయాణికులను చేరవేయు ఒక రైలును లివర్‌పూల్, మ్యాంచెస్టర్‌ల మధ్య పారిశ్రామిక ఉత్పాదనలను రవాణా చేయు రైలు మార్గాన్ని నిర్మించారు.

సా.శ. 1801లో విలియం సిమింగ్టన్ అను అమెరిక దేశస్తుడు వాడ్సన్ అను ఇంజను ఒక దోణికి జోడించి అది నడుచునట్లు చేశాడు రాబర్ట్ పుల్టన్ అను మరొక అమెరిక దేశస్థుడు మరొక ఆవిరి పడవను కనుగొన్నారు.

**పరిణామాలు**

1. పరిశ్రమలలో అనేక మార్పులు కలిగి యంత్రాలకోసం గిరాకీ ఎక్కువయింది పారిశ్రామిక విప్లవం వలన ఆర్థిక, సామాజిక రంగాలలో అనేక మార్పులు కలిగాయి.
2. కొత్త పరిశ్రమలు ఏర్పడ్డాయి. ఉత్పాదన ఖర్చు తక్కువయి జీవనానికి అవసరమైన వస్తువులు తక్కువ ధరకు లభించాయి.
3. గృహపరిశ్రమలు భారీ పరిశ్రమలతో పోటీ పడలేక నశించాయి.
4. ధనవంతులు శ్రీమంతులయ్యారు.
5. పేదవారు పేదవారిగానే ఉండిపోయారు. పల్లెలనుంచి పట్టణాలకు వలస రావలసిన పరిస్థితి ఏర్పడింది.
6. సమాజంలో పెట్టుబడిదార్ల వర్గం ఒకటి ప్రారంభమయి అధికారులు పనివారి మధ్య బాంధవ్యం తగ్గిపోయి, వర్గపోరాటానికి దారితీసింది.

## అభ్యాసాలు

**I. కింది ఖాలీలను సరియైన పదాలతో పూరించండి.**

1. రిపై జాన్స్ అంటే __________ .
2. పునరుజ్జీవన పితామహుడు అని __________ అనునతనిని పిలుస్తారు.
3. మార్టిన్ లూథర్ అనుచరులు __________ .
4. ప్రతి సంస్కరణోద్యమ నాయకులు __________ .
5. స్పిన్నింగ్ జెన్ని యంత్రాన్ని కనుగొన్నవారు __________ .

©KTBS Not to be republished

**II. కింది ప్రశ్నలను గుంపులలో చర్చించి, సమాధానమివ్వండి.**

1. మత సంస్కరణోద్యమ పరిణామాలు ఏవి?
2. భౌగోళిక అన్వేషణలకు కారణమయిన అంశాలను రాయండి.
3. లియోనార్డ్ -డానిన్సి ముఖ్యమైన రంగుల చిత్రాలు ఏవి?
4. పునరుజ్జీవన కాలంలో సాహిత్యాభివృద్ధిని ఉదాహరణలతో వివరించండి.
5. పారిశ్రామిక విప్లవం పరిణామాలను తెల్పండి.

**III. కార్యకలాపాలు :**

1. పునరుజ్జీవన కాలంలోని విజ్ఞానుల గురించి మీ ఉపాధ్యాయుల నుండి తెలుసుకోండి.
2. పారిశ్రామిక విప్లవంలో కనిపెట్టిన యంత్రాల చిత్రాలను సంగ్రహించండి.

**IV. ప్రణాళికలు :**

1. పునరుజ్జీవన కాలంలోని కళాకారులు వారి రచనలను సంగ్రహించి, ఒక ప్రణాళికను తయారు చేయండి.
2. శాస్త్రవేత్తలు, వారి పరిశోధనలను పట్టీ చేయండి.
3. మీ పాఠశాల సమాజ విజ్ఞానం ఉపదాధ్యాయునితో చర్చించి వివిధ కళాకారుల జీవన చరిత్రను సంగ్రహించండి.
4. యూరోప్‌లోని శాస్త్రవేత్తల కన్నా ముందుగల భారత శాస్త్రవేత్తలు పేర్లను వారి పరిశోధనలను పట్టీ చేయండి.

©KTBS Not to be republished

# అధ్యాయం-9

# విప్లవాలు మరియు దేశాల ఏకీకరణం

**ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.**

- *జాతీయ ప్రభుత్వాల ఆవిర్భావం, అభివృద్ధి*
- *అమెరికా స్వాతంత్ర్య సంగ్రామానికి కారణాలు పరిణామాలు*
- *ఫ్రెంచి విప్లవానికి కారణాలు*
- *ఇటలీ జర్మనీ ఏకీకరణం*

© KTBS Not to be republished

ఆధునిక యుగం ప్రారంభాన్ని సూచించు అతిముఖ్యమేన అంశం ఏదనగా జాతీయ ప్రభుత్వాల ఆవిర్భావం. సామాన్యంగా 15, 16 మరియు 17వ శతాబ్దంలో ఏర్పడింది. ఈ రాజ్యాల ఏర్పాటుకు తర్కబద్ధమైన ఆదారాలులేవు. అవి చక్రాధిపత్యంనుండి నగర రాజ్యాల వరకు భిన్నత్వాన్ని కలిగివుండేవి. ఈ రాజ్యాలలో నివసించుచున్న ప్రజలు ఒకే జాతికి చెందిన వారు లేరు. వారు వేర్వేరు జాతీయతను పొందివుండిరి వేర్వేరు భాషలకు మాట్లాడు చుండిరి. వివిధ సంస్కృతులను కలిగివుండిరి.

భూ స్వామ్య (ఫ్యూడలిజం) పద్ధతి పతనంతో వలన జమీందారులు రాజకీయ శక్తి కూడ తగ్గింది దీనివలన యూరోపియనుల అనేక రాజులు జమీందారులను అనిచివేసి అన్ని అధికారాలను తమ అధీనంలో వుంచుకున్నారు అనేక రాజులు దైవదత్తాధికారం (Divine Kingship) అని భావించి, వారు ప్రజలకు సమాధానం ఇవ్వవలసిన అవసరం లేదని భావించారు.

మధ్యమ వర్గం తమ హితదృష్టితో రాజులకు మద్దతునిచ్చారు. జాతీయ ప్రభుత్వాల అవిర్భావానికి, అభివృద్ధికి ప్రముఖ పాత్ర వహించారు. చాలా తీవ్రమైన జాతీయ భావన లేదా దేశ ప్రేమ తనదే అయిన మంచి, చెడ్డ పరిణామాలను కలిగివుండేది. ఈ దేశాలు భూసామ్యవ్యవస్థ కాలంలోని నిరంకుశ అధికారాన్ని అంత్యం చేసింది. అవి ఒకే సంస్కృతిని కలిగిన ప్రజలు ఒక పరిపాలనలో కలిసి ఉండేటట్లు చేశాయి.

దేశ-దేశాల మధ్య ఘర్షణ మరియు పైపోటి ప్రారంభమయింది. అమెరికా, ఆసియా ఖండాలలో వ్యాపారం వలసరాజ్యాల ఆక్రమణ కోసం ఘర్షణ యుద్ధాలకు అవకాశాన్ని కల్పించింది.

**అమెరికా స్వాతంత్ర్య సంగ్రామం**

అమెరికా ఖండాలను కనుగొన్న తరువాత యూరోప్‌లోని అనేక దేశాలు అక్కడ వలస స్థావరాలను స్థాపించడం ప్రారంభించాయి. ఉత్తర అమెరికాలో వలస స్థావరాలను స్థాపించిన దేశాలలో ఫ్రాన్సు స్పెయిన్, హాలెండ్ ఇంగ్లాండ్ ముఖ్యమైనవి. ఉత్తర అమెరికాలోని అట్లాంటిక్ తీరం పొడవునా ఇంగ్లాండు 13 వలసస్థావరాలు స్థాపించ బడ్డాయి. ఇవి నూతన ఇంగ్లీషు వలస స్థావరాలు అని

పిలువ బడ్డాయి. ఉత్తర అమెరికా లోని వలస వరాల స్థాపనకు ముఖ్యంగా ఫ్రాన్సు, ఇంగ్లాండు దేశాలు పోటీపొడ్డాయి. సంపూర్ణ స్వాతంత్ర్యం లభిస్తున్న తమ మాతృదేశంనుంచి అమెరికాలోని వలసలు బ్రిటీష్ వారికి విరుద్ధంగా తిరుగుబాటు చేయునట్లు చేసింది.

**కారణాలు** : వలసలను గురించి మాతృదేశం ధోరణి వలసల స్వాతంత్ర్య ప్రేమ, సప్త వార్షికయుద్ధం పరిణామాలు, నావి నౌకాచట్టాలు, థామస్ పైన్ జాన్ ఆడమ్స్ స్యామ్యుయల్ అడమ్సే జాన్ ఎడ్వర్డ్ కోక్, బెంజమిన్ ప్రాంక్ లెన్ మొదలైన రచయితల ప్రభావం, క్విబెక్ చట్టం టీన్ శెండ్ పన్నులు, బాస్టన్ టీపార్టీ మొదలైన కారణాల వలన అమెరికాలో విప్లవానికి కారణమయ్యాయి.

**ఉత్తర అమెరికాలోని 13 ఆంగ్ల వలస రాజ్యాలు**

1) న్యూహ్యాంప్‌షైర్
2) న్యూయార్క్
3) పెన్సిల్వేనియా
4) మసాచుసెట్స్
5) రోడ్స్ ఐలండ్
6) కనెక్టికట్
7) న్యూజెర్సీ
8) దిలావేర్
9) మేరిల్యాండ్
10) వర్జీనియా
11) ఉత్తర కరోలిన
12) దక్షిణకరోలిన
13) జార్జియ

**మీరు తెలుసుకోండి:**

**సప్తవార్షిక యుద్ధం (సా.శ. 1756 - 63)** : ఫ్రాన్స్, ఇంగ్లాండు మధ్య జరిగింది నావిగేషన్ ఆక్ట్ 1760 లో అమలు చేయబడింది. ఇంగ్లాండు వలసలు సముద్ర వ్యాపారంలో ఏకస్వామ్యాన్ని అనుభవించాయి. 1764లో అమలు లోనికి వచ్చిన షుగర్ చట్టం (మోలా)అమెరికా మధ్యం తయారు చేయువారికి మోలాసిస్ రవాణా చేయడానికి అనుకూలాన్ని కల్పించింది సా.శ. 1774లో క్విబెక్ చట్టం వలసల అసహనానికి కారణమయింది. 1765లో స్టాంప్ చట్టం అమలు పరచడం వలన సా.శ.1767 లో టీ. కాగితం, గాజు మొదలైన వస్తువుల పైన పన్నులను విధించడానికి సాధ్యమయింది.

**స్వాతంత్ర్యం ప్రకటన:** పరిస్థితిని నియంత్రించడానికి సా.శ. 1774 లో అమెరికాలోని 13 ఇంగ్లీషు వలస స్థావరాల ప్రతినిధులు ఫిలిడెల్ఫియా నగరంలో సభచేరారు. వార్లు తమ స్వాతంత్ర్యకోసం చేసే ప్రతిషటలను అణచివేయాడానికి తమ తమమాతృదేశం చేసే పయత్నాలను శస్త్రాస్త్రాల ద్వారా ప్రతిఘటించాలని నిర్ణయించారు. బ్రిటిష్ రాజు ఈ పద్ధతిని విప్లవం అని ప్రకటించాడు వలసల ప్రతిఘటనను అణచి వేయడానికి

**బాస్టన్ టీపార్టీ** (సా.శ. **1773**): వ్యతిరేకతవున్ననూ బ్రిటన్ తేయాకు పొడి పంపిన ఒక పడవను బాస్టన్ నౌకాశ్రయానికి పంపించింది. ఇది వలసస్థానినుల ఆగ్రహానికి కారణమయింది. 50 మందితో కూడిన ఒక గుంపు ఇండియన్ వేషాన్ని ధరించి తేయాకు నిండిన పడవలోనికి ప్రవేశించి, అందులోవున్న 340 తేయాకు పెట్టెలను సముద్రంలోనికి విసిరివేశారు.

సైన్యాన్ని పంపించారు. వలసలకు ఇప్పుడు అక్కడి సైన్యంలోనే బ్రిటిష్ వారిని ఎదురించడం తప్ప వేరే మార్గమ్ లేకుండెను. ఈ విధంగా సా.శ. 1775 ఏప్రిల్ 19 స **లెక్సింగ్‌టన్** అనుచోట ఒకసైన్యం బ్రిటిష్ వార్పై దాడి చేసినప్పుడు అమెరికా స్వాతంత్ర్య సంగ్రామం ప్రారంభమయింది. ఫిలిడెల్ఫియా సభ ఈ సమయంలో **జార్జ్‌వాషింగ్టన్‌ను** వలసల సైన్య ప్రధానాధికారిగా నియమించింది.

© KTBS Not to be republished


జార్జ్‌వాషింగ్టన్

**జార్జ్‌వాషింగ్టన్:** జార్జ్‌వాషింగ్టన్, వర్జీనియాకు చెందిన ఒక తోటపనివాడు. ఇతను ఫ్రెంచివారిక విరుద్ధంగా నడిచిన సప్త వార్షిక యుద్ధంలో ప్రముఖ పాత్ర వహించి సైన్యాధికారిగాకీర్తి గడించాడు. అతను శిక్షణలేని సైనికుడు అవ్యవస్థిత సైనికులలో ధైర్యం ఉత్సాహంనింపి ప్రోత్సహించాడు. సా.శ. 1776 జులై 4వ ఫలిడెల్ఫియలోని జాతీయసభలో ప్రఖ్యాత పదమూడు వలస స్థావరాలు మాతృదేశం నుండి రాజకీయ సంబంధాలన్నీ పోగొట్టుకొని స్వతంత్రమయ్యాయి అని ప్రతిపాదించింది. స్వాతంత్ర్య ప్రకటనను అంగీకరించారు.

**యుద్ధం** : ఇంగ్లాండు వలసస్థావరాల మధ్య యుద్ధం ఐదు సంవత్సారాల కాలం జరిగింది. ప్రారంభంలో వలసలకు ఓటమి కలిగింది. జార్జవాషింగ్టన్ అనేక సమస్యలను ఎదురించవలసివచ్చింది అయితే **సారటోగయుద్ధంలో** బ్రిటిష్ సైన్యం ఓడిపోయింది ఫ్రెంచ్ సైన్యం సహాయంతో జార్జ్‌వాషింగ్టన్ యార్క్‌టౌన్ యుద్ధంలో బ్రిటిష్ సైన్యాన్ని సంపూర్ణంగా ఓడించాడు. బ్రిటిష్ సేనాని కార్న్‌వాలీస్ తన సైన్యంతో సహా శరుపొందాడు. సా.శ. 1783లో ప్యారిస్ ఒప్పందంలో పదమూడు వలస స్థావరాలను స్వతంత్రం అని అంగీకరించింది. జులై 4 స్వాతంత్ర్య ప్రకటన చేసిన అమెరికన్లకు అది మహత్తరమైన రోజు అయింది. ఇప్పటికి కూడ జులై 4 అమెరికనులు స్వాతంత్ర్య దినంగా ఆచరిస్తారు.

సా.శ. 1787లో ఫిలిడెల్ఫియాలో స్వాతంత్ర్యం పొందిన అన్ని వలసల ప్రతినిధులు సభ చేరి జార్జ్ వాషింగ్టన్‌ను అమెరికా సంయుక్త సంస్థాల అధ్యక్షునిగా ఎన్నుకొన్నారు. వారు ఒక రాజ్యాంగాన్ని రచించారు. అదే ప్రపంచంలో ప్రథమ లిఖిత రాజ్యాంగం అయింది.

**అమెరికా స్వాతంత్ర్య సంగ్రామ పరిణామాలు** : ఇది ఫ్రెంచి విప్లవానికి ప్రేరణనిచ్చింది. వలసవారి పక్షం వహించి పోరాడిన అనేక ఫ్రెంచ్ వారు ఫ్రెంచి విప్లవానికి నాయకులయ్యారు. అమెరికాలో అనేక స్పెయిన్, పోర్చుగల్ వలసస్థావరాలు తమ మాతృదేశానికి విరుద్ధంగా తిరుగుబాటు చేసి, స్వతంత్రంగావుండడానికి ప్రేరణపొందారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలు అనుకొత్తదేశం ఆవిర్భవించింది.

> **మీకిది తెలిసుండనీ:**
> *అమెరికా 13వ అధ్యక్షుడైన థామస్ జేపర్‌సన్ ప్రతి తరం కూడా ఒక నూతన దేశం అని చెప్పాడు.*

## ఫ్రెంచి విప్లవం

తమ ప్రభువుల నిరంకుశ ప్రభుత్వాన్ని రూపుమాసి, సమానత్వం ప్రజాప్రభుత్వ పునాదిపై కొత్త సామాజిక రాజకీయ వ్యవస్థను స్థాపించడమే ఫ్రెంచి విప్లవం ముఖ్య ఉద్దేశ్యంగా వుండేది. అది ప్రపంచంలోని ఇతర దేశాల రాజకీయ పోరాటాల పైనమా తీవ్రమైన ప్రభావాన్ని చూపింది. ఫ్రాన్స్ విప్లవానికి ఈ కింది అంశాలు కారణమయ్యాయి.

©KTBS Not to be republished

**సామాజిక కారణాలు :** ఫ్రెంచ్ సమాజంలో అసమానత అన్ని రంగాలలోను తండవిస్తుండేది అది దయనీయ అసమానతల భాధ ప్రజలహృదయాలలోని రోషం విప్లవానికి దారి తీసింది. విప్లవానికి ముందు ఫ్రాన్స్ సమాజంలో మూడు వర్గాలుండేవి. మొదటి వర్గంలో మతప్రచారకులు రెండవ వర్గంలో శ్రీమంతులు మిగినవారు సామాన్య ప్రజలు మూడవ వర్గంలో మిగిలిపోయారు.

మొదటి రెండు వర్గాల వారు అన్ని విధాలుగా అనుకూలాలను పొందేవారు వారు అత్యంత తక్కువ సంఖ్యలో వుండేవారు. అన్ని రకాల పన్నుల నుంచి మినహాయింపును పొంది ఐశ్వర్యవంత మైన జీవనాన్ని సాగించేవారు.

**మీకు తెలిసుండనీ :**

ఒక చరిత్రకారుని అభిప్రాయంలో ఫ్రాన్స్‌లో విప్లవం తోబాటుయూరోపియను చరిత్ర దేశం ఒక ఘటన ఒక వ్యక్తిలో లీనమయింది. ఆదేశం ఫ్రాన్స్ఘటననే ఫ్రెంచి విప్లవం ఆవ్యక్తే నెపోలియన్

మూడవ వర్గానిక చెందిన వారు అన్ని సౌలభ్యాలకు వంచితులయిరి. బుద్ధి జీవులు, వ్యవసాయదారులు, కార్మికులు వృత్తిపరులు ఈ వర్గానికి చెందినవారు. వారి ఆదాయం చాలాతక్కువ పన్నులు విపరీతం వారి జీవనం దుఃఖ స్థితిలోవుండేది. ఈ ప్రజలందిరికి సమాజంలో గౌరస్థానం లేకుంపెను రాజకీయ హక్కులు లేవువారు అవమానాలను భరించలసివచ్చేది వారికి మతం విషయంలోకాని, రాజకీయ విషయంలోకాని లేదా ఏవిధమైన స్వాతంత్ర్యం లేకుండెను ఫ్రాన్స్‌లోని ప్రజలలో వారే అత్యంత అసమాధానం చెందిన ప్రజలు వారు పాత వ్యవస్థలకు తొలగించడానికి సమయం కోసం వేచివుండిరి.

**ఆర్థిక కారణాలు :** ఫ్రాన్స్ వ్యవసాయం ప్రధాన దేశంగావుండేది. వ్యవసాయ పద్ధతిలో అభివృద్ధి చెందిననూ వ్యవసాయం చాలా వెనుక బడివుండేది. భూమి ఉత్పత్తి చాలా తక్కువగావుండేది. రై తులు అనేక సమస్యలకులోనతుండిరి. కరువు సామాన్యంగావుండేది. అందువలన ఆహారంకోసం తిరుగు బాట్లు జరుగుతుండేవి, పరిశ్రమలు వృత్తి సంఘాల అధీనంలోవుండేవి. ఆంతరిక అడ్డంకుల వలననూ అధికారుల ఎక్కువగా మధ్యలో ప్రవేశించడంవలన వాటి అభివృద్ధి దెబ్బతీసింది. దీని ఫలితంగా ఉత్పత్తి చాలా తక్కువగా వుండేది.

**రాజకీయ కారణాలు :** ఫ్రాన్స్‌ను బూర్బన్ వంశస్థులు పరిపాలించేవారు. ఈ సంతతికి చెందిన 10వ లూయి రాజు అయ్యాడు అతను రాజభవనంలో రాజవంశస్థుల జతతోను గొప్ప సుఖ భోగాలతో కూడిన విలాసవంతమైన జీవనాన్ని సాగించేవాడు. ప్రభుత్వ కార్య కలాపాలపై ఆసక్తి లేకుండెను. అతనికి మేరి అంటాయినెట్ అను రాణివుండేది. ఆమె ఆస్ట్రియన్ దేశపు రాజకుమారి. ఆమె తన సుఖ-భోగాలకు పండుగలకు డబ్బును విపరీతంగా కర్చు చేసేది ప్రజల కష్టాలను ఆలోచించేవారు కాదు ఆమె దేశ పరిపాలన వ్యవహారాలలో తలదూర్చేవారు. విదేశీయులు, తమ విషయంలో ప్రేమ లేదన్న కారణంతో ప్రజలు ఆమెను ద్వేషించేవారు రాజుకు ఆమెను నియంత్రించడానికి సాధ్యంకాలేదు. క్రమంగా పరిస్థితి అతని చేయి దాటిపోయి విప్లవంగా పరిణమించింది.

**ఫ్రెంచ్ చింతనాకారుల ప్రభావం:** ప్రసిద్ధ తత్వ వేత్తలు, విద్వాంసులు అయిన మాంటెస్క్యూ, రూసో, వాల్టైర్ తమ ప్రభావితమైన రచనల ద్వారా విప్లవ కారులకు ప్రేరణనిచ్చారు.

©KTBS Not to be republished

**మాంటెస్క్యూ:** మాంటెస్క్యూ తన Spirit of Laws అను పుస్తకంలో రాజుల దైవదత్తమైన అధికారం (Divine Right of Kings) నిరాధారమైనదని విమర్శించి రాజ్యాంగ రాజ ప్రభుత్వాని మద్దతునిచ్చాడు.

**రూసో:** రూసో తన రచన సామాజిక ఒప్పందంలో (Social Contract) మానవుడు స్వతంత్రంగా జన్మించాడు. అయితే అన్ని చోట్ల సంకెళ్ళతో బంధింప పడ్డారు అని చెప్పారు.

**వాల్టైర్ :** వాల్టైర్ ఫ్రాన్సులో సంప్రదాయాలను, మూఢనమ్మకాలను ఖండించారు. అంతే కాకుండా రోమన్ క్యాథొలిక్ చర్చిని ఖండించారు.



మాంటెస్క్యూ



రూసో



వాల్టైర్

**అమెరికా స్వాతంత్ర్య సంగ్రామ ప్రభావం :** అమెరికా స్వాతంత్ర సంగ్రామం కూడ ఫ్రెంచ్‌వారిపై తీవ్రమైన ప్రభావాన్ని కలిగించింది. అమెరికాలో ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడిన అనేక ఫ్రెంచ్ సైనికులు మాతృదేశానికి వెను తిరిగారు. వారు విప్లవ కారులకు అవసరమైన బలం, ఉత్సహాన్ని కల్పించి, విప్లవంలో మహత్తర పాత్రను వహించారు.

ఈ సంఘటనలన్నింటి వలన ఫ్రెంచ్ రాజు 175 సంవత్సరాలుగా పిలుస్తున్న స్టేట్స్ జనరల్ అను ఫ్రాన్స్ శాసన సభను పిలువవలసి వచ్చింది. తృతీయ వర్గపు సభ్యులు తామే తమదే జాతీయ సభ అని ప్రకటించు కొన్నారు మిగిలిన రెండు వర్గాల సభ్యులు తమలో చేరమని ఆహ్వానించారు.

సా.శ. 1789 జులై 14లో బ్యాస్టైల్ అను రాజ్య బందీఖానా మీద దాడి జరిపి, ఖైదీలను విడుదల చేసి నిరంకుశ ప్రభుత్వాన్ని అంత మొందించారు. క్రమేణ ఈ విప్లవం దేశంలోని ఇతర భాగాలకు వ్యాపించింది. రాజు పేరుకు మాత్రమే రాజుగావుండిరి. జాతీయ సభ అన్ని చట్టాలను రచిస్తూ, ఆజ్ఞలను రాజరికాన్ని రోనిపుచ్చి, గణతంత్రరాజ్యాన్ని స్థాపించారు.

ఈ క్రియ హింసాత్మక రూపాన్ని దాల్చింది. తీవ్రమైన సంస్కరణలను కోరనటువంటి జాకోభియన్‌లు అను ఒక గుంపు అధికారానికి వచ్చింది. విప్లవం అపాయకారి ఉన్నదని పాలనచేసినట్లు కనిపించింది దీని నాయకులు రొబిస్పియర్ ప్రభుత్వ పరంగాను మరియు అనుమానవ్యక్తులను హత్యచేయడానికోసమే తయారుచేసిన గిలోటీన్ యంత్రానికి పోరాటకారులను బలిచేశారు.

©KTBS Not to be republished

**పరిణామాలు**

ఫ్రెంచి విప్లవం ప్రముఖమైన సంఘటనలకు నాంది అయింది. ఫ్యూడల్ పద్ధతి నాశనం అయింది. పోపులు శ్రీమంతులు పొందిన విశేష అధికారం, సౌలభ్యాలు రద్దు అయినాయి. శ్రీమంతులు భూమిని పోగొట్టుకున్నారు. చర్చ్ రాజు అదీనంలోనికి వచ్చింది. దేశమంతటా ఒకే రీతిలో పరిపాలనా విధానం అమలు లోనికి వచ్చింది. ప్రజలకు స్వాతంత్ర్య సమానత్వ, సోదరభావం తత్వాలకు హామీ ఇవ్వడమైంది.

## ఏకీకరణ పోరాటాలు

**ఇటలీ ఏకీకరణ**

ప్రాచీన రోమన్ సామ్రాజ్య వైభవాన్ని చూసిన ఇటలీ దేశం ఒకే భాష మాట్లాడుచున్ననూ విభజింపబడ్డారు. రోమన్ క్యాథొలిక్ మతమే ఇటలీలో అందరి మతంగా వుండేది ఒకే జాతీయ ప్రభుత్వం పొందడానికి అర్హతలు కలిగివుండిననూ ఇటువంటి ఏకీకరణ సాధ్యంకాలేదు.




©KTBS Not to be republished

19వ శతాబ్దలోని మొదటి భాగంలో ఇటలీ అనేక చిన్నచిన్న రాజ్యాలుగా విభజింపబడింది. వాటి లో లాంబార్డి వెనీషియా సినిలీ నేవల్స్ (రెండు సిసిలీల రాజ్యం) పోపుల రాజ్యాలు టస్కని పార్మ, మొడెనా ప్రముఖమైనవి, పీడ్కంట్ రాజ్యమైన సార్డీనియా పిడ్కంట్ జెనీవాలతో చేరి వుండేది.

సా.శ. 1815 సా.శ. 1848 ల మధ్య ఇటలీ దేశం అనేక రాజ్యాలలో తిరుగుబాట్లు ప్రారంభమయ్యాయి. అన్ని రాజ్యాల తిరుగుబాట్ల ముఖ్య గురి దేశస్వాతంత్ర్యం ఏకీకరణ జోసెఫ్ మ్యాజని, కౌంట్ కపూర్, గ్యారి బాల్డి ఇటలీ ఏకీకరణ శిల్పులుగా వుండిరి.


మ్యాజిని

మ్యాజిని,పేరుపొందినవిప్లవకారుడు,రచయత,అతనుతనగ్రంథమయిన ఇటలీ ఆస్ట్రియా వ్యాపసి లోగల రచనల ద్వారా ఇటలీదేశంలోని యువకులను ప్రేరేపించారు అతను దేశం ఏకీకరణ స్వాతంత్ర్యం మొదలైన విప్లవాత్మక అభిప్రయాలతో మనస్సులో కలుగ చేసి అప్పటి రాజకీయ వ్యవస్థకు విరుద్ధణంగా తిరుగుబాటు చేయునట్లు ప్రేరేపించారు. యువ ఇటలీ (Young Italy) అను ఒక పక్షాన్ని ఏర్పరచి జాతీయ స్వాతంత్ర్యం ఇటలీ ఏకీకరణ లక్ష్యాలను కలిగి వుండేవాడు.


గ్యారి బాల్డి

గ్యారి బాల్డి ఒక యోదుడు. పోరాటదారుడు. ఇతను యువ ఇటలీ పక్షాన్ని చేరి అనేక సార్లు దాని తిరుగుబాటు నాయకత్వాన్ని వహించాడు. తరువాత ఎర్రచొక్కాలు అను సైన్యాన్ని ఏర్పాటు చేసి సార్డీనియా తోచేరి ఆస్ట్రియాతో పోరాడాడు. 1860లో రెండు సిసిలీల రాజ్యాలపై తన ఎర్రచొక్కాల సైన్యంతో దాడిచేసి, దానిని ఆక్రమించి ఇటలీ ఏకీకరణానికి ప్రజాప్రభుత్వ మార్పులకు ప్రయత్నించాడు.

ఇటలీదేశం ఏకీకరణంలో సార్డీనియా ప్రధాన మంత్రి కౌంట్ కపూర్ ప్రధాన వ్యక్తి. పత్రికోద్యకారుడుగావుండి ఇటలీదేశ సాహిత్య పునరుజ్జీవనం కోసం రిసార్జిమేంట్ అను పత్రికను ప్రారంభించారు. తన ప్రతిభా రచనల ద్వారా ప్రజల మనస్సుపై ననూ రాజుల మనస్సుపైననూ, విపరీత ప్రభావాన్ని కలిగించారు.


కౌంట్ కెవూర్

ఇటలీ నుంచి ఆస్ట్రియాను తరిమివేసి సార్డీనియాను ఇటలీ యొక్క అతిపెద్ద అత్యంత బలశాలియైన రాజ్యంగా చేయడానికి నిర్ణయించారు. సార్డీనియా ప్రధానిగా అధికారాన్ని స్వీకరించిన వెంటనే తన గురిని సాధించడం పనిని ఆరంభించారు. రాజ్యంలో అనేక మార్పులను అమలులోనికి తెచ్చి, ఇటలీని అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా చేశాడు.

కౌంట్ కెవూర్ ఫ్రాన్స్‌తో రహస్య ఒప్పందాన్ని చేసుకున్నాడు. ఆస్ట్రియాను యుద్ధానికి ప్రేరేపించి ఫ్రానుతో ఆస్ట్రియాను ఓడించి లంబార్డి నుండి బయటకు రావడమేకాకుండా సార్డీనియా, లంబార్డిలను తన రాజ్యంలో కలుపుకొన్నాడు టస్కని మొడెన. పార్మ ఉత్తర పోపుల రాజ్యాలలో విప్లవాలు ఏర్పడి అవి సార్డీనియాలో ఐక్యమయ్యాయి.

©KTBS
Not to be republished

కౌంట్ కెవూర్ రహస్యంగా సిసిలీ మీద దండెత్తి వెళ్ళునట్లు గ్యారిబాల్డి ప్రోత్సహమిచ్చాడు. సా.శ. 1861లో విక్టర్ ఇమ్మాన్యుయల్ ను ఇటలీ రాజుగా ప్రకటించారు. ఇటలీకి ఆస్ట్రియానుంచి వెనిషియా లభించింది. అప్పుడు రోమ్ మాత్రం ఇటలీ దేశం నుండి బయట మిగిలింది. 1870లో ఫ్రాన్స్ ప్రష్యాల మధ్య యుద్ధం ప్రారంభమయినప్పుడూ ఫ్రాన్స్ తనసైన్యాన్ని రోమ్ నుంచి వెనుకకు పిలిపించుకోనవలసి వచ్చింది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని విక్టర్ ఎమ్మాన్యుయలో రోమ్‌పై దాడిచేసి, దానిని ఆక్రమించుకొన్నారు. రోమ్ ఇటలీ రాజధాని అయింది. ఇటలీ ఏకీకరణ పూర్తిఅయింది.

## జర్మనీ ఏకీకరణ

19 వ శతాబ్దం మొదటి భాగంలో జర్మనీ అనేక స్వతంత్రరాజ్యాలుగా విభజింప బడ్డాయి. అది వాటిలో చాలా పెద్దది అత్యంత బలశాలి అయిన దేశాలు కలవు. యుటంబర్గ్, బవేరియా, బేడన్, హేస్ ముఖ్యదేశాలు మిగిలినవి. చిన్నదేశాలు అనేక సమయాలలో పరస్పరం పోట్లాడు కొనుచుండేవి. ఈ దేశాలు రాజకీయంగా, బలహీనంగా ఆర్థికంగా వెనుకబడ్డాయి. ప్రస్తుత పరిస్థితుల వలన ప్రజల అసమాధానం వుండడం వలన ప్రజలు మార్పులకోసం వేచివుండిరి.

ఫ్రెంచి విప్లవం జర్మన్ ప్రజల జాతీయతను ప్రశ్నించింది దీని వలన రాజ్యా (దేశ)లలోని ప్రజలు దేశ ఐక్యతకు, సామాజిక, ఆర్థిక, మార్పులకు ఆగ్రహించారు ఆస్ట్రియా దేశం నాయకత్వంలో ఒక జర్మన్ దేశాల సంఘం ఏర్పడింది. అయితే దేశాలలోవుండే పరిపాలనాధికారులు తమ స్వాతంత్ర్యాన్ని అస్తిత్వంలోగల రాజకీయ, సమామాజిక వ్యవస్థను నిలుపుకోవడానికి ప్రయత్నించేవారు.

జర్మని దేశ ప్రేమికులు, జాతీయ మనోభావం కలవారు, ప్రజాప్రభుత్వం సంస్థల కోసం, జర్మన్ ఏకీకరణ కోసం విప్లవాన్ని ప్రారంభించారు. అయితే ఈ తిరుగుబాటును అనచివేశారు. విప్లవకారులు దేశాన్ని వదిలి వెళ్ళారు ప్రష్యా ఈ కార్యకలాపాలలో మహత్తరమైన పాత్రను వహించి, ఆర్థికంగా పారిశ్రామికంగా అబివృద్ధి చెందింది.


బిస్మార్క్

**బిస్మార్క్** : జర్మనీ ఏకీకరణ ప్రధాన శిల్పి ఆట్టోనాన్ బిస్మార్క్. అతడు ప్రష్యాదేశ రాజు ఒకటవ విలియం ముఖ్యమంత్రి అయ్యాడు. అతడు ప్రభుత్వ ఉద్యోగియై, జర్మనీ శాసనసభ డయట్ సభ్యుడై విదేశాలలో రాయభారియై వృత్తి ప్రారంభించి ప్రసిద్ధికి వచ్చాడు. ఇతడు ఆస్ట్రియా నాయకత్వంలోని జర్మన్ రాజ్యాల సంఘ కార్యవైకరుల గురించి సూక్ష్మ పరిచయం కలిగి, దాని దౌర్బల్యాలు ఏవో తెలుసుకున్నాడు. ఆస్ట్రియా, ఫ్రాన్, రష్యా దేశాలలో రాయభారిగా పని చేసి వాటి బల బలాలను తెలుసుకున్నాడు. జర్మన్ ఏకీకరణాన్ని సాదించడానికి ప్రష్యా ఒక్కటే సమర్థవంతమైనది భావించి ప్రష్యా రాజ్య నాయకత్వంలోనే జరగాలని అపేక్షించాడు. ఈ ఉద్దేశాల సాధనకు అతని లక్ష్యాలు రెండు విధాలుగావుండేవి. ఒకటి ఆస్ట్రియాను జర్మన్ రాజ్యాల సంఘం నుంచి తరిమివేయడం. జర్మన్‌లో లీనమై తన వ్యక్తిత్వాని పోగొట్టు కొనడంకన్నా జర్మనీనే ప్రషాపరంగా చేయడం అంటే ప్రష్యాసంస్కృతి సంప్రదాయం, పరిపాలన యంత్రం, సైనిక బలాన్ని జర్మనీ దేశానికంతటికీ విస్తరింపచేయడం.

©KTBS Not to be republished

బిస్మార్క్ జర్మనీ సమస్యను పరిష్కరించడానికి **రక్తం మరియు శక్తి** తత్వాల నుంచి మాత్రమే సాధ్యమని భావించారు. రక్తం శక్తి తత్వం అంటే యుద్ధం నీతి దీనివలన అతను ఒక బలమైన సైన్యాన్ని ఏర్పరచారు అతని తర్వాత లక్ష్య ఆస్ట్రియాను జర్మనీ రాజ్య సంఘంనుంచి తరిమివేయడం.

డెన్మార్క్ పరిపాలనకు చెందిన రెండు చిన్న రాజ్యాలయిన స్లెషనిగ్ హాల్ స్టైన్‌ను బిస్మార్ చేర్చుకోవాలని అనుకున్నాడు. దీనికి కారణం ఈ రాజ్యాలలో అనేక మంది జర్మనీయులు. ఆస్ట్రియాతో చేరి, డెన్మార్క్ పై యుద్ధం చేసి, వాటిని వశపరచుకొన్నాడు.

తరువాత ఆస్ట్రియాతో యుద్ధం చేయవలసి వస్తే సహాయంకోసం ఇటలీతో ఒప్పందాన్ని చేసుకొన్నాడు. శిక్షణ పొందిన జర్మనీ సైన్యాలు ఆస్ట్రియాను ఓడించి సా.శ. 1866 లో **ఉత్తర జర్మన్ రాజ్యాల సంఘం** స్థాపించారు ప్రష్యారాజును వంశపారంపరంగా ఈ రాజ్య సంఘం ముఖ్యస్థునిగా చేసారు.

ఆస్ట్రియాను జర్మనీ దేశంనుంచి తరిమివేసిన తరువాత కూడ జర్మనీ ఏకీకరణ పూర్తి కాలేదు. ఫ్రాన్స్‌కు అనుకూలంగా ఉన్న దక్షిణంలోని పదహారు జర్మన్ రాజ్యాలు రాజ్య సంఘంనుంచి దూరంగా వుండినాయి. జర్మనీని బలహీన పరచపమే ఫ్రాన్స్ చక్రవర్తి మూడవ నెపోలియన్ ఆకాంక్షగావుండేది. జర్మనీ ఏకీకరణ పూర్తికావాలంటే ఫ్రాన్స్‌తో యుద్ధం అనివార్యమని తెలుసుకున్నారు. బిస్మార్క్ యుద్ధం తయారీని చేసులఃమసాగాడు. నెపోలియన్ ప్రష్యా పై యుద్ధం ప్రకటించినపుడు దక్షిణ జర్మనీ రాజ్యాలు అతనిని ఓడించాయి. దీని వలన బిస్మార్క్ మిగిలిన రాజ్యాలను జర్మనీ కూటమిలో చేరునట్లు చేశాడు. జర్మనీ ఏకీకరణ పూర్తి అయింది. ప్రష్యాదేశపు మొదటి విలియం జర్మన్ చక్రవర్తి అను బిరుదును ధరించాడు. అల్సేస్, లోరేన్ ప్రాంతాలు ఫ్రాన్స్ నుంచి రష్యాకు లభించాయి.

## అభ్యాసాలు

### I. కింది వాక్యాలను సరియైన పదాలతో పూర్తిచేయండి.

1. ఇంగ్లాండు అట్లాంటిక్ తీరంలో స్థాపించిన పదమూడు వలస స్థావరాలను ________ అని పిలిచారు.
2. 1774 లో పదమూడు వలస రాజ్యాల ప్రతినిధుల సభ ________ లో చేరింది
3. అమెరికా స్వాతంత్ర్య ప్రకటన ________ సంవత్సరంలో.
4. స్పిరిట్ ఆఫ్ లోస్‌ను రచించినది ________ .
5. యువ ఇటలీ అను పక్షాన్ని ఇటలీలో ఏర్పరచినవారు ________ .
6. రక్తం శక్తి తత్వాన్ని ప్రతిపాధించినవారు ________ .

©KTBS
Not to be republished

## II. కింది ప్రశ్నలకు సమాధానం రాయండి.

1. అమెరికా స్వాతంత్ర్య సంగ్రామానికి కారణాలను పేర్కొనండి.
2. అమెరికా స్వాతంత్ర్య సంగ్రామ మహత్వాని తెల్పండి.
3. ఫ్రాన్స్ విప్లవానికి ఆర్థిక అంశాలు ఏవిధంగా కారణమయ్యాయి?
4. ఇటలీ ఏకీకరణంలో గ్యారిబాల్డి పాత్ర ఏమి?
5. జర్మనీ ఏకీకరణ శిల్పి వరు? అతని గురించి రాయండి.

## III. కార్యకలాపాలు

1. ఫ్రాన్స్‌లో గొప్పవిప్లవ సమయంలో విద్వాంసులను గురించి వివరంగా మీ ఉపదాధ్యాయిరాలుతో చర్చించండి.
2. ఇటలీ ఏకీకరణకు కారణమైన అంశాలను ఉపాధ్యాయుల సహాయంతో గుంపుతో చర్చించండి.

## IV. ప్రణాళికలు :

1. ఫ్రెంచి విప్లవం సందర్భలలో ఉన్న విద్వాంసులను గురించి, చిత్రపటాలతో బాటు ఒక ప్రణాళికను తయారు చేయండి.
2. ఇటలీ ఏకీకరణంలో పాత్ర వహించిన విప్లవకారులను గురించి ఒక ప్రణాళిఖను తయారు చేయండి.

©KTBS
Not to be republished

# రాజనీతిశాస్త్రం

# అధ్యాయం-4

# న్యాయ వ్యవస్థ

ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.

- *సర్వోన్నత న్యాయాలయ నిర్మాణం మరియు అధికార వ్యాప్తి*
- *ఉన్నత న్యాయాలయ నిర్మాణం మరియు అధికార వ్యాప్తి*
- *అధీన న్యాయాలయాలు*
- *రెవెన్యూ న్యాయాలయాలు*

మన న్యాయ వ్యవస్థ ఏకీకృత న్యాయవ్యవస్థగా వుండి అతిగొప్ప స్థానాన్ని కలిగివుంది. అంటే అమెరికాలోలాగా కేంద్రం మరియు ప్రాంతాలకు స్వయం ప్రతిపత్తిగల న్యాయవ్యవస్థవుంటే మొత్తం దేశం లో ఒకటే న్యాయవ్యవస్థ అమలులోవుంది. మన న్యాయాంగం శాసనాంగం మరియు కార్యాంగం నుంచి స్వతంత్రంగావుంది. సుప్రీంకోర్టు మరియు దాని అధీనంలోని న్యాయాలయాలు సుప్రీంకోర్టు ఆధీనం లో కార్యాన్ని నిర్వహిస్తాయి రాజ్యాంగ శాసన, సంప్రదాయ, ముందుగానే ఇచ్చిన తీర్పులు రాజ్యాంగ నిబంధనలు న్యాయనిర్ణయానికి ఆధారాలు మన దేశంలో సుప్రీంకోర్టు సర్వోన్నత న్యాయాలయం, సుప్రీం కోర్టు తర్పు అంతిమతీర్పు.

సుప్రీంకోర్టు

రాజ్యాంగంలో చెప్పినట్లు పార్లమెంటు శాసనంలో రచించబడి నసుప్రీంకోర్టు జనవరి **28 1950**లో అమలులోనికి వచ్చింది. ఇది ఢిల్లిలోకలదు ఈ న్యాయాలయం ప్రధాన న్యాయ మూర్తితో సహా ఇతర న్యాయమూర్తులను రాష్ట్రపతి నియమిస్తారు. దీనిలో ప్రధానమూర్తితో సహా **31** మంది న్యాయమూర్తులు కలరు.

న్యాయాలయం న్యాయమూర్తులుగా నియమింపబడడానికి కావలసిన అర్హతలు

1. భారతదేశ ప్రజలై ఉండాలి
2. వీరు ఏదైన కోర్టులో కనీసం **5** సంవత్సరాలకాలం న్యాయమూర్తిగా అనుభవం వుండాలి లేదా ఏదైన హైకోర్టులో **10** సంవత్సరాల కాలం వకీలుగా పని చేసి ఉండాలి మరియు రాష్ట్రపతి యొక్క అభిప్రాయంతో ప్రజ్ఞావంతుడైన నాయశాస్త్ర వేత్తగా ఉండాలి.

©KTBS Not to be republished

ఈ న్యాయాలయం న్యాయాధిపతుల నివృత్తి వయస్సు 65 సంవత్సరాలు మరియు దీనికన్నా ముందుగా రాష్ట్రపతికి రాజీనామా ఇవ్వవచ్చును. వారిలో కర్తవ్యలోపం కనబడితే పార్లమెంటురెండు సభల నిర్ధిష్టమైన మెజారిటీ ఆమోదం ప్రకార రాష్ట్రపతి వారిని తొలగించవచ్చును. నివృత్తి అయిన లేదా తొలగించబడిన తరువాత దేశంలోని న్యాయాలంలోను వారు వాదించడానికి వీలులేదు వారికి వేతనం ఇతర సదుపాయాల పార్లమెంటు శాసనం చేయడం ద్వారా నిర్ణయిస్తుంది.

**అధికార కార్యాలు:**

**సహజ అధికారాలు :** కేంద్ర – రాష్ట్రాల మధ్య రాష్ట్రం – రాష్ట్రాల మధ్య ఏర్పడే వివాదాలను పరిష్కరించు అధికారం సుప్రీంకోర్టుకు కలదు ప్రాథమిక హక్కులను రక్షించడం రాజ్యాంగాన్ని అర్థం, వివరణ చేసే అధికారం కలదు బంధీ ప్రత్యక్షక, హెబిమస్, ర్బస్ కోవారంట్ లాంటి రిట్లను విచారణ చేయు అధికారం కలదు.

**అప్పీలు విచారణాధికారాలు:** కేంద్ర న్యాయాలయాలు ఇచ్చే తీర్పుకు విరుద్ధంగా సుప్రీంకోర్టులో అప్పీలు చేసుకొనే అవకాశం కలదు. ఇటువంటి అప్పీలులను స్వీకరించు అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. అప్పీలు చేసుకోవడానికి ప్రత్యేక అనుమతిని ఇచ్చు అధికారం కూడా సుప్రీంకోర్టుకు కలదు.

**సలహానిచ్చే అధికారాలు:** సార్వజనికంగా ప్రముఖంగా ఉన్న విషయం గురించి రాష్ట్ర పతి సలహా అడినప్పుడు సుప్రీంకోర్టు సలహా ఇచ్చే అధికారం కలదు. రాజ్యాంగం అమలు పరచడానికి ముందే ప్రభుత్వం చేసుకొన్న ఒప్పందం మొదలగు విషయాల గురించి వివాదం ఏర్పడితే సుప్రీంకోర్టు సలహాను కోరవచ్చు. చెప్పిన అధికారాలతో బాటు సుప్రీంకోర్టు కేంద్ర మరియు రాష్ట్రాలకు ముఖ్య సలహా దారులుగాను ప్రత్యేక రిట్ ధరఖాస్తులను ప్రకటించు అధికారాన్ని పొందింది.



సుప్రీంకోర్టు

Not to be republished ©KTBS

**హైకోర్టు (ఉన్నత న్యాయాలయం):** ప్రతి రాష్ట్రంలోను ఒక హైకోర్టు ఉండాలని రాజ్యాంగలో తెలియబరచారు రెండులేక అంతకంటే ఎక్కువ రాష్ట్రాలకు ఒకే న్యాలయం ఉండవచ్చు. హైకోర్టుకు ఒక ప్రధాన న్యాయమూర్తి ఇతర న్యాయమూర్తులతో కూడి వుంటుంది న్యాయమూర్తుల సంఖ్య రాష్ట్రంనుంచి రాష్ట్రానికి భిన్నంగా వుంటుంది.

> మీరు తెలుసుకోండి
>
> 1) **1862** లో బ్రిటీషువారు భారతదేశంలో మొట్టమొదట కలకత్తా, ముంబాయి, చెన్నైలలో మూడుహైకోర్టులను స్థాపించారు. ప్రస్తుతం దేశంలో మొత్తం **21** హైకోర్టులు కలవు.
>
> 2) పంజాబ్, హరియాన రాష్ట్రాలకు చండీఘర్‌లోవున్న ఒకే హైకోర్టు. అదే విధంగా అస్సాంలోని గౌహతిలోవున్న హైకోర్టు అస్సాం, మణిపుర, మెఘాలయ, త్రిపుర , నాగాల్యాండ్, మిజోరాం మరియు అరుణాచల ప్రదేశాలకు హైకోర్టుగావుంది.
>
> 3) 1884లో మైసూరు ఉన్నత న్యాయాలయం స్థాపించబడింది. 1973లో కర్నాటక ఉన్నత న్యాయాలయంగా పునర్నామకరణం చేయబడింది. కర్నాటకలో ప్రస్తుతం బెంగళూరులోని హైకోర్టుతోపాటు ధారవాడ మరియు కల్బుర్గిలో సంచార పీఠాన్ని స్థాపించారు.

**హైకోర్టు మరియు సుప్రీం కోర్టు న్యాయాధిపతులు కావడానికి కావలసిన అర్హతలు:**

1) భారతదేశ ప్రజలుగా వుండాలి:

2) కనీసం **10** సంవత్సరాలు ఏదైన కోర్టులో ప్రధాన న్యాయమూర్తిగా అనుభవం కలిగి వుండాలి లేదా **10** సంవత్సరాల కాలం హైకోర్టులో వకీలుగా అనుభవం కలిగి వుండాలి.

3) రాష్ట్రపతి దృష్టిలో ప్రజ్ఞావంతుడైన ప్రముఖ న్యాయాశాస్త్ర వేత్తగా వుండాలి.

వీరి పదవీవిరమణ **62** సంవత్సరాలు వీరివేతనాన్ని పార్లమెంటు శాసనం మూలకంగా నిర్ణయిస్తారు. రాజ్యాంగ **15**వ సవరణ చట్టం **1963** నివృత్తి వయస్సును **60** నుంచి **62**కు పెంచారు. కేంద్ర మంత్రిమండలి ఒప్పుకొన్న తరువాత **31** జులై**2010**లో శాసనం మూలకంగా అమలులోనికి వచ్చింది.

**అధికారాలు:** ఈ కోర్టు అధికార వ్యాప్తి రాష్ట్రమంతా విస్తరించివుంది అదిచేసే హక్కులు ఈ కింద తెలియజేసిన విధగా కలదు.

1. సివిల్ (Civil) మరియు (Criminal) నేర వివాదాలు, నౌకాయన, వైవాహిక సంబంధాలు న్యాయాంగ నిందన వివాదాలను సరిచేయు సహజ అధికారం.
2. అధీన న్యాయాలయాలు ఇచ్చిన తీర్పు విరుద్ధంగా హైకోర్టులో స్వీకరించి న్యాయాలయ అప్పీళ్ళను విచారించి తీర్పును ఇచ్చు అధికారం కలదు.
3. సర్వోన్నత న్యాయాలయ వ్యాప్తిలోవచ్చు హైకోర్టు అప్పీళ్ళను తమలోనికి బదలీ చేసుకొని కొన్ని న్యాయాలయ సబార్డినేట్ కోర్టులు పాటించునట్లు మరియు అన్ని ఆధారాలను దాఖలాలను సంగ్రహించినమని ఆదేశాన్ని ఇచ్చి వాటి విచారణను చేయు అధికారాన్ని పొందివుంది. ఇవే కాకుండా కూడా సిబ్బంది నియమించడం మరియు నియంత్రగా చడం ప్రాథమిక హక్కుల

©KTBS Not to be republished

రక్షణ వివిధ రిట్‌దరఖాస్తులకు స్వీకరించి న్యాయాన్ని కల్పించు కార్యాన్ని నిర్వహిస్తుంది.




హైకోర్టు

సుప్రీం కోర్టు

↓

హైకోర్టు

↓

జిల్లా మరియు సెషన్స్ కోర్టు

↓ ↓

ప్రాథమిక కోర్టులు (సివిల్ వ్యాజ్యాలు) | చీఫ్ జ్యుడిషియల్ మ్యాజిస్ట్రేట్ (క్రిమినల్ వ్యాజ్యాలు)

**సబార్డినేట్ కోర్టులు (ఆధీన న్యాయాలయాలు) :**

**1948**లో ఏర్పరచిన న్యాయాలయాల సమ్మేళనం సబార్డినేట్ కోర్టులకు స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించంది. దీని పరిణామంగా రాజ్యాంగంలో సబార్డినేట్ కోర్టులు వాటి నిర్మాణం కార్యవ్యాప్తి తెలియజేయడ అమైంది ఈ న్యాయాలయాలు రాష్ట్రం నుండి రాష్ట్రానికి కొంచెం భిన్నగా ఉండి, వాటి ముఖ్యలక్షణాలు సామాన్యంగా ఒకే విధంగా వుంటాయి. న్యాయాలయాలను రెండు భాగాలుగా విభజించారు. అవి

©KTBS Not to be republished

ఏమిటంటే :

1. పౌర (సివిల్) న్యాయాలయాలు

2. అపరాధ న్యాయాలయాలు

**1. పౌర న్యాయాలయాలు (Civil Court) :** ప్రతి జిల్లాలోను సివిల్ కోర్టులుంటాయి. దీనికి జిల్లా జడ్జి అధిపతిగా ఉంటారు. ఈ న్యాయాధిపతిని హైకోర్టు ప్రధాన న్యాయూరితో సంప్రదింపులు జరిపి, గవర్నరును నియమిస్తారు. ఈ న్యాయాధిపతి దేశం లేదా రాష్ట్రంలోని ఏదైనా న్యాయస్థానంలో 7 సంవత్సరాల కాలం అడ్వకేట్‌గా పని చేసిన అనుభవం గలవారై ఉండాలి. ఇతర న్యాయమూర్తులను పోటీ పరీక్షమూలకంగా నియమింపబడుతారు.

ఈ న్యాయాలయం పౌరుల వివాదానికి కారణమైన ఆస్తి భూమి డబ్బులు వ్యవహారం వివాహం, విడాకులు ఇతరవివాదాలకు సంబంధించిన విషయాలను విచారిస్తాయి. అంతేకాకుండా హైకోర్టులో విచారించు అధికారాన్ని పొందివుండడం వలన, క్రింది కోర్టులో ఇచ్చిన తీర్పులను పరిశీలించు అధికారాన్ని పొందివుంది. జిల్లాజడ్డి జిల్లాలలోవున్న సివిల్ కోర్టులన్నింటిపై పర్యవేక్షణ నియంత్రించు అధికారాన్ని కలిగి ఉంటారు ఈ న్యాయాలయ పరిధిలో ఈ క్రింది న్యాయాలయాలు కలవు.

1. సభార్డినేట్ జడ్జికోర్టులు (Court of Subordinate Judges)

2. అదనపు సబార్డినేట్ జడ్జికోర్టులు (Court of Additional Subordinate Judges)

3. మున్సిఫ్ కోర్టులు (Court of Muncif)

4. అదనపు మున్సీఫ్ కోర్టులు (Court of Additional Muncif)

**క్రిమినల్ న్యాయాలయాలు లేదా దండాధికార న్యాయాలయం (Criminal Court) :** ఏప్రిల్ **1, 1974**లో క్రిమినల్ కోర్టులు అమలులోనికి వచ్చాయి. దీనిని జిల్లా దండాధికార న్యాయాలయం అని పిలువబడుతోంది. ఇది హైకోర్టు నియంత్రణలో ఉంటుంది. క్రిమినల్ కోర్టులో జిల్లాస్థాయిలో ఉన్నత న్యాయాలయాలు జిల్లా సెషన్స్ కోర్టు ఉంటుంది ఈ కోర్టులలో హత్య, దోపిడీ, దొంగతనం చేయడం మొదలైన నేరాలకు సంబంధించిన వివాదాలకు విచారణ జరువుతుంది. ఈ న్యాయాలయం మరణ శిక్షను జీవావధి శిక్షను ఇచ్చే అధికారం కలదు అయితే ఈ కోర్టు ఇచ్చే మరణశిక్షకు హైకోర్టు

ధృడపరచుతాయి అదేవిధంగా ఈ న్యాయాలయ తీర్పుకు విరుద్ధగా హైకోర్టులో అప్పీళ్ళు చేయవచ్చు ఈ న్యాయాలయ పరిధిలో ఇతర క్రిమినల్ న్యాయాలయాలు కలవు.

**ముఖ్య మేజిస్ట్రేట్ కోర్టులు:** ఈ న్యాయాలయానికి మరణశిక్ష, జీవావధి శిక్షను విధించు అధికారం లేదు అయితే 7 సంవత్సరాల శిక్షన విధించు అధికారం కలదు.

**ప్రథమ శ్రేణి మేజి స్ట్రేట్ న్యాయాలయం :** ఈ న్యాయాలయం అప్పీళ్ళను చేసుకొనే అధికారాన్ని

©KTBS Not to be republished

కలిగివుండి, మూడు సంవత్సరాల వరకు శిక్ష విధించడం లేదా 5,000/- రూపాయల జరిమానా విధించు అధికారాన్ని లేదా రెండునూ విధించు అధికారాన్ని కలిగి వుంది. ఇదేకాకుండా కింది మేజిస్ట్రేట్ న్యాయాలయాలు ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా అప్పీళ్ళను విచారిస్తాయి.

**ద్వితీయ శ్రేణి మేజిస్ట్రేట్ కోర్టులు :** ఈ న్యాయాలయం రెండు సంవత్సరాల వరకు శిక్షను విధించడం మరియు 1000/- రూపాయల వరకు జరిమానా విధించుట లేదా రెండింటిని విధించు అధికారాన్ని కలిగివుంటాయి.

**తృతీయ శ్రేణి మేజిస్ట్రేట్ కోర్టులు :** ఈ న్యాయాలయం తక్కువ అధికారాన్ని కలిగివుంది. ఒక నెల జైలు శిక్ష లేదా 50/- రూపాయలు జరిమానా లేదా రెండింటిని విధించు అధికారాన్ని కలిగి వుంటాయి. అయితే ద్వితీయ, తృతీయ శ్రేణి మేజిస్ట్రేట్ న్యాయాలయాలకు అప్పీళ్ళను స్వీకరించు అధికారం లేదు.

**కార్యాచరణం**
మీకు దగ్గరలోని న్యాయాలయాన్ని సందర్శించి అక్కడ జరిగే వాదోపాదాలను గమనించండి, ఉపాధ్యాయులతో చర్చించండి

జిల్లా మరియు సెషన్స్ న్యాయాలయం వేరే వేరే కాకుండా ఒక్కటిగా వుంటే ఈ రెండు న్యాయాలయాలకు ఒక్కరే జడ్జిగా కార్యాన్ని నిర్వహిస్తారు, సివిల్ వివాదాలు విచారణ జరుపు సందర్భంలో జిల్లా న్యాయాలయాలను క్రిమినల్ వివాదాల విచారణ జరుపు సందర్భంలో సెషన్స్ న్యాయాలయం అని పిలుస్తారు.

**రెవెన్యూ కోర్టులు**

ప్రతి ఒక్క జిల్లా కూడా రెవిన్యూకోర్టులు కలిగి వుంటుంది ఇవి రెవెన్యూకు సంబంధించిన వివాదాలను విచారణ, భూరికార్డు మొదలగు వాటిపై విచారణను నడిపిస్తుంది. రెవిన్యూకోర్టులు ఈ కింది కోర్టులను కలిగివుంటుంది.

**తహసిల్దార్ కోర్టులు :** రెవెన్యూ న్యాయాలయంలోనికి కింది కోర్టులు అనగ తహసీల్దార్ న్యాయాలయం తహసిల్దార్ న్యాయాధిపతిగా వుంటారు. ఈ న్యాయాలయాన్ని తాలుకా మేజిస్ట్రేట్‌కోర్టు అని పిలుస్తారు.

**జిల్లా ఉప విభాగాధికారుల న్యాయాలయం :** తహసిల్దార్ న్యాయాలయాల నిర్ణయాలు, తీర్పులకు వ్యతిరేకంగా వేసిన అప్పీళ్ళను ఉప విభాగాధికారుల న్యాయాలయం స్వీకరంచి విచారణ జరుపుతుంది. సహాయ కమీషనర్ (Assistant Commissioner) ఈ న్యాయాలయ న్యాయాధీశుడవుతారు.

**జిల్లారెవెన్యూన్యాయాలయంలేదాజిల్లామేజిస్ట్రేట్ న్యాయాలయం :** ఈ న్యాయాలయం జిల్లా కోర్టులోవుండి తహసీల్దార్, ఉపవిభాగాధికారులు న్యాయాలయాలు ఇచ్చు తీర్పులకు వ్యతిరేతంగా అప్పీళ్ళను స్వీకరించి, విచారణ జరుపుతుంది. జిల్లాధికారి (Deputy Commissioner) ఈ న్యాయాలయ ప్రధాన జడ్జి.

**మీరు తెలుసుకోండి**
పరిపాలనా దృష్టితో కర్నాటక రాష్ట్రం నాలుగు విభాగాలు కలిగి ఉంది.
1) బెంగళూరు 2) మైసూరు
3) కలబురగి 4) బెళగావి

©KTBS Not to be republished

**కమీషనర్ న్యాయాలయం :** కమీషనర్ న్యాయాలయం జిల్లా మేజిస్ట్రేట్ న్యాయాలయాలు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా అప్పీళ్ళను స్వీకరించి, విచారణను జరుపుతుంది. వీటి జడ్జిగా రాష్ట్ర స్థాయి విభాగాధికారులు ఉంటారు.

**రెవెన్యూమండలి :** ఇది రెవెన్యూ అప్పీళ్ళకు సంబందించినంత వరకు అత్యున్నత న్యాయాలయం ఈ న్యాయాలయం. సబార్డినేట్ రెవన్యూ కోర్టులు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేతంగా చేసిన అప్పీళ్ళలను స్వీకరించి, విచారణ, చేయు అధికారం కలదు, రెవెన్యూకార్యాధ్యక్షుడు దీని ప్రముఖులు. శ్రేష్ఠ న్యాయాలయం ఆధ్యర్యం లో వీరు కార్యం నిర్వహిస్తారు.

**జనతా (ప్రజా) న్యాయాలయాలు : (లోక్ అదాలత్)**

భారతదేశంలో న్యాయాలయాలలో తీర్పువెలువడడానికి చాలాసమయం పడుతుంది. ఖర్చు కూడా అధికంగా వుంటున్నది. దీనిని ఉద్దేశించి, అప్పీళ్ళను త్వరితంగానూ, తక్కువ ఖర్చుతోనూ జరిపించడానికి జనతా న్యాయాలయాలు 1985లో అమలు లోనికి వచ్చాయి. ఒక నిరిష్ట విషయంలో ఉన్న ఇద్దరు వ్యక్తులు మధ్యగల వివాదాలకు రాజీ కుదర్చడం లేదా పరిష్కరించు ఉద్దేశ్యాన్ని కలిగివుంటుంది.

ఈ న్యాయాలయాలు గుజరాత్, ఢిల్లీ, కర్నాటక మొదలయిన కొన్ని రాష్ట్రాలలో కార్యాన్ని నిర్వహిస్తున్నాయి. సుప్రీంకోర్టులోని కొందరు న్యాయాధిపతులు, సమాజ సేవకులు, యువ న్యాయశాస్త్రపట్టభద్రులు ఈ న్యాయాలయ స్థాపనకు పునాది వేశారు. రాష్ట్ర ఉన్నత న్యాయాలయం మరియు వేరే ఏదైనా న్యాయాలయంలోని పరిష్కరించకుండా ఉన్న వివాదాలను ఈ న్యాయాలయం ద్వారా పరిష్కరించుకొనవచ్చును. ఇది ప్రముఖంగా మూడు గుణాలను కలిగివుంది.

1) సంధి కుదర్చడానికి ఎక్కువ ఆసక్తిని కలిగివుంది.

2) తీర్పులు త్వరగా, తక్కువ ఖర్చుతో కూడివుంటాయి.

3) ఇతర న్యాయాలయాల పని భారాన్ని తగ్గిస్తుంది.

ఈ న్యాయాలయం కొన్ని ప్రకరణలకు సంబంధించిన ప్రమాద (ఆక్సిడెంట్స్) భూస్వాధీనం, బ్యాంకింగ్ సంబంధించిన ప్రకరణలు వివాహ మరియు జీవిత భవ్యాన్ని, కార్మికుల సమస్యలకు మొదలైన సమస్యలను పరిష్కరిస్తుంది ఈ న్యాయాలయాలు జిల్లా న్యాయాలయ సేవా అధికారం మరియు తాలూకు న్యాయాలయ సేవా సమితిచే రచింపబడిన న్యాయాలయాలు గావున్నాయి దీనిలో ఇద్దరు సంధాన కర్తలుగా ఉంటారు.

ఈ విధంగా లోక్ అదాళలత్‌లో ఇచ్చిన తీర్పు అంతిమం దీని విరుద్ధగా హైకోర్టుకు అప్పీళ్ళు చేసుకొనే అవకాశం లేదు. ఈ తీర్పుకు రెండు ప్రక్కల కక్షిదారులు బద్దులుగా ఉండాలి. ఇది ఇచ్చిన తీర్పు పౌర న్యాయాలయాలు ఇచ్చిన తీర్పు అంత గౌరవాన్ని కలిగి అంటుంది.

## అభ్యాసాలు

**I. ఖాళీలను సరియైన పదాలతో పూరించండి.**

1. సర్వోన్నత న్యాయాలయం ________________ న ఉనికిలోనికి వచ్చింది.
2. న్యాయమూర్తి నివృత్త వయస్సు ________________
3. న్యాయమూర్తిని ________________ నియమిస్తారు.
4. రెవెన్యూ మండళి ప్రధానాధికారి ________________
5. జనతా న్యాయాలయాలు ________________ లో ఉనికిలోనికి వచ్చాయి.

**II. క్రింది ప్రశ్నలకు గుంపులో చర్చించి, సమాధానమివ్వండి**

1. సర్వోన్నత న్యాయాలయ అధికారాలు, కార్యాలను గురించి వివరించండి.
2. ఉన్నత న్యాయాలయ అధికారాలు, కార్యాలను గురించి వివరించండి.
3. పౌర న్యాయాలయ ఆధీనంలో గల ఆధీన న్యాయాలయాలు ఏవి?
4. నేర (అపరాధ) న్యాయాలయం గురించి రాయండి.
5. రెవెన్యూ న్యాయాలయాల గురించి, టిప్పణి రాయండి.
6. జనతా న్యాయాలయం (లోక్ అదాలత్) స్థాపించడానికి గల ఉద్దేశ్యాలేవి?

**III. కార్యాచరణాలు**

1. మీకు సమీపంలోని వకీలు (లాయరు)ను సందర్శించి, న్యాయాలయం గురించి ఎక్కువ వివరాలు సేకరించండి.
2. సర్వోన్నత న్యాయాలయంలో కర్నాటక నుండి ప్రధాన న్యాయమూర్తులుగా సేవ చేసిన వారి పట్టిక తయారు చేయండి.
3. మీకు సమీపంలో గల న్యాయాలయాన్ని సందర్శించి న్యాయాలయ కార్యాచరణాలను గమనించి, నివేదిక తయారు చేయండి.
4. వార్తా పత్రికలలో వచ్చెడి న్యాయాలయాలకు సంబంధించిన శీర్షికలను చదవండి మరియు సేకరించి ఆల్బమ్ తయారు చేయండి.

Not to be republished ©KTBS

# అధ్యాయం-5

# భారత దేశ ఎన్నికల వ్యవస్థ

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *ఎన్నికల కమిషన్*
- *ఎన్నికల వ్యవస్థయొక్క ప్రక్రియ*
- *రాజకీయ పక్షాలు*
- *సంకీర్ణ ప్రభుత్వాలు*
- *ప్రచార సాధనాలు మరియు ప్రజాస్వామ్యం.*

భారతదేశం ప్రపంచంలోని పెద్ద ప్రజాస్వామ్య దేశం. ప్రజాస్వామ్య వ్యవస్థ విజయవంతం కావడానికి నిష్పక్షపాతమైన, నిర్భయమైన ఎన్నికలు జరగవలసిన అవసరం ఉంది. ఎన్నికల పర్యవేక్షణ, నిర్దేశనం మరియు అవసరం ఉంది. ఎన్నికల పర్యవేక్షణ, నిర్దేశనం మరియు నియంత్రించడానికి మన రాజ్యాంగంలోని 15వ భాగంలో 324 నుండి 329 వరకు గల విధులలో స్వేచ్ఛాయుత ఎన్నికల కమిషన్ వ్యవస్థ గురించి తెల్పడమైంది. ఈ ఎన్నిల కమిషన్ అఖిల భారతీయ సంస్థ అనగా కేంద్ర మరియు రాష్ట్రాల ఎన్నిల బాధ్యతను పొందియుంటుంది. విధి 324K మరియు ZA ప్రకారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతుంది.

### ఎన్నికల కమిషన్ నిర్మాణం (Structure of Election commission)

రాజ్యాంగంలోని 324వ విధి ఎన్నికల కమిషన్ నిర్మాణం గురించి తెలుపుతోంది. భారతీయ ఎన్నికల కమిషన్ 25-01-1950న స్థాపించబడింది. ప్రారంభంలో ఒక ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను మాత్రమే కలిగియుండేది. 1989లో రాజ్యాంగంలోని 61వ సవరణ ప్రకారం సార్వత్రిక ఓటు వేయు వయస్సును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించబడింది. దీనివలన ఎన్నికల కమిషన్ కార్యనిర్వహణ పెరిగింది. దానివలన ప్రధాన ఎన్నికల కమిషనర్‌తో పాటు ఇతర ఇద్దరు ఎన్నికల కమిషనర్లను నియమించబడింది. 1990లో ఇద్దరు ఎన్నికల కమిషనర్లను తొలగించడమైనది. 1993 నుండి ఎన్నికల కమిషన్ ఒక ప్రధాన ఎన్నికల కమిషనర్ మరియు ఇతర ఇద్దరు ఎన్నికల కమిషనర్ లతో కూడియుంది. ముగ్గురు ఎన్నికల కమిషనర్‌లు సమానమైన అధికారాలు కల్గియుంటారు. ఎన్నికల కమిషనర్లలో భిన్నాభిప్రాయాలు ఏర్పడినచో మెజారిటి ద్వారా నిర్ణయం తీసుకోబడుతుంది.

రాష్ట్రపతి ఎన్నికల కమిషనర్లను నియమిస్తాడు. వారి అధికారావధి 6 సంవత్సరాలు లేదా వారికి అరవై ఐదు సంవత్సరాల వయస్సు వచ్చేవరకు, వాటిలో ఏది ముందుగా వస్తుందో దానిని పరిగణించబడుతుంది. వారు ఏ సమయంలోనైనా రాష్ట్రపతికి రాజీనామా ఇవ్వవచ్చు. పార్లమెంటు అసమర్థత మరియు చెడునడవడిక ఆధారంగా పదవీచ్యుతి చేయు అధికారం కల్గియుంటుంది.

ఎన్నికల కమిషన్ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి రాజ్యసభ, లోకసభ, విధాన పరిషత్ మరియు విధాన సభల ఎన్నికలను జరుపుతుంది. ఎన్నికల తేది నిర్ణయించినప్పటినుండి ఫలితాలు ప్రకటించేవరకు

©KTBS Not to be republished

గల అవధిలో సంపూర్ణ అవధిని కల్గియుంటుంది. ఈ అవధిని ఎన్నికల నియమాల (ఎన్నికల కోడ్) కాలం అని అంటారు. ఎన్నికలు జరపడానికి ఎన్నికల కమిషన్ రాష్ట్రపతి అనుమతి పొంది, రాష్ట్ర ప్రభుత్వ సిబ్బందిని తన ఎన్నికల సిబ్బందిగా నియమించుకుంటుంది.

పంచాయతీలు మరియు పౌర సంస్థల ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ జరుపుతుంది. రాజ్యాంగంలోని విధి 243K మరియు ZA విధుల ప్రకారం గవర్నర్ ఎన్నికల కమిషనర్ ను నియమిస్తాడు. కర్నాటకలో కర్నాటక గ్రామ స్వరాజ్ మరియు పంచాయతి రాజ్ అధినియమం 1993లోని 308 అధికరణం ప్రకారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ పొంది, అది రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలను విజయంవంతంగా జరుపుతూ వచ్చింది.

**నియోజక వర్గాలు: (Constituencies)**

ఎన్నికల నిర్వహణకోసం దేశం మరియు రాష్ట్రాలను చిన్న చిన్న ఎన్నికల విభాగాలుగా విభజించి వాటిని ఎన్నికల నియోజక వర్గాలని పిలువబడుతాయి. నియోజకవర్గాలు జనాభ ప్రాతి పదిక చే విభజింపబడుతాయి. నియోజక వర్గములందు రెండు విధములుగలవు 1లోకసభ నియోజకవర్గం 2 శాసనసభ నియోజకవర్గం లోకసభ నియోజనవర్గం పరిధి నుండి ఎన్నికైన వారు లోకసభ సభ్యులని (MP) విధానసభా నియోజననుండి ఎన్నుకో బడ్డ ప్రతినిదులు M.L.A అని పిలుస్తారు. ఈ రెండు నియోజకవర్గములు నియమాను సారంగా పరిశిష్టజాతి, పరిశిష్ట వర్గం, వెనుకబడిన వర్గం, మహిళా అభ్యర్థులకు కేటాయించ బడిన స్థానాలను రిజర్వు బడిన ఎన్నికల నియోజక వర్గ ములని పిలుస్తారు.

**ఓటరు జాబిత (Voters List)**

ఓటరు జాబితాను ఎన్నికల ఓటరు ఫోటుతో కూడిన గుర్తింపు కార్డు (E.P.I.C) కమీషన్ ఎన్నికలకు పూర్వమే తయారు చేయును. దీనిని ఎన్నికల గుర్తింపుదారుల జాబిత అని పిలుస్తారు. ఓటరు గుర్తింపు జాబిత ప్రతి ఐదు సంవత్సరముల కొకసారి పరిష్కరింప బడుతుంది. ఇట్లు పరిష్కరింపబడు సందర్భములలో 18 సంవత్సరములు పూర్తియైన పేర్లు కొత్తగా ఓటరు జాబితాలో చేర్చబడుతాయి. మరణించిన వారి పేర్లను జాబితానుండి తొలగింపబడుతుంది. ఈ ఓటరు జాబితా ఎన్నిక అధికారులకు ఎన్నిక సమయంలో ఓటర్లను గుర్తించుటకు సహాయ పడుతుంది. ఈ ఓటరు జాబితా పేపరును (Epic) యోగ్య అర్హ ఓటరుకు ఎన్నికల కమీషన్ నుండి ఇవ్వబడును. వేరేవ్యక్తి ఓటరు ఓటు హక్కులో పాల్గొనుటకు అరికట్టుటకు ఇది సహకరించును. ఈ గుర్తింపు పత్రం ఓటరును గుర్తించుటకు సాక్షింగా నుపయోగ పడుతుంది. ఓటరు ఓటు హక్కును ఉపయోగించునపుడు ఓటరు గుర్తింపు కార్డు లేక ఇతర సాక్ష్యాలై న శాశ్వత లెక్క సంఖ్య (PAN) డ్రైవింగ్ లైసన్సు, ప్రభుత్వంచే సూచింప బడిన ఏదైన ఒక గుర్తింపు చీటీని సాక్ష్యంగా అధికారులకు చూపవలసి ఉంటుంది.




ఓటరు ఫోటోతో కూడిన గుర్తింపు కార్డు (EPIC)

©KTBS Not to be republished

భారత ప్రభుత్వం దేశంలోగల ఎంeరులందరికి జైవిక మీటరు (Bio-metric) ఆధారముపై విశిష్ట గుర్తింపు పత్రముల (Prio-Matric Unque ID) నొసగు పద్ధతిని అమలు పరచి దీనిని ఆధార సంఖ్య కార్డుగా పిలువ బడుచున్నది. ఈ ప్రకారంగా గుర్తింపు చీటి ప్రపంచ మందే భారతదేశం ప్రప్రథమంగా అనుసరించిన దేశమైంది.

**ఎన్నికల ప్రకటన (Notification):** ఎన్నికల ప్రక్రియ ప్రకటన చే ప్రారంభ మగును. ఎన్నికల కమీషన్ ఎన్నికల తేదిని, సమయాన్ని దానికి సంబంధించిన పూర్తివివరములు పత్రికలయందు రేడియో, దూర దర్శన్ మొదలైన ప్రచార సాధనాలు ప్రభుత్వం చే వెలువరింప బడు గెజెటనందు ప్రకటింపబడును.

**అభ్యర్థుల నామినేషన్ (Nomination of the Candidates):** మన దేశంలో ప్రజాప్రతినిధుల వ్యవస్థ ఉండుటచే ప్రజలు ఎన్నికల యందు పాల్గొనుట ప్రతినిధులను ఎన్నుకొను హక్కును కలిగిఉంటారు. ఎన్నికలందుపాల్గొనదలచిన వ్యక్తి కొన్ని అర్హతలను పొందిఉండాలి. అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఈ ఎన్నిక ప్రక్రియ కోసం నిర్ణయింపబడిన అధికారికి దరఖాస్తు పాటు నిర్ధరింప బడిన బద్రతా ధనాన్ని (Deposit Amount)ను చెల్లించవలసిఉంటుంది.

రాజకీయ పక్షములు తమపక్ష ప్రతినిధి ఒకరిని ఎన్నుకొని అతనిని తమ పక్ష అభ్యర్థి అని అనుమతి పత్రము వొసగిన దానిని అదికృత పత్రం అంటారు. ఒక పార్టినుండి అనుమతిని పొందిన అభ్యర్థి ఎన్నికల ప్రచారములకు ఆ పక్షము గుర్తుపై తనను బల పరచు వ్యక్తులతో పాటు ప్రచార సభలయందు పాల్గొని ఓటర్లతో ఓట్లు అడుగు అనుకూలం గలదు. కొన్ని సందర్భాలలో అభ్యర్థి ఎక్కువ ఓట్లు పొందనట్లు చేయుటయందు అభ్యర్తులున్న పక్షమే ప్రధాన పాత్రవహిస్తుంది. ఏ పార్టినుండి గుర్తింపబడని అభ్యర్థులను స్వతంత్ర అభ్యర్థులని పరిగణించి వారికి ఎన్నికల కమీషన్ వివిధ గుర్తులనులను కేటా ఇస్తుంది.

**నామ పత్రాల పరిశీలన (Scrutiny of Nomination) :** ఎన్నికలందు పోటిచేయు అభ్యర్థులు నామినేషన్ ధరఖాన సమర్పించు చివరిరోజు ముగిసిన తరువాత నియయింప బడిన అధికారులు ప్రతి ఒక్కరి అభ్యర్థన పత్రములను దానితో పాటు అవసరమైన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతగల్గిన, అర్హత లేని అభ్యర్థుల పేర్లను పత్రికల ద్వారా ప్రకటింపబడును.

**నామ పత్రాల ఉపసంహరణ (Withdrawal of Nomination):** ఎన్నికల కమీషన్‌చే నియోగింపబడిన అధికారి అర్హులైన అభ్యర్థుల జాబితను ప్రకటించిన తరువాత అభ్యర్థుల తమ నామ పత్రాన్ని వెనుకకు తీసికొనుటకు ఉన్న తేదిని నిర్ణయించి ప్రకటన ఇవ్వబడుతుంది.

**ఎన్నికల ప్రచారం :** ఎన్నికల రంగంలోగల అభ్యర్థులు చివరి పట్టిక ప్రకటించిన తరువాత ఎన్నికల ప్రచార కార్యము ప్రారంభమౌతుంది. ఈ ప్రచార కార్యము ఎన్నికలు జరుగు రోజుకు 48 గంటల ముందుగా ప్రచారమును ముగించాలి. ప్రచార సమయంలో రాజకీయపక్షములు, అభ్యర్థులు తమ పక్షమునకు తనకు విజయాన్ని చేకూర్చినచో ప్రజలకు ఏ ఏ నింeకర్యములు అవసరమో ఆ నింeకర్యములను నెరవేరుస్తానని వాగ్దానములు చేయుచు ఓట్లును యాచించును. ఈ వాగ్దానముతే

©KTBS Not to be republished

ఎన్నికల ప్రణాళిక (Election Manifesto) అనిపిలుస్తారు. ఈ అవధిలో సార్వజనిక సభలు, ఇంటింటికివెళ్ళి ఓట్లను అడుగు పద్ధతి. పార్టీ జండాలు, ఫ్లెక్సులు, గుడ్డచే తయారు చేసిన తోరణాలు గోడలపై రచించు ప్రక్రియలు, కరపత్రాలు, ఘోషణలు మొదలైనవి సర్వసాధారణ మైనవి. ప్రతి ఒక అభ్యర్థి కూడ ఎన్నికల కమీషన్ నిర్దేశింపబడిన నీతి సంహితిని తప్పని సరిగా అనుసరించాలి.

**ఎన్నికల తేది :** ఓటు హక్కు వినియోగించు రోజు అనగా ఓటరు తన ఓటు హక్కును సద్వినియోగించుకొనుటకు నిర్మయింపబడిన దినము అని అర్థము.ఈ రోజు ఓటరు ఓటు హక్కును వినియోగించు పోలింగు కేంద్రము. నకు వెళ్ళాలి. కేంద్రమంటే ఓటరు ఓటును వేయు కేంద్రమని అర్థము. అక్కడ తర్ఫీదు పొందిన అదికారులు నియమింపబడి ఉందురు. పోలింగు కేంద్రమందు ఓటరు గుర్తింపు నిర్ధారణ అయిన తరువాత అతనికి ఓటు హక్కను చెలాయించుటకు ఓటరు పత్రం, (Ballot Paper) ను ఇవ్వబడును. దీనియందు ఆ నియోజ వర్గమునకు సంబంధించిన సభ్యత్వంకొరకు పాల్గొను అభ్యర్థుల పేర్లు వారికి కేటాయించిన చిహ్నాలు వారిపేర్ల ఎదుటఉంటాయి. అనక్షరాస్యులు కూడా తమ అభ్యర్థిని ఎన్నికొనుటకు ఏర్పాట్లు చేయబడి ఉంటుంది.



ఎలెక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం

ఎలెక్ట్రానిక్ యంత్రములను పాత బ్యాలెట్ పేపరుకు బదులుగా అలవరచుకోవడమైంది. ఈ యంత్రమందు తమ అభ్యర్థులు ఎన్నికను పేరు ఎదురుగా ముందున్న విద్యుత్ గుండీని నొక్కినచో ఓటరు తన ఓటును వినియోగించినట్లగును. ఓటింగ్ సమయం అయిన తరువాత ఈ యంత్రమును సంబంధించిన కేంద్రమునకు తరలిస్తారు.

ప్రతి నియోజక్ ఈ ఎన్నికల ప్రక్రియను నిర్వహించుటకు ఒకఅధికారిని కమీషన్ నియమించియుండును. అతనిని రిటర్నింగ్ అధికారి(Returning officer) అంటారు. ఈ అధికారి ఆదీనంలో పోలింగుకేంద్రములందు కార్యములను నిర్వహించు వ్యక్తులను, వారి సంఖ్యను ఎన్నికలకమీషన్ నియామకం వర్గంనందుగావిస్తుంది.

**ఓట్ల లెక్కింపు :** ఎన్నికలు ముగిసిన తరువాత ఎన్నికల కమీషన్ నిర్మయించిన రోజు అభ్యర్థులు వారి మధ్యవర్తుల ఎదురు ఓట్లు లెక్కింపు అధికారులుగా నియమింపబడిన వారి చేతే నిర్దిష్ట కేంద్రములందు లెక్కంపు కార్యము జరుగును. ఎలక్ట్రానిక్ యంత్రములు అమలులోనికి వచ్చిన తరువాత ఓట్ల లెక్కింపు అత్యంత సులభమైంది. విశేష సందర్భములందు తిరిగి ఓట్ల లెక్కింపునకు అవకాశం ఉంది. ఏ మైన అవకతవకలు కనిపించినచో అభ్యర్థులు న్యాయస్థాన మును ఆశ్రయించవచ్చు.

©KTBS Not to be republished

**రాజకీయపార్టీలు:** ప్రజాస్వామ్య మాదరీ పరిపాలనలో రాజకీయ పక్షముల అవశ్యకత అనివార్యమైంది. ఈ రాజకీయ ప్రతినిధులు ప్రభుత్వం జనసమూహం మధ్య గొలుసులాంటిది. రాజకీయపక్షములు సామాజిక ఆర్థిక ప్రగతి కొరకు నియమాలను చట్టాలను రూపొందించుటయందు ముఖ్య పాత్రవహిస్తాయి. రాజకీయ పక్షములు కొన్ని సందర్భాలలో రాజకీయ ప్రవేశం చేయదలచిన వారికి తర్పీదుయిచ్చు కేంద్రములు ఆవుతాయి. దేశంలో కేంద్ర పార్లమెంటు నందు దిగువ సభ లోకసభ, రాష్ట్రస్థాయియందు విధానసభ యందు మెజారిటి పొందిన రాజకీయ పక్షం ప్రభుత్వాన్ని ఏర్పరచును. ఆ పక్షాన్ని "పాలకపక్షం" అని అంటారు. పాలకపక్షం తరువాత మెజారిటి పొందిన పక్షాన్ని 'ప్రతిపక్షం' అని పిలుస్తారు. ప్రతిపక్షం పాలనా పక్ష కార్యాకలాపాలను విమర్శించు అధికారం పొందింది. మిగిలిన చిన్న చిన్న పక్షములు, స్వతంత్య్ర అభ్యర్థులు సమయానుసారంగా తమ స్వంత అభిప్రాయములచే పాలక పక్షం, లేదా ప్రతి పక్షాన్ని సమర్థించు అధికారన్ని పొంది ఉంటాయి.

**జాతీయ పార్టీలు** : భారత దేశంలో కొన్ని రాజకీయ పక్షములు గలవు. వీటి లో కొన్ని జాతీయ పక్షములు, కొన్ని ప్రాంతీయ పక్షములు గా వర్గీకరింపవచ్చు. జాతీయ రాజకీయ పక్షములు మనదేశంలో అనేక రాజ్యములందు తమశాఖలను పొందియున్నవి. ఈ జాతీయ పక్షములు కేంద్ర లోకసభ మరియు రాజ్యవిధాన సభలలో గౌరవాన్వితమైన సంఖ్య ప్రతినిధులను పొందియుండును. జాతీయ రాజకీయ పక్షములకు ఎన్నికల కమీషన్ రాష్ట్రీయ కాంగ్రెస్ పక్షం, భారతీయ జనతా పార్టి, సమతావాది పార్టి మొదలైనవి జాతీయ పక్షములైనవి. ఇవి తమదే అయిన పక్ష గుర్తులను కలిగి గుర్తింపును పొందాయి.

**ప్రాంతీయ రాజకీయ పార్టీలు** : ప్రాంతీయ రాజకీయ పార్టీలను రాజ్యముల రాష్ట్రీయ పార్టీలని పిలుస్తారు. విధాన సభయందు అధిక సంఖ్యా బలం గల అభ్యర్థులను పొందిన పార్టీని ప్రాంతీయ పక్షమని గుర్తిస్తారు. కొన్ని రాజ్యములందు ప్రాంతీయ పార్టీలు తమ ప్రతిభచే బహుమతాన్ని పొంది ప్రభుత్వాలను రచించుకొనిఉండును. ప్రాంతీయ రాజకీయ పక్షములు ప్రభుత్వాన్ని ఏర్పరచుకొని పరిపాలన సాగించిన దానికి ఉదాహరణ తమిళనాడులోని, D.M.K., AIADMK పక్షములు. అస్సాంలోని అస్సాం గణపరిషత్, ఆంధ్ర ప్రదేశ్ లోని తెలుగు దేశం. మహారాష్ట్రలోని శివసేన పక్షం, కర్నాటక లోని జనతాదళ్ పక్షం, సమాజవాది పక్షములు మొదలైనవిగా పరిగణింపవచ్చు. ఈ అన్ని ప్రాంతీయ పార్టీలు తమదే అయిన పక్ష చిహ్నాములను పొందినవి.

ప్రాంతీయ పక్షములు కూడా లోకసభలో కూడ తమ ప్రతినిధులను పొందియుండవచ్చు. ఏ పక్షమునకు నిర్థిష్టమైన మెజారిటి రాని పక్షంలో ప్రభుత్వాన్ని ఏర్పరచుకొను సందర్భములలో ఈ ప్రాంతీయ పక్షములు అత్యంత ప్రముఖ పాత్రనువహిస్తాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రచనలందు ఈ పక్షముల పాత్రలను చూస్తున్నాము.

**సంకీర్ణ ప్రభుత్వం:** ఇటీవల రోజుల్లో రాజకీయ పార్టీలు అధికారంకొ రకు ఎన్నికలందు పాల్గొంటాయి. ఏ దైన ఒక పక్షం స్పష్టమైన మొజారిటిని పొందినచో ఆ పార్టి ప్రభుత్వాన్ని రచించు కొని పరిపాలన సాగించును. అనేక సందర్భాలలో రాజకీయ పక్షాలకు ప్రభుత్వాన్ని రచించుకొను సంఖ్యాబలం లేనిచో అట్టి సమయంలో అతంత్ర లోక సభ, లేక అతంత్ర విధానసభ (Hung parliament

Not to be republished ©KTBS

or Assembly) అని అంటారు. ఇట్టి సందర్భములలో కొన్ని రాజకీయ పార్టీలు కలసి అవసరమైన సంఖ్యా బలాన్ని నిరూపించి ప్రభుత్వాన్ని ఏర్పరచుకొనును. ఇట్టి కూటమిని ఎన్నికల పూర్వ కూటమి (Post-Pollalliance) అని అంటారు. కొన్ని సందర్భములందు ఎన్నికలను ముందే రెండు లేదా అంతకంటే ఎక్కువ రాజకీయ పార్టీలు కలిసి సీట్లను పంపకంచేసుకొని ఎన్నికలలో కలసి కట్టుగా చేరిన కూటమిని ఎన్నికల పూర్వ కూటమి (Pre-Poll alliance) అని పిలుస్తారు. పై రెండు రకాల కూటములు ఎప్పుడు అతంత్ర స్థితిని పొందునో ఆ సందర్భాలలో ప్రభుత్వాన్ని ఏర్పరచుకొ నుటకు సహకరిస్తాయి. ఇలాంటి రెండు అంతకంటె ఎక్కువ రాజకీయ పార్టీలు ప్రభుత్వాన్ని రచించుకొనునో దానిని ''సంకీర్ణ ప్రభుత్వం'' అని అంటారు. ఈ సమిశ్ర ప్రభుత్వమందు కూటమిగా చేరిన రాజకీయ పార్టీలు మంత్రి మండలియందు తమతమ వాటాలను పంచుకొందురు. కొన్ని సందర్భాలలో మైత్రి కూట పక్షములు అధికారంలో పాలుపంచుకోకుండా ప్రముఖ పార్టీకి తమ మద్దతును అందించినచో దీనిని బాహ్యామైన మద్దతు అని పిలుస్తారు. సుమారు 1989 నుండి లోకసభ, విధానసభల యందు ఇట్టి అతంత్ర ప్రభుత్వాలు పాలన సాగించడం సర్వసామాన్య మైనది.

**సర్వజన ప్రజాభిప్రాయం:** సామాన్య ఎంeరుడు తనకు సంబంధించిన నిర్ధిష్ట విషయానికి తన అభిప్రాయాన్ని తెలియ చేయుటమే ప్రజాభిప్రాయం. ఈ అభిప్రాయం ఎక్కువ రాజకీయ వ్యక్తుల అభిప్రాయమేమికాదు. ప్రభుత్వ ప్రజాభిప్రాయ ఆధారంపై నియమాలను రూపోందించవచ్చు. ఇట్టి ప్రజాభిప్రాయాల ఆధారంగా కాలాను గుణంగా మార్పు చెందు అవకాశంగలదు. ప్రజలు ఏదైన ఒక ఘటనకొరకు జాగృతినిపోంది దాని కోసం తమ అభిప్రాయమును స్వతంత్రంగా ఎట్టి భయము లేక పూర్వగ్రహ పీడితులు గాక వ్యక్తి కరించునట్టిదైనది. ప్రభుత్వం, రాజకీయ పార్టీల ప్రజాభిప్రాయాలను ప్రోత్సహిస్తుంది. ప్రచార సాధనాలు మధ్యవర్తులైన రేడియో, దూరదర్శిని, ఈ అభిప్రాయములను పాలు పంచుకోవడం కోసం సహకరిస్తాయి.

**ప్రచార సాధనాలు - ప్రజాస్వామ్యం :** నేటి రోజులలో జరుగుచున్న ఘటనలు వాటి వివరాలను ప్రచార సాధనములు మనకు చేరవేస్తాయి. ఇవి ప్రభుత్వ ప్రణాళికలను నియమాలను ప్రజలు తెలిసి కొనునట్లు సహకరిస్తాయి. ప్రభుత్వ వైఖరిని గూర్చి తెలియ జేయుటచే జనసామాన్యలు ప్రముఖ విషయాములపై అభిప్రాయములను ప్రభుత్వం గమనించుటకు సహాకరిస్తాయి. జన సామాన్యుల నుండి. సేకరించపబడిన విషయములను ప్రజా ప్రతినిధులు సమాధనం ఇచ్చుట వారు బాధ్యులగునట్లు ఈ సంపర్క సాధనములు సహకరి స్తాయి. కావునా ఈ సాధనాలుఎల్లప్పుడు నిర్భయంగా సత్యములైన పక్షపాతంలేని అభిప్రాయములను సేకరించాలి కాని చిన్న విషయాలను గొప్పవిగా చేసి భయ వాతావరణాన్ని సృష్టించకూడదు. ఈ సాధనాలు విషయముల నందించునప్పుడు ఐక్యత, లౌకిక ప్రజా ప్రభుత్వ సిద్ధాంతాలకు హానిజరుగ కుండా జాగ్రత్తపడాలి.

పత్రికా రంగ సాధనం దిన పత్రికలు, నియతకాలిక పత్రికలను చేరికొని యుండును. భారత దేశంలో ఈ దిన పత్రికలు నియతకాలికలు తప్పని సరిగా దిన పత్రికా రిజిష్టర్ అధికారి కార్యాలయాల్లో రిజష్టర్ చేయించుకొని ఉండాలి. దిన పత్రికల నాణ్యతను పెంచుటకు, పత్రికా స్వాతంత్ర్య రక్షణ కొ రకు '' భారతీయ పత్రికా పరిషత్ అను సంస్థను భారతదేశంలో స్థాపించబడింది.

©KTBS Not to be republished

ప్రచార సాధనాల రంగాలో దూరదర్శిని రేడియో అంతర్జాలము మొదలైన విద్యున్మాన సాధనాలలో చేరినవి. ఈ సాధనాల 1962 లోని ఆకాశవాణి ప్రచార సంహితా కింద కార్యమును నిర్వహించును. జనసామాన్యులు, అధికారులు, ఇతర నాయకులు అనేక ప్రసంగ ములలో అంతర ప్రక్రియ పొందు అవకాశం కల్పింపబడింది.

## అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. ఓటర్ల జాబితా ______________ సంవత్సరాల కొకసారి పరిష్కృతమవుతుంది.
2. ప్రచార కార్యం ఓటింగ్ రోజుకంటే ______________ గంటల ముందుగా ముగుస్తుంది.
3. రాజకీయ పక్షాలకు ______________ అనుమతినిస్తాయి.
4. పత్రికా స్వాతంత్ర్యం కొరకు ఉన్న సంస్థ ______________

**II ఈ క్రింది ప్రశ్నలకు గుంపులో చర్చించి, సమాధానాలు రాయండి.**

1. ఓటర్ల జాబితా గురించి టిప్పణి రాయండి.
2. రాజకీయ పక్షాలు, ప్రతినిధులు ప్రభుత్వం మరియు ప్రజా సముదాయం మధ్య కొండీ ఉన్నట్లు సమర్థించండి.
3. సంకీర్ణ ప్రభుత్వాల గురించి రాయండి.

**III కార్యాచరణాలు**

1. ఎన్నికల ప్రక్రియ గురించి వ్యాస రచనపోటీ ఏర్పరచండి.
2. ఎన్నికల కమిషన్ కార్యాలను పట్టీ చేయండి.
3. జాతీయ పక్షాలను పట్టీ చేయండి.

✦✦✦✦

©KTBS Not to be republished

# అధ్యాయం-6

# దేశ రక్షణ

**ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.**

- *మన రక్షణాదళాలలోని భాగాలు, వాటి బాధ్యతలు.*
- *రక్షణా దళాల ముఖ్యకార్యాలయాలు, వాటి ప్రధానాధికారులు.*
- *రక్షణా రంగంలో దేశ రక్షణకు కల్గిన అభివృద్ధి.*
- *రక్షణా దళాలతో పాటు రెండవ రకం రక్షణావ్యవస్థ యొక్క కేంద్రాలు.*

మీరు ఇంతకు ముందే తెలుసుకున్న విధంగా మనదేశం విదేశీయుల ఆక్రమాలకు గురి అయి అనేకుల పోరాటం త్యాగం, బలిదాన వలన **1947** ఆగస్టు **15**న స్వాతంత్ర్యం పొందింది. స్వతంత్ర భారతదేశం మరొకసారి విదేశీయుల ఆక్రమణలకు గురికాకుండా రక్షించడం మన ప్రథమ కర్తవ్యం. ఇదే సమయంలో మన రక్షణ వ్యవస్థను పటిష్ట పరచి శత్రువుల బారి నుండి రక్షించవలసివుంది.

భారతదేశం సుమారు **15,200** కి. మీ భూసరిహద్దు ప్రదేశం **7516.50** కి. మీ సముద్ర తీరాన్ని కలిగి వుంది. పాకిస్తాన్, చైనా, భూటాన్, నేపాల్, బాంగ్లాదేశ, మయన్మార్ దేశాలు మనదేశం చుట్టూ ప్రక్కలా ఉన్నాయి. సముద్రంతో సంపర్కం కలిగివున్న దేశాలయిన ఇండోనేషియా, మలేషియా, కాంబోడియా ఫిలిపైన్స్, థాయ్‌ల్యాండ్, వియత్నాం, మాల్దీవులు కలవు. మనం శాంతిని కోరుకున్ననూ చుట్టు ప్రక్కల దేశాలు మనలను శాంతియుతంగా వుండడానికి భంగం కలిగిస్తున్నాయి. శాంతిప్రయత్నాలు ఒప్పందాల ద్వారా అన్ని సమస్యలకు పరిహారాన్ని కనుగొను ప్రామాణిక ప్రయత్నం భారతదేశం చేసిననూ ఈ దేశం లో అనుకున్నట్లు ఫలితం లభించడంలేదు అందువలన మనదేశాన్ని మనం రక్షించుకోవాలి. దీనికి మన రక్షణాదళాల పాత్ర అపారమైంది.

**మన రక్షణాదళాల నిర్మాణం :**

మనదేశంలో భూసేన, నౌకాసేన, వాయుసేనలు ఉన్నాయి. భారతదేశ రాష్ట్రపతి ఈ రక్షనా దళాల ప్రధానాధికారి. బూసేన ప్రదానాధికారిని జనరల్ అని నౌకాసేనాధికారిని 'అడ్మిరల్' అని వాయుసేనాధికారిని ఏర్‌చీఫ్ మార్షల్ అని పిలుస్తారు. **2001**లోఈ విభాగాల సమన్వయానికి చీఫ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్సే స్టాఫ్ అను అధికారిని నియమించారు. దేశ రక్షణాశాఖమంత్రి ఈ మూడు విభాగాల (భూసేన, వాయుసేన, నౌకాసేన) కార్యాలను సమన్వయ పరుస్తారు. అంతే కాకుండా మూడు దళాల కార్యాలను ఆయాదళాల అధిపతులు నిర్వహిస్తారు. రక్షణా దళాల ప్రతి విభాగం తన్నదే అయిన శిక్షణ కేంద్రాలను కలిగి వున్నాయి.

రక్షణా సచివాలయ ప్రధాన కార్యాలయం డిల్లీలో కలదు ఈ సచివాలయం నాలు ఉపవిభాగాలను కలిగివుంది. (1) రక్షగా విభాగం (2) రక్షణా ఉత్పాదనా విభాగం (3) రక్షణా పరిశోధన మరియు అభివృద్ధి విభాగం (4) నివృత్తి సేనా సంక్షేమ విభాగం.

©KTBS Not to be republished

భారతీయ సైనిక దళం :

సైనిక దళం ప్రధాన కార్యాలయం డిల్లీలోకలదు. దీని ప్రధానాధికారిని జనరల్ అని పిలుస్తారు. అతనికి లెఫ్టినెంట్ధ జనరల్, మేజర్ జనరల్ బ్రిగేడియర్ సైనికదళాల కార్యదర్మి మిలిటరీ ఇంజనీయర్ సహాయకులుగా వుంటారు. సైనిక దళం, అశ్వదళం, ఫిరంగిదళం, ట్యాంకులతో కూడి వుంటుంది అంతే కాకుండా రవాణా మరియు ఇంజనీరింగ్ విభాగాలు కలవు. పరిపాలనా సౌలభ్యంకోసం భారతీయ సైనిక దళాన్ని ఏడు కమాండులుగా విభజించారు, ఈ విభాగాలు వాటి కార్యాలయాలు కింది విధంగా కలవు.

1. పశ్చిమ కమాండ్ – చాందిమందిర్ (చండీఘర్)
2. తూర్పు కమాండ్ – కోల్కత్తా (పశ్చిమ బెంగాల్)
3. ఉత్తర కమాండ్ – ఉదయ్పూర్ (కాశ్మీర్)
4. దక్షిణ కమాండ్ – పూణే (మహారాష్ట్ర)
5. కేంద్ర కమాండ్ – లక్నో (ఉత్తర ప్రదేశ్)
6. తర్ఫీదు కమాండ్ – మావ్ (మధ్య ప్రదేశ్)
7. వాయువ్య కమాండ్ – జైపూర్ (రాజస్థాన్)



భూ సైనిక దళం

ఈ కమాండ్లను తిరిగి వలయం (ఏరియా) మరియు ఉపవలయాలుగా విభజించారు కమాండ్ల ప్రధానాధికారి లెఫ్ట్ నెంట్ జనరల్ అని, వలయ అధికారిని మేజర్ జనరల్ అని, ఉపవలయ అధికారిని బ్రిగేడియర్ అని పిలుస్తారు పూణా నగరానికి దగ్గరలోవున్న ఖడ వాస్లాలో నేషనల్ డిఫెన్స్ అకాడెమి, ఉదకమండలం దగ్గరలోగల వెల్లింగ్టన్లోని రక్షణా సేనా సిబ్బంది కళాశాల, న్యూఢిల్లీలోని జాతీయ రక్షణా కళాకాల, డెహరాడూన్లోగల భారతీయ మిలిటరి అకాడమి, చెన్నైలోగల అధికారుల తర్ఫీదుశాల మొదలగునవి ప్రముఖ తర్ఫీదు కేంద్రాలు.

భూ సైనిక దళం కార్యాలు ఏవనగా వెలుపల దేశాల దాడినుంచి దేశ సరిహద్దును సమగ్రతను కాపాడడం. ఇప్పుడున్న భౌగోళిక రాజకీయ సామాజిక వైజ్ఞానిక పరిసరంపై రక్షణ చాలా పెద్ద సమస్యగావుం

©KTBS Not to be republished

డి అవేకాకుండా సైనికదళం ఎల్లప్పుడు ఎటువంటి సవాళ్ళనైనా స్వీకరించేందుకు సన్నిద్ధంగా వుంటుంది దేశం లోని అతి విస్తార మైన తీర పాంత రక్షణ, ప్రకృతి వైపరీ త్యాలను ఎదిరించు కార్యాలను నిర్వహిం చుచున్నది.

**భారతీయ నౌకాదళం :**

ప్రపంచంలోని అతి పెద్ద జల భాగాని కలిగివున్న భారతదేశం పొడవైన తీర ప్రదేశాన్ని అండమాన్ నికోబార్ లక్షద్వీపాలతో కూడివుంది. వీటిని రక్షించడానికి పటిష్టమైన నౌకాదళం కలదు. దీని ప్రధాన కేంద్రం ఢిల్లీలో కలదు దీని ప్రధానాధికారి రాష్ట్రపతి.



నౌకాదళం

మన నౌకాదళాన్ని మూడు ప్రాంతీయ (ట్రట్టు) కమాండులుగా విభజించారు అవి (1) పశ్చిమ నౌకా కమాండ్ (కేంద్ర కార్యాలయం-ముంబై) 2. తూర్పు కమాండ్ (కేంద్ర కార్యాలయం -విశాఖపట్టణం). 3. దక్షిణకమాండ్ (కేంద్ర కార్యాలయం-కొచ్చిన్ లుగా విభజించారు. అంతే కాకుండా భారతదేశ నౌకా దళానికి రెండు ఫ్లీట్లు వున్నాయి పశ్చిమ ఫ్లీట్, తూర్పు ఫ్లీట్, విశాఖపట్టణం లో హిందూస్థాన్ నౌకా నిర్మాణ పరిశ్రమ కలదు. అవేకాకుండా కోల్కత్తా, గోవాలలో కూడ నౌకా నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. ఈ నౌకా నిర్మాణ కేంద్రాలలో నౌకలను జలాంతరాములును, చిన్న పడవలను నిర్మిస్తారు.

అరులియాండర్ వర్గానికి చెందిన ఫ్రిగ్రేట్స్ అనగా యుద్ధ నౌకలను ఐ. ఎన్. ఎస్ నీలగిరి, హిమగిరి, దేవగిరి, తారాగిరి వింద్య గిరి, చక్రధారి (మార్చి 2012లో కొత్తిగా చేర్చబడినది) మరియు ఐ. ఎన్. ఎస్ గోదావరి సంచార సర్వే, నౌకాలను, తీర ప్రాంత నౌకాలను నిర్మించారు. ఇటీవలి రోజులలో భారతీయ మాదరి ఐ.ఎన్.ఎస్. విభూతి క్షిపణి నౌకాలను నిర్మించారు. వీటి ద్వారా భారతదేశం ఇటువంటి అత్యాధునిక యుద్ధ నౌకలను కలిగిన దేశాలలో ఆరవ దేశమన్న గౌరవానికి పాత్రురాలైంది.

భారతీయ నౌకాదళ నౌకాధికారులకొరకు రెండు తర్ఫీదు కేంద్రాలను ప్రారంభించారు అవి కేరళలోని ఐ. ఎన్. ఎస్ – వందుర్తి, మహారాష్ట్రలోని లోన్వాలలోని ఐ. ఎస్. ఎన్ శివాజి.

**వైమానిక దళం :**



**వైమానిక దళం**

భారతీయ వైమానిక దళం ఆధునీకరణ చెంది, తంత్రజ్ఞానంతో కూడిన అత్యుత్తమమైన సాధనాలను కలిగివుంది. అంతే కాకుండా శస్త్రాస్త్రాల వ్యవస్థ ఉత్తమ సంపర్క వ్యవస్త, గూఢచారి విధానం, శత్రువులను ఎదురించు, రక్షించుకొనుసామర్థ్యాన్ని కలిగివుంది. వైమానిక దళం అతి ముఖ్యమైన సాధనాలైన యుద్ధవిమానాలు యుద్ధ వైమానిక దళం గొప్ప మహత్వాన్ని కలిగివుంది.

Not to be republished ©KTBS

భారతీయ వైమానిక దళం యుద్ధం శాంతి సమయంలో దేశానికి ధైర్యంగాను, పటిష్టంగానూ కార్యాన్ని నిర్వహిస్తుంది. సమగ్ర దేశ రక్షణ, భద్రత స్థిరత్వాన్ని కాపాడడంలో యశస్సును సాధించింది. వైమానిక దళ కేంద్ర కార్యాలయం ఢిల్లీలో కలదు. ఇది ఐదు పరిణామకారి (Operational) కమాండ్‌లను, రెండు ఔపచారిక (Functional) కమాండ్‌లను కల్గి ఉంది.

**కార్యాచరణం**

మాజీ సైనికులతో మన సైనిక దళం వ్యవస్థ గురించి సమాచారాన్ని సంగ్రహించండి.

**పరిణామకారి కమాండ్ (Operational)**

1. పశ్చిమ కమాండ్ - ఢిల్లీ
2. తూర్పు కమాండ్ - షిల్లాంగ్ (మేఘాలయ)
3. కేంద్ర కమాండ్ - అలహాబాద్ (గుజరాతు)
4. ఈశాన్య కమాండ్ - గాంధినగర్ (గుజరాత్)
5. దక్షిణ కమాండ్ - తిరువనంతపురం (కేరళ)

**ఔపచారిక కమాండ్ (Funcational)**

1) తర్ఫీదు కమాండ్ - బెంగళూరు (కర్ణాటక)
2) నిర్వహణా కమాండ్ - నాగపూర్ (మహారాష్ట్ర)

ఇవే కాకుండా వైమానిక దళంకు తర్ఫీదునిచ్చు నాగపూర్ (మహారాష్ట్ర) రెండు ప్రముఖ కేంద్రాలు ఏమిటంటే బెంగళూరు, హైదరాబాదు, అదే విధంగా వైమానిక దళానికి ఎన్నిక కాబడి విమానాలను నడిపే తర్ఫీదు పొందడానికి విశేషమైన ఒక శిక్షణ అకాడమిని దుండిఘాట్‌లో ప్రారంభించారు పరిపాలన మరియు సాంకేతిక శిక్షణ నిచ్చు కేంద్రాలను బెంగళూరు, కోయం బత్తూరులలో కలవు. మన వైమానిక దళం ఒక వెయ్యి కన్నా ఎక్కువ విమానాలను హెలికాప్టరులను కలిగి వుంది అందులో ప్రముఖమైన విమానాలు కెన్‌బెరా, హంటర్, అజిత్, మిగ్ **21**, మిగ్ **23**, మిగ్ **25**, మిగ్ **27**, మిగ్ **29**, మిరాజ్ **200** మొదలగునవి.

| మీకు తెలిసుండనీ<br>**3** రక్షణా దళాల సేనాధికారులు | | |
|---|---|---|
| **1.** సైనిక దళం | **2.** నౌకాదళం | **3.** వైమానిక దళం |
| a) జనరల్ | a) అడ్మిరల్ | a) ఏర్ చీఫ్ మార్షల్ |
| b) లెఫ్టినెంట్ జనరల్ | b) వైస్ అడ్మిరల్ | b) ఏర్ మార్షల్ |
| c) మేజర్ జనరల్ | c) రియర్ అడ్మిరల్ | c) ఏర్ వైస్ మార్షల్ |
| d) బ్రిగేడియర్ | d) కమడోర్ | d) ఏర్ కమాండర్ |
| e) కర్నల్ | e) క్యాప్టన్ | e) గ్రూప్ కమాండర్ |
| f) లెఫ్టినెంట్ కర్నల్ | f) కమాండర్ | f) వింగ్ కమాండర్ |
| g) మేజర్ | g) లెఫ్టినెంట్ కమాండర్ | g) స్క్వాడ్రన్ లీడర్ |
| h) క్యాప్టన్ | h) లెఫ్టినెంట్ | h) ఫ్లైట్ లెఫ్టినెంట్ |
| i) లెఫ్టినెంట్ | i) సబ్ లెఫ్టినెంట్ | i) ఫ్లైయింగ్ ఆఫీసర్. |

©KTBS Not to be republished

సేనా నియామకం: భారత దేశ ప్రతి పౌరుడు తానే స్వయంగా అతడు  ఆమె ఏ కులం, మతం వర్గానికి, సముదాయానికి చెందిన వారైన బేధ భావం లేకుండా సేనలో చేరవచ్చు. అయితే ప్రభుత్వం నిర్ణయించిన కొన్ని శారీరక మానసిక, ఆరోగ్య విద్య మొదలైన సామాన్య అర్హతలను ఆ ఉద్యోగానికి కావలసిన సాంకేతిక విద్య వంటి విశేష అర్హతలు కలిగి వుండాలి.

భూసైనిక దళంలో కిందిస్థాయి ఉద్యోగాలకు నియమించునపుడు దేశ, కేంద్ర పాలిత ప్రదేశాలలో నియమింపబడుటకు ఇష్టపడు పురుషుల సంఖ్యకు అనుగుణంగా (The Recruitable Male Population (RMP) నియమించడం జరుగుతుంది వైమానిక దళానికి అర్హులైన అభ్యర్థులను ఎన్నిక మరియు రిజిస్ట్రేషన్ ద్వారా జరుగుతుంది. ఇది కేంద్ర వైమానిక దళం ఎన్నిక మండళి ద్వారా (Central Airmen Selection Board (CASB) జరుగుతుంది నౌకాదళ నావికుల నియామకం నౌకదళ నియామత సంఘ ద్వారా జరుగుతుంది. (Naval Recuitment Organisation (NRO) దీని బాధ్యత మానవ సం పన్మూల యోజనం, నౌకదళ కేంద్ర కార్యలయ నిర్దేశనాలయంగా ఉంటుంది. ఇదికాకుండా ఈ మూడు దళాలకు మహిళలను నియమించు వప్పుడు మహిళా నియామక విశేష యోజనం ద్వారా జరుగుతుంది. (Women Special Scheme (WSES) నౌకాదళం నావకుల నియామకం నౌకాదళ నియాయక సంస్థ ద్వారా నిర్వహించబడుతుంది దీని భాద్యత మానవ సంపన్మూల యోజన నౌకాదళ కేంద్రకార్యాలయం నిర్వహిస్తుంది. ఇవే కాకుండా ఈ మూడు దళలకు స్త్రీల నియామకం జరుగునపుడు మహిళా సామా నియామక విశేష యొజన ద్వారా జరుతుంది.

రక్షణా ఉత్పాదన: రక్షణా ఉత్పాదన కర్యకలాపాలను రెండు భాగాలుగా విభజించారు మొదటిది ప్రభుత్వంచే నడిపించు కార్యాగారాలు, ప్రభుత్వ రక్షణా విభాగంనడి పించు కర్మాగారాలు, దానిలో మొదటిది పదార్థాలు ఆయుధాలు ట్యాంకులు మొదలగువవి తయారు చేసే ప్రభుత్వరంగంలోని కర్మాగారాలు. ఓడలు విమానాలు భూవాహనాలైన బుల్ డోజరులు, సబ్‌మేరిన్‌లు, క్షిపణులు మొదలైనవి తయారు చేస్తారు.

| మీరు తెలుసుకోండి: | ప్రభుత్వ అధీనంలోని కర్మాగారాలు |
|---|---|
| 1954 & BEL (Bharath Electronics Ltd) | 1964 & HAL (Hindusthan Aeronautics Ltd) |
| 1964 & BEML (Bharath Earth Movers Ltd | 1970 & BDL ( Bharath Dynamics Ltd- etc) |

మన రక్షణా సిద్ధత మరియు పరిశోధనాభివృద్ధి: ప్రస్తుతం మన రక్షణా దళం అనేక సవాళ్ళను ఎదురించవలసి వస్తున్నది అందువలన దేశ సరిహద్దును రక్షించడంలో మన సైనికులు ఎల్లప్పుడూ సిద్ధం గావుంటారు. మన సైనికదళం ప్రపంచంలో **4**వ స్థానాన్ని, నౌకాదళం **5**వ స్థానాన్ని వైమానిక దళం **5**వ స్థానాన్ని పొందివుంది.

మన సైన్యాన్ని పటిష్టం చేయడానికి కారవార దగ్గర సీబర్డ్ నౌకాకేంద్రాన్ని ప్రారంభించారు, అంతేకాకుండా **1958** లో రక్షణా పరిశోధనా మరియు అభివృద్ధి సంస్థను  (DRDO- Defence Research and Development Organisation) స్థాపించి, భూమి నుంచి భూమికి పంపించు క్షిపణు లయిన పృథ్వి, త్రిశూల్, ఆకాశ్ నాఘ్ అగ్ని **1,2,3,4,5** అను అత్యాధునిక క్షిపణులను కలిగివుంది. **19** ఏప్రిల్ **2012**లో అగ్ని **5**ను వెయ్యి కి. మీ. ల గురిని కలిగివున్న క్షపణిని ప్రయోగించారు సబ్‌మెరిన్ ఆంటి సబ్ మెరిన్ తంత్రజ్ఞానాన్ని అభివృద్ధి చేసి, భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల కోవకు చేరింది. (Elite Countries ఆమెరికా, రష్యా, బ్రిటిష్, ఫ్రాన్స్ మరియు ఇతర దేశాలు)



©KTBS Not to be republished

భోఫోర్స్ ఫిరంగులను కార్గిల్ యుద్ధంలో (భారత దేశం పాకిస్తాన్) సమర్ధవంతంగా ఉపయోగించాయి. సమయం వస్తే అణ్వాస్త్రపోరాటాన్ని సమర్ధవంతంగా ఎదురించగలం అన్న తంత్రజ్ఞానాన్ని పోక్రాన్ ప్రయోగం ద్వారా తెలియ జేశారు అంతేకాకుండా దేశం వివిధ ప్రదేశాలలో 55 రక్షణా ప్రయోగాలయాలను స్థాపించారు. అందు వలన మన దేశం హితాసక్తి ఉజ్వల భవిష్యత్తుకు మనం సైన్యంలో చేరాలి. మన సైనికుల వలే సర్వ త్యాగానికి సిద్ధంగా వుండాలి.

**మీకిది తెలిసుండనీ:**

**కార్గిల్ యుద్ధం: 1999** భారత పాకిస్తాన్‌ల మధ్య **1999** మే, జూన్‌లో కార్గిల్ యుద్ధం జరిగింది. మే **16** వపాక్ సైనికులు కాశ్మీరులోని అత్యంత ఎత్తైన ప్రదేశం వైమానిక దాడి జరపడం ప్రారంభించింది. దీనిని సమాధానంగా ఆపరేషన్ విజయ్ అను పెరుతో భారతదేశం తిరుగుదాడిని ప్రారంభించింది మొదట భారత సైన్యానికి ఓటమి కలిగింది. ఆ తరువాత పోరాటాన్ని తీవ్ర తరం చేసి బోఫోర్సు ఫిరంగులతో జూన్ **14**వ ప్రతిదాడి చేయగా పాకిస్తాన్ ఒడిపోయి ముఖభంగం అయింది. ఇది ఒక చిన్న ప్రమాణంలో జరిగిన యుద్ధం అయిననూ ప్రపంచ దృష్టికి వచ్చింది శాంతి ప్రియమైన దేశమైన భారత దేశంపై దాడి చేసిన పాకిస్తాన్‌ను ఆక్రమణకారి దేశంగా ప్రపంచమొత్తం నిందించింది. ఈ యుద్ధం భారతీయులలో జాతీయ సమైక్యతను ప్రేరేపించింది.

ఈ యుద్ధంలో భారత దేశం సుమారు **30.000** మంది సైనికులు పాల్గొన్నారు. పాకిస్తాన్ వారి ఆక్రమణ కారుల సైనికుల సంఖ్య **5000** అని యుద్ధం తరువాత అంచనా చేశారు భారత దేశ సైనిక దళానికి సహాయంగా భారతీయ వైమానిక దళం ఆపరేషన్ సేఫ్ద్ కార్యాచరణను ప్రారంభించింది. సాగర్ జులై చివరి వారంలో భారత సైన్యం చివరి దాడిని ఆరంభించింది జులై **26**లో పోరాటం నిలిపివేశారు పాకిస్తాన్‌పై విజయాన్ని సాధించిన దినాన్ని కార్గిల్ విజయ దివస్ (కార్గిల్ విజయోత్సవ దినం) అని భారతదేశంలో గుర్తించారు. ప్రతి సంవత్సరం జులై **26**వ తేదీ ఈ దినంగా ఆచరిస్తున్నాం.

**ద్వితీయ శ్రేణి రక్షణావ్యవస్థ:**

మనరక్షణాదళాలకు సహాయం కోసం ద్వితీయ శ్రేణి రక్షణా వ్యవస్థను వివిధ సంస్థల ద్వారా కల్పించారు ఆ సంస్థలు:

**1)** ప్రాదేశిక సైన్యం (Territorial Army)
**2)** ఎన్ సి. సి (National cadet Corps)
**3)** తీర ప్రాంతపు రక్షణాదళం (Coastal Guard)
**4)** సరిహద్దు భద్రతా దళం (Border security Force)
**5)** పౌర రక్షణ దళం (Civil Defence)
**6)** గృహ రక్షణా దళం (Home Guards)
**7)** రెడ్‌క్రాస్ (Red Cross)

ప్రాదేశిక సైన్యం: **(Territorial Army) :** ఇది స్వల్పకాలిక ఒక స్వచ్ఛంద సంస్థ దీనిని **1949**లో పార్లమెంటు చట్టం ప్రకారం స్థాపించారు దీనిలో వృత్తిపరమైన సైనికులుండరు. కేవలం అభిరుచి కలిగిన పౌరులు తమ లౌకిక సమయాలలో సైనిక శిక్షణను పొందే, అవకాశాన్ని కల్పించారు ఉద్యోగస్తులు, **18** నుండి **42**సంవత్సరాల వయస్సు కలవారు ఈ సర్వీసులలో చేరడానికి అర్హులు అత్యవసర పరిస్థితిని ఎదుర్కొను సమయం లోను ప్రకృతి వైపరీత్యాల సమయంలోనూ కార్యాన్ని నిర్వహిస్తుంది. ప్రతి సంవత్సరం నవంబరు నెల మూడవ శనివారం ప్రాదేశిక సేనాదినంగా నిర్ణయించారు.

©KTBS Not to be republished

**ఎన్. సి. సి: (National Cadet Corps)** ఎన్. సి. సి దేశంలో ఒక ప్రధాన యువశక్తి ఇది **1948**లో స్థాపించారు దీనినిపాఠశాలలు కళాశాలలు విశ్వ విద్యాలయాల అభ్యర్థులు స్వయం ఆసక్తితో చేరుటకై ప్రారంభించారు. అయితే దీని ముఖ్య ఉద్దేశ్యం వ్యక్తిగత గుణాలను అభివృద్ధి పరచుకోవడం. నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం స్నేహ భావాన్ని వెంపొందించుకోవడు ఆదర్మ స్నేహభావాలను పెంపొం దించుకోవడానికి వీలు కలుగుతుంది. ఎన్. సి. సిలో రెండు విభాగాలు కలవు అవి ఏమటంటే సీనియర్ విభాగం కాలేజే విద్యార్థులకు అంటేపాఠశాల విద్యార్థులకు చేరుటకోసం కలవు. చాలా సౌలభ్యాలను ఒదిగిం చారు. అవి ఏవనగా.

- ఎన్.సి.సి శిక్షణ పొందినవారికి రక్షణా నౌకాదళంలో చేరడానికి విశేష అవకాశం.
- తర్ఫీదు విశిష్ట స్థానం పొందిన విద్యార్థులు వృత్తి విద్యా కాలేజీలలో రిజర్వేషన్ సౌలభ్యం.
- తర్ఫీదు సమయంలో ఆయుధాల శిక్షణను ఇవ్వడం.
- దూరంగా నడవడం (హైకింగ్)
- సాహస ప్రయాణం (ట్రెక్కింగ్)
- జారడం (గ్లైడింగ్)
- పర్వతారోహణం (స్కేలింగ్)



**తీరప్రాంత రక్షణాదళం: (Coastal Guards) :** ఇదొక తాత్కాలిక మిలిటరి దళం అయింది. ద్వితీయ శ్రేణి రక్షణా వ్యవస్థలో ఇది చాలా ముఖ్యమైంది ఇది **1978** లో రచింపబడింది. ఇది సముద్ర సంబంధమైన దేశ హితా శక్తికి సంబంధించిన రక్షణాదళం అయింది ఇటీవల **7,616.5** సుమారు **7.5/6.5** కి.మీ తీరప్రాంత ప్రదేశ రషణా కార్యాన్ని నిర్వహిస్తుంది. ఈ రక్షణా దళం నౌకలకు వీరోచితమైన పేర్లను పెట్టారు అవి పుతార్, విక్రమ్, విజయ్ వీర అక్రమ సముద్ర వ్యాపారం దొంగరవాణావంటి అవ్యవహారాలను అర్థికట్టుటకు ఇది సహాయ కారిగావుండి, దీని ప్రధాన కార్యాలయం ఢిల్లిలో కలదు. దీనికి ఇక డెరక్టర్ జనరల్ ఉంటారు. ఈ విభాగం నాలుగు ప్రాదేశిక ముఖ్య కార్యాలయాలను కలిగివుంది. ముంబై, చెన్నై, గాంధినగర్, అం డమాన్ నికో బార్‌లోని పోర్టు బ్లేయర్ లో స్థాపించారు.

**సరిహద్దు భద్రతా దళం: (Border Security Force) :** సరిహద్దు భద్రతాదళాన్ని **1965**లో స్థాపిం చారు. ఈ సైనికులు మనదేశవు సుమారు **15200** కి. మీ సరిహద్దు ప్రదేశాలను భద్రంగా కాపాడుతారు. దీని శిక్షణా కేంద్రం బెంగళూరులోని యలహంకంలో కలదు. సరిహద్దు భాగాలలో అతిక్రమ అక్రమ ప్రవేశాలను దొంగరవాణాలలను అరికట్టడానికి ఇది సహాయకారిగా వుంది అంతేకాకుండా ఆంతరిక దృ ష్టితో అస్సాం రెఫైల్స్ ఇండో-టిబెటియన్ సరిహద్దు పోలీసు (ITBP) కేంద్ర ర్విజరు పోలీసు దళం (CRPF) భయోత్పాదన నిగ్రహ విశేషదళం కేంద్ర పారిశ్రామిక భద్రతాదళం (ఇఐఖిఊ) రెల్వే రక్షణాదళం (RPF) మొదలగునవి సహాయక సేనాదళాలును కార్యాన్ని నిర్వహిస్తున్నాయి.

**పౌర రక్షణ: (Civil Defence) :** దీని ముఖ్యగురి జీవరక్షణ లేదా నాగరిక జీవనాన్ని పరిరక్షించడం. పౌరుల ఆస్తిని నాశనం చేయడాన్ని నియంత్రించండం కర్మాగారాల ఉత్పాదనలపై జరుగు అక్రమాలను

©KTBS Not to be republished

అరికట్టడం. ఇది స్వచ్ఛంధసంస్థ ఈ పౌర రక్షణ కార్యకలాపాలు దేశంలోని సుమారు 22 భాగాలకు లేదా నగరాలకు నిర్బంధం చేసింధి ప్రస్తుతం 13 లక్షల పౌర రక్షణా స్వయం సేవకులలో 6.64 లక్షల మందికి శిక్షణ నివ్వడం జరిగింది.

**గృహరక్షణదళం (Home Guards) :** గృహరక్షణదళం ఒక స్వయం సేవక శక్తిగావుంది. ఇది 1946లో మొదటి సారిగా అమలులోనికి వచ్చింది స్థానిక పోలీసులకు సహాయ కంగావుంది. ఇది పౌర సమాజంలో మత కలహాలను నియంత్రించడంలో శాంతి సువ్యవస్థను కాపాడడంలోను, ఎన్నికల సందర్భాలలో పోలీసులకు సహాయకారిగానూ వుంది ఈ దళాన్ని కొన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఏర్పరచుకొన్నాయి 1962లో చైనా భారత దేశాన్ని ఆక్రమించినప్పుడు అస్థిత్వలో వున్న స్వయం సేవకుల యూనిఫారం ధరించి భారతీయ సైనికులలో చేరి పోరాడారు మన భారతదేశంలో సుమారు 5, 73, 793 గృహరక్షణదళం స్వయంసేవకులు ఉన్నారు. ఈ విభాగం దేశమంతలూ వ్యాపించివుంది.

> **కార్యాచరణం**
> మీ పాఠశాలలోని ఎన్.సి.సి. స్కౌట్స్ మరియు గైడులను కలిసి ఎక్కువ వివరాల గురించి నేరుగా అనుభవం పడొందండి

**రెడ్‌క్రాస్ (Red Cross) :** రెడ్ క్రాస్ సంస్థ జాతీయ, అంతర్జాతీయ సంస్థగావుంది 1920లో భారతదేశ పార్లమెంటలో బిల్లును ప్రవేశ పెట్టడంద్వారా అమలులోనికి వచ్చింది దీని కేంద్ర కార్యాలయం న్యూడిల్లీకలదు.

భారతదేశ రెడ్ క్రాస్ సంస్థ మానవీయ స్వయం సంస్థ గావుంది. సుమారు 700 శాఖలను కలిగి ఉండి దేశ రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాలలో కలదు. భారతదేశ రాష్ట్ర పతి దీనికి అధ్యక్షుడు గవర్నరు రాష్ట్ర శాఖకు అధ్యక్షులు అంతేకాకుండా ఒక సెక్రటరీ జనరల్ ముఖ్య కార్యాన్ని నిర్వహిస్తారు. ఈ సంస్థ 19 సభ్యులతో కూడిన పరిపాలన మండలిని కలిగివుంది. ఒక కార్యాదర్శివుంటారు. 6 మంది సభ్యులను రాష్ట్రపతి సూచిస్తే మిగతా 12 మంది సభ్యులను రాష్ట్ర మరియు కేంద్ర పాలిత ప్రాంతాల శాఖలచేఎన్నుకోవడం ద్వారా ఎన్నుకోబడుతారు. రెడ్‌క్రాస్ సంస్థ మానవుని స్వయం సంస్థ అయినందువలన దేశంలో ప్రకృతివైవైపరీత్యాలు అత్యవసర పరిస్థితి సందర్భంలో ప్రజలకు సహాయం చేస్తుంది. ఇది ఏ భేద భావం లేకుండా యుద్ధంలో గాయపడినవారికి, అనారోగ్యంతో భాధ పడేవారికి సేవలు అందిస్తుంది. ఈ సంస్థ 7 మూలభూత తత్వాలను కలిగివుంది. అవి (1) మానవీయత (2) నిష్పక్షపాతం (3) తటస్థం (4) స్వాతంత్ర్యం (5) స్వయంసేవ (6) ఐక్యత (7) విశ్వ వ్యాప్తం.

మన మూడు రక్షణా దళాలలోబాటు ద్వితీయ శ్రేణి రక్షణా దళాల వలన దేశం సురక్షితంగావుంది. మన సైనికులకు ప్రోత్సాహం ఇవ్వడం ప్రతియొక్క పౌరుని సైనికులు దేశంకోసం తమ ప్రాణాలర్పించే వారికి గౌరవం ప్రోత్సాహం ఇవ్వాలి. ఈ దీనివల్లనే పరమవీరచక్ర, మహవీర చక్ర, వీరచక్ర మొదలైన ప్రశస్తులు సైనికులకు ఇస్తున్నారు. ఇటువంటి ప్రశస్తలు శాంతి సమయాలలో పౌరులకు ఇచ్చే అశోక చక్రానికి సరిసమానంగా వుంటుంది.

**రక్షణా దళాలు-అంతర్జాతీయ శాంతి:** మన సైన్యదళాలు కేవలం దేశ రక్షణకు మాత్రమే పరిమితం విదేశాలలో శాంతి స్థాపనకు కృషి చేయడంవలన గౌరవాన్ని పొందాయి ఐక్యరాజ్య సమితి పర్య వేక్షణలో మన సైనికులు గాఝ, కొరియా, కాంగో, శ్రీలంక మొదలైన దేశాలలో సేవను చేసి పేరు గడించారు.

©KTBS
Not to be republished

మన సైన్య సహాయంలోనే బాంగ్లాదేశం స్వతంత్ర్య దేశమయింది. ఇలా యుద్ధ సమయం లోనే కాకుండా శాంతి సమయాలలోనే మన రక్షణాదళాలు దేశం కోసం పని చేస్తాయి. వరదలు, కరువు భూకంపం తుఫాను మొదలన ప్రకృతి వైపరీత్యాలకు ప్రజలు గురి అయినప్పుడూ కష్టాలలో వున్నవారికి ఈ దళాలు సహాయపడుతాయి.

## అభ్యాసాలు

**I. ఖాళీలను సరియైన పదాలతో పూరించండి.**

1) మన రక్షణా నీతి ముఖ్య లక్షణం _______________ కాపాడటం.

2) మన మూడు రక్షణా దళాల సర్వసైన్యాధ్యక్షుడు _______________

3) భూ సైనిక దళం ప్రధానాధికారిని _______________ పిలుస్తారు.

4) రక్షణ సచివాలయ ప్రధాన కార్యాలయం _______________ లో ఉంది.

5) హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రం _______________ లో ఉంది.

6) సరిహద్దు భద్రతా దళం తర్ఫీదు కేంద్రం _______________ లో ఉంది.

7) భారతీయ రెడ్‌క్రాస్ సంస్థ _______________ సం ॥ లో స్థాపించ బడింది.

**II. ఈ కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి సమాధానాలు రాయండి.**

1) కారవార దగ్గర వున్న నౌకా కేంద్రాన్ని ఏమని పిలుస్తారు?

2) మన రక్షణాదళం నాలుగు కార్యాలయాలు ఏవి?

3) భారత సైనికదళం నిర్మాణల వివరించండి?

4) భారతీయ సైనికదళం కమాండులు ఏవి?

5) భారతీయ వైమానిక దళం కార్యాలను వివరించండి.

6) సైన్యం లో నియమించ బడడానికి అభ్యర్థులకు ఉండవలసిన అర్హతలు ఏవి?

7) ఎన్. సి. సి లక్ష్యా లేవి? వాటి సౌలభ్యాలు ఏవి?

8) భారతీయ రెడ్‌క్రాస్ సంస్థ సంనను వివరించండి.

**III. కార్యకలాపాలు:**

1) మన దేశం భద్రత మన సైనిక దళం పైవుంది అన్న అంశంపై ఒక వ్యాస రచనను ఏర్పరచండి.

2) మీకు దగ్గరలోవున్న రెడ్‌క్రాస్ సంస్థకు వెళ్లి అవి నిర్వహించు చున్న కార్యకాలాపాలును గురించి తెలుసుకోండి.

3) మాజీ సైనికులను పాఠశాలకు ఆహ్వానించి వారి అనుభవాలను తెలుసుకోండి.

**IV. ప్రణాళికా కార్యకలాపం:**

1) మన సైనిక దళం చిత్రాలను గీచి, పాఠశాలలో ప్రదర్శించండి

2) పాఠశాలలో రెడ్‌క్రాస్ సంస్థను ప్రారంభించి, నాగరికులకు సేవచేయండి.

3) యుద్ధ విమానాలు, యుద్ధనౌకల చిత్రాలను సేకరించండి.

©KTBS Not to be republished

# అధ్యాయం-7

# జాతీయ సమైక్యత

**ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.**

- *జాతీయ సమైక్యత అర్థం.*
- *దేశంలో భిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగించే అంశాలు.*
- *జాతీయ సమైక్యతను సాధించడంలోని అంశాలు.*
- *జాతీయ సమైక్యతను సాధించడంలో ఎదురయ్యే అడ్డంకులు*

**జాతీయత:** దేశం అను పదంనుంచి 'జాతీయత' అను పదం వచ్చింది ఆధునిక విద్వాంసుల అభిప్రాయంలో జాతీయతను నిర్ణయించు అంశాలు. తాను నివసించుచున్న భూమిని మాతృభూమి అని తెలుసుకొను జన సమూహ, ఆ జన సమూహంలో పరస్పర సోదరులన్న భావన, దేశ సుఖ దుఖాలలో సమానంగా పంచుకోవడం ఇటువంటి దేశ ప్రజల భావనను జాతీయత అని అంటారు.

అనాదికాలంనుండి భారతదేశమంతా నివసించుచున్న ప్రజలలో జాతీయ భావనలు ఉండడం కనబడుతుంది మనదేశం పై జరిగిన విదేశీ ఆక్రమాలకు విరుద్ధంగా పోరాడటాన్ని ప్రేరేపించింది. ఈ జాతీయ భావనే ఆంగ్లీయులకు వ్యతిరేక మన పోరాటానికి మూలస్ఫూర్తి ఇదే.



**జాతీయ సమైక్యత:** ఒక దేశంలోని ప్రజలు మనమందరం ఒక్కటే అన్న భావననే జాతీయ సమైక్యత. దీని అర్థం వివిధ జాతి, మతం, సంస్కృతి, వివిధ భాషలు మాటాడే ప్రజలందరూ మనమంతా ఒకటే అని గుర్తించు కోవడం. ఈ విధమైన ఐక్యత శక్తి పరమైన దేశాన్ని కట్టడానికి చాలా మహత్వాన్ని కలిగిఉంది.

©KTBS Not to be republished

భారతదేశం విశాలంగా వుంది. ప్రపంచ జన సంఖ్యలో రెండవ స్థాన్నాని పొందివుంది. ఈ దేశంలో సుమారు **1652**భాషలు ఉపభాషలను మాట్లాడు జనులు ఉన్నారు. దీనిలో **18** భాషలకు దేశ భాషలుగానూ మన రాజ్యాంగం అంగీకరించింది. మన దేశంలో అనేక ధర్మ మరియు మతాలు (హిందూ, ముస్లిం, క్రైస్తవ, బౌద్ధ, జైన సిఖ్ మరియు పార్శి) ఆచరణలో వున్న ఒక అద్వితీయ లక్షణంగావుంది. అదే విధం గా వివిధ వస్తులువు ఆహార పద్ధతి మరియు సామాజిక వ్యవస్థ ఉన్ననూ మనమందరం ఒక్కటే అన్న భావం కలిగివున్నాయి భౌగోళికంగా, నైసర్గికంగా వైవిధ్యం ఉన్నప్పటికి రాజకీయంగా ఒకటిగా ఒకే రాజ్యాం గ పరిధిలో అణిగి ఉన్నాయి.

భిన్నత్వంలో ఏకత్వం: భారతదేశం తన అనేక భిన్నత్వాల మధ్య ఐక్యత అనునది మూల పునాదిని కలిగిఉంది. భౌగోళిక, సామాజిక, భాష సంప్రదాయం రాజకీయం, ధర్మం, జనులు మరియు సం స్క ృతుల మధ్య అనేక భిన్నత్వం కలిగి ఉన్ననూ హిమాలయంనుంచి కన్యాకుమారి వరకు భారతదేశం జీవన విధానంలో ఏకత్వాన్ని కలిగి ఉంది. ఏకరూప పరిపాలన వ్యవస్థ సులభ సంపర్క సాధనాలు, ఆధునిక విద్యా విధానం, న్యాయ పరిపాలన పద్ధతులు మొదలైనవి ఐక్యతా భావనను కల్పిస్తున్నాయి.

**భిన్నత్వంలో ఏకత్వాన్ని కల్పించే అంశాలు:**

**భౌగోళిక ఐక్యత:** భారతదేశం ప్రపంచంలో ఇతర దేశాలలో వేరు చేయబడిన హిమాలయ పర్వతాలు, బంగాళాఖాతం, హిందూ మహా సముద్రం, అరేబియా సముద్రం ఇవి భారత దేశాన్ని నైసర్గికాగా ఒక్కటిగా చేసింది. భౌగోళికంగా నివసించుచున్న ప్రజలు జాతీయ గీతాన్ని పాడడం జాతీయ సమైక్యతను సూచి స్తున్నది.

**రాజకీయ ఐక్యత:** పూర్వ కాలం నుంచి ఏకరూపాన్ని పొందివున్న భారతదేశం ఇప్పటీకి ఒకే రాజ్యాం గం ఏకరూప చట్టం, విద్యా పద్ధతి, ఏకరూప న్యాయాంగ వ్యవస్థ కేంద్ర ప్రభుత్వం పరిపాలన నుంచి రాజకీయ ఇక్యతను సాధించింది. మనం భారతీయులం అన్న రాజకీయకంగా గుర్తించడం దీనికి తోడు విద్యా చట్టాలు, సంపర్క సాధనాలు మొదలగు రంగాలలో సర్వ సామాన్య కొలమానాలు అయ్యాయి.

**ధార్మిక ఐక్యత:** భారతదేశం అనేక మతాలతో కూడివుంది హిందూ, బౌద్ధ, జైన్, సిఖ్ క్రిష్టయనులు, ముస్లిం, పార్శి మొదలయి న మతాలు ఇక్కడ స్థిరపడ్డాయి. ప్రతి ఒక్కమతం తనదే అయిన పండుగల సందర్భాలలో ఆచరిస్తున్నారు ఒక మతం ప్రజలను ఇంకొక మతంల ప్రజలలో చేరి జరుపు కోనడం ద్వారా ఐక్యతభావనను కల్పించడ మేకాక సర్వమత సమన్వయం లేదా భారతదేశంలో అన్ని అంతా మతాలవారికి తమతమ మతాన్ని అనుసరించు సమాన హక్కు కలదు.

**భాషా ఐక్యత:** భారతదేశం వివిధ భాషలకు పుట్టి నిల్లు, వివిధ భాషలను మాట్లాడు ప్రజలు భారతదేశంలోవున్నారు. ప్రజల ఒక్క రాష్ట్ర తనదే అయిన భాషాసాహిత్యాన్ని కలిగివుంది. అయినా భాషా ఐక్యతకు భంగంకలుగలేదు ఒకే భాష మాట్లాడు ప్రజలు ఇతర భాషలను గౌరవిస్తారు.

©KTBS Not to be republished

సాంస్కృతిక ఐక్యత: భారతదేశంలో వివిధ జాతుల ప్రజలు ధర్మాలు ఉన్ననూ, సాంస్కృతిక ఐక్యత అన్ని చోట్ల చూడ వచ్చు. వివిధ భూభాగాలలో ప్రజలు తమదే అయిన సాంప్రదాయం ఆచార విచారాలు, వేషభూషణ, ఆహార పద్దతి, జీవన శైలి మొదలైన సాంస్కృతిక వైవిధ్యతను కలిగివున్ననూ సమైక్యతను కలిగి ఉన్నారు.

**జాతీయ సమైక్యతను పెంపొందిచే అంశాలు: (ప్రోత్సహించు అంశాలు):**

లౌకిక వాదం: బారతదేశం ఒక లౌకిక దేశం ధర్మ విరోద దేశం కాదు, దాని అర్థం దేశంలోని ప్రతి ఒక్క పౌరుడు తనదే అయిన మతాన్ని అనుసరించు ధార్మిక హక్కును పొందివున్నారు. సర్వధర్మ సమన్వయం కలదు. అందువలన ఇది దేశ ఇక్యతను ప్రోత్సహిస్తున్నది.

ప్రజాప్రభుత్వం: భారతదేశం ఒక ప్రజా స్వామ్యదేశం దేశ ప్రజలందరూ చట్టంలో సమానులు. ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాలలో దేశంలోని ప్రజలందరూ ఒక్కరే అని పరిగణించారు. ప్రజల వివిధ బాష మరియు సంస్కృతియ ఆధారంగా భేద భావం చూపించకూడదు ఇందువలన భారతదేశం ఒక ఐక్యత దేశం అని తెలుసుకోవచ్చు.

జాతీయ పండుగలు: జాతీయ పండుగలయిన స్వాతంత్ర్యోత్సవం గణతంత్రదినోత్సవం, గాంధి జయంతి మొదలైనవి భారతీయులను ఒక్కటిగా చేర్చుటలో ప్రముఖ పాత్ర వన్నాయి. ఈ పండుగలనను భారతీయులందరూ ప్రతి ఒక్క భాగంలోను ఆచరిస్తారు. భాషను సంస్కృతిని పరిగణించకుండా ఆచరించడం వలన మన పండుగలు మనమందరం ఒకేజాతి అని తెలియజేస్తున్నాయి.

మన జాతీయ చిహ్నాలు: మన జాతీయ చిహ్నాలు లేదా గుర్తులయిన జాతీయగీతం, జాతీయ పతాకం, జాతీయ పుష్పం జాతీయ పక్షి జాతీయ జంతువు మొదలయినని కూడ మనమంతా ఒక్కరే అని గుర్తుంచుకోవడానికి సహాయంగా వున్నాయి ఈ అంశం సహా ఆచరణ సందర్భంలో, విపత్తుల సంధ్బరం లోని, మనమంతా ఒకటే అని కలిసి వుండానికి ఆరోగ్యకరమైన అంశంగా కలదు.

©KTBS Not to be republished


జాతీయ ముద్ర


జాతీయ పక్షి నెమ


జాతీయ ప్రాణి - పులి


జాతీయ పుష్పం కమలం

పరస్పర అన్యోన్యత: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ఉద్దేశ్యాల ద్వారా కార్యాన్ని చేస్తాయి. దేశం లోని ప్రతి ఒక్క విభాగం ఇంకొక భాగం ఆధారపడివుండి. ఆయా భాగాల ఉత్పాదనలు ఆర్థికాభివృద్ధికి. కలిగివుంది ఉదాహరణ: పంజాబ్‌లో గోధుమలు పండిస్తే తమిళనాడులో అమ్మబడుతాయి. పత్తి గుజరాత్‌లో పండిస్తే బీహార్‌లో అమ్మబడుతాయి. అందువలన ఏదైన భాగము ఇతర భాగాలపై ఆధారపడివుంది. ఏది సంపూర్ణగా స్వార్థం కారాదు. ఈ అంశం కూడా మనమంతా ఒకే దేశంవారు అనేది సూచిస్తుంది.

ఇవేకాకుండా ఇతర అంశాలైన సంపర్క విధానం, సమూహ మాధ్యమాలు, నైసర్గిక అంశాలు, వివిధ సంస్కృతులు, ప్రాంతీయ తత్వం, మతం, భాష మొదలైనవి ఉన్ననూ మొత్తం దేశ ప్రజలు ఒక్కటే అను ఐక్యత కనిపిస్తుంది.

**జాతీయ సమైక్యతకు అడ్డంకులు:**

1. దేశంలో వివిధ జాతులు మతాలువున్న తమ్మ మతాలకు సంబధించిన సంఘటనలను కలిగి ఉంది. తమ తమ ప్రజలు తమ లౌకిక మతాలను, అంశాలను ప్రతి పాదించడం జాతీయ సమైక్యతను మతానికి సంబంధించిన కలిగించే ప్రయత్నంగావుంది.
2. దేశంలో అనేక భాషలు ఆచరణలోవున్నందు వలన ప్రాంతీయ భాషాభావన పెరుగుతుంది.
3. దేశంలో అనేక జాతులువారు జాతీయ సంఘటనలు ఏర్పరచు కొని, ప్రజలలో జాతీమనోభావాలను పెంచడం.
4. మన దేశం మన ప్రదేశం అను ప్రాంతీయ మనోభావనలు జాతీయ సమైక్యతకు సమస్యగామారాయి
5. అంతర రాష్ట్రాలలో ఉన్న సరిహద్దు వివాదం, జలవివాదం, భాషా వివాదాలు కూడ జాతీయ సమైక్యకు సమస్వ గామారాయి.

> **కార్యకలాపం**
> మీ పాఠశాలలో జాతీయ సవై ఎక్యతను పెంపొందించే సందర్భాల గురించి క్లుప్తంగా రాయండి.

పైన చెప్పిన విషయాలేకాకుండా భయోత్పాదన అస్పృశ్వత, రాజకీయ వాదులలో ఆసక్తి లేక పోవడం, ప్రజలలో అజాగ్రత్త మొదలయినవన్నీ జాతీయ సమైక్యతకు ఆటంకాలు ఉన్నాయి. అయినా ఇప్పటికీ తెలిసినట్లు వివిధ మతాలు, వర్గానికి చెందిన ప్రజలు, ప్రతిఒక్క వర్గం మరొక మతాన్ని మత ప్రచారకులను గౌరవించాలి. ప్రేమించాలి ప్రతి ఒక్క మతం పవిత్ర రోజులలో పండుగ సందర్భాలలో పరస్పర సహకారం సహాయం, అభినందలను తెలిపాలి ఏ మతానికి చెందినవారు ఇతర మతాల వారిపై ఉదాసీన భావాన్ని కలిగివుండరాదు. దేశ విద్యా నియమాలను పునరచించాలి వృత్తి విద్యకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వాలి. మధ్యలో పాఠశాలను మానివేయు పిల్లలను నియంత్రించాలి ఇదే విధంగా బాధ్యత ప్రజలైన మనం ఇతర భాషలకు, సంస్కృతికి, మతాలన్ని సరియైన గౌరవాన్ని ఇవ్వాలి. అప్పుడు దేశంలో సహజ సమగ్రతను చూడవచ్చు.

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**I. ఖాళీలను సరియైన పదాలతో పూరించండి.**

1) భారత దేశం ఒక లౌకిక దేశమైయుండి ______________ వ్యతిరేక దేశంకాదు.

2) లౌకిక వాదం మనకు ______________ ఒక పెద్ద ప్రమాదం

3) గణతంత్ర దినోత్సవం ______________పండుగలలో ఒక్కటిగా వుంది.

4) భారతదేశం జాతీయ భాషలుగా అంగీకరించు మొత్తం భాషలు ______________

5) మన జాతీయ జంతువు ______________

**II. ఈ కింది ప్రశ్నలకు సహ విద్యార్థులతో చర్చించి, సమాధానమివ్వండి.**

1) జాతీయత అంటే ఏమిటి?

2) జాతీయ సమైక్యత అంటే ఏమిటి?

3) భిన్నత్యంలో ఏకత్వాన్ని కల్పించు అంశాలేవి?

4) జాతీయ సమైక్యతను ప్రోత్సహించు అంశాలేవి ?

5) జాతీయ సమైక్యతకు గల అడ్డంకులను తొలగించడానికి మీ సలహాలు ఇవ్వండి?

**III. కార్యకలాపాలు:**

1) భిన్నత్వంలో ఏకత్వాన్నికల్గించు చిత్రాలను తయారు చేసి, పాఠశాలలో ప్రదర్శించండి

2) మీ ప్రాంతంలో వివిధ మతాలవారు ఆచరించు పండుగల పద్ధతి గురించి, వారి దగ్గర విషయాన్ని సంగ్రహించి రాయండి.

**IV. కార్య ప్రణాళిక**

1) జాతీయ సమైక్యతను పెంపొందిచే కల్పించు ఛాయా చిత్రాలను సేకరించండి.

2) జాతీయ సమైక్యతను పోత్సహించు మత గ్రంథాలను సేకరించండి.

©KTBS Not to be republished

సమాజ శాస్త్రం

# అధ్యాయం-3

# సామాజిక మార్పు

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *సామాజిక మార్పు అర్థం.*
- *పొందిక*
- *సహజీవనం*
- *సంఘర్షణ.*
- *సహకారం*
- *పోటీ*

## సామాజిక మార్పు అర్థం

మార్పు ప్రకృతి నియమం కాలానంతరంలో ఏర్పడిన మార్పులవలన మానవ సమాజ వికాసం చెందుతుంది. సామాజిక మార్పు అనునది కాలానంతరం, మానవ నడవడికలు, సాంస్కృతిక విలువలు, సామాజిక నీతి-నియమాలలో ఏర్పడిన మహత్తర మార్పుల మీద ఆధారపడియుంటుంది. అదే విధంగా సామాజిక ప్రక్రియల రూపాంతరాలు మరియు సామాజిక సంస్కృతి వికాసాన్ని సూచిస్తుంది. మార్పు వేగాన్ని సాంస్కృతిక, ధార్మిక, ఆర్థిక, వైజ్ఞానిక లేదా సాంకేతిక ఆవిష్కరణలు పెరుగుతున్నాయి. అనగా, మానవుని చలన స్థితికి సామాజిక మార్పులే ప్రముఖ కారణంగా చెప్పవచ్చు.

మార్పు అనునది ముఖ్యంగా రెండు మూలాల నుండి జరుగుతుంది. ఒకటి సహజమైన కారణాలు, ప్రకృతి విపత్తులు, భూకంపాలు, వరదలు మొదలగు వాటినుండి సమాజపు బ్రతుకులో తప్పనిసరి మార్పు ఏర్పడుతుంది. ప్రకృతికి పొందుకొనునట్లు ఈ మార్పులు సంభవిస్తాయి. ఉదాహరణకు ఇటీవల ప్రపంచ ఉష్ణోగ్రత పెరుగుదల వలన ఏర్పడిన అనేక సహజ (నైసర్గిక) మార్పులను గమనించవచ్చు.

మరొకటి మానవుని చలనశీలత మరియు క్రియాశీలతయొక్క క్రొత్త- క్రొత్త ఆవిష్కరణల ద్వారా ఏర్పడు మార్పులు. ఉదాహరణకు బానిసత్వం, జీతపద్ధతి శోషణలకు వ్యతిరేఖంగా ఉద్యమాల ద్వారా స్వాతంత్ర్యం పొందబడింది. తరువాత మహిళా హక్కు, దళితుల హక్కు మరియు పౌర హక్కులు రక్షించుకొను నూతన చట్టాలు మరియు పాలనా వ్యవస్థలను రూపించుకోవడమైంది. అది సమాజపు నిర్మాణం మరియు కార్యాల సంబంధాలలో చాలా మార్పులు తెచ్చింది. ఇలాంటి మార్పులనే సామాజిక మార్పు అని అంటారు.

దానిని ఇలా వ్యాఖ్యానించవచ్చు, సామాజిక మార్పు అనునది ప్రజల జీవన విధానంలో ఏర్పడిన పరివర్తన.

మెకైవర్ అను సమాజ శాస్త్రజ్ఞుడి ప్రకారం సామాజిక సంబంధాలలో ఏర్పడు మార్పులే సామాజిక మార్పు.

©KTBS Not to be republished

**సామాజిక మార్పుల లక్షణాలు**

- సామాజిక మార్పు నిరంతరమైనది.
- సామాజిక మార్పు సార్వత్రికమైనది.
- సామాజిక మార్పు యొక్క రూపం మరియు గతి ఒకే రీతిలో ఉండవు.
- సామాజిక మార్పు సామాజిక ప్రక్రియల సరళి సృష్టిస్తుంది.

**సామాజిక మార్పు మరియు సామాజిక ప్రక్రియ**

సామాజిక ప్రక్రియ ద్వారా సామాజిక మార్పు ఏర్పడుతుంది. సమాజ శాస్త్రజ్ఞుడైన పార్క్ మరియు బర్గెస్‌గార్లు ముఖ్యంగా నాలుగు రకాల సామాజిక ప్రక్రియలను వివరించారు. అయితే, సాధారణంగా చర్చకు లోబడు సామాజిక ప్రక్రియల విధానాలు : 1) సంఘర్షణ, 2) పొందిక, 3) సహకారం, 4) సహజీవనం మరియు 5) పోటి, ఇక్కడ పోటీ కూడా సామాజిక ప్రక్రియగా పేర్కొనబడినది.

**సంఘర్షణ** : సంఘర్షణ సామాజిక మార్పులలో చాలా ముఖ్యమైన మరియు తీవ్ర స్వరూపంలోని సామాజిక ప్రక్రియ. ఒక జట్టు లేదా గుంపు తమ ఉద్దేశాలను సాధించడానికి జరుపు తిక్కాటలన్నియు సామాజిక సంఘర్షణలు అవుతాయి. ఉదాహరణకు కబడ్డి ఆట ఆడునప్పుడు రెండు జట్లు అంకములు (పాయింట్లు) పొందడానికి ప్రయత్నం చేస్తుంటాయి. ఏ జట్టు యుక్తి మరియు శక్తితో ఆడుతుందో, ఆ జట్టు గెలుస్తుంది. అదేవిధంగా సామాజిక వ్యవస్థలో వ్యక్తులు లేదా ప్రజల గుంపులనుండి తమ హక్కులు, తమకు అవసరమైన సౌకర్యాలు లభించనప్పుడు స్వాతంత్ర్యం మరియు సమానత్వం దొరకనప్పుడు, వ్యక్తిగతంగా మరియు ఉద్యమాల మాదరిలో సంఘర్షణ జరిపి, వాటిని పొందడానికి ప్రయత్నం చేస్తాయి. వాటికి చాలా సరైన ఉదాహరణ ఆడపిల్లలు మరియు దళితుల హక్కులను లాక్కోరాదని చర్చ ప్రారంభమవుతుంది. ఈ చర్చ హక్కులు లాకున్నవారు మరియు పోగొట్టుకున్నవారి మధ్య చర్చ మాత్రమే కాదు. అది ఒక రకంగా హక్కులను ప్రతిపాదించు సంఘర్షణ. అది సామాజిక మార్పులను తెచ్చెడి మూలాంశం.

**పొందిక** : సామాజిక మార్పులకు సంఘర్షణ ఎంత ముఖ్యమో, అంతే ముఖ్యమైన సామాజిక ప్రక్రియ అనగా, పొందిక. ఆయా సమాజాలలోని వ్యక్తులు మరియు గుంపులు తమలోగల విచారాలాధారంగా కొన్ని స్థితులకు వచ్చియుంటారు. ఈ స్థితులు చాలా రకాల తిక్కాటలు కల్గిస్తుంటాయి. ఈ తిక్కాటలను పొందిక ద్వారా పరిష్కరించబడుతుంది. కేవలం సంఘర్షణలే కొనసాగినచో ఆ సమాజంలో అరాచకాలు మరియు గుంపు ఘర్షణల ఎక్కువ సాధ్యత కూడా ఉంటుంది. అందువలన పరస్పరం మాటల ద్వారా ఒప్పందానికి రాబడుతుంది. దీనినే మనం పొందిక అని అంటాం. ఈ పొందిక కుటుంబం లోపల, వెలుపల, సమాజంలో ఉద్యమాల మధ్య, సిద్ధాంతాల లోపల అనేక రకాల మార్పులకు కారణమగుటను మనం చూడవచ్చు. అది మరొకరు ఉండుటను గౌరవించు విధానం కూడా అవుతుంది. దానివలన సమాజంలో శాంతి, సహజీవనం నిర్మాణమవుతాయి.

©KTBS Not to be republished

**సహకారం** : సహకారం మానవుడు తనకు కావలసిన అవసరాలను పొందుకోవడానికి ఉపయోగించు ఒక మార్గం. సమాజంలో చాలామటుకు సామాజిక సంబంధాలు కూడుకోవడం ద్వారా జరుగుతుంటాయి. దీనిని సహకార మనోభావం అని పిలుస్తాం. సహకారంలో రెండు రకాలున్నాయి. ఒకటి ప్రత్యక్ష సహకారం, రెండు పరోక్ష సహకారం దానిని ఇలా వివరించుకోవచ్చు. ఒక అభ్యసనానికి ప్రత్యక్షంగా సహకరిస్తుంటారు. అదే పాఠశాల ఆవరణంలో పాలన (పర్యవేక్షణ) చూసుకొను ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజనం వండు మహిళలు, పాఠశాలను శుభ్రపరచు సిబ్బంది, పిల్లలకు సహకారాల ద్వారా నడుచు పాఠశాల కాలా నంతరంలో ఆ పాఠశాల నెలకొన్న పరిసరాల ఉత్తమ అభ్యసనానికి మద్ధతుగా నిలవడం ద్వారా ఆ గ్రామం లేదా ప్రదేశం మార్పుకు కారణమవుతుంది. విద్యయొక్క ప్రాథమిక అభ్యసనం ముందు మనలో సహజీవనానికి మార్గదర్శనం ఇస్తుంది.

**సహజీవనం** : సహజీవనం మానవ సమాజ రక్షణకు మరియు అభివృద్ధికి చాలా ముఖ్యమైన అంశం సహజీవనం మన రాజ్యాంగ ఆశయమైన సర్వమత, సమాజవాద, ప్రజాస్వామ్య ఆశయాలను పొందింది. దాని అర్థం అందరూ సమాన అవకాశం, స్వాతంత్ర్యం, సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయాల నుండి ఒకటిగా జీవించడం, దీనిని వివరించాలంటే, రాజ్యాంగ కాలం 14, చట్టం ముందు అందరూ సమానమని సూచిస్తున్నది. అది కులం, మతం, జాతి, లింగం, ప్రదేశం మొదలగు సమానత్వానికి సంబంధించినది. సామాజిక, ఆర్థిక అసమానతలతో ఎవరిని చూడకూడదని చెప్పుతున్నది. భారతదేశం లాంటి భిన్నత్వంలో ఏకత్వం సాధించడానికి సహజీవనం అవసరం. అసంఖ్యాక కులం, సంస్కృతి, భాష, ఆచార-విచారాలతో కూడిన భారతీయులందరూ ప్రపంచానికి మాదరిగా జీవించడం సహజీవనం సామాజిక మార్పుకు కారణమవుతుంది. అది సంఘర్షరహిత శాంతి మరియు అహింసా జీవనానికి మద్ధతునిస్తుంది. వాటి ద్వారా మనమందరం ఒకటే అను భావన పెంచుతుంది.

> ***కార్యాచరణం** : సహకారం, సహజీవన గొప్పతనం గురించి కుటుంబ సభ్యులు, ఇరుగుపొరుగు వారినుండి వివరాలు పొందండి.*

**పోటి** : పోటీ మానవ జీవి వికాసపు పాదిలోనే ప్రారంభమయింది. డార్విన్ తన వికాస వాదాన్ని ప్రవేశపెట్టినప్పుడు ఈవిధంగా వివరించాడు. జీవవికాసం సంఘర్షణ మరియు పోటీనేలలో జరుగుతుంది. ఇలా జరుగునప్పుడు పోటీ పెరిగేకొద్దీ ప్రబలంగా ఉండేది. రక్షించబడుతుంది. దుర్బలంగా ఉండేది ఏడుస్తుంది. జంతువులు, పక్షులు, క్రిమి-కీటకాలు కూడా ఆహారం పొందడానికి పోటీ జరపడం మనం చూస్తుంటాం. ఇలాంటి పోటీలు మానవ సమాజంలో కూడా ఉన్నాయి. సహజ పోటీకి ఎటువంటి గుంపులు మరియు పక్షపాతాలు ఉండవు. అయితే, ఇటీవల కొన్ని పోటీలు అమానవీయంగా ఉండుటను మనం చుస్తున్నాం. అవి సమాజంలో చాలా సంఘర్షణలను కల్గిస్తాయి. అందువలన మనం పోటీని ఆరోగ్యకరంగా నియమరహితంగా చేయాల్సివుంటుంది. నియమ రహిత మరియు నియమ సహిత పోటీలు సమాజంలో అనేక సకారాత్మక మరియు నకారాత్మక పరిణామాలను కల్గిస్తుంటాయి. అయితే, ఇటీవల ప్రపంచ ఆర్థికత పోటీ అనుదానిని సమాజపు ఆరోగ్యం కంటే ఆదాయ సంపాదనా దిశలో పెరుగుతోంది. ఈ పెరుగుదల జీవ ప్రపంచ మనోధర్మాన్నే మార్చుతుంది.

> ***కార్యాచరణం** : సమాజ యోగక్షేమాలకు కొరతకాకుండా జరపదగిన పోటీలను పట్టీ చేయండి.*

© KTBS Not to be republished

## అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. సామాజిక మార్పు ______________ నియమం.
2. సహకార జీవనానికి పాఠశాల కూడా ఒక __________ అంటారు.
3. వికాస వాదాన్ని నివేదించినవారు __________ .

**II కింది ప్రశ్నలకు చర్చించి, జవాబులివ్వండి.**

1. సామాజిక మార్పు అనగానేమి?
2. సహకారం అనగానేమి?
3. సహజీవన ప్రాథమిక అంశాలు ఏవి?
4. సామాజిక మార్పు లక్షణాలు తెల్పండి.
5. సామాజిక మార్పు అవసరమా?
6. పోటీ రోజు -రోజుకు పెరగడానికి కారణాలేవి?

**III కార్యాచరణాలు**

1. సంఘర్షణ యొక్క ప్రయోజనాలు - నిష్ప్రయోజనాల గురించి సంవాదం/చర్చావేదిక జరపండి.
2. పాఠశాలలో సహజీవన మహత్వం గురించి వ్యాసం లేదా చర్చాపోటీలు జరపండి.

**IV కార్యయోజనం**

1. సామాజిక మార్పు గురించి ఎక్కువ వివరాలు సేకరించండి.
2. ఉపాధ్యాయులు విద్యార్థులకు మీ పాఠశాలకు సమీపంలోగల సహకార వ్యవస్థను చూపండి.

✦✦✦✦✦

©KTBS
Not to be republished

# అధ్యాయం-4

# సముదాయం

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *సముదాయం / సమాజపు అర్థం.*
- *సంచార సముదాయం మరియు దాని లక్షణాలు.*
- *గిరిజన సముదాయం మరియు దాని లక్షణాలు.*
- *నగర సముదాయం మరియు దాని లక్షణాలు.*

## సముదాయపు అర్థం

ఒక గుంపులో మూడుకంటే ఎక్కువ మంది ప్రజలు నివసిస్తూ కొన్ని పద్ధతులు, నియమాలు, విలువలు మరియు గుర్తులు పొంది. ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రదేశంలో జీవించడాన్ని సముదాయం అని పిలువబడుతుంది. అందువలన సముదాయాన్ని ఒక సామాజిక అంశం అని పిలువబడుతుంది.

సముదాయాలన్నీ మానవ జీవనానికి కావలసిన అవసరమైన పదార్థాలను తమతమ నేలలో ఉత్పత్తి చేసి ఒదిగిస్తున్నాయి. అనగా, వివిధ లక్షణాలు మరియు వృత్తి అవలంబనం, ఆహారం ఉత్పత్తి చేయు విధానం, ఆహార వినియోగ విధానం, నివాస స్థళం, ఆరోగ్యం, విద్య, త్రాగునీటితో కలిపి అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు లభించడం, ఇలా ఇంకా చాలారకాల సౌకర్యాలను సముదాయాలు పొందుతాయి. సామాజిక జీవనం, వృత్తి లక్షణాలు, సాంస్కృతిక జీవనం, నమ్మకాలు, ఆర్థిక వ్యవస్థ, జనాభా ఆధారంగా సముదాయాలను ముఖ్యంగా నాలుగు గుంపులుగా విభజించడమైనది. అవి సంచార, గిరిజన (బుడకట్టు) గ్రామ మరియు నగర సముదాయం.

## సంచార సముదాయం

సంచారితనం ఒక జీవన విధానంగా ఎన్సైక్లోపీడియా బ్రిటానికా చెప్పుతున్నది. వేట మరియు ఆహార సేకరణ, పశుపాలన లేదా వ్యాపారం కొరకు ఒక చోట స్థిరపడకుండా ఋతువులకు అనుగుణంగా ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి సంచరించు ప్రజా గుంపును సంచార సముదాయం అని చెప్ప బడుతున్నది. ఈ సంచారంవలన ప్రక్రియకంటే విభిన్నమైనది. సంచారం అను పదానికి హిందీలో సంచారి, తమిళంలో పొక్కన్, తుళుతో తెండుళి, తెలుగులో తిరుగుబోతు, మళయాళంలో తెంటి, ల్యాటిన్‌లో నోమాస్ (Nomas) ఇంగ్లీష్‌లోనోమ్యాడ్ (nomad) అని పేర్కొనడమైనది. దీనికితోడు పరదేశి, స్థిరం లేనివారు, దేశ సంచారులు, పరస్థళంవారు, బయటివారు, ఉచర్యా, జిప్సి, బీడువదిలేవారు మొదలగు పేర్లతో కూడా పిలువబడుతారు.

©KTBS Not to be republished

## సంచార సముదాయ లక్షణాలు

1. **జీవనం లేదా బ్రతుకుతెరువు కోసం పరదాట :** పారంపరికంగా జంతువులు, పక్షులవేట, ప్రదర్శన, పశుపాలన, నాటువైద్యం, కళాప్రదర్శన మొదలగు వాటిద్వారా బ్రతకడానికి సంచారం చేయడం. ఉదాహరణ : ఎలుగుబంటి, కోతి, పాము, ఎద్దుల ప్రదర్శన తోలుబొమ్మలాట, దొమ్మరాట, మారమ్మ దైవం మొదలగువాటి ప్రదర్శన, నాటువైద్యం, చిన్న చిన్న వస్తువుల అమ్మకం మరియు మరమ్మతులు సంచార సముదాయాల ప్రముఖ లక్షణం ఇటీవల ప్లాస్టిక్ కాగితాలు ఏరుకొని అమ్మడానికి జరుపు సంచార జీవనం కూడా ఉంది.

2. **తాత్కాలిక నివాసం :** స్థిరంగా నివసించకుండా, ఆర్థిక భద్రత లేకుండా, అక్షర జ్ఞానం కొరతవలన గ్రామాల వెలుపల సర్వజన స్థళాల మైదానం / బయలు స్థళంలో తాత్కాలికంగా గుడారాలు వేసుకొని తాత్కాలికంగా నివసిస్తారు.

3. **శూన్యం లేదా అల్ప పెట్టుబడి వస్తువుల జీవులు :** ఈ సముదాయాలకు ఎటువంటి ఆర్థిక భద్రతలు లేవు. వారిలో చాలామంది గుజరి ఏరుకోవడం, బకెట్ల మరమ్మతు చేయడం, దారం, పిన్నులు, సూదులు, జడవస్తువులు (రిబ్బన్లు, ప్రక్కపిన్నులు) అమ్మడం, చేపలు పట్టడం, వ్యవసాయ కూలి చేయడం ఈ విధమైన పనులు చేస్తారు.

4. **సర్వ చేతన వాదులు :** అపారమైన సహజ జ్ఞానం, ప్రకృతియొక్క అగోచర శక్తులలో సిద్ధహస్తులు మరియు అందులో నమ్మకం కల్గినవారు.

5. **విభిన్న మాతృ భాషలవారు :** సంచార సముదాయాలు చాలా జాతులకు చెందిన వారైయుండి, ఒక్కొక్క జాతివారు తమ్మదే అయిన విశిష్ట భాషలలో మాట్లాడుతారు.

## గిరిజన సముదాయం మరియు వారి లక్షణాలు



గిరిజన (బుడకట్టు) అను పదాన్ని జీవశాస్త్రవేత్తలు సమాజ విజ్ఞానులు విభిన్న అర్థంలో ఉపయోగించారు. గిరిజనలు తమ శబ్ద (అర్థ) కోశంలో గిరిజన అను శబ్దానికి 'కుటుంబం' మరియు 'కులం' అను అర్థాన్నిచ్చారు. గిరిజన అనుపదం ఆంగ్లభాషలో వినియోగించబడు 'ట్రైబ్' అను పదానికి సమానార్థక పదం. అది ల్యాటిన్ భాషలోని 'ట్రైబస్' అను పదం నుండి పుట్టింది. గ్రీకు మరియు రోమన్ రచయితలు ల్యాటియం జిల్లాలో స్థిరపడ్డ గిరిజనులకు మొట్టమొదటిసారిగా 'ట్రైబ్' అను పదం ఉపయోగించినట్లు తెలుస్తోంది. కుటుంబం మరియు రక్త సంబంధం కల్గిన కులాల కూటమిని కన్నడంలో బుడకట్టు అను పదం తెలుగులో

©KTBS Not to be republished

గిరిజన అనుపదం ఉపయోగించియుండుట సమంజసంగా ఉంది. గిరిజనులను ఆదివాసి, మూలనివాసి, వన్యజాతి, బుడకట్టు అను పేర్లతో కూడా పిలుస్తారు. ఒక నిర్దిష్ట ప్రదేశంలో నివసించు లేదా దానిని తనదిగా చెప్పుకొను, రాజకీయంగా, సామాజికంగా, సాంస్కృతికంగా పొందుకొనియున్న స్వయం పరిపాలనగల గుంపే గిరిజనులు అని లండన్‌కు చెందిన రాయల్ ఆంథ్రోపాలజికల్ ఇన్‌స్టిట్యూట్ వ్యాఖ్యానించింది.

భౌతిక మానవ శాస్త్రజ్ఞులు మానవ శారీరక లక్షణాలను శాస్త్రీయంగా అధ్యయనం చేసి, గిరిజనులను మూడు పెద్ద గిరిజనగుంపులుగా విభజించారు అవి కకేషియన్, మంగోలియన్ మరియు నీగ్రో, ఈ తెగలవారు క్రమంగా శ్వేత జాతివారు, పసుపువారు మరియు నల్లజాతీయులుగా పిలువబడ్డారు.

**అ) కకేషిన్ :** ఈ గిరిజనులకు చెందిన ప్రజలు శ్వేతవర్ణీయులు వారు ఎత్తైన స్థితి, పొడవైన, చూపైన, నేరుగాగల ముక్కు, ఏటవాలు తల, నేరుగాగల దవడలు, పొడవాటి ముఖం, సన్నటి మెడ, శరీరంపైన దట్టంగా పెరిగిన వెంట్రుకలు, ముదురు రంగు మొదలగు శారీరక లక్షణాలు కల్గియున్నారు. ఈ గిరిజన ప్రజలు యూరప్, ఉత్తర మరియు దక్షిణ అమెరికా, పాలస్తీనా, ఆసియా, ఇరాన్ ఆల్ఫైన్ మరియు ఉత్తర భారతదేశంలో కనబడుతారు. కకేషియన్ గిరిజనులలో నార్డిక్, ఆల్ఫైన్, మెడిటరేనియన్ మరియు హిందూ అను నాలుగు ఉప తెగలు ఉన్నాయి.

**ఆ) మంగోలియన్ :** ఈ గిరిజనులకు చెందిన ప్రజలు పీతవర్ణీయలు - అనగా పసుపురంగువారు, గుండ్రటితల, ఏటవాలు కళ్ళు, సమతలమైన మరియు గుండ్రటి ఆకారంగల ముఖం, నిటారు మరియు పొడవాటి తలవెంట్రుకలు మొదలగు శారీరక లక్షణాలను కలిగియుంటారు. వారి దవడలు అంతగా ముందుకు చాంచబడియుండవు. వారు ఆసియా ఖండంలోని తూర్పు భాగం, మలయా ద్వీపకల్పం, అమెరికాలలో ఉన్నారు. ఈ గిరిజనులలో మంగోలియన్, మలేషియన్, అమెరికన్ ఇండియన్ అను మూడు ఉపతెగలు ఉన్నాయి.

**ఇ) నీగ్రో :** ఈ గిరిజనులకు చెందిన ప్రజలు గుండ్రటి తల, సమతల ముక్కు, ముందుకు చాంచుకొన్న దవడ, గుండ్రటి ముదురు రంగు చిరుకళ్ళు, మెరుస్తున్న మరియు మోటైన రింగుల వెంట్రుకలు, మందపు మెడ మొదలగు శారీరక లక్షణాలు కల్గియుంటారు. ఈ గిరిజన ప్రజలు ఆఫ్రికా, ఆస్ట్రేలియా మరియు భారత-భూభాగాలలో ఉన్నారు. ఆస్ట్రేలియా మరియు భారతదేశంలోని ఆదివాసీలు మాత్రమే ఈ గిరిజన తెగలకు చెందినవారు. ఈ గిరిజనులలో మలేషియావారు, నీగ్రోలు మరియు నలుపురంగు పొట్టివారు అను మూడు ఉపతెగలవారున్నారు. ఈ మూడు ముఖ్య గిరిజన జాతులను మళ్ళీ ఉప గిరిజనులు మరియు జాతుల వారిగా విభజించడమైంది.

భారతదేశంలో గిరిజనులు నివసించు ప్రముఖ మూడు భౌగోళిక మండలాలు కిందివిధంగా ఉన్నాయి.

**1. ఉత్తర మరియు ఉత్తర-తూర్పు మండలం :** హిమాలయానికి చెందిన ఉప గిరిలోయ శ్రేణిలో నాగా గిరిజన కొన్యాక్, రెంగ్మా, సెంగ్మా, అహో, అంగామా, లోటా, పోమె, చాంగ, కాబుల, కుకి గిరిజన లుశాయి, లాఖేర, చిన్స్, ఖుషి, గారొ, కచారి, లెప్చా, భూటియా, రాభా, థారు, ఖాసా, చేని మొదలగు సముదాయాలు నివసిస్తున్నాయి.

©KTBS Not to be republished

**2. కేంద్రీయ మరియు మధ్య మండలం :** ఈ మండలంలో పశ్చిమ బెంగాల్, బిహార్, ఒరిస్సా, దక్షిణ ఉత్తర ప్రదేశ్, ఉత్తర మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, ఉత్తర రాజస్తాన్ రాష్ట్రాలలోగల సంతాల, ముండా, ఉరాంవ, భూమిజ, కోయ, లోధా, సాపుర, జవుంగ, ఖోండ, కొర్కు, గొండ, భిల్, బిరహోర్, కోల్, మాలేర, అసుర, బైగా, ప్రధాన, బిరజిమ, అగేరియా, హిల్ మారియ, బిసూన్ హోర్నమారిమ మొదలగు గిరిజన జాతులు ముఖ్యమైనవి.

**3. దక్షిణ మండలం :** ఈ మండలంలోని కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలలో బెంచు, తోడ, బడగ, కోట, పణియన్, ఇరుళ, కురమన్, కురుంబ, గొండ, రాజగొండ, సోలిగ, కాడుకురుబ, జేను కురుబ, కొరగ, హసల, కోట, పళ్ళియన్, పణియన్, యరవ, ధనగర గౌళి, అడవిగొల్ల, హాలక్కి ఒక్కలిగ మొదలగు గిరిజన జాతులు ముఖ్యమైనవి.

**గిరిజన జాతుల లక్షణాలు :**

1. సరళ మరియు స్వయం పరిపూర్ణత
2. ప్రకృతి పూజ
3. సమూహం గురించి వారి నిజాయితీ మరియు సమగ్రతకు మహత్వం
4. మహిళలకు ఎక్కువ స్వాతంత్ర్యం మరియు సమానత్వం.
5. లోపలి బాంధవ్య వివాహం
6. విభిన్న మాతృభాషలు
7. సహజ పరిసరాలలోనే నివాసం.
8. వేట, కొద్ది ప్రమాణంలో వ్యవసాయం, అటవీ ఉప-ఉత్పత్తుల ఆర్థిక వ్యవస్థ.

## గ్రామ సముదాయం

ప్రాంతీయ భాషలలో గ్రామానికి వివిధపేర్లు ఉన్నాయి. హళ్ళి, పల్లె, ఊరు, ఖేడ, గాంవ్ మొదలగు పేర్లతో పిలువబడుతుంది. భారతదేశం అనగా, గ్రామాల నాడు కర్షకుల బీడు అని చెప్పబడుతోంది. భారతీయ ప్రాచీన సాహిత్యంలో గ్రామాల సంఘటన మరియు వాటి పరిపాలనా విషయంగా చాలా వివరణలు ఉండుట చూడవచ్చు. మానవ సమాజం గ్రామం అను ఊయలలోనే వికాసం చెందినదని బోగార్డస్ అభిప్రాయపడ్డారు. గ్రామం అనునది చాలా ప్రాచీన స్థావరమైనప్పటికీ, దానిని అర్థపూర్ణంగా వ్యాఖ్యానించడానికి సాధ్యం కాలేదు. బోగార్డస్ ప్రకారం తక్కువ జనసాంద్రత గల, సరళ మరియు మితవ్యయమైన జీవనం సాగించు, ప్రాథమిక సంబంధాలతో కూడిన కుటుంబాల కూటమే గ్రామ సముదాయం.

అయితే, ప్రస్తుతం గ్రామాలను గుర్తించడానికి జనాభా బాహుళ్యాన్నే సార్వత్రిక ఆధారంగా పెట్టుకోవడమైంది. హాలెండ్‌లో ఇరవై వేలకంటే తక్కువ జనాభా కల్గిన ప్రదేశం గ్రామం. అమెరికాలో ఇరవై ఐదువేలు, ఫ్రాన్స్, జపాన్ మొదలగు దేశాలలో ముప్పై వేలకంటే తక్కువ మంది నివసించు

©KTBS Not to be republished

ప్రదేశాన్ని గ్రామం అని పిలువబడుతుంది. భారతదేశంలో ఐదువేల కంటే తక్కువ గల ప్రదేశాలను గ్రామం అని పిలువబడుతాయి. అయితే, దీనికి వేర్వేరు ఉపాదులను కలపడమైంది. గత ఐదు జనగణతి జనాభా లెక్కలుల నుండి జనాభా పరిమాణం మాత్రమేగాక, అక్కడి వృత్తి జీవనం, ఆర్థిక జీవనం, ఆదాయ మూలాలు, సంపాదనా కార్యాచరణాలు, అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు మొదలగు వాటి ఆధారంగా గ్రామీణ ప్రదేశాన్ని వ్యాఖ్యానించబడింది.

జనాభా శాస్త్రం దృష్టిలో గ్రామం అనగా తరువాతి వివరణ ఇవ్వవచ్చు. 5000 కంటే తక్కువ జనవసతి పొందిన ప్రదేశమైయుండి. ప్రతి చదరపు కిలోమీటర్‌కు 400 కంటే తక్కువ జనసాంద్రత ఉండాలి. అక్కడ 70 శాతం కంటే ఎక్కువ మంది వ్యవసాయం మరియు దానికి పూరకమైన వృత్తి అనుసరిస్తుండాలి. కేవలం జనాభా ఆధారంగా గ్రామీణ ప్రదేశాలను వ్యాఖ్యానించడం మంచిదికాదు. వ్యక్తికి - వ్యక్తికి మధ్యగల సామాజిక సంబంధాలు ముఖ్యం - అని కొంతమంది సమాజ శాస్త్రజ్ఞులు చెప్పుతున్నారు.

## గ్రామ నిర్మాణం

గ్రామ నగరం కంటే సామాజికంగా, సాంస్కృతికంగా భిన్నంగా ఉంటుంది. గ్రామం అనగానే వ్యవసాయం మరియు దానికి పూరకమైన వృత్తిని అవలంబించిన చాలా కుటుంబాలు నివసించు ప్రదేశం అని చెప్పవచ్చు. కొన్ని కుటుంబాల చుట్టూ పొలాలు - భూములు, చిరుదార్లు, వృక్షజాలం, వ్యవసాయం లేదా ప్రకృతి మీదనే ఆధారపడిన జనసమూహం అక్కడ ఉంటుంది. కేవలం వ్యవసాయాన్ని అవలంభించిన కుటుంబాలేగాక, ఇతర పెంపుడు జంతువులైన ఎద్దు, గేదె, దూడలు, గొర్రె, కోడి మొదలగునవి ఉంటాయి. మొత్తానికి గ్రామంలోని భౌతిక స్వరూపం అనగా చాలారకాల వ్యవసాయ సంబంధ అంశాలను కూడియుంటుంది. జనాభా ప్రమాణం, జనసాంద్రత, వృత్తి, ప్రకృతి స్వరూపం, నీరు, భూమి, ప్రాథమిక సౌకర్యాల లభ్యత మరియు ఋతువుల ప్రభావం ఇందులో అణిగియున్నాయి.

## గ్రామాల రకాలు

గ్రామాలను విశాలార్థంలో మూడు రకాలుగా విభజించవచ్చు.

**1. కేంద్రీకృత గ్రామం :** ఈ గ్రామాల ముఖ్య లక్షణం అనగా పొలాల మధ్యలో ఇండ్లు ఒకదానికొకటి దగ్గరగా ఉంటాయి. ఇండ్ల చుట్టూ పొలాలుంటాయి. వ్యవసాయం చేసేవారి సంఖ్య పెరిగేకొద్దీ గ్రామ వ్యాప్తి విశాలమవుతుంది.

**2. ప్రత్యేకించిన పొలం ఇండ్ల గ్రామం :** ఇలాంటి గ్రామాలను కర్నాటకలోని తీర ప్రాంతం మరియు రాయచూరు జిల్లాలోని నీటిపారుదల ప్రదేశాలలో చూడవచ్చు. అక్కడ ఒక రైతు కుటుంబం మరొక రైతు కుటుంబంతో ప్రత్యేకంగా నివసిస్తుంది. రైతులు నివసించు ఇండ్ల చుట్టూ పశువుల పాకం, వ్యవసాయానికి కావాలసిన సాధన-ఉపకరణాలు, పంటలను రాశులు పోయు స్థళం, పశువులకు కావలసిన మేత-గడ్డి వాములు ఉంటాయి.

©KTBS Not to be republished

**3. చదిరిన గుంపు గ్రామం :** ఇలాంటి గ్రామాలు కర్నాటకలోని కొండ-గుట్టల ప్రదేశం మరియు అటవీ ప్రదేశాలలోని జిల్లాలలో చూడవచ్చు. అక్కడ ఇండ్లు ఒకటిగా ఉండవు. నాలుగైదు కుటుంబాలు చిన్న దిన్నె (గుట్ట) మీద ఉండగా, అదే దిన్నె ఏటవాలులో మళ్ళీ కొన్ని కుటుంబాలు ఉంటాయి. ఇలాంటి చాలా ఇండ్ల గుంపు ఒక గ్రామంగా పిలుచుకొంటుంది.

**4. వరుస ఇండ్ల గ్రామం :** ఈ గ్రామాలలో రెండు వైపుల వరుసగా చాలా కుటుంబాలు నివసిస్తుంటాయి. అక్కడ ఒక ఇల్లు మరొక ఇంటికి అంటుకొన్నట్లు ఉంటుంది. అక్కడ ఇండ్లను విభజించడానికి రెండు ఇండ్ల మధ్య ఒక గోడ ఉంటుంది. ఇండ్లు అన్నీ ఒకే నిర్మాణపు విస్తరణ లాగా కనబడుతాయి.

**5. చక్రాకారపు గ్రామాలు :** ఈ గ్రామాలను గుండ్రటి ఆకారపు గ్రామాలుగా పిలుస్తారు. విశేషంగా దేవాలయం, మసీదు, చర్చి, చెరువు మొదలగు స్థళాల చుట్టూ ప్రజలు నివసించు ఇండ్లు ఉంటాయి.

**6. చతురస్రాకారం లేదా ధీర్ఘ చతురస్రాకార గ్రామం :** ఈ గ్రామాలు వరుస ఇండ్ల గ్రామాన్నే పోలి ఉంటాయి. వాటి వైశిష్టత అనగా ఇండ్ల వరుసలు ఒకదానికొకటి సమాంతరం లేదా నిటారు రూపంలో ఉంటాయి.

**7. కూడలి మరియు మార్కెట్ గ్రామం :** వ్యవసాయేతర వృత్తి అనుసరించు కుటుంబాలు ఇక్కడ నివసిస్తుంటాయి. రెండు-మూడు రోడ్లు కలిసే ప్రదేశంలో ఇండ్లు ఉంటాయి. నివాస ఇంటితోపాటు అంగడి, ఉపహార మందిరం ఉంటాయి. వాటిని చేతివృక్షం, జంక్షన్, కూడలి మొదలగు పేర్లతో పిలుస్తారు.

పైన వివరించిన గ్రామాల విభజన ఒక విధంగా అసంపూర్ణంగా ఉండవచ్చు. కొన్ని గ్రామాలు ఇలాంటి వర్గీకరణలో కలవకపోవచ్చు. ఎందుకనగా అభివృద్ధి, సాంకేతిక జ్ఞాన ఆధారిత వ్యవసాయం మరియు క్రొత్త క్రొత్త ఉద్యోగాల వలన ఏర్పడిన మార్పులు గ్రామాల నిర్మాణాన్ని వేగంగా మార్చుతున్నాయి.



## గ్రామ సముదాయపు లక్షణాలు

భారతీయ గ్రామ సమాజం పైన అనేక మార్పుల వలన ప్రభావితం చెందినప్పటికీ కొన్ని విశిష్ట లక్షణాలను కల్గియుంది.

**1) పరిమాణంలో చిన్నది :** మ్యాక్స్ వేబర్ చెప్పినట్లుగా బహు సంఖ్యాక భారతీయులు గ్రామ నివాసులు. 2011వ జనగణతి నివేదిక ప్రకారం మొత్తం జనాభాలో 68శాతం మంది గ్రామనివాసులు. దాని ప్రభావం ప్రజల సామాజిక జీవనం మీద చూడవచ్చు. గ్రామం సాధారణంగా చిన్న పరిమాణం కలిగియుంటుంది. జనసాంద్రత దట్టంగా (రద్దీ) ఉండదు.

©KTBS Not to be republished

**2) వ్యవసాయం మరియు వ్యవసాయ పూరక ఆర్థిక జీవనం :** గ్రామీణ జీవనం ఎక్కువ సరళమైనది. వ్యవసాయం మరియు వ్యవసాయ పూరక కార్యాచరణాలు అక్కడ ముఖ్యమైనవి. వ్యవసాయం ముఖ్యంగా ప్రకృతి మీదనే ఆధారపడింది. గ్రామీణ ప్రదేశంలో 59% పురుషులు మరియు 75% మహిళలు జీవనోపాధికొరకు నేరుగా వ్యవసాయం మిద ఆధారపడ్డారు. గత మూడు జనాభా లెక్కల (జనగణతి) కాలంలో వ్యవసాయ కూలి కార్మికుల సంఖ్య 74.6 మిలియన్‌ల (1991) నుండి 106.8 మిలియన్‌ల (2001) మరియు 144 మిలియన్‌లకు (2011)పెరిగింది. వ్యవసాయం వాతారవణంతో ఆడు దాగుడుమూతలాటగా చెప్పబడుతోంది. వ్యవసాయం మరియు వ్యవసాయ పూరక కార్యాచరణాలు నిశ్చిత ఆదాయం లేకుండా గ్రామీణ జీవనానికి చాలా పెద్ద సవాలు అయింది.

**3) సముదాయ జీవనం :** గ్రామ సముదాయంవారు ప్రకృతిలో విస్తారమైన భక్తి కలిగియుంటారు. వర్షం కొరకు పూజ-పునస్కారాలను అందరు కలిసి చేస్తారు. స్థానిక దేవుళ్ళ జాతరలు, పండుగలు, పర్వదినాలను సామూహికంగా అచరిస్తారు. సాధారణంగా అందరూ సౌహార్దతో జీవిస్తారు. తాను అందరి కొరకు అందరూ తనకొరకు అను సహకార తత్వంలో గ్రామాలు అభివృద్ధి చెంది వచ్చాయి. అక్కడ పోటీ, వంచన, మోసం, కృత్రిమత, దౌర్జన్యాలకు ఎక్కువ స్థానం లేదు.

**4) ప్రజా ప్రభుత్వపు ఆదర్శం :** భారతీయ గ్రామాలు ప్రస్తుతం ప్రజాప్రభుత్వ పాదిమీద రూపుచెందుతున్నాయి. గ్రామంలోని కొన్ని సాధారణ కార్యాలలో అన్ని తెగలు మరియు కులాల ప్రజలు పాల్గొంటారు. గ్రామ పంచాయతీలలో అన్ని తెగలు (వర్గాలు) మరియు కులాలవారు పాల్గొనడమే దీనికి నిదర్శనం.

**5) పౌర ప్రాథమిక సౌకర్యాల కొరత :** గ్రామీణ ప్రదేశంలో మానవ సమాజానికి కావలసిన ఆరోగ్యం, విద్య, పౌర రక్షణా వ్యవస్థ మరియు న్యాయ వ్యవస్థ మొదలగువాటి అసమతోలనం ఉండుట కూడా వాస్తవ పరిస్థితి.

## నగర సముదాయం

నగర సముదాయాలు మానవ చరిత్ర అంత చరిత్ర కలిగియున్నాయి. కాల-కాలానికి మానవునిలో ఏర్పడిన ఉత్పాదనా సామర్థ్యం మరియు ఉత్పాదనా మార్గాలు నగరాల స్వరూపాన్ని రూపాంతరం చేశాయి. హరప్ప, మొహంజోదారో నగరాల నుండి ఇప్పటివరకు నగరాలు భారీ ప్రమాణంలో విస్తరిస్తున్నాయి. అందువలన నగరాలు మానవ వికాసంలో ఒక విశిష్ట దశ. అది మానవ జీవనశైలిలో ఏర్పడిన మార్పులతోపాటు మానవ నాగరికతను రూపించడంలో నగరాలు మహత్తరమైన పాత్రను నిర్వహించాయి.

పారిశ్రామిక విప్లవం తరువాత నగరాల స్వరూపంలో మహత్తర రూపాంతరం చెందింది. సాంకేతిక జ్ఞాన విప్లవం పారిశ్రామిక విప్లవాన్ని ప్రభావితం చేసింది. పారిశ్రామిక విప్లవం యొక్క ప్రక్రియలు నగరాల అభివృద్ధిలో మహత్తరమైన పాత్ర వహించాయి. ఆ సమయంలో లెక్కలేనంతమంది ప్రజలు గ్రామీణ ప్రదేశం నుండి నగర ప్రదేశానికి వలస వచ్చారు. చిన్న-చిన్న పట్టణాలు, భారీ నగరాలుగా రూపాంతరం చెందాయి. వ్యవసాయంలోని అధిక ఉత్పాదన వ్యవసాయేతర కార్యాచరణాలను

©KTBS Not to be republished

పెంచింది. అధిక ఉత్పాదన భారీ కట్టడాల నిర్మాణాలకు మరియు భారీ పరిశ్రమల స్థాపనకు అలాగే భారీ వ్యవహార-వాణిజ్యాలకు దారికల్పించింది. ఈ ప్రక్రియ నగరాలను గ్రామాలనుండి విభజించి గ్రామం మరియు నగరం అను రెండు వ్యవస్థలను పుట్టించింది.

నగరాలను ఆధునిక జనవసతి స్థావరాలుగా చెప్పబడుతోంది. నగర జీవనం మానవ సామాజిక చరిత్రలో చాలా ఉన్నత మరియు వైభవోపేత జీవన నమూనా అనిపించుకొన్నప్పుడు అంతే సంకీర్ణమయింది. చట్టబద్ధ అర్థంలో ఒక దేశ పరిపాలన ఒక జనవసతికి నగర హోదా ఉంది అని అధికారిక ప్రకటన విడుదల చేసినచో అప్పుడు అది నగరం అవుతుంది. ఏ సముదాయం 5000 మంది కంటే ఎక్కువ ప్రజలు కలిగియుండి ప్రతి చదరపు కిలో మీటర్‌కు 1000 మంది జనసాంద్రత కలిగియుండి, అక్కడ స్థిరపడ్డ ప్రజలలో 75 శాతం కంటే ఎక్కువ మంది జీవనానికి వ్యవసాయేతర కార్యాచరణాలలో పనిచేస్తున్నప్పటికీ దానిని నగరం అని పిలుస్తారు. జనాభా శాస్త్ర దృష్టిలో ఏ ప్రదేశం చాలా ఎక్కువ జనాభా మరియు జనసాంద్రత పొందియుంటుందో, దానిని నగరం అని పిలువవచ్చు.

ఒక సమాజంలో నగరీకరణం కాలం నుండి కాలానికి జరుగు ప్రక్రియ చాలా కారణాల వలన నగర వాసుల సంఖ్యలో పెరుగుతోంది. ఒక సమాజం తన గ్రామీణ స్థావరం నుండి నగర సమాజం వైపు పరివర్తన చెందు ప్రక్రియయే నగరీకరణం పారిశ్రామికీకరణం అన్ని సమాజాలకు ఆర్థిక చైతన్యం ఒదిగించి జనవసతి స్థావరాలకు క్రొత్త స్వరూపమివ్వడానికి ప్రారంభించినప్పటినుండి నగరీకరణం ప్రక్రియ జరుగుతుంది. అందువలన నగరీకరణ ప్రక్రియ ప్రస్తుతం ప్రపంచంలోని అన్ని దేశాలలో కనబడుతుంది.

## నగర సముదాయ లక్షణాలు



**1. పరిమాణంలో పెద్దది :** నగర సముదాయం పెద్దదిగావుండి, ఎక్కువ జనసాంద్రత కలిగి యుంటుంది. ఉదాహరణకు బెంగళూరులో 2011 జనాభా లెక్కల ప్రకారం ఒక చ.కి.మీ. లో 4381 ప్రజలు నివసిస్తున్నారు.

**2. సాంస్కృతిక బహుత్వం :** నగరాలలో ఎక్కువ సాంస్కృతిక బహుత్వాన్ని మనం చూడవచ్చు. ఎందుకనగా, వేర్వేరు భాషలు మాట్లాడు ప్రజలు వేర్వేరు ప్రదేశాల నుండి వచ్చి, ఒకే చోట నివసిస్తుంటారు. అప్పుడు వారి జీవనం ఒకే సాంస్కృతిక స్థావరంలో జరగకుండా, వివిధ ధార్మిక మరియు సాంస్కృతిక స్థావరంలో జరుగుతుంటుంది.

**3. వ్యవసాయేతర వృత్తి :** నగరాలలో ఎక్కువ మంది వ్యవసాయేతర వృత్తులు చేస్తారు. అలాంటి కార్యాచరణాలనగా పారిశ్రామిక ఉత్పాదన, వ్యాపారం మరియు వాణిజ్యం, వృత్తిపరత మరియు పరిపాలనలో ఉద్యోగం - ఈ విధంగా వివిధ వృత్తులలో ప్రజలు పనిచేస్తుంటారు.

**4. చెడెడి ప్రాథమిక సంబంధాలు :** నగర సముదాయంలో ఔపచారిక సంబంధాలే ఎక్కువ ఒకవిధంగా ఎవరు ఎవరినీ ఎక్కువగా పట్టించుకోరు. తమ కుటుంబ జీవనమైందని అనుకొనేవారే ఎక్కువ.

©KTBS Not to be republished

**5. ఔపచారిక సామాజిక నియంత్రణ :** నగర ప్రదేశంలో సమాజ రక్షణ మరియు పౌర హక్కుల రక్షణకు కావలసిన పోలీస్ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ మొదలగు పౌర రక్షణా వ్యవస్థల ద్వారా సామాజిక నియంత్రణ అమల్లో ఉంటుంది.

## అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. సంచారతనం ఒక జీవన విధానం అని ______________ చెప్పుతోంది.
2. భారతీయ సమాజ ఆధార స్తంభం ______________ సముదాయం.
3. ఈశాన్య మండలంలోని ఆదివాసీలు ______________.

**II కింది ప్రశ్నలకు చర్చించి, జవాబులివ్వండి.**

1. గిరిజనులు అనగానేమి?
2. గ్రామం అనగానేమి?
3. నగర పరికల్పనను తెల్పండి.
4. గిరిజన సముదాయాల లక్షణాలను వివరించండి.
5. భౌగోళిక నేలలో భారతదేశ గిరిజనులు ఎలా విభజించబడ్డారో వివరించండి.
6. గ్రామ సముదాయాల రకాలు వివరించండి.

**III కార్యాచరణాలు**

1. గ్రామీణ మరియు నగర జీవన సవాళ్ళు - సాధ్యతల గురించి పిల్లలను రెండు గుంపులుగా విభజించి, చర్చలు ఏర్పాటు చేయాలి.
2. పాఠశాలకు సమీపంలోగల / పిల్లలకు తెలిసిన గిరిజనుల జీవనశైలిని సేకరించాలి.

**IV కార్యయోజనం**

1. పిల్లలను గ్రామ / నగరాలలో సౌకర్యాల కొరతలను సరిచేయడానికి గ్రామ పంచాయతి / నగర సభ (పురపాలక సంఘం) / కార్పొరేషన్‌లు చేపట్టిన విధానాల గురించి స్థానిక ప్రభుత్వాల సభ్యులనుండి వివరాలు పొందమని తెలపాలి.

✦✦✦✦✦

©KTBS Not to be republished

భూగోళ శాస్త్రం

# అధ్యాయం-6

# కర్నాటక - ఖనిజ వనరులు

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *కర్నాటకలో లభించే ఖనిజాలు మరియు వాటి ప్రాముఖ్యత*
- *కర్నాటకలో ఖనిజ విస్తరణ మరియు ఉత్పత్తి.*

ఒకదేశం, ఒక రాష్ట్రం లేక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే అక్కడ లభించే విస్తారమైన ఖనిజాలు ముఖ్యమైన పాత్రను వహిస్తున్నాయి. కర్నాటకలో వివిధరకాలయిన ఖనిజ నిక్షేపాలు లభించుచున్నాయి. వాటిలో ఇనుము, మాంగనీసు, బాక్సైటు, (మైకా) అభ్రకము, గ్రానైట్ మొదలగునవి ముఖ్యమైనవి. మనం వీటి గురించి ఇప్పుడు తెలుసుకుందాము. బంగారు ఉత్పత్తిలో కర్నాటక ఏకస్వామ్యాన్ని కల్గి ఉన్నది. కనుక కర్నాటక 'బంగారు భూమి'(Land of gold) అని పిలువబడుచున్నది.




**ముడి ఇనుము :** ముడి ఇనుము ఉక్కు మరియు ఇనుప పరిశ్రమలకు ముడి సరుకుగా ఉపయెగపడుచున్నది. కర్నాటకలో విస్తారమైన మాగ్నటైట్ మరియు హెమటైట్ రెండు రకాల నిక్షేపాలున్నవి. భారత దేశంలో ఇనుము ఉత్పత్తిలో కర్నాటక ద్వితీయ స్తానంలో ఉన్నది. రాష్ట్రంలో 75 ఇనువ గనులు ఉన్నాయి. మన రాష్ట్రంలో లభించే ముడి ఇనుములో 63% నాణ్యమైన రకానికి చెందిన మాగ్నటైట్ లభిస్తుండగా మిగిలిన భాగము హెమటైట్ రకానికి చెందినది.

**విస్తరణ :** కర్నాటకలో ఎక్కువగా బళ్ళారి, చిక్కమగళూరు, బాగలకోట చిత్రదుర్గ, తుమకూరు, శివమొగ్గ, దక్షిణ కన్నడ, ఉత్తర కన్నడ మత్తు గదగ్ జిల్లాలలో ముడి ఇనుము నిక్షేపాలు ఉన్నవి. బళ్ళారి జిల్లాలోని హోసపేట మరియు సండూరులలో అధిక ముడి ఇనుము నిక్షేపాలు ఉన్నవి. దోణిమలై, విభూతిగుట్ట, బెళగాళ, కుమారస్వామి కొండలు, తిమ్మప్పన గుడి, దేవాద్రి శ్రేణులు మరియు రామదుర్గ కొండలలో ముడి ఇనుమును త్రవ్వితీయుచున్నారు.

చిక్కమగళూరు జిల్లా ద్వితీయ స్థానంలో ఉన్నది. బాబా బుడాన్ గిరి కొండలు. కెమ్మణ్ణగుండి, కుదురె ముఖ గంగా మూల కల్యాత్తగిరి, జెనుసురి గుట్టలలో ముడి ఇనుము లభ్యమగును.

**కార్యకలాపం**

మీ జిల్లాలో దొరకు ఖనిజ వనరులను పట్టిక చేయండి.

Not to be republished ©KTBS

జీవ వైవిధ్యతను రక్షించుటకై రాష్ట్ర హైకోర్టు జాతీయఉద్యాన వనం ఉన్న కుదురె ముఖలో జరుగుచన్న ముడి ఇనుము వెలికి తీయు కార్యక్రమాన్ని నిలిపి వేయవలసినదిగా ఆజ్ఞాపించనది. హోసదుర్గ, సాసలు, బాగులకోటలోని అమీనగడ, తుమకూరు జిల్లాలోని హుళియారు, చిక్క నాయకన హళ్ళి, శివమొగ్గ జిల్లాలోని కుంసి, శంకరగుడ్డ, సిద్దరహళ్ళి మొదలగు ప్రాంతాలలో కూడా ముడి ఇనుము నిక్షేపములు ఇన్నవి.

రాష్ట్రంలో లభించే ఇనువ ఖనిజాన్ని భద్రావతి మరియు బళ్ళారికి దగ్గరలో ఉన్న జిందాల్ విజయనగర ఇనుము మరియు ఉక్కును కర్మాగారాల్లో కొంతభాగం ఉపయోగిస్తూ మిగిలిన భాగాన్ని ఎగుమతి చేస్తున్నారు.

**మ్యాంగనీసు:** ఇది అవక్షేవ మరియు రూపాంతర ప్రాప్తి శిలలలో ఆక్సైడు రూపంలో లభించును. దీనిని మిశ్రమ లోహం తయారీలో గట్టితనాన్ని పెంచటానికి ఉపయెగిస్తారు. ఈ ముడి ఖనిజాన్ని విద్యుత్ పరిశ్రమల్లోను రంగులు, వార్నిషుల తయారీలోను, రసాయనాలు, రసాయనిక ఎరువులు, క్యాలికో ప్రింటింగ్ నందు ఉపయోగించెదరు. కనుక దీనిని అనేక విధాల ఉపయెగిపడే ఖనిజము అని అంటారు.

**విస్తరణ** : కర్నాటకలో మ్యాంగనీసు నిక్షేపాలు ఎక్కువగా ఉన్నవి. దేశవు మొత్తం ఖనిజ నిక్షేపంలో 27% మ్యాంగనీసు కర్నాటకలో నిక్షిప్తమై ఉన్నది. ఒడిశా తరువాత మ్యాంగనీసు ఉత్పత్తిలో కర్నాటక ద్వితీయ స్థానంలో ఉన్నది. రాష్ట్రవు మ్యాంగనీసు విస్తరణ ముడి ఇనుము లభించు ప్రాంతాన కనబడును. బళ్ళారిలోని సండూరు ఒక ప్రముఖమైన మ్యాంగనీసు ఉత్పత్తి ప్రాంతము. ఇక్కడ రాష్ట్రవు మ్యాంగనీసు ఉత్పత్తిలో 90% వరకూ ఉత్పత్తి అవుతుంది. ఇతర ముఖ్య మ్యాంగనీసు గన ప్రాంతలేవనగా కుంసి, శంకరగుడ్డ, హోసహళ్ళి, సాదరహళ్ళి, తుమకూరు జిల్లాలోని చిక్కనాయకనహళ్ళి, సిరసి తాలూకు, సూప, లోండ, ఉస్కాండ మరియు ధార్వాడ, బీజాపూరు, చిక్క మగళూరు జిల్లాలు. రాష్ట్ర మ్యాంగనీసు ఉత్పాదనలో ఎక్కువ భాగం జపాను, చైనా మొ.గు దేశాలకు ఎగుమతి చేయబడును.

**బాక్సైట్** : బాక్సైట్ ముడి పదార్థాన్ని ముఖ్యంగా అల్యూమినియం లోహం తయారు చేయుటలో ఉపయోగించుచున్నారు. దీనిని సిమెంటు, ఉక్కు మరియు విద్యుత్‌వైర్లు మొదలగు వాటి తయారీలో ఉపయెగించుట వలన, బాక్సైట్‌ను రోజు రోజుకూ డిమాండు పెరుగుచున్నది.

**విస్తరణ** : కర్నాటకలో బాక్సైట్ ముడి ఖనిజం నిక్షేపాలు బెళగావి, చిత్రదుర్గ, దక్షిణకన్నడ, మరియు ఉడుపి జిల్లాలలో విస్తారంగా లభించును. బెళగావి జిల్లా ప్రముఖంగా బాక్సైట్ ఉత్పత్తి చేయు ప్రాంతము. బెళగావి మరియు భానాపుర తాలుకులలో బాక్సైట్ గనులు ఉన్నాయి. ఈ లోహాన్ని బెళగాంలోని ఇండియన్ అల్యూమినియం కర్మాగారం ఉపయోగించెదరు.

**బంగారం** : ఇది అపురూపమైన, మెరిసే, ఎక్కువ కాలం మన్నికగల పసువురంగు లోహము. దీనిని ఆభారణాల తయారీ, గడియారాల తయారి మొదలగు విలువైన వస్తువుల తయారీలో అధికంగా ఉపయెగిస్తారు. బంగారం వాడుక, డిమాండు రెండూ పెరుగుతున్నందు వలన దీని ఖరీదు కూడా ఆకాశాన్ని తాకుతున్నది.

భారత దేశంలో బంగారం ఉత్పత్తిలో కర్నాటకది ప్రథమ స్థానం. దేశంలోని మొత్తం బంగారు ఉత్పాదనలో కర్నాటకలోనే 80% వరకూ ఉత్పత్తిచేయబడుతున్నది. దీనివలన కర్నాటకకు బంగారు భూమి అని పేరు. పురాతన కాలంనుండి కూడా కర్నాటకలో బంగారు ఉత్పత్తి చేయబడుత్తున్నది. అయితే దీర్ఘకాలిక బంగారు గని త్రవ్వకాలు 1880 సం.లో జాన్ టేలర్ ప్రారంభించెను. దీనివలన 1885లో కె.జి.ఎఫ్ (K.G.F) స్థాపించబడినది. కోలారు బంగారు గనుల ప్రదేశంలో నాలుగు ముఖ్యమైన గనులు ఉన్నవి. అవి ఏవనగా నందిదుర్గ, ఉరిగార, చాంపియన్ రీఫ్ మరియు మైసూరు గని,

©KTBS Not to be republished

వీటిలో చాంపియన్ రీఫ్ గని ఎక్కువ లోతైన గని (3217 మీ.) చాలా సంవత్సరాలుగా నిరంతరం ఈ గనుల్లో త్రవ్వకాలు జరుగచూ ఉన్నందువలన ఈ గనుల్లో ఉన్న బంగారం నిక్షేపాలు క్రమేణ తగ్గిపోతూ ఉన్నవి.

ప్రస్తుతం రాయచూరు జిల్లాలోని హట్టి భారత దేశం లోని అతిపెద్ద బంగారవు గని. ఇక్కడ అధికంగా బంగారాన్ని ఉత్పత్తి చేస్తున్నారు. అంతేకాక తుమకూరు జిల్లాలోని బెళ్ళార, శిరా సమీపాన ఉన్న అజ్జనహళ్ళిలలో కూడా బంగారాన్ని ఉత్పత్తి చేస్తున్నారు. ఇతర ప్రాంతాలయిన గదగ్ జిల్లాలోని ముళగుంద, కప్పత్తగుట్ట, హాసన్ జిల్లాలోని కెంపిన కోటలలో, కూడా బంగారం ఉత్పత్తి జరుగుచున్నది.

## అభ్యాసాలు

**I క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. కుదురే ముఖలో ______________ ఖనిజం లభించును.
2. నాణ్యమైన ఇనుప ఖనిజంలో ______________ దొరకును.
3. బళ్ళారి జిల్లా సండూరులో ______________ ఖనిజాలు ఉన్నవి.
4. బాక్సైటు ఖనిజం నుండి ______________ లోహాన్ని ఉత్పత్తి చేస్తారు.
5. అధిక లోతైన బంగారు గని ______________

**II క్రింది ప్రశ్నాలకు గుంపులో చర్చించి సమాధానం రాయండి**

1. కర్నాటకను 'బంగారు భూమి' అని ఎందుకు అంటారు ?
2. కర్నాటకలో లభించు ముఖ్యమైన ఖనిజాలు ఏవేవి?
3. మిశ్రమ లోహంగా ఉపయోగించు ఖనిజం ఏది?
4. కర్నాటకలో ఇనుప ఖనిజం లభించు ప్రాంతాలు ఏవేవి ?
5. బాక్సైట్‌ను ఉత్పత్తి చేసే ముఖ్యమైన జిల్లా ఏది ?
6. కర్నాటకలోని ముఖ్యమైన బంగారు గనులను పేర్కొనుము.

**III జత వరచండి**

| అ | ఆ |
|---|---|
| 1. సూప | ఎ) మ్యాంగనీసు |
| 2. హట్టి | బి) బాక్సైటు |
| 3. కుంసి | సి) సున్నపురాయి |
| 4. ఖానాపుర | డి) ఇనుప ఖనిజం |
| | ఇ) బంగారు గని |

**IV కార్యకలాపలు**

1. కర్నాటకలో లభించే ఖనిజాల సమూనాలను సేకరించండి
2. ఖనిజాల విస్తరణను కర్నాటక భూపటంపై గుర్తించండి.

**V కార్యయోజనం**

1. కర్నాటకలో లభించు ఖనిజాల నమూనాను(స్యాంపిల్) సేకరించి, వాటి గురించి టిప్పణి రాయండి.

©KTBS Not to be republished

# అధ్యాయం-7
# కర్నాటక - రవాణా

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *కర్నాటకలోని రవాణా వ్యవస్థ ప్రాముఖ్యత*
- *రవాణా - వివిధ రకాలు, ప్రముఖ రహదారులు*
- *రైలు రవాణా ప్రాముఖ్యత, ముఖ్యమైన రైలు మార్గాలు*
- *జల మరియు వాయు మార్గాలు.*

రవాణా అంటే వస్తువులను, మానవులను ఒకచోట నుండి మరొక చోటకు చేరవేయటం అని అర్థం. వ్యవసాయం, పరిశ్రమలు మరియు వాణిజ్యం లేక వ్యాపారం అభివృద్ధి రవాణా, సమాచార వ్యవస్థలు దేహంలోని నాడివ్యవస్థలాంటివి. కర్నాటక అనేక సహజవనరులను కల్గిన రాష్ట్రము. ఖనిజాలు, వాణిజ్య పంటలు, అరణ్యావు వస్తువులు, శక్తి ఉనికి మొదలగు నవి ఈ రాష్ట్రంలో సమృద్ధిగా లభించును. వీటిఅన్నిటి వినియోగంతో ఆర్థికాభివృద్ధిని సాధించాలంటే రాష్ట్రంలో సరి అయిన రవాణా వ్యవస్థ అత్యవసరం. కర్ణాటక వ్యవసాయ ప్రదాన్యత కల్గిన రాష్ట్రం. ఆహారధాన్యాలు మరియు ఇతర వ్యవసాయ ఉత్పుత్తులను మార్కెట్‌కు తరలించటానికి, ఎరువులు, వ్యవసాయ సాధనాలను వ్యవసాయ భూములకు తరలించటానికి, గనుల నుండి ఖనిజాలను, ఫ్యాక్టరీల నుండి ఉత్పత్తి అయిన వినియోగ వస్తువులను మార్కెట్ కు తరలించటానికి, ప్రజలను ఒకే ప్రాంతం నుండి మరొక ప్రాంతనికి చేరవేయాటానికి, అనేక సందర్భాలలో వివిధ రకాలయిన రవాణా సౌకర్యాలు చాలాముఖ్యం. కర్నాటకలో అభివృద్ధి చెందిన రహదారులు, రైలుమార్గాలు, జలమార్గాలు, వాయుమార్గాలు ఉన్నవి.




© KTBS
Not to be republished

**రోడ్డు మార్గాలు**

**ప్రాముఖ్యత :** ఎక్కువ మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నందువలన పట్టణాలకు, పల్లెలకు మధ్య రహదారులు ఉండటం ఎంతో అవసరం. రహదారులను తక్కువ వ్యయంతో నిర్మించవచ్చును. దీని వలన ప్రజలను, వస్తువులను సులభంగా ఒక మూలనుండి మరొక మూలకు తరలించవచ్చును. రాష్ట్రవు వ్యవసాయ, పరిశ్రమలు, ఖనిజాలు వెలికి తీసే పరిశ్రమలు వాణిజ్యం మరియు వ్యాపారం మొ. వాటి అభివృద్ధి రహదారుల అభివృద్ధిపై ఆధారపడి ఉండును.

**రహదారుల అభివృద్ధి:** పురాతన కాలంనుండి కర్నాటకలో రహదారుల నిర్మాణం ప్రాముఖ్యత పొందినది. రాజులు, చక్రవర్తులు వారి సైనికుల కొరకు, పరిపాలనా సౌకర్యాల కొరకు రహదారులు నిర్మించారు. ఆరోజుల్లో, ప్రయాణికుల కొరకై నీడనిచ్చే ఆశ్రయాలు. (అక్కడ, విశ్రమించటానికి నీడ ప్రదేశం, త్రాగునీటి అందుబాటులో ఉండేవి) విశ్రమించటానికై తాత్కాలిక ఆశ్రయాలు, తోటలు, సత్రాలు, కూడా ఉండేవి. తరువాత తీర ప్రాంతాల నుండి, మైదాన ప్రాంతాలకు రహదారులు నిర్మించబడినవి.

> **మీరు ప్రయత్నించండి**
>
> మీ జిల్లాలో పోవు జాతీయ రహదారులను, అవి మీ జిల్లాలోని ఏయే తాల్లూకాల్లో పోతాయి పట్టిక చేయండి.

స్వాతంత్ర్యానికి పూర్వం కర్నాటకలో రహదారుల అభివృద్ధి, నిర్మాణం తక్కువగా ఉండేది. బెంగళూరు, పాత మైసూరు రాష్ట్ర జిల్లాల రహదారులు ఉండేవి. అయితే అవి సక్రమంగా లేవు. స్వాతంత్ర్యానంతరం 1961 సం.లో విశాల మైసూరు రాష్ట్రం ఏర్పడిన తరువాత, 43,182 కి.మీ. నిడివిగల రహదారుల నిర్మాణం జరిగినది. ప్రస్తుతం మొత్తం రహదారుల నిడివి రాష్ట్రంలో - 2,53,601 కి.మీ. వీటిలో 35.70% పక్కా రహదారులు, 64.30% కచ్చా రహదారులు. ఈమధ్య కాలంలో రహదారుల నిర్మాణంలో నాణ్యతను కూడా చూడవచ్చును.

**రహదారుల రకాలు :** కర్నాటక రహదారులను నాలుగు రకాలుగా విభజింపవచ్చును.

1. జాతీయ రహదారులు  2. రాష్ట్ర రహదారులు
3. జిల్లా రహదారులు  4. గ్రామీణ రహదారులు.

**1. జాతీయ రహదారులు :** ఇవి దేశవు రాష్ట్రల రాజధానులను ముఖ్యనగరాలను, ఓడరేవులను కలువుతున్నాయి. ఇవి సక్రమంగా నిర్మించబడి, విశాలంగా ఉండి, రెండు వరసలు, నాలుగు వరసలు, ఆరు వరసల రహదారులు నిర్మించబడినాయి. ఇవి కేంద్ర ప్రభుత్వపు ఆధీనంలో ఉండును. వీటి నిర్వహణ బాధ్యత నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (NHAI) చేపట్టినది. ప్రస్తుము కర్నాటకలో 14 జాతీయ రహదారులు ఉన్నవి. వాటి మొత్తం నిడివి 6,572 కి.మీ. ఇవి రాష్ట్రంలోని అన్ని జిల్లాల మధ్య సమానంగా నిర్మింపబడలేదు. ఉత్తర కన్నడ, విజయాపురం, బెళగావి, శివమొగ్గ, బెంగళూరు గ్రామీణ ప్రాంతాలు, తుమకూరు, దక్షిణ కన్నడ మరియు బళ్ళారి జిల్లాలలో ఎక్కువ జాతీయ రహదారులు ఉన్నది కానీ, రాయచూరు, కొడగు జిల్లాలలో జాతీయ రహదారులు లేవు.

> **కర్నాటకలో పోవు అతి పెద్ద జాతీయ రహదారి సంఖ్య 13**
>
> మంగళూరు-మూడబిద్రి,కొప్ప, శివమొగ్గ, చిత్రదుర్గ, ఇళికల్, విజయాపురం మీదుగా సొల్లాపురానికి చేరుతుంది

©KTBS Not to be republished

జాతీయ రహదారి NH-4 మరియు NH-7 రహోదారులు జాతీయ రహదారి యాజమాన్యవు 'సువర్ణ చతుష్కోణ' జాతీయ రహోదారి ప్రణాలిక మరియు 'కారిడార్ ప్రాజెక్టులకు చెందినవి. ఇవి ఆరువరసుల రహోదారులు. ఇతర ముఖ్యమైన జాతీయ రహోదారులు కర్నాటక రాష్ట్రం నుండి' ఇతర ప్రాంతలను కలువుతూ నిర్మించబడినవి ఏవనగా NH4,NH4A, NH7, NH9,NH13, NH17, NH48, NH63, NH67, NH206, NH207, NH209, NH212, మరియు NH218.

**2. రాష్ట్ర రహదారులు:** ఇవి జిల్లా కేంద్రాలను, జాతీయ రహదారులను, ఇతర ముఖ్య పట్టణాలను కలుపుతాయి. వీటి నిర్మాణ, నిర్వహణ బాధ్యతలు రాష్ట్ర ప్రభుత్వానిది. కర్నాటక రాష్ట్రంలో 19,578 కి.మీ. పొడవుగల రాష్ట్ర రహదారులు ఉన్నవి. బెళగాం జిల్లా అతి పొడవు రాష్ట్ర రహదారిని కలిగిన జిల్లా. బెంగళూరు అతి తక్కువ నిడివిగల రాష్ట్ర రహోదారిని కలిగి ఉన్నది. ఎందుకనగా ఇక్కడ పట్టణ రహదారులు ఎక్కువగా ఉన్నవి.

**3. జిల్లా రహదారులు :** ఇవి జిల్లాలలోని తాలూకా కేంద్రాలను రైలుమార్గాలను జాతీయ, రాష్ట్ర రహోదారులతో కలువుతాయి. వీటి నిర్మాణం, నిర్వహణల బాద్యత జిల్లా పంచాయతిలది. రాష్ట్రంలో మొత్తం 49,909 కి.మీ పొడమైన జిల్లా రహదారులు ఉన్నాయి. తుమకూరు జిల్లా ఎక్కువ జిల్లా రహదారులను కలిగి ఉన్నది. రాయచూరు జిల్లా తక్కువ జిల్లా రహదారులను కలిగి ఉన్నది.

**4. గ్రామీణ రహదారులు :** ఇవి తాలూకా కేంద్రాలనుండి ప్రతి ఒక్క గ్రామాన్ని, అన్ని జిల్లా రహోదారులనూ కలుపుతున్నాయి. వీటి నిర్మాణం, నిర్వహణ గ్రామ పంచాయితీ పరిపాలనా వ్యవస్థకు చెందుతుంది. కర్నాటక రాష్ట్రంలో మొత్తం 1,77,542 కి.మీ. పొడవు గల గ్రామీణ రహదారులు ఉన్నాయి.

పైనపేర్కొన్న రహోదారులతో బాటుగా మరికొన్నిరహదారులు - అనేక రకాలైన ఉపయోగాలను ఆశించి నిర్మించబడినవి. ఇవి ప్రాంతీయ పరిపాలనా ఆధ్యార్యంలో ఉన్నవి. ఉదా: PWD రహదారులు అటవీశాక రహదారులు నీటి విస్తరణ శాఖకు సంబందించిన రహదారులు మరియు పట్టణ మున్సిపాలిటీ, నగర పాలనా రహదారులు.

## రైలు మార్గాలు

కర్నాటకలో రహదారుల రవాణా తరువాత రైలు రవాణాముఖ్యమైనది. ఇది సరుకుల, మనషుల రవాణా చేయును అంతేకాక రైలు ప్రయాణం ద్వారా దూర ప్రాంతాలకు తక్కువ ఖర్చుతో వెళ్ళవచ్చును.

కర్నాటకలో ప్రధమంగారైలుప్రయాణం 1864లో ప్రారంభించబడినది. ఇది బెంగళూరు మరియు మదరాసు నగరాల మధ్య మదరాసు రైల్వే నిర్మాణ కంపెని చేత నిర్మించబడినది. 1956 నాటికి మొత్తం 2596 కి.మీ. రైలు మార్గం దక్షిణ రైల్వే విభాగానికి చెందినది. ఇప్పుడు నైరుతి రైల్వే కేంద్రం అధీనంలోనికి వచ్చినది. దీని పరిపాలనా కేంద్రం హుబ్బళ్ళిలో ఉన్నది. కర్నాటకలో ఇప్పుడు మొత్తం 3244 కి.మీ పొడవుగల రైలు మార్గాలు ఉన్నవి.

**కర్యాచరణ**

రోడ్డు మార్గాలు, రైలు మార్గాల ప్రమాణంలో మీకు కల్గిన అనుభవాలను గుంపులలో చర్చించి ఏ మార్గం ఉత్తమ మైనదో నిర్ధారించండి.

©KTBS Not to be republished

కర్నాటకలోని అన్ని జిల్లాలకూ రైలు మార్గాలు సమానంగా విస్తరించబడలేదు. బెంగళూరు, బళ్ళారి, బెళగావి, హాసన్, ఉత్తర కన్నడ చిత్రదుర్గ, ఉడిపి, రామనగర దక్షిణ కన్నడ జిల్లాలు సరాసరి 150-200 కి.మీ. నిడివి గల రైలు మార్గాలను కలిగి ఉన్నవి. కొడగు జిల్లాకు రైలు మార్గము నిర్మింపబడలేదు.

**కొంకణ్ రైలు మార్గం :** ఇది ముఖ్యమైన పశ్చిమ తీరప్రాంతవు రైలు మార్గం. ఇది మంగళూరు - ముంబాయిల మధ్యన ప్రయాణించే సమయాన్ని 41 గంటలనుండి 18 గంటలకు తగ్గించినది. దీని పొడవు కర్నాటకలో 273 కి.మీ. దీనిలో 13 ముఖ్యమైన మరియు 310 ఇతర వంతెనలు ఉన్నవి వాటిలో శరావతి వంతెన (2.2కి.మీ.) ఎక్కువ నిడివిగలది. నది వంతెన (1.2 కి.మీ) కూడా ముఖ్యమైనది. అనేక సొరంగ మార్గాలు మరియు దాటుకొని పోయే ఈ మార్గం అత్యంత రమణీయంగా, సహజ సౌందర్యన్ని కలిగి ఉండి ప్రయాణికులను ఆహ్లాద పరచును.




**మెట్రోరైలు :** బెంగళూరు నగరం విపరీతంగా విస్తరించుట వలన ట్రాఫిక్ సమస్య తీవ్రమయినది. దీనిని అధిగమించుటకై నమ్మ మెట్రో నగర రైలు ప్రణాళికను అమలు పరచుట జరిగినది. దీనివలన అక్టోబర్ 20, 2011లో మొట్టమొదటి మెట్రోరైలు బెంగళూరు పట్టణంలోని బైయప్పన హళ్ళినుండి మహాత్మగాంధి (M.G. Road) రహదారి వరకు ప్రయాణిస్తూ ప్రతిరోజు లక్షల మంది ప్రజలకు ఎంతో ఉపయెగపడుతున్నది. ఇది అతి తక్కువ కాలంలో ఒక ప్రాంతంనుండి మరొక ప్రాంతనికి చేరుతుంది. ఇతర అనేక మెట్రో రైలు మార్గాలు నగరంలో నిర్మాణంలో ఉన్నవి.

## వాయు మార్గాలు

వాయుమార్గ రవాణా అత్యంత వేగవంతమైన రవాణా, ఇది ప్రయాణికులను, తపాలా మరియు ఖరీదైన తేలికైన వస్తువులను తక్కువ సమయంలో ఎక్కువ దూరం రవాణా చేయుటకు ఉపయెగపడును. వాయుమార్గ రవాణా ప్రకృతి సహజమైన విపత్తులు సంభవించినపుడు. యుద్ధ సమయాలలోనూ మరియు ఇతర అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలు అందించుటకు ఎంతో ఉపయెగపడును. అయితే ఇది ఎక్కువ ఖరీదైన రవాణా సౌకర్యం కనుక మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండదు.

©KTBS Not to be republished

కర్నాటకలో మొదటి విమాన యాన సౌకర్యాన్ని 1946లో బెంగళూరు, హైదరాబాదుల మధ్య 'డక్కన్ ఏరవేస్' అనే సంస్థ ప్రారంభించినది. భారతీయ విమానయాన రవాణా 1953 లో జాతీయం చేయబడినది. ఇండియన్ ఏర్ లైన్స్ సంస్థ ప్రారంభమయిన తరువాత బెంగళూరు నుండి వివిధ నగరాలు కేంద్రాలకు దేశమంతటా వాయుమార్గ రవాణా సౌకర్యం కల్పించబడినది. కర్నాటక రాజధాని అయిన బెంగళూరు 1996లోని విమానాశ్రయం అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటించ బడినది. బెళగావి, హుబ్బళ్ళి, మైసూరు, మంగళూరు జిల్లాలలో జాతీయస్థాయి విమానాశ్రయాలు ఉన్నవి. హాసన్, కలబురగిలలో కుడా ఇటీవలి కాలంలో విమానాశ్రయాలు. నెలకొన్నవి.

కొంతకాలము క్రింద అంతర్జాతీయ విమానాశ్రయం HAL ప్రాంతాన ఉండినది. అది 24-5-2008లో 34 కి.మీ. దూరాన ఉన్న దేవనహళ్ళికి మార్చబడినది. HAL విమాన శ్రయాన్ని పైలట్‌ల తర్ఫిదు కోనం ఉపయోగిస్తున్నారు. కొత్తగా నిర్మించిన దేవనహళ్ళి విమానాశ్రయం భారతదేశం మొదటి హరిత రంగవిమానాశ్రయం. ఇది అన్ని సౌకర్యాలలో కూడిన అత్యాధునిక విమానాశ్రయం.

## జలమార్గాలు

కర్నాటకలో రాష్ట్రీయ జలాలలోనూ, సముద్రతీరప్రాంతాలలోను కూడా జలమార్గ రవాణా జరుగుచున్నది. అయితే వాటి లభ్యత తక్కువగా ఉండుటవలన రవాణా సౌకర్యాలలో జలమార్గ రవాణా చెప్పుకోదగిన స్థాయిలో లేదు. వెనుకటి రోజులలో రాష్ట్రీయ జల రవాణా, చిన్న పడవలు తెప్పలు, డింగీలు మొదలగునవి వాటిలో ఎక్కువగా జరిగేది. ప్రస్తుతం మోటారు బోట్లు జలరావాణాలో ప్రవేశించినాయి. ఇవి ఉడుపి, ఉత్తర కన్నడ, దక్షిణ కన్నడ, జిల్లాలలో గల జల మార్గాలలో ఉపయోగపడుచున్నవి. ఈజిల్లాలలో కాళి, శరావతి, నేత్రావతి నదులు జలమార్గ రవాణాకు అనుకూలంగా ఉన్నవి. తెడ్ల సహాయంతో నడిపే పడవలు కృష్ణానదిని దాటటానికి ఉపయెగిస్తున్నారు. మన రాష్ట్రంలో రహదారుల రవాణా, రైలు మార్గ రవాణాలు ఎక్కువగా అభివృద్ధి చెందటము వలన జలరవాణా తక్కువ స్థాయిలో జరుగుచున్నది.

**ఓడరేవులు** : ఓడలు నిలబడే సముద్ర తీర ప్రాంతాలను ఓడరేవులు అంటారు. చేపలు పట్టటం, వ్యాపారం, ప్రజలను వస్తువులను రవాణా చేయటానికి ఇవి ఎంతో ఉపయెగకరంగా ఉన్నవి.

కర్నాటకలో 25 చిన్న మరియు పెద్ద ఓడరేవులు ఉన్నాయి. 1957 లో ఓడరేవుల అభివృద్ధికై 'ఓడరేవుల అభివృద్ధి అధికార సంస్థ' స్థాపించబడినది. ఇది ఓడరేవుల సౌకర్యాల విస్తరణకై కృషి చేయుచున్నది. నవ మంగళూరు రేవు 4.5.1974లో భారతదేశంలోని పెద్ద ఓడరేవులలో 9వస్థానాన్ని పొందినది అని 1974 సం.లో మే నెల నాలుగవ తారీఖున ప్రకటింపబడినది. దీనిని 'కర్నాటక ముఖ్యద్వారం' అని పిలుస్తారు. ఈ ఓడరేవు నుండి ఇనువఖనిజం. కాఫి, సుగంద ద్రవ్యాలు, గోడంబి, శ్రీగంధం, పెంకులు, గ్రానైటు, క్రోమైడ్ మరియు శుభ్రపరచిన పండ్లు, చేపలను ఎగుమతి చేస్తారు. పెట్రోలును ఓడలద్వారా ఎగుమతి చేసుకుంటారు. మంగళూరు ఓడరేవుతో పాటుగా 10 చిన్న ఓడరేవులు కూడా అభివృద్ధి చెందినవి. ఇవి ఏవనగా - పాత మంగళూరు రేవు, మల్పే, హంగర కట్టె, కుందాపుర, పడుబిద్రి భట్కళ, హొన్నావర, బేలేకేరి మరియు కారవార మొ. నవి వీటిలో కారావర్ రేవు అందమైన రేవుగా పేర్కొంచినది. ఇది అన్ని రుతువుల ఓడ రేవుగా ప్రసిద్ధిగాంచి, ఇనువఖనిజం, మ్యాంగనీసు, గ్రానైటు మరియు వ్యవసాయ ఉత్పత్తులు ఈరేవు నుండి ఎగుమతి చేయబడును.

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**I క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. ప్రతి ఒక్క పట్టణాన్నీ, గ్రామాన్నీ ______________ రవాణా సౌకర్యం కలుపుతుంది.
2. కర్నాటకలో మొత్తం ______________ జాతీయ రహదారులు దాటుకొని పోవును.
3. బెంగళూరులో నగర రైలును ______________ అంటారు.
4. కర్నాటక ముఖ్యాద్వారం అని ______________ ఓడరేవును అంటారు.
5. పశ్చిమతీర రైలు మార్గాన్ని ______________ అని అంటారు.

**II క్రింది ప్రశ్నలకు గుంపులో చర్చించండి సమాధానాలివ్వండి.**

1. రహదారుల రవాణా ప్రాముఖ్యతను వివరించండి.
2. కర్నాటకలోని వివిధ రకాల రహదారులను పేర్కొనండి.
3. కర్నాటకలోని ముఖ్యమైన రైలుమార్గాల జాబితాను తయారు చేయండి.
4. వాయు మార్గ రవాణా వలన కలుగు లాభాలు ఏవి ?
5. కర్నాటకలోని వివిధ ఓడరేవులను పేర్కొనండి.

**III జత పరిచండి**

| అ | ఆ |
|---|---|
| 1. సువర్ణ చతుష్కోణ | ఎ) ఓడరేవు |
| 2. బ్రాడ్ గేజ్ | బి) బెంగళూరు |
| 3. H.A.L | సి) NH-4 |
| 4. బేలేకేరి | డి) విమానాశ్రయం |
| 5. నమ్మ మెట్రో | ఇ) రైలు మార్గం |
| | ఎఫ్) జలమార్గం |

**IV కార్యకలాపాలు**

1. కర్నాటక గుండా సాగిపోవు జాతీయ రహదారులను భూపటంలో గుర్చించి వాటి పేర్లు రాయండి.

**V ప్రణాళిక**

1. మీ రైలు ప్రయాణవు అనుభవాలను గురించి రాయండి.
2. మీ ప్రాంతీయ రవాణా సదుపాయాల గురించి క్లుప్తంగా రాయండి.

©KTBS Not to be republished

# అధ్యాయం-8

# కర్నాటక - పరిశ్రమలు

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *కర్నాటకలోని పరిశ్రమల ప్రాముఖ్యత మరియు పారిశ్రామికాభివృద్ధి,*
- *ఇనుము ఉక్కు పరిశ్రమల విస్తరణ మరియు ఉత్పాదన.*
- *నూలు పత్తి బట్టలు, సిమెంటు మరియు కాగింతం పరిశ్రమలు.*
- *బెంగళూరు భారతదేశవు ముఖ్యమైన సమాచార సాంకేతిక పరిశ్రమల కేంద్రము.*
- *కర్నాటకలోని ముఖ్యమైన పారిశ్రామిక మండలాలు*

©KTBS Not to be republished

### పరిశ్రమల ప్రాముఖ్యత మరియు పారిశ్రామికాభివృద్ధి

దేశంలోని ఏరాష్ట్రవు అభివృద్ధిలో అయిన పరిశ్రమల అభివృద్ధి ముఖ్యమైన పాత్ర వహిస్తుంది. మన రాష్ట్రంలో పరిశ్రమలు బాగా అభివృద్ధి చెందినవి. దీనికి కారణము విస్తారమైన ఖనిజ వనరులు, ముడి సరుకులు, అనుకూల వాతావరణం తగిన నీటి వసతి, సరి అయిన రవాణా వ్యవస్థ, నైపుణ్యం కల్గిన కార్మికులు, విశాలమైన మార్కెట్టు మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానము మొ. నవి మన రాష్ట్రంలో పుష్కలంగా లభించటమే. వ్యవసాయ ఆధార చిన్నతరహా పరిశ్రమలనుండి, ఆధునిక ఫాక్టరిలు వరకూ మన రాష్ట్రంలో ఉన్నవి.

కర్నాటకలో పరిశ్రమల అభివృద్ధికి సర్. ఎమ్. విశ్వేశ్వరయ్య కృషి అపారమైనది. 'పారిశ్రామికీకరణ లేక క్షీణించుట' అన్న నానుడిని నమ్మిన శ్రీ విశ్వేశ్వరయ్య రాష్ట్రంలో ఎన్నో పరిశ్రమలకు పునాదులు వేశారు. 1902 లో శివసముద్రం జలవిద్యుచ్ఛక్తి ఉత్పత్తి ప్రారంభమయిన తరువాత నిత్యావసర వస్తువులను ఉత్పత్తి చేయు పరిశ్రమలు, అనేక ఇతర వస్తువుల తయారీ పరిశ్రమలు ప్రారంభిచబడినాయి. బియ్యం, మిల్లులు, పెంకులు బీడి మరియు సిగరెట్ ఫ్యాక్టరేలు ఇనుము, ఇత్తడి లోహవు పరిశ్రమలు కూడా స్థాపించబడినాయి. 1923 సం. తరువాత రాష్ట్రంలో ఇనుము మరియు ఉక్కు పరిశ్రమలు, సబ్బుల ఫ్యాక్టరేలు, ప్రత్తి మరియు పట్టు మిల్లులు, పేపర్, సిమంట్, పెయింట్, పంచదార, శ్రీగంధం నూనె మొ.లగు ఆధునిక పరిశ్రమలు నెలకొల్పబడినవి. అప్పటి మైసూరు రాజ్యం స్వాతంత్రానికి పూర్వమే పరిశ్రమల విషయంలో మాదిరి రాష్ట్రంగా ఉండేది. దీనికి కారణం అప్పటి బ్రిటిష్‌వారు మరియు మైసూరును పరిపాలించిన రాజులు ఆశక్తిని చూపటమే.

స్వాతంత్ర్యనంతరం కేంద్రప్రభుత్వవు పారిశ్రామిక తంత్రం రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికై మరింత చేయూతనిచ్చినది. దీని ఫలితంగా మరెన్నో ఇతర పరిశ్రమలు రాష్ట్రంలో నెలకొల్పబడినవి. ఉదా :విమానాల తయారీ పరిశ్రమలు, ఇంజనీరింగ్, మెషీన్ టూల్స్, గడియారాలు, ఇనుము మరియు ఉక్కు, అల్యుమినియం, సమాచార సాంకేతిక పరిశ్రమలు. ఎలక్ట్రానిక్ మరియు జీవ సాంకేతిక పరిశ్రమలు మొదలగునవి.

## ఇనుము - ఉక్కు పరిశ్రమ

మొదటిసారిగా దక్షిణ భారతదేశంలో ఇనుము - ఉక్కు పరిశ్రమను స్థాపించిన ఘనత కర్నాటకకు దక్కినది. సర్.ఎం. విశ్వేశ్వరయ్య దూరదృష్టివలన బాబా బుడెనగిరి కొండలలో లభించే శ్రేష్ఠమైన, అపారమైన ముడి ఇనుమును ఉపయోగించుటకై శివమొగ్గ జిల్లా భద్రావతిలో 1923 సం. లో ఇనుము మరియు ఉక్కు కర్మాగారం నెలకొల్పబడినది. ఈఫ్యాక్టరీకి మైసూరు ఐరన్ అండ్ స్టీల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (MISL) అని పేరు పెట్టబడినది. తదనంతరం ఈ ఫ్యాక్టరీని 1987 సం.లో భారత ఉక్కు అధికార సంస్థ(SAIL) అధీనంలోనికి వెళ్లినది. ఇప్పుడు దానిని విశ్వేశ్వరయ్య అరన్ అండ్ స్టీల్ ఇండస్ట్రి (VISL) అని అంటారు. ఈ ఫ్యాక్టరీకి అవసరమైన ఇనుపఖనిజాన్ని కెమ్మన గుండి నుండి, సున్నపురాయి బండిగుడ్డనుండి, నీటివనరులు భద్రానది నుండి, మ్యాంగనీసు నందూర్ నుండి సరఫరా చేయబడును. ప్రారంభంలో కొలిమిని మండించటానికి వంటచెరకును ఉపయోగించేవారు. శరావతి జల విద్యుత్ ఉత్పాదక కేంద్రాన్ని స్థాపించిన తరువాత, జలవిద్యుతచ్ఛక్తిని ఉపయోగించటం ఆరంభించారు. ప్రస్తుతం ఇక్కడ ఒక ప్రత్యేకమైన ఉక్కు, దుక్క ఇనుము ఉత్పత్తి చేయబడుతున్నది. కర్నాటకలో మరొక ముఖ్యమైన ఇనుము మరియు ఉక్కు పరిశ్రమ ప్రయిచేటు రంగంలోని జిందాల్ విజయనగర ఉక్కు లిమిటెడ్. ఇది బళ్ళారి జిల్లా తూరణగల్‌లో 2001లో అత్యాధునిక కోరెక్స్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయెగించి స్థపించబడినది. ఇదీ ఇనుము మరియు ఉక్కును ఉత్పత్తి చేయును.

## ప్రత్తి బట్టలు పరిశ్రమ :

నూలు వస్త్రపరిశ్రమ ప్రథమంగా ఆరంభించబడిన ఆధునిక పరిశ్రమలలో ఒకటి. ఇది వ్యవసాయ ఆధార పరిశ్రమ. ప్రాచీన కాలంనుండి చేతి మగ్గాలచే నూలు వస్త్రాలను నేయటం కర్నాటకలో వాడుకలో ఉన్నది. ఇది ఇప్పుడు కూడా వాడుకలో ఉన్నది. కృత్రిమమైన నూలును ఉపయెగించి వస్త్రాలు ఉత్పత్తి చేసినా, విదేశా నూలు వస్త్రాలు లభిస్తున్నా. నూలు వస్త్ర పరిశ్రమలకు చాలా డిమాండు ఉన్నది.

అధునిక వస్త్రవు మిల్లులు 19వ శతాబ్దం చివరిలో స్థాపించబడినవి. ప్రత్తినుండి గింజను వేరుచేసే మిల్లు. (జిన్నింగ్) నూలు నుండి దారాన్ని తయారు చేసే మిల్లులు (spinning mills) ఉత్తర జిల్లాల్లో ప్రారంభింపడినవి. మొదటి ఫ్యాక్టరి MSK మిల్లు 1884లో గుల్బర్గా జిల్లాలో స్థాపించబడినది. తరువాత నూలు వస్త్ర మిల్లులు స్థాపింపబడినవి. వాటిలో బెంగళూరులోని బిన్నిమిల్, మినర్వ మిల్ మైసూరులోని కె.ఆ. మిల్. దావాణగెరెలో కాటన్ మిల్ మెదలగునవి స్వాతంత్ర్యానికి పూర్వమే నెలకొల్పబడినవి.

స్వాతంత్ర్యానంతరం ఉత్తర పీఠభూమి ప్రాంతంలో మిల్లులు నెలకొల్పబడినవి. ఎందులకనగా అక్కడ విస్తారంగా ప్రత్తి పండును. దావణగెరె రాష్ట్రవు ముఖ్యమైన నూలువస్త్ర పరిశ్రమల కేంద్రంగా మారినది. దీనిని 'కర్నాటక మ్యాంచెస్టర్' అని అంటారు. హుబ్బళ్ళి, ఇళికల్, గుళేదగుడ్డ, రబకవి, బాగలకోట, మొణకాల్మూరు, గదగ - బెటగేరి, బాదామి, బెళగాం నరగుంద, గోకాక్, బళ్ళారి, హాణసూరు, నంజనగూడు పెరియా పట్టణం మరియు చామరాజనగరాలలో జిన్నింగు మరియు స్పిన్నింగ్ మిల్లులు ఉన్నవి. ప్రస్తుతం రాష్ట్రంలో 44 నూలు వస్త్ర పరిశ్రమలు ఉన్నవి. సంవత్సరానికి సుమారు 5.1 మిలియన్ మీటర్ల నూలు వస్త్రం ఉత్పత్తి చేయబడును.

©KTBS Not to be republished

కొన్ని మిల్లులు ఈ మధ్య కొలంలో మూసివేయబడినవి. దీనికి నూలు కొరత, పాతయంత్రాలను ఉపయోగించుట. విద్యుత్ కొరత, ఉత్పత్తి వ్యయం పెరుగుట, కృత్రిమ నూలు వస్త్రాల ఉత్పత్తి వలన తీవ్రమైన పోటీని ఎదుర్కోని రావలసి రావటం మొ.నవి కారణాలు.

కర్నాటకలో నూలు పరిశ్రమలు పరిస్థితిని క్రమ పరచటానికై ప్రభుత్వం 'సువర్ణ టైట్ఫ్టైల్' పాలసీ ని 2008-13 ను ఏర్పాటు చేసి, పూర్తి అయిన వస్తువుల పార్కులను 11 జిల్లాలలో నెలకొల్పినది. ఈకార్యక్రమం ముఖ్యమైన ఉద్దేశ్యం ఏమనగా ఈ పరిశ్రమల ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతిలో కర్నాటక, దేశంలోనే ద్వితీయ స్థానంలో ఉన్నది. 'ఫినిష్డ్ గూడ్సు పార్కులు దొడ్డబళ్లాపూరు, అంకేలా, బెళగాం, మైసూరు మరియు రామనగరాలలో ఉన్నవి.

**వంచదార పరిశ్రమ:**

వంచదార పరిశ్రమ కర్నాటకలోని ముఖ్యమైన పెద్ద తరహ పరిశ్రమలలో ఒకటి. ఈ పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన అన్ని పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నవి. ఉదా:- చెరకు ఉత్పత్తి, మహత్తరమైన వాతావరణం, విద్యుచ్ఛక్తి లభ్యత, ప్రాంతీయ మార్కెట్టు, రవాణా సదుపాయాలు. కర్నాటకలోని ఆర్థిక పరిస్థితిలో ఈ పరిశ్రమ ముఖ్యమైన పాత్రను వహిస్తున్నది. 19 వ శతాబ్దం ప్రథమ భాగంలోనే, శ్రీరంగ పట్టణంలోని పాలళ్ళి(అష్టగ్రామ) మరియు చిక్కబళ్ళాపురంలో పంచదార ఉత్పత్తి చేయటాన్ని సర్ ఫ్రాన్సిస్ బుచనాన్ వ్రాత పూర్వకంగా ప్రస్తాపించటం జరిగినది. ఈ పట్టణల్లో 1847 సం. లోనే పంచదారను ఉత్పత్తి చేసి లండన్ వస్తుప్రదర్శనశాలలో కూడా ప్రదర్శించబడి ఉత్తమ బహుమానం పొందినది అన్ని దస్తావేజులలో ప్రస్తావించబడినది. మొదటి ఆధునిక పంచదార పరిశ్రమ 1933 లో మండ్యలో మైసూరు పంచదార పరిశ్రమ అను పేరుతో ప్రారంభించబడినది. 1951 వరకూ రాష్ట్రంలో అదొక్కటే ఆధునిక పంచదార పరిశ్రమ. ప్రస్తుతం రాష్ట్రంలో 47 పంచదార పరిశ్రమలు ఉన్నవి. వాటి మొత్తం వార్షిక ఉత్పత్తి 339 లక్షల టన్నులు. కర్నాటక, భారత దేశంలో పంచదార ఉత్పత్తిలో మూడవస్థానంలో ఉన్నది.




**విస్తరణ:-** కర్నాటక పంచదార పరిశ్రమ ముఖ్యంగా చెరకు పెరిగే ప్రదేశాలలో విస్తరించబడినది. కావేరి, కృష్ణ మరియు తుంగభద్రా నదీ పరీవాహక ప్రాంతపు (catchment areas) జిల్లాలలో పంట విరివిగా పండును. బెళగాం, బాగలకోట జిల్లాలలో కూడా చెరకు చాలా

> **మీరు తెలుసుకోండి**
> కర్నాటక పంచదార నగరం- మండ్య పంచదార జిల్ల-బెళగావి.

©KTBS Not to be republished

పంచదార పరిశ్రమలు ఉన్నవి. అంతేకాక మండ్య, మైసూరు, బీదరు, విజయాపురం, కలబురగి, బళ్ళారి మరియు దావణగెరె జిల్లాలలో కూడా ముఖ్యంగా పంచదార పరిశ్రమలు ఉన్నవి.

చెరకు పిప్పి మరియు బెల్లపుపాకం ఈ పరిశ్రమలో లభించే ఉప పదార్థాలు. చెరకు పిప్పిని కాగితం తయారీలోనూ, వంటచెరకుగానూ ఉపయోగపడును. బెల్లవు పానకాన్ని మద్యపానం తయారీలో ఉపయోగించెదరు.

**కాగితం పరిశ్రమ:**

కాగితం ఆధునిక ప్రపంచంలో ఒక గొప్ప వస్తువు. ఇది విద్య, ముద్రణ, దిన పత్రికలు మరియు మన సంస్కృతిని ప్రచారం చేయటానికి ఎంతగానోఉపయోగపడును. కాగితం పరిశ్రమ అడవులపై ఆధారపడి ఉన్నది. ఈ పరిశ్రమలో వెదురు, కలప గుజ్జు గట్టి, చెరకు పిప్పి, గుడ్డముక్కలు మరియు పాత కాగితలు మొ. వాటిని ముడి పదార్థాలుగా వాడుతున్నారు. మొదటిసారిగా కర్నాటకలోని శివమొగ్గ మరియు చిక్కమంగళూరు జిల్లాలోని దట్టమైన అరణ్యాలను దృష్టిలో ఉంచుకొని భద్రవతిలో 'మైసూరు పేపర్ మిల్ లిమిటెడ్' పేపరు మిల్లు 1936 లో ప్రారంభించబడినది. తరువాత దండేలిలో 'వెస్ట్ కోస్ట్ పేపర్ మిల్' అను ఒక ప్రయివేటు పేపరు మిల్లు స్థాపించబడినది. వెదురు, నీలగిరి చెట్ల కలప గుజ్జు, కాళినది నీరు, జోగ్ జలపాతం నుండి విద్యుచ్ఛక్తి మొ.నవి ఈ మిల్లుకు సరఫరా చేయబడును. నంజనగూడు, కృష్ణరాజ సాగర్, సత్యగల, ముండ గోడ, మునిరాబాద్, యడయూరు బెంగళూరులలో మరికొన్ని పేపరు మిల్లులు ఉన్నవి. భారతదేశంలో కర్నాటక కాగితం ఉత్పత్తిలో నాలుగవస్థానంలో ఉన్నది.

**సిమెంటు పరిశ్రమ :**

కర్నాటకలో నగరీకరణ, పారిశ్రామికీకరణ అధికం కొవటం వలన నిర్మాణ కార్యకలాపాలకై సిమెంటుకు డిమాండు పెరుగుచున్నది. భవనాలు, ప్రభుత్వ కార్యాలయ భవనాలు, రోడ్లు, నదుల ఆనకట్టలు, వంతెనలు మొదలైన వాటి నిర్మాణానికి సిమెంటు అవసరం చాలా ఉంది.

సిమెంటు పరిశ్రమ స్థాపనకు అవసరమైన సున్న పురాయి రాష్ట్రంలో పుష్కలంగా లభిస్తుంది. ఇదికాక ఇతర ముడి పదార్థాలయిన బాక్సైట్, జిప్సం కూడా లభించును. రాతిబొగ్గును మాత్రం ఇతర రాష్ట్రాలనుండి దిగుమతి చేసుకోవలసివస్తునది. సితి లభ్యత ఇనుక, రవాణా, విద్యుచ్ఛక్తి సరఫరా, బంక మట్టి మరియు విశాలలమైన మార్కెట్లు సిమెంటు పరిశ్రమ అభివృద్ధికి సహాయపడుచున్నవి.

రాష్ట్రంలో మొదటి సిమెంటు ఫ్యాక్టరి 1939లో భద్రవతిలో స్థాపించబడినది. తరువాత బాగలకోట, తుమకూరు జిల్లాలోని అమ్మసంద్ర, గుల్బర్గా జిల్లాలోని శహబాద్‌లలో కూడా సిమెంటు పరిశ్రమలు స్థాపించబడినవి. మరికొన్ని సిమెంటును ఉత్పత్తి చేయు కేంద్రాలు ఏవనగా: వాడి, లోకపుర, చిత్రదుర్గ జిల్లాలోని ఇట్టిగెహళ్ళి, మడకెరె, కంబిపుర, కలదగి, కురకుంట, సేడం మరియు చిత్తాపుర. దేశంలోని మొత్తం ఉత్పత్తిలో 8% భాగం కర్నాటక ఉత్పత్తి చేయుచున్నది. రాష్ట్రానికి ప్రస్తుతం సుమారుగా 121 లక్షటన్నుల సిమెంటును సంవత్సరానికి ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉన్నది.

©KTBS Not to be republished

**సమాచార సాంకేతిక పరిశ్రమలు :**

భారతదేశంలో, కర్నాటక ఒక ముఖ్యమైన సమాచార మరియు సాంకేతిక కేంద్రంగా ఉన్నది. ఇక్కడ సమాచార మరియు సాంకేతిక పరిశ్రమలు ఉత్తమ ప్రగతిని సాధించినవి. ఎన్నో ఇంజినియరింగ్ కళాశాలలు, పరిశోధనా కేంద్రాలు, కంప్యూటర్ ఆధార్ సాంకేతిక కోర్సులకు అధిక ప్రాముఖ్యతనిచ్చుట ప్రావీణ్యం పొందిన అపార మానవశక్తి ఇక్కడ ఉన్నది. దీని వలన ఎన్నో సాఫ్టవేర్ పరిశ్రమలు స్థాపించబడి, ప్రస్తుతం కర్నాటక భారతదేశంలోనే అత్యున్నతమైన స్థానంలో ఉన్నది.

**బెంగళూరు :- భారతదేశవు ముఖ్యమైన సమాచార సాంకేతిక కేంద్రం :**

బెంగళూరు పట్టణం భారతదేశవు 'సిలికాన్ లోయ' అని ప్రసిద్ధిపొందినది. సాఫ్టవేర్ మరియు కంప్యూటరు ప్రోగ్రాంలకు ఉపయోగించు వస్తు సామగ్రిని ఉత్పత్తి చేసి ఎగుమతి చేయుటలో కర్నాటక రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉన్నది. బెంగళూరు ప్రపంచవు పది ప్రముఖ ఆధునిక సంకేతిక(hi-tech) నగరాలలో ఒకటిగా ఉన్నది. సాఫ్టవేరు పరిశ్రమలు బెంగళూరు సమీపంలో ఉన్న ఇతర నగరాలకు కుడా వ్యాపించినవి. ఈ నగరంలోనే 1200 ఇ.టి. బి.టి పరిశ్రమలు ఉన్నవి. ఇవి సుమారు 4 లక్షలకంటే ఎక్కవ మంచి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించినవి. బెంగళూరులో ఎన్నో పేరు ప్రఖ్యాతలు గడించిన ప్రపంచవు కంపెనీలు తమ శాఖలను స్థాపించినవి. ఇక్కడి ఆహ్లాదకరమైన వాతావరణం, విద్యుచ్ఛక్తి సరఫరా, సాంకేతిక, నిపుణాలు లభించుట, పెట్టుబడిన సమకూర్చు ఆర్థిక సంస్థలు, విశాలమైన మార్కెట్టు మరియు అవస్థాపనా సౌకర్యాలు వలన బెంగళూరు భారత దేశవు ప్రతిష్టాత్మక ఆధునిక సమాచార సాంకేతిక కేంద్రాంగా ప్రపంచ ఖ్యాతిని గడించినది.

బెంగళూరులో ఇన్ఫోసిస్, విప్రో మొదలగు ప్రఖ్యాత కంపెనీలున్నవి. వీటి శాఖలు రాష్ట్రంలోని ఉతర నగర కేంద్రాలలో కూడా చుడగలము ఉదా : మైసూరు, హుబ్బళ్ళి, కలబురగి, శివమొగ్గ, తుమకూరు, మంగళూరు మెదలగునవి. మానవ వనరుల సమాచారం, ఉద్యోగ నియామకం, శిక్షణ పాఠ్యాంశాలు మొదలగునవి తెలుసుకోవటానికి ఈపరిశ్రమ ఎంతో అనుకూలముగా ఉన్నది.

**కర్నాటక-పారిశ్రామిక మండలాలు :**

పరిశ్రమల విస్తరణ ఆధారంగా కర్నాటక అయిదు పారిశ్రామిక ప్రాంతాలుగా విభజింపబడినది.

1. బెంగళూరు - కోలారు - తుమకూరు పారిశ్రామిక కేంద్రం ఇది అత్యధిక సంఖ్యాలో పరిశ్రమలను కలిగిఉన్నది.
2. బెళగావి - ధారవాడ ప్రాంతం
3. దక్షిణ కన్నడ- ఉడుపి జిల్లా
4. బళ్ళారి - రాయచూరు- కొప్ప జిల్లా పారిశ్రామిక ప్రాంతం
5. మైసూరు - మండ్య ప్రారిశ్రామిక కేంద్రం.

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**I క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. కర్నాటకలో మొట్టమొదటిగా ఇనుము మరియు ఉక్కు కర్మాగారాన్ని స్థాపించిన ప్రాంతం ______________
2. కర్నాటక మ్యాంచెస్టర్ ______________
3. చెరకు నుండి ______________ ఉత్పత్తి చేస్తారు.
4. అమ్మసంద్రలో ______________ పరిశ్రమ ఉన్నది.
5. 'సిలికాన్ లోయ' అని ______________ నగరాన్ని పిలుస్తారు.

**II క్రింది ప్రశ్నలకు గుంపులో చర్చించి జవాబులు రాయండి.**

1. కర్నాటకలో పారిశ్రామికాభివృద్ధి గురించి క్లుప్తంగా రాయండి.
2. కర్నాటకలో ఉన్న ఇనుము, ఉక్కు పరిశ్రమ గురించి వివరించండి.
3. నూలు వస్త్ర పరిశ్రమల విస్తరణను తెల్పండి.
4. పంచదార పరిశ్రమను స్థాపించటానికి కావలసిన అంశాలేవి ?
5. బెంగళూరులో సమాచార సాంకేతిక పరిశ్రమలు కేంద్రీకృతం కావటానికి గల కారణాలు తెల్పండి.

**III జత వరచండి:**

| అ | ఆ |
|---|---|
| 1. దాండేలి | ఎ) సిమెంట్ |
| 2. తోరణగల్ | బి) నూలు వస్త్రం |
| 3. మొళకాల్మూరు | సి) కాగితం |
| 4. శహాబాద్ | డి) కంప్యూటర్ |
| 5. ఇన్ఫోసిస్ | ఇ) ఇనుము, ఉక్కు |

**IV కార్యాచరణం**

1) కర్నాటక భూపటం గీచి, అందులో కర్యాటకలోని ప్రముఖ పరిశ్రమల విస్తరణను గుర్తించండి.

**V కార్యయోజనం**

1) మీకు సమీపంలోని ఏదైనా కర్మాగారాన్ని సందర్శించి, అక్కడ వినియోగించు ముడిపదార్థాలు, వాటి సేకరణ మరియు వాటిలో తయారు చేయం సిద్ధ వస్తువుల గురించి నివేదిక తయారుచేయండి

2) బెంగళూరు నగరంలో కనబడు జ్ఞానాధారిత పారిశ్రామిక సంస్థల గురించి పట్టిక తయారు చేయండి.

©KTBS Not to be republished

# అధ్యాయం-9
# కర్నాటక- ప్రముఖ పర్యాటక కేంద్రాలు

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *కర్నాటక సమాజ మరియు సాంస్కృతిక స్థళాల పరిచయం- ప్రాముఖ్యాత*
- *ముఖ్యమైన పర్యాటక కేంద్రాలగురించి వివరాలు మరియు వాటి జాతీయ, అంతర్జాతీయ ప్రాముఖ్యత.*
- *ముఖ్యమైన కొండలు జలపాతాలు, చారిత్రాత్మక ప్రాంతాలు.*

**పరిచయం మరియు ప్రాముఖ్యాత:**

"దేశం చూడు, విజ్ఞాన సర్వస్వం చదువు" అన్నది కన్నడిగుల సామెత ప్రజలు తమ కుతూహలాని సంతృప్తిపరచటానికి, ఆధ్యాత్మిక పండుగలు ఆచరించటాని, మనశ్శాంతి కొరకు, విశ్రాంతిని పొందటానికి రమణీయమైన దృశ్యాలుగల ప్రాంతాలు చూడటానికి, సంతోషాన్ని పొందటానికి, అర్యోగ్యాన్ని మెరుగు పరమకొనుటకు వివిధ ప్రదేశలు సందర్శిస్తూ ఉంటారు. దీనినే పర్యాటక లేక విహారయాత్ర అని అంటారు. పర్యాటక కేంద్రాలలో విడిది చేయటానికి, భోజనానికి తగిన సౌకర్యాలు ఉండును. దానివలన ప్రజలు అక్కడ విడిదిచేసి ప్రకృతి దృశ్యాలను చూస్తారు. ఆధునిక ప్రపంచంలో, పర్యాటన అన్నది మానవ జీవితంలో ఒక తప్పని సరి భాగంగా మారినది. ప్రయణం చేయటం వలన మనం విజ్ఞాన సముపార్జనతో బాటుగా అప్రాంతం యొక్క సంస్కృతి, నాగరికత, జీవన విధానాల గురించి తెలుసుకోగలము.

కర్నాటక భారతదేశంలోని ముఖ్యమైన అనేక రమణీయ ప్రాంతాలుగల రాష్ట్రాలలో ఒకటి. కర్నాటకలో ఎన్నో సహజమైన ప్రకృతి సౌందర్యాలు కలిగిన ప్రదేశాలు ఉన్నవి. ఉదాహరణకు సదాహరితంగా ఉండే పశ్చిమ కనుమలు వాటిలో గల నదులు, జలపాతాలు, అందమైన లోయలు, క్రూర మృగాలు శ్రీగంధపు అడవులు మొదలగునవి. సుందరమైన సముద్ర తీరాలు, చారిత్రాత్మక ప్రాంతాలు, ఆలయాలు వాటి శిల్పకళావైభవం, అనేక మతధర్మాలకు చెందిన అధ్యాత్మిక కేంద్రాలు ఎల్లప్పుడూ వివిధ దేశాల ప్రజలను ఆకర్షిస్తూ ఉండును. పర్యాటన ప్రాముఖ్యాతను గ్రహించి కర్నాటక ప్రభుత్వం 1974లో 'కర్నాటక రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థను(KSTDC)' స్థాపించి యాత్రికులకు అవసరమైన అవస్థాపనా సౌకర్యాలు అయినటువంటి టూరిస్ట్ హోమ్స్ : లాడ్జల్(Lodges), విశ్రాంతి భవనాలు, ఉపాహార కేంద్రాలు మొ. నవి వివిధ ప్రాంతాల్లో ఏర్పరచినది.

కర్నాటక పర్యాటకుల పాలిట స్వర్గమై, అనేక సుందరమైన ప్రాంతాలను కలిగి ఉండి లక్షల మంది పర్యాటకులను ఆకర్షించుచున్నది. యునెస్కో (UNESCO) సంస్థ హంపి, పట్టదకల్లులను మరియు ఈ మద్యన పశ్చిమ కనుమలను ప్రపంచపు తరతరాల వారసత్వపు ప్రాంతాలు అని గుర్తించినది దీనవలన కర్నాటక ప్రపంచ ప్రఖ్యాతిని పొందినది.

కర్నాటక ప్రభుత్వం ఒక పర్యాటక చట్టాన్ని ప్రవేశపెట్టి దాని ప్రకారం ప్రయివేటు రంగంలోని కంపెనిలకు పర్యాటక కేంద్రాలను అభివృద్ధి పరిచే అవకాశాన్ని ప్రోత్సాహన్ని కల్పించినది. 1996-97 లో కర్నాటక రాష్ట్రం ఉత్తమ పర్యాటక నిర్వహణ అన్న బిరుదును పొందినది. ఈ కింది పర్యాటక ప్రదేశాలు ప్రసిద్ధి పేరు పొందాయి.

©KTBS Not to be republished

**కర్నాటక-హిల్ స్టేషన్స్ (కొండ ప్రాంతపు మజిలీలు) :** కర్నాటక భిన్నమైన భూగోళ లక్షణాలను కలిగి ఉండటమే కొక అనేక పర్వత సానువులను సహ కలిగి ఉన్నది. దీనివలన ఇక్కడ ఎన్నో గిరిధామాలను కలిగి ఉన్నది. చిక్కమగళూరు జిల్లాలోని కుదురెముఖ కొండప్రాంతపు మజిలీ ముఖ్యమైన హిల్ స్టేషన్. ఇది దట్టమైన పచ్చటి అడవులు, అనేక గుట్టలు, కాఫి తోటలు, జల పాతాలతో నిండి వీటివలన అందమైన ఆకర్షణీయమైన ప్రాంతంగా ప్రసిద్ధి చెందినది. చిక్కబళ్ళాపూరు జిల్లాలోని నందికొండ మజలీ సముద్రమట్టానికి 1492 ఎత్తులో ఉండటమే కాక అహ్లాదకరమైన చల్లటి వాతావరణాన్ని కల్గి ఉన్నది. ఇది బెంగళూరు నగరానికి సమీపాన ఉండుట వలన లక్షలాది యాంత్రికులను ఆకర్షించుచున్నది. ఇక్కడ విశ్రాంతి తీసుకొనుటకు విడిది సౌకర్యములు ఉన్నాయి మహాత్మాగాంధి. ఆరోగ్యం మెరుగుపరచుకొనటానికి కొంతకాలం నందిహిల్ స్టేషన్‌లో విశ్రాంతి తీసుకోవటం జరిగినది. దీనివలన అయన స్మృతి చిహ్నంగా ఇక్కడ 'గాంధి భవన్' నిర్మించినారు. అదేవిధంగా బి.ఆర్. హిల్స్, ఆగుంబె సూర్యాస్థమయ ప్రదేశం, కెమ్మనగుండి, దేవరాయన దుర్గ, చిత్రదుర్గ జిల్లాలోని జోగి కొండలు, కొడచాద్రి, హిమవద్ గోపాల స్వామి కొండలు, రామనగర జిల్లాలోని రాతికొండలు, మధుగిరి ఏకశిలా కొండ, మంత్రముగ్దులును చేసే యాణ, మడికేరి మొదలగు ప్రాంతలలో చల్లని వాతావరణం కలిగి ఉండి యాత్రికులను ఆకర్షించును.

> **కార్యకలాపం**
> మీ పాఠశాలలో జిల్లా సందర్శనాన్ని ఏర్పాటు చేసి పర్యాటక కేంద్రాల గురించి సంక్షిప్తంగా రాయండి

**కర్నాటక - జలపాతలు:** కర్నాటక రాష్ట్రం జలపాతాలకు నిలయం. నదుల నీరు శిలల మీదుగా ప్రవహిస్తూ వేగంగా క్రింకు దూకటాన్ని జలపాతం అంటారు. పశ్చిమ కనుమల్లో అనేక జలపాతలు ఉన్నవి. వర్షాకాలంలో నీరు పొంగి పొర్లుతూ తీవ్రమైన వేగంతో ప్రవహిస్తూ ఉంటుంది. ఉత్తర కన్నడ జిల్లా ఎక్కువ జలపాతాలను కలిగి ఉన్నది.

భారత దేశంలోని అత్యంత ఎత్తైన జోగ్ జలపాతం శివమొగ్గ జిల్లాలో ఉన్నది. సుమారు 253 మీటర్ల ఎత్తునుండి శరావతి నది నాల్గు పాయలుగా దుముకును. వీటిని రాజ, రాణి రోరర్, రాకెట్, లేడి అని పిలుస్తారు. ఇది వర్షాకాలంలో అత్యధిక నీటిని కలిగి ఉండి శబ్దంచేస్తు, దూకుతూ యాత్రికులకు కన్నుల పండుగగా ఉండును.

కావేరి నది, మండ్య జిల్లాలోని శివనసముద్ర సమీపాన గగనచుక్కి, భరచుక్కి అను జంట జలపాతాలను సృష్టించినది. మడికేరి సమీపాన ఆహ్లాదకరమైన అబ్బె జలపాతం ఉన్నది. కెమ్మణ్ణు గుండి హిల్స్టేషనలో హెబ్బె జలపాతం ఉన్నది. కల్హత్తగిరి జలపాతం, ఉత్తర కన్నడ జిల్లాలోని ఉంచళ్ళి జలపాతం(lushington) మరియు బెళగావి జిల్లాలోని గోకాక్ జలపాతం కూడా ఉన్నవి. గోకాక్ జలపాతం ఘట ప్రభా నదినుండి ఏర్పడినది. దీనిని కర్నాటక నయాగర అని అంటారు. మాగోడు జలపాతం కూడా ప్రసిద్ది చెందినది.

> **కార్యకలాపం**
> ఈ విషయం తెలుసుకుందాం. మన రాష్ట్రంలో ప్రతి ఒక్క ప్రాంతానికీ ఒక ప్రాముఖ్యత ఉన్నది. మీ ప్రాంతపు చరిత్ర, ప్రాముఖ్యతల గురించి మీ పెద్దలను అడిగి తెలుసుకోండి.

**కర్నాటక - వన్యమృగ అభయారణ్యాలు :** కర్నాటకలో దట్టమైన పచ్చటి అడువులు ఉన్నవి. అడవుల సంరక్షనకై మరియు వన్య మృగాల సంరక్షణకై కర్నాటక ప్రభుత్వం అనేక వన్యమృగ అభయారణ్యాలు పక్షి సంరక్షణా కేంద్రాలు, జాతీయ ఉద్యానవనాలు, పెద్దవులల సంరక్షణా కేంద్రాలు, జీవవైవిద్య ప్రాంతాలు నెలకొల్పనది.

Not to be republished ©KTBS

కర్నాటకలో ఐదు వన్యమృగ అభయారణ్యాలు ఉన్నవి. అవి ఏవనగా - నాగరహొళె, రాజీవ్ గాంధీ జాతియ ఉద్యానవనం, బంఢీపుర, బన్నేరుఘట్ట, కుదురెముఖ మరియు అన్షి జాతీయ ఉద్యానవనాలు. వన్య మృగాలను వాటి సహజ నివాస ప్రాంతాలలోనే సంరక్షించుటకు రాష్ట్రంలో 27 వన్యజీవి అభయారణ్యలను గుర్తించటం జరిగినది. వాటిలో ముఖ్యమెనవి ఏవనగా: ముత్తత్తి, బంఢిపుర, నాగరహొళె, దాండేలి, భద్రా, రంగన తిట్టు, కొక్కరె బెళ్ళూరు, మందగద్దె, గుడవి పక్షి సంరక్షణా కేంద్రం, మొదలగునవి ముఖ్యమైనవి.

కర్నాటకలో సుందరమైన తీరప్రాంతలు ఉన్నవి. అవి ఏవనగా గోకర్ణలోని 'ఓం బీచ్, ఉళ్ళాల బీచ్, మురుడేశ్వర, మరవంతె, మల్పె మొదలగు బీచ్‌లు అనేక దేశ, విదేశి పర్యాటకులను ఆకర్షించుచున్నాయి. ఉడుపి సమీపాన ఉన్న సెయింట్ మేరాస్ ద్వీపకల్పంతో స్తంభాకారపు రాతిశిలాకృతులు చాలా ఆకర్షణీయంగా ఉన్నవి. మురుడేశ్వరలోని నేత్రాని ద్వీపం, కారవార జిల్లాలోని దేవగడ మరియు కూర్మగడ ద్వీపాలు సౌందర్యానికి ప్రసిద్ధిగాంచినవి.

**చారిత్రాత్మక ప్రాంతాలు :-** మన రాష్ట్రాన్ని పరిపాలించిన కదంబరు, హోయసళరాజులు, చాళుక్యులు మరియు విజయనగర రాజులు వారు నిర్మించిన అద్భుత శిల్పకళా సౌందర్య పూరిత జనాకర్షణ ప్రాంతలను వదిలి వెళ్లిపోయారు. అవి ఏవనగా:- హంపి, బేలూరు, హళేబీడు, సోమనాధపుర, బాదామి, పట్టదకల్లు, ఐహొళె, విజయాసురంలోని గోళ గుంబజ్, లక్కుండి, బనవాసి, బహరాళు, బళ్ళిగానె, మైసూరు, శ్రీరంగపట్టణ, విజయాపురం మొదలగు చారిత్రాత్మక ప్రాంతాలు ఇవి జాతీయ. అంతర్జాతీయ ఖ్యాతిని పొందాయి.

**తీర్థయాత్రా ప్రాంతాలు :-** కర్నాటకలోని అనేక తీర్థయాత్రస్థలాలు కలవు. ధర్మస్థళ, ఉడుపి, శృంగేరి, హొరనాడు, కొల్లూరు, గోకర్ణ, ఉళవి, సిర్సి, శ్రావణ బెళగొళ, కూడల సంగమ, మేలుకోటె, ఆదిచుంచనగిరి, కార్కళ, దేవరగుడ్డ, మైలార క్షేత్ర, కలబురగిలలోని బందే నవాజ్‌దుర్గా, విజాపురంలోని ఇబ్రాహిం రోజా, శిరాలోని మల్లిక్ రహాన్ దర్గా, మైసూరులోని 'సేంట్ ఫిలోమినా చర్చ ; మంగళూరులో ఉన్న 'రోజారియో కెథడ్రల్ చర్చ్' మొదలగునవి కొన్ని ముఖ్యమైన యాత్రా స్థలాలు.

> **కార్యకలాపం**
> మీ ఊరి ఇరుగు పొరుగు గ్రామాల్లో ఉన్న చారిత్రాత్మక కట్టడాలను, దేవాలయాలను తెలుసుకోండి.

**కర్నాటక-కోటలు :** అనేక చారిత్రాత్మక, బలిష్టమైన కోటలు కర్నాటకలో ఇప్పటికీ ప్రముఖమైన పర్యాటక కేంద్రాలు అయినవి. బిదర్ కోట, విజయాపురం, కలబురగి, విజయ నగర కెళది చిత్రదుర్గ కోట, మధుగిరి, నందికొండలు, పావగడ, మంజరాబాదు ఉచ్చంగి దుర్గ, కవలే దుర్గ, పరసగడ, శ్రీరంగ పట్టణ, తీరప్రాంత కోటలయిన బహద్దూర్ గడ, బసరాజ దుర్గ, దేవగడ, కూర్మగడ మొదలగునవి ముఖ్యమైన కోటలు.

పైన పేర్కొన్న అన్ని చారిత్రాత్మక స్థలాలు కర్నాటక రాష్ట్ర గొప్పదనాన్ని చాటుతున్నాయి. కర్నాటక రాష్ట్రపు రాజధాని అయిన బెంగళూరు ఈమధ్యకాలంలో ఎందరో పర్యాటకులను ఆకర్షించుచున్నది. ఇక్కడ ఆహ్లాదకరమైన చక్కటి వాతావరణం ఉందటంతో పాటుగా విధానసౌద వంటి అద్భుతమైన భవనాలు, లాల్‌బాగ్, కబ్బన్ పార్క్ వంటి ఉద్యానవనాలు ఉండుటవలన ఈనగరాన్ని 'ఉద్యాన నగరం' అని పిలుస్తారు. ఇది కర్నాటకలోని అతిపెద్ద నగరం మరియు భారతదేశంలోని మహా గొప్ప నగరాలలో ఒక్కటిగా ఉన్నది.

©KTBS Not to be republished

అదేవిధముగా మైసూరు 'రాజ సౌధాల నగరం' అని పిలుషబడుతున్నది. దసరా పండుగ సందర్భంలో దేశ విధేశాల నుండి లక్షలాది ప్రజలు విచ్చేసి, ఆ వేడుకలు చూచి, ఆనందించి వెళ్తారు. చాముండి కొండ, కృష్ణరాజ సాగర, బృందావనం, మొదలగునవి ఇతర ఆకర్షణీయ పర్యాకట ప్రాంతాలుగా ఉన్నవి.

### అభ్యాసాలు

**I క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. నందికొండ విడిది ప్రాంతం __________ జిల్లాలో ఉన్నది.
2. అబ్బి జలపాతం __________ నగరవు సమీపాన ఉన్నది.
3. కర్నాటక నయాగర అని __________ జలపాతాన్ని అంటారు.
4. గోకర్ణం సమీపాన __________ బీచ్ ఉన్నది.
5. రాజ భవనాల నగరం అని __________ ను పిలుస్తారు.

**II క్రింది ప్రశ్నలకు గుంపులో చర్చించి సమాధానాలు రాయండి.**

1. ప్రయాణం చేయుట వలన కలుగు లాభాలు ఏవేవి ?
2. పర్యాటక కేంద్రాలలో ఉండవలసిన ప్రాథమిక సౌకర్యాలు తెల్పండి.
3. 'కుదురే ముఖ' హిల్ స్టేషన్ గురించి క్లుప్తంగా రాయండి.
4. కర్నాటకలోని వన్యమృగ సంరక్షణా కేంద్రాలను పేర్కొనండి ?
5. కర్నాటకలోని చారిత్రాత్మక ప్రాధాన్యత గల ప్రాంతాలను తెల్పండి.

**III జత పరచుము.**

| అ | | అ | |
|---|---|---|---|
| 1. | బిళిగిరి రంగ కొండలు | ఎ) | ఉత్తరకన్నడ జిల్లా |
| 2. | జోగి మట్టి | బి) | చామరాజ నగరం |
| 3. | యాణ | సి) | పక్షి సంరక్షణా కేంద్రం |
| 4. | అన్షి | డి) | చిత్రదుర్గ |
| 5. | రంగనతిట్టు | ఇ) | జాతీయ ఉద్యానవనం |
| | | ఎఫ్) | నెమలి సంరక్షణా కేంద్రం. |

**IV కార్య కలాపాలు**

1. కర్నాటకలోని హిల్ స్టేషన్స్, వన్య ధామాలను పట్టిక తయారు చేయండి.
2. కర్నాటకలోని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలను సందర్శించిన మీ అనుభవాల గురించి రాయండి.

**V కార్య యోజనం**

1. పర్యాటక స్థళాల ఛాయా చిత్రాలు సేకరించి, ఆల్బమ్ తయారుచేయండి.



©KTBS Not to be republished

# అధ్యాయం-10
# కర్నాటక - జనాభా

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *కర్నాటక జనాభా ప్రాముఖ్యత*
- *నా పెరుగుదల, పరిమాణం, విస్తరణ*
- *జన సాంద్రత మరియు అక్షరస్యత*
- *అధిక జనాభా వలన కలుగు ప్రభావాలు, ముఖ్యమైన జనసాంద్రత కలిగిన నగరాలు.*

ఒక నిర్ణీత భూగోళ ప్రాంతంలో నివశించే ప్రజల సమూహన్ని జనాభా అంటారు. అ ప్రాంతపు ఆర్థికాభివృద్ధిలో జనాభా ముఖ్య పాత్రను వహిస్తుంది. ప్రజలు తమ విజ్ఞానం, కళాకౌశలం సహాయంతో సహజవనరులను సక్రమంగా ఉపయోగించి దేశాభివృద్ధికి దోహదం చేస్తారు. దేశాభివృద్ధి ఆదేశపు జనాభా పరిమాణం, పెరుగుదలరేటు, వయస్సువారీ విభజన, సమర్ధతలపై ఆధారపడి ఉంటుంది.

**జనాభా పరిమాణం:-** ముందు వివరించిన విధంగా కర్నాటక భౌతిక పరిమాణంలో ఎనిమిదవ స్థానాన్ని పొందినది. జనాభా విషయంలో తొమ్మిదవ స్థానాన్ని పొందినది. 2011నాటి జనాభా లెక్కల ప్రకారం కర్నాటక జనాభా - 6,11,30,704. దీనిలో 3,10,57,742 మంది పురుషలు, 3,00,72,662 మంది స్త్రీలు ఉన్నారు అన్ని జిల్లాలలోనూ జనాభా పరిమాణం ఒకే విధంగా లేదు. ఎక్కువ జనాభాతో బెంగళూరు పట్టణం జిల్లా ప్రధమస్థానాన్ని పొందగా, కొడగు జిల్లా అఖరి స్థానాన్ని పొందినది. బెంగళూరు తరువాత బెళగావి, మైసూరు తుమకూరు, కలబురగి మరియు బళ్ళారి జిల్లాలలో జనాభా ఎక్కువగా ఉన్నది.

**కర్నాటకలో జనాభా పెరుగుదల** : 2001 నాటి జనాభా లెక్కల ప్రకారం కర్నాటక మొత్తం జనాభా 5,28,50,562 మంది ఉన్నారు. 2001 నుండి 2011 దశాబ్దంలో 80,80,142 మంది ప్రజలు అధికంగా జనాభాలో చేరినారు. ఈ సమయంలో జనాభా పెరుగుదల రేటు 15.67% గా ఉండినది.ఈ అభివృద్ధరేటు భారతదేశపు జనాభా అభివృద్ధి రేటుకంటే తక్కువ దీనికి కారణం కుటుంబ నియంత్రణ కార్యక్రమాల ప్రచారం, అక్షరస్యత కార్యక్రమాలు, జనాభా నియంత్రణను అమలు చేయటం మొదలగునవి.

**జనసాంద్రత :-** ఒక చదరపు కిలోమీటరు వైశాల్యంగల ప్రాంతలో నివశించే జన సంఖ్యను జనసాంద్రత అంటారు. 2001 జనాభా లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో జనసాంద్రత ఒక చదరపు కి.మి.కు 275 మందిగా నమోదు అయినది. 2011 నాటికి ఈ సంఖ్య 319 మంది జనాభాకు పెరిగినది. అయినా ఇది భారతదేశపు జనసాందరత పోలిస్తే జిల్లా అధికా జన సాంద్రతను కలిగి ప్రధమ స్థానంలో ఉన్నది. దక్షిణ కన్నడ మైసూరు, బెంగళూరు గ్రామీణ ప్రాంతాలు, ధారవాడ, కోలారు జిల్లాలు తరువాత స్థానాల్లో ఉన్నవి. దీనికి వ్యతిరేకంగా కొడగు జిల్లా అతి తక్కువ జన సాంద్రతను (135) కలిగి ఉన్నది.

©KTBS Not to be republished

**గ్రామీణ మరియు పట్టణ జనాభా :**




కర్నాటక గ్రామీణ ప్రాధాన్యతను కలిగి ఉండి 29,406 గ్రామాలను కలిగి ఉన్నది. వాటిలో మొత్తం 3.75కోట్ల జనాభా నివశిస్తున్నారు. అనగా కర్నాటక మొత్తం జనాభాలో 61.4% మంది గ్రామీణ ప్రాంతాల్లో నివశిస్తు ఉండగా. 36.6% జనాభా(2.38కోట్లు) పట్టణ ప్రాంతాల్లో నివశిస్తూ ఉన్నారు. భారతదేశవు సరాసరి జనాభాతో పోల్చినపుడు కర్నాటక జనాభా అధికంగా ఉన్నది జనాభా అన్ని జిల్లాలలోనూ సమానంగా విస్తరించబడలేదు. బెంగళూరు పట్టణ జిల్లా అధిక జనాభాను కల్గిఉండగా, కొడగు జిల్లా అతి తక్కువ జనాభాను కలిగి ఉన్నది.

**లింగనిష్పత్తి** :- ప్రతి వెయ్యిమంది పురుషలకు ఉన్న స్త్రీల సంఖ్యను లింగనిష్పత్తి అంటారు. 2001 లో కర్నాటక సరాసరి లింగనిష్పత్తి 965 గా ఉండినది. ఇది 2001 నాటికి 968గా పెరిగినది. అన్ని జిల్లాలలోను లింగ నిష్పత్తి  ఒకే విధంగా లేదు. ఉడుపి, కొడగు, దక్షిణకన్నడ మరియు హాసన్ జిల్లాలలో స్త్రీల సంఖ్య పురుషల సంఖ్యకంటే ఎక్కవగా ఉన్నది. ఉడుపి జిల్లాలో ప్రతి వెయ్యిమంది పురుషలకు 1093 మంది స్త్రీలు ఉండి, రాష్ట్రంలోనే అధిక సంఖ్యాలో స్త్రీలు ఉన్న జిల్లాగా ఉన్నది. కొడగు, దక్షిణ కన్నడ, హాసన్ జిల్లాలు తరువాత స్థానంలో  ఉన్నవి. బెంగళూరు పట్టణ జిల్లాలో ప్రతి వేయిమంది పురుషలకు 908 మంది స్త్రీలు ఉండి రాష్ట్రంలో తక్కువ స్థానంలో ఉన్నది.

**వయస్సువారి విభజన :-** 2001 జనాభా లెక్కల ప్రకారం మొత్తం జనాభాలో 15 సంవత్సరాలకంటే తక్కువ వయస్సు కల్గిన పిల్లలు 29.7% ఉండగా, 60 సం.కంటే ఎక్కువ వయస్సు కల్గిన వృద్దుల సంఖ్య 5.5%గా ఉన్నది. పనిచేయగల వయస్సు గల 15-60 సం. వయస్సుగల వారు 64.9%గా ఉన్నారు.

**చర్చించండి**

రాష్ట్ర జనాభా రాష్ట్రం మానవ వనరు ఎలా?

**అక్షరాస్యతా రేటు :-** రాయగలగటం, చదవ గలగటం తెలిసిన వ్యక్తిని అక్షరాస్యుడు లేక చదువుకున్నవాడు అని అంటారు. కర్నాటకలో 2011 లో సరాసరి అక్షరస్యతరేటు 75.6%  ఇది భారతదేశవు సరాసరి అక్షరాస్యత(74%)కంటే ఎక్కువగా ఉన్నది, జిల్లాల వారీగా అక్షరాస్యతను పరిశీలిస్తే - దక్షిణ కన్నడ 88.6% అక్షరాస్యులు ఉండి, ప్రథమ స్థానంలో ఉన్నది. ద్వితీయ స్థానంలో బెంగళూరు పట్టణ జిల్లా (88.5%) ఉన్నది. ఉడుపి మరియు కొడగు జిల్లాలు మూడవ స్థానంలో ఉన్నవి. దీనికి వ్యతిరేకంగా యాదగిరి జిల్లాలో (52.4%) తక్కువ అక్షరాస్యులు ఉన్నారు.

©KTBS Not to be republished

కర్నాటకలో పురుషులలో అక్షరాస్యత 82.9% ఉండగా, స్త్రీలలో 68.2% ఉన్నది. పట్టణ మరియు గ్రామీణ ప్రదేశాల్లో అక్షరాస్యతను గమనిస్తే సహజంగా పట్టణ ప్రాంతల్లో గ్రామీణ జనాభాకంటే ఎక్కువ అక్షరస్యత కనిపించును.

**కర్నాటక మొదటి పది జన సాంద్రతా నగరాలు(2011)**

| క్రమ సంఖ్య | నగరం | జనాభా | క్రమ సంఖ్యా | నగరం | జనాభా |
|---|---|---|---|---|---|
| 1 | బెంగళూరు | 84,99,399 | 6 | కలబురగి | 5,41,617 |
| 2 | మైసూరు | 9,83,893 | 7 | దావణగెరె | 4,35,1218 |
| 3 | హుబ్లి-ధార్వాడ | 9,43,857 | 8 | బళ్ళారి | 4,09,644 |
| 4 | మంగళూరు | 6,19,664 | 9 | విజయపురం | 3,26,360 |
| 5 | బెళగావి | 6,10,189 | 10 | శివమొగ్గ | 3,22,428 |

**అభ్యాసాలు**

**I క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. 2011 జనాభా లెక్కల ప్రకారం కర్నాటక మొత్తం జనాభా ________ .
2. కర్నాటకలో ఏ జిల్లా ఎక్కువ జనాభాను కల్గింది ________.
3. స్త్రీల సంఖ్య ఎక్కువగా కల్గిన జిల్లా ________ .
4. తక్కువ జనాభా కల్గిన జిల్లా ________ .
5. కర్నాటకలో సరాసరి జనసాంద్రత ప్రతి చ.కీ.మిటరుకు ________ జనాభా ఉన్నారు.

**II క్రింది ప్రశ్నలకు గుంపులో చర్చించి, జవాబులు రాయండి.**

1. కర్నాటక జనాభా పెరుగుదల గురించి రాయండి.
2. అత్యధిక మరియు అత్యల్ప జనసాంద్రత గల జిల్లాలు ఏవేవి?
3. కర్నాటకలోని నగర మరియు గ్రామీణ జనాభా గురించి రాయండి.
4. కర్నాటకలోని అక్షరాస్యత గురించి రాయండి.

**III కార్యకలాపాలు**

1. కర్నాటక భూపటంపై అక్షరాస్యత విస్తరణను గుర్తిచండి.

**IV ప్రణాళిక**

1. మీరు నివశిస్తున్న ప్రాంతం లేక నగరానికి సంబందించిన జనాభా వివరాలు సేకరించి, సంక్షిప్తంగా వ్రాయండి.

©KTBS Not to be republished

అర్థ శాస్త్రం

## అధ్యాయం-3

# పేదరికం మరియు ఆకలి

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- పేదరికం అర్థం మరియు కారణాలు.
- దారిద్ర్య రేఖ పరికల్పన.
- భారతదేశంలో పేదరిక ప్రమాణం.
- ఆకలి మరియు ఆహార భద్రత.
- పేదరికం మరియు ఆకలి యొక్క లింగ వ్యాప్తిలు .
- ఆహార భద్రత అవసరం మరియు దానిని సాకారం చేయడానికి చేపట్టిన విధానాలు.
- పేదరిక నిర్మూలన కొరకు ప్రస్తుతం అమలులో ఉన్న కార్యక్రమాలు.

**పేదరికం అర్థం :**

మీరు మీ చుట్టుప్రక్కలగల జీవనాన్ని గమనించియుండవచ్చు. నగర మరియు గ్రామీణ ప్రదేశాలు రెండింటిలో కూడా పేదరికం కనబడుతుంది. నగరాలలో వీధిప్రక్కల వ్యాపారులు, రోజువారి కూలి కార్మికులు, భిక్షగాళ్ళు, చిన్న చిన్న పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులు, సంచారులు మొదలగు పేదవాళ్ళున్నారు. గ్రామీణ ప్రదేశంలో స్వంత భూమి లేకుండా ఇతరుల పొలాలలో పనిచేయు వ్యవసాయ కార్మికులు, తక్కువ భూమి కలిగియున్న చిన్న మరియు సన్నకారు రైతులు, వ్యవసాయేతర వృత్తులలో పనిచేస్తున్న బుట్టల్లు అల్లేవారు, కుండలు తయారు చేయువారు, కంసలివారు మొదలగువారు పేదరికంలో నివసిస్తున్నారు.




పేదలు రెండు పూట్ల భోజనానికి కావలసినంత ఆదాయం పొందడంలో విఫలులవుతారు. దీనివలన వారిలో పౌష్టికాహార లోపం మరియు అనారోగ్యం అధికమవుతుంది. విద్య మరియు శిక్షణ లేకుండా నైపుణ్య రహితులుగా ఉంటారు. వారికి ఉద్యోగావకాశాలు తక్కువ. ఉన్న పనికూడా స్థిరంగా ఉండదు. పేదలు సాధారణంగా కచ్చా ఇండ్లలో నివసిస్తుంటారు లేదా ఇండ్లే ఉండవు. ఈ విధంగా మానవ జీవితానికి అవసరమైన భోజనం, వసతి, విద్య, ఆరోగ్యం మొదలగు కనీస ప్రాథమిక అవసరాల నుండి చాలామంది వంచితులైన స్థితిని పేదరికం అనవచ్చు.

©KTBS Not to be republished

అయితే, పేదరికాన్ని గుర్తించి, దాని ప్రమాణాన్ని కొలవడానికి ఖచ్చితమైన ప్రమాణాల అవసరం ఉంది. స్వాతంత్ర్యానికి పూర్వం దాదాభాయి నౌరోజి పేదలను గుర్తించడానికి మొట్టమొదటిసారి దారిద్ర్యరేఖను వినియోగంలోనికి తెచ్చాడు. స్వాతంత్ర్యా నంతరం కూడా దారిద్ర్యరేఖను పేదరికాన్ని కొలిచెడి ప్రముఖ సూచికగా వినియోగించబడుతోంది. అలాగయితే దారిద్ర్యరేఖ అనగానేమి? ప్రాథమిక అవసరాలు పొందడానికి అవసరమున్న కనీస ఆదాయ ప్రమాణమే దారిద్ర్యరేఖ అవుతుంది. అది ఒక వ్యక్తి తన ప్రాథమిక అవసరాలను తీర్చుకొని, ఆరోగ్యవంతంగా మరియు గౌరవంగా జీవించడానికి ఖర్చు చేయు సామర్థ్యాన్ని సూచిస్తుంది.

2005లో ప్రొ. సురేష్ టెండుల్కర్ సమితి శిఫారసు ప్రకారం ఆహారంతోపాటు విద్య, ఆరోగ్యం, విద్యుచ్ఛక్తి మరియు రవాణా మీద చేయు ఒక్కొక్కరు నెలకు వినియోగించు ఖర్చును అందాజు చేసి, దారిద్ర్య రేఖను తయారు చేయబడింది. తదనంతరం సి. రంగరాజన్ సమితి టెండుల్కర్ సమితి శిఫారస్సులను అనుసరించి గ్రామీణ ప్రదేశాలలో రూ. 32 మరియు నగర ప్రదేశాలలో రూ 47 అంత ఒక్కొక్కరి నెలకు వినియోగించు ఖర్చును దారిద్ర్య రేఖగా నిర్ధిష్టపరచబడింది. వ్యక్తులు దీనికంటే ఎక్కువ ఖర్చు చేస్తే వారిని దారిద్ర్య రేఖకు పైన ఉన్నవారు అని, లేకుంటే దారిద్ర్య రేఖకు కింద ఉన్నవారని వర్గీకరించబడుతుంది. దారిద్ర్యరేఖకు క్రింద ఉన్నవారే పేదలు.

అదేవిధంగా అంతర్జాతీయ స్థాయిలో ప్రపంచ బ్యాంకు ఏ వ్యక్తి రోజుకు 1.25 డాలర్‌లు డబ్బు సంపాదించడంలో అసమర్థుడో, అలాంటివారిని దారిద్ర్యరేఖకు కిందివారుగా గుర్తించబడింది. ఈ ప్రమాణం ప్రకారం ప్రస్తుతం భారతదేశంలో 41% మంది పేదలున్నారు.

Not to be republished ©KTBS

### భారతదేశంలో పేదరిక ప్రమాణం

వివిధ సమితులు మరియు కార్యనిర్వాహక సమూహాలు ఇచ్చిన వ్యాఖ్యానాలు మరియు జాతీయ మాదరి సమీక్షా సంస్థ (NSSO) అందాజు వేసిన వినియోగదారుని ఖర్చు వివరాలు ఉపయోగించుకొని, దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రజల ప్రమాణాన్ని లెక్కించి చిత్రం - 1లో చూపబడింది.




చిత్రం 1 దారిద్ర్యరేఖకు దిగువనున్న జనన ప్రమాణ శాతం

చిత్రం 2 భారతదేశంలోని మొత్తం పేదలు (లక్షలలో)

1983లో 40 శాతం ఉన్న పేదరిక ప్రమాణం 2009-11 నాటికి 20 శాతానికి తగ్గి ఉండటాన్ని గమనించవచ్చు. గ్రామీణ నగర ప్రదేశాలు రెండింటిలో కూడా పేదరిక ప్రమాణం తగ్గింది. 2005 సంవత్సరం తరువాత పేదరికపు తగ్గుదల మరింత వేగవంతమై, గ్రామీణ ప్రదేశ పేదరికం నగర ప్రదేశ పేదరికం కంటే వేగంగా తగ్గుదల కనబడుతోంది. దేశంలోని మొత్తం పేదల సంఖ్య చిత్రం 2 లో చూపబడింది.

చిత్రం సూచించునట్లుగా పేదల సంఖ్య 1973-74 మరియు 2004-05 కాలంలో 3213 లక్షల నుండి 3017 లక్షలకు తగ్గింది. అనగా, పేదరిక నిష్పత్తి ప్రమాణం వేగంగా తగ్గినమా, పేదల సంఖ్యలో గణనీయమైన తగ్గుదల చూడవచ్చు. ఇప్పుడు కూడా సుమారు 30 కోట్లమంది పేదలుండుట ప్రమాదకరం. గ్రామీణ పేదలు మొత్తం పేదల శాతం 73 ఉంది. వారి సంఖ్య తగ్గి, నగర ప్రదేశాల పేదల సంఖ్యలో పెరుగుదల అయింది.

### భారతదేశంలో పేదరికానికి కారణాలు :

భారతదేశ పేదరికానికి చాలా రకాల చారిత్రాత్మక, ఆర్థిక, సామాజిక మరియు రాజకీయ అంశాలు కారణభూతమయ్యాయి. అయితే, పేదరికపు ప్రముఖ ఆర్థిక కారణాలను కింది విధంగా వర్ణించవచ్చు.

1. **జనాభాలో తీవ్ర పెరుగుదల** : జనాభా తీవ్రగతిలో పెరగడం ఏ అభివృద్ధి కార్యక్రమం రూపించినప్పటికీ, అది పెరుగుతున్న జనాభాకు ప్రాథమిక అవసరాలను తీర్చడంలో విఫలమవుతూ సాగియుండుట ఒక ప్రముఖ కారణం.
2. **తక్కువ స్థాయి జాతీయాదాయం మరియు దాని నిధాన అభివృద్ధి** : ఒక వైపు దేశ అనాభివృద్ధి మరియు మరొకవైపు తీవ్రంగా పెరిగిన జనాభా తలసరి ఆదాయాన్ని తక్కువ చేయడంలో ప్రముఖ పాత్ర వహించాయి. అది ఒక విష వలయాన్ని సృష్టించి తక్కువ ఆదాయం-తక్కువ పొదుపు - తక్కువ పెట్టుబడి -తక్కువ ఉత్పాదకత - తక్కువ మరియు నిదానగతి ఆదాయాభివృద్ధి - మళ్ళీ ఎక్కువ పేదరికంలాంటి విషవలయాల సృష్టి అయింది.
3. **దరల పెరుగుదల** : నిరంతరంగా పెరుగుతున్న దరల ప్రమాణాలు పేదలు కొనెడి శక్తిని క్రుంగదీసి, వారు ప్రాథమిక అవసరాలను తీర్చుకోవడానికి అసమర్థులను చేసి, వారిని మరింత పేదలుగా చేయడానికి కారణమయ్యాయి.
4. **నిరుద్యోగం** : అభివృద్ధి ప్రక్రియ ఉద్యోగాలను ఆశిస్తున్న ప్రజలను సంపూర్ణంగా వినియోగించుకోవడంలో విఫలమైనందున రోజు-రోజుకు నిరుద్యోగం ఎక్కువై పేదరికం కూడా ఎక్కువైంది.
5. **పెట్టుబడి కొరత** : తక్కువ ఆదాయం మరియు పొదుపులనుండి పెట్టుబడికి అవసరమైన పెట్టుబడిని సృష్టించడానికి సాధ్యపడలేదు. దానివలన పెట్టుబడి సంచయం క్రుంగిపోయి, ఉత్పాదకత మరియు ఆదాయం సృష్టించడం మీద కూడా వ్యతిరేక పరిణామం చూపి, పేదరికానికి కారణమైంది.

### ఆకలి మరియు ఆహార భద్రత :

పేదరికపు చాలా ముఖ్య లక్షణం అనగా ఆకలి, అనగా, ప్రతిరోజు సరైన ప్రమాణంలో పౌష్టికాహారం లభించకుండుట. ఆహార పదార్థాలను భౌతికంగా లభించకుండా ఉండుట. అవి లభించినప్పటికీ, ప్రజలలో వాటిని కొనడానికి సమర్థమైన ఆదాయం లేకుండుట ప్రజల ఆహార భద్రతను పెంచుతోంది. చాలామటుకు పేదలు మరియు ఆకలితో జీవించవలసిన పరిస్థితి ఉంది. ఇటీవల ప్రపంచంలోని

© KTBS Not to be republished

ఆకలి ప్రమాణాన్ని కొలవడానికి అంతర్జాతీయ ఆహార విధానం పరిశోధనా సంస్థ (IFPRI) ప్రపంచ ఆకలి సూచ్యాంకం అనుప్రమాణాన్ని తయారు చేసి ప్రతి సంవత్సరం వివిధ దేశాలలోని ఆకలి ప్రమాణపు అందాజు వేస్తున్నది.

> ***మీకిది తెలిసుండనీ***
>
> ***''ప్రపంచ ఆకలి సూచ్యాంకపు'' నిర్మాణం :*** *ఈ క్రింది ప్రమాణాల విలువలను కలిపి దానిని నిర్మాణం చేయబడుతుంది.*
>
> ***పౌష్టికాహారలోపం :*** *మొత్తం జనాభాలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న వారి ప్రమాణం.*
>
> ***కుబ్జ పిల్లల ప్రమాణం :*** *వయస్సుకు తగినట్లు లేని తక్కువ ఎత్తు పొందిన ఐదు సంవత్సరాలలోపు పిల్లల ప్రమాణ శాతం.*
>
> ***పిల్లల మరణ రేటు :*** *ఐదు సంవత్సరాల లోపలి పిల్లల మరణ ప్రమాణం*

2015 నాటి ప్రపంచ ఆకలి సూచ్యాంకం ఆధారంగా తయారు చేసిన 128 దేశాల పట్టికలో ఆకలి సమస్య ఎదుర్కొంటున్న దేశాల పట్టికలో చేర్చడమైంది.




ఇటీవలి జాతీయ కుటుంబ ఆరోగ్య సమీక్ష ప్రకారం భారతదేశంలో సుమారు 79 శాతం పిల్లలు మరియు 58 శాతం గర్భిణీ మహిళలు రక్తహీనతతో బాధపడటమేగాక, ప్రతి ఇద్దరు పిల్లలలో ఒకరు మరియు ప్రతి ముగ్గురు మహిళలలో ఒక మహిళ తక్కువ బరువు కలిగియున్నారు. ప్రపంచ తక్కువ బరువు కల్గిన పిల్లలలో 42 శాతం పిల్లలు భారతదేశంలో ఉన్నారు. రక్తహీనత మరియు తక్కువ బరువు, ఆకలి లేదా ఆహార అలభ్యత పరిణామాలయ్యాయి.

మనం ఆహార ధాన్యాల ఉత్పాదనలో చాలామటుకు స్వావలంబన సాధించాం. అనగా, మన దేశానికి కావలసినంత ఆహార ధాన్యాలను మనమే ఉత్పత్తి చేసుకొను సామర్థ్యం పొందాం. పాల ఉత్పాదనలో మనం ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్నాం. పండ్లు మరియు కూరగాయల ఉత్పాదన కూడా గణనీయంగా పెరిగింది. అయిననూ భారత దేశంలో అధిక ప్రమాణంలో ప్రజలు ఆకలితో బాధపడుచుండుట చాలా పెద్ద సమస్య అయింది. ప్రజలలో ఆహారం కొనెడి శక్తి లేకుండుట మరియు ఆహార ధాన్యాల వితరణలోని దోషాలవలన ఈ సమస్య ఉద్భవించింది.

## ఆహార భద్రత

దేశంలోని ప్రతియొక్కరికీ కనిష్ట ప్రమాణంలో ఆహారాన్ని ఇవ్వదగు దరకు మరియు వారు నివసించు స్థలానికి సమీపంలో ఒదిగించడం చాలా అవసరం. దీనినే మనం ఆహార భద్రత అంటాం. ఆహార భద్రత ఒదిగించడం ఒక మద్ధతు విధానమైనయుంది. ఆహార భద్రత క్రింది మూడు ఖచ్చితమైన అంశాలతో కూడియుంది.

1. దేశంలోని ప్రజలందరికి కావలసినంత ఆహారం లభించునట్లు చేయడం

Not to be republished ©KTBS

2. ప్రజలందరికి నాణ్యమైన ఆహారం కొనడానికి సామర్థ్యం పెంచడం.

3. పేదలు ఆహారం పొందడానికి మరియు జీర్ణంచుకోవడానికి ఉన్న అడ్డంకులను నివారించడం.

భారతదేశంలో కేంద్ర మరియు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఆహార భద్రతను కింది రెండు విధానాల ద్వారా సాకారం చేయడానికి ప్రయత్నించాయి.

1. రక్షణా నిల్వలు

2. పౌర సరఫరాల వ్యవస్థ

**రక్షణా నిల్వలు :** ప్రభుత్వం ప్రతి సంవత్సరం మార్కెట్ నుండి కనీస మద్ధతు దర ఇచ్చి ఆహార ధాన్యాలను కొని నిల్వ చేస్తుంది. దాని కొరకు 1965లో భారతీయ ఆహార మండలిని స్థాపించి దాని ద్వారా ఆహార ధాన్యాలను కొని, వాటి వైజ్ఞానిక సంగ్రహణకొరకు గోదాముల నిర్మాణ కార్యంచేపట్టుతోంది. ఈ ప్రక్రియను రక్షణా నిల్వలు అని పిలుస్తాం. ఈ విధంగా నిల్వ చేసిన ధాన్యాలను ప్రజలకు సర్వజన వితరణా వ్యవస్థ ద్వారా వితరణ చేయబడుతుంది.

**పౌర సరఫరాల వ్యవస్థ :** భారతీయ ఆహార మండళి ద్వారా ఖరీదు చేసిన ధాన్యాలను మార్కెట్‌లోని దరలకంటే తక్కువ దరకు ప్రభుత్వం పేదలకు చౌక దుకాణాల ద్వారా వితరణ చేస్తుంది. దీనినే "పౌర సరఫరాల వ్యవస్థ" అంటారు. ఆహార ధాన్యాలే కాకుండా, శుద్ధ తైలం, చక్కెర, కిరోసిన్ మరియు ఇతర అవసరమైన వస్తువులను చౌక దుకాణాల ద్వారా వితరణ చేయు కార్యాలను ప్రభుత్వం చేపట్టింది. భారతదేశమంతటా 5 లక్షలకంటే ఎక్కువ చౌక దుకాణాలు 16 కోట్ల కంటే ఎక్కువ కుటుంబాలకు సేవ చేస్తున్నాయి.

ఈ సౌకర్యాలు పొందడానికి ప్రతి కుటుంబం రేషన్ కార్డు పొంది వుండవలసిన అవసరం ఉంది. ఆర్థిక స్థితి ఆధారంగా, వివిధ రకాల రేషన్ కార్డులు ఉండి, ఆ కార్డులు ప్రతి కుటుంబానికి నిర్ణయించిన ఆహార ధాన్యం మరియు ఇతర వస్తువుల ప్రమాణానికి బాధ్యులుగా చేస్తుంది. ఈ విధంగా దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రజల రేషన్ కార్డుకు పెద్దమొత్తంలో వస్తువులు తక్కువ దరకు లేదా ఉచితంగా నెలనెలా సరఫరాచేయబడుతుంది. చాలా నిరుపేదల కొరకు అంత్యోదయ అన్న యోజన అమల్లో ఉంది. దాని ప్రకారం చాలా తక్కువ దరకు ఆహారం వితరణ చేయబడుతుంది. మిగిలిన కుటుంబాలకు నిర్ణయించిన ఆహార ధాన్య ప్రమాణం ఇవ్వబడుతుంది.

**అన్న భాగ్య**

*2013లో జారీ అయిన కర్నాటక ప్రభుత్వ మహత్వాకాంక్ష యోజనే అన్నభాగ్య. అది ఆకలి రహిత కర్నాటక సాకారపు ఉద్దేశ్యం కల్గియుంది. ఈ యోజన ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం దారిద్ర్య రేఖకు దిగువనున్న కుటుంబాలలోని ప్రతి వ్యక్తికి 5 kg ల ఆహార ధాన్యాలను (3kg ల బియ్యం మరియు 2 kg ల గోధుమలు / జొన్నలు / రాగులు) ఉచితంగా ఒదిగిస్తోంది. ఇవేకాకుండా ఒక లీటర్ పామొలిన్ నూనె ఒక kg ఖ్హయోడిన్ సహిత ఉప్పు మరియు ఒక kg చక్కెర చాలా తక్కువ దరకు ఒదిగించబడుతోంది. దీని ద్వారా రాష్ట్రంలో పౌష్టికాహార కొరతను నిర్మూలించు ఉద్దేశ్యం కల్గియుంది.*

Not to be republished ©KTBS

ఆహార భద్రతను విస్తృతం చేయడానికి ప్రభుత్వం సమగ్ర పిల్లల అభివృద్ధి యోజన (ICDS) ను అమల్లోకి తెచ్చింది. ఈ యోజన ద్వారా పిల్లలు మరియు గర్భిణీలలోని పౌష్టికాహారలోపాన్ని నిర్మూలించడానికి చర్య చేపట్టింది. పాఠశాలల్లో మధ్యాహ్న వేడి భోజన యోజనను జారీచేసి చదువుతున్న పిల్లలందరికీ కడుపునిండా కనీసం ఒక పూట భోజనమైనా ఇచ్చెడి వ్యవస్థ చేసింది.

**పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు :** ప్రబుత్వం పేదరికాన్ని నిర్మూలించడానికి చాలా రకాల విధానాలు జారీ చేసింది. ఈ కార్యక్రమాలు పేద ప్రజలకు ఉద్యోగావకాశాలు ఒదిగించి, వారికి కొనెడి శక్తిని పెంచి, తద్వారా పేదరిక తీవ్రతను తక్కువ చేయడానికి ప్రయత్నిస్తోంది. ప్రభుత్వం యొక్క ఈ విధానాలను నాలుగు రకాలుగా వర్గీకరంచబడింది. అవి.

**1. ఆర్థికాభివృద్ధి విధానాలు :** ఆర్థికాభివృద్ధి మరియు పేదరికం మధ్య నికటమైన సంబంధం ఉంది. ప్రభుత్వం పంచ వార్షిక ప్రణాళికల ద్వారా ఆర్థికాభివృద్ధిని సాధించడానికి ప్రయత్నించడంతోపాటు అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు లభించునట్లు చూసుకుంటోంది.

**2. పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు :** ప్రభుత్వం 1960 నుండి ఇప్పటివరకు గ్రామీణ ప్రదేశాలలోని జన సముదాయానికి అవసరమున్న ఉద్యోగావకాశాలను ఒదిగించడానికి చాలారకాల ఉద్యోగ నిర్మాణ కార్యక్రమాలను జారీకి తెచ్చింది. వాటిలో రెండు రకాలు ఉన్నాయి. అవి :

1. **స్వయం ఉద్యోగ కార్యక్రమాలు :** దేశంలోని పేద ప్రజలు మరియు విద్యావంత నిరుద్యోగులను గుర్తించి, వారికి అవసరమున్న ఋణాలు ఒదిగించి, స్వంత ఉద్యోగాలు చేపట్టునట్లు చేయడానికి చాలా రకాల స్వయం ఉద్యోగ ప్రణాళికలను అమల్లోకి తేవడమైంది. వాటిలో ముఖ్యమైనవి ఏవనగా, 1980లో అమల్లోకి తెచ్చిన 'సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమం' (IRDP); 1997లో జారీయైన 'స్వర్ణజయంతి శహరి రోజ్‌గార్ యోజన' (SSRY); 1999లో జారీయైన 'స్వర్ణజయంతి గ్రామ స్వ-రోజ్‌గార్ యోజన' (SGSRY); మరియు 2011 తరువాత అమల్లోనున్న జాతీయ గ్రామీణ జీవనోపాధి అభియాన లేదా దీనదయాళ అంత్యోదయ యోజన.
2. **కూలి ఉద్యోగ కార్యక్రమాలు :** స్వంత ఆస్తి లేని మరియు నైపుణ్య రహిత పేద ప్రజలకు రోజు కూలి ఆధారంగా ఉద్యోగం ఒదిగించడానికి చాలా రకాల 'కూలి ఉద్యోగ కార్యక్రమాల'ను అమల్లోకి తేవడమైంది. గ్రామీణ ప్రదేశాలలో చెరువులు - కట్టలు, రోడ్లు, పాఠశాలలు, ఆసుపత్రులు మొదలగు సముదాయ ఆస్తులను నిర్మించడం ద్వారా వారికి కూలి ఉద్యోగం ఒదిగించబడుతోంది.

2006లో 'మహాత్మా గాంధీ జాతీయ ఉద్యోగ ఖాతరి యోజన' (MGNREGS) ను అమల్లోకి తేవడమైంది. అది ప్రస్తుతం అమల్లోగల అత్యంత మహత్వాకాంక్ష కూలి ఉద్యోగ కార్యక్రమం అయింది. ఈ కార్యక్రమంలో ప్రతి పేద కుటుంబపు ఇష్టమున్న పనివాళ్ళకు ఏడాదిలో కనీసం 100 రోజుల పనిని నిర్ణయించిన కనిష్ట కూలిరేటులో ఒదిగించు భరోసా ఇవ్వబడింది. దీని ద్వారా వారి జీవనోపాధికి భద్రతను ఒదిగించబడింది. ఈ యోజన ప్రకారం పేదలైవుండి కనీస కూలి రేటుకు

Not to be republished ©KTBS

పనిచేయడానికి సిద్ధంగానున్న పార్శ్యకుశల కార్మికులు తమ గ్రామ పంచాయతీలలో పేర్లు నమోదు చేసుకుని, ఉద్యోగ పత్రం పొందాలి. ఇలాంటి నమోదు చేయబడిన ఉద్యోకాంక్షులు పనికి ఇష్టపడ్డ 15 రోజులలో ఉద్యోగం ఒదిగించనిచో, వారికి నిరుద్యోగ భత్యం ఇవ్వబడుతుంది.

**3. కనీస ప్రాథమిక అవసరాల పూరింపు :** గ్రామీణ ప్రదేశంలోని పేద ప్రజలకు అవసరమైన ఆహారం, వసతి, విద్య, ఆరోగ్యం, త్రాగునీరు, పరిశుభ్రత మొదలగు కనీస ప్రాథమిక సౌకర్యాలను ఒదిగించి, వారి జీవన నాణ్యతను పెంచడానికి చాలా రకాల పద్ధతులు చేపట్టడమైంది. చౌక దుకాణాల ద్వారా పేదలకు తక్కువ దరలో ఆహార ధాన్యాలను వితరణ చేయబడుతుంది. 'యశస్విని యోజన' పాదిలో పేదలకు ఆరోగ్య భీమా సౌకర్యం ఒదిగించబడుతుంది. 'ఇందిరా ఆవాస్ యోజన' మరియు 'వాల్మీకి - అంబేడ్కర్ ఆవాస్ యోజన' ద్వారా ఇండ్లులేని పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వబడుతోంది. 'నిర్మల గ్రామ యోజన' మరియు ఇటీవలి స్వచ్ఛ భారత అభియాన పాదిలో మరుగుదొడ్లను నిర్మించి ఇవ్వబడుతున్నాయి. 2000లో 'ప్రధాన మంత్రి గ్రామోదయ యోజన' (PMGY)ను అమల్లోకి తేవడమైంది. ఈ యోజన ప్రకారం గ్రామీణ పేదలకు ప్రాథమిక విద్య, ఆరోగ్యం, వసతి, త్రాగునీరు, గ్రామీణ విద్యుదీకరణం మొదలగు సేవలను ఒదిగించబడుతోంది.

**4. సామాజిక భద్రతా విధానాలు :** సమాజంలోని నిరుపేద కుటుంబాల నిస్సహాయులు, వృద్ధులు, వికలాంగులు మొదలగు వారికి ప్రభుత్వం ఒదిగించు రక్షణను సామాజిక భద్రత అంటారు. అనాథలైన వృద్ధులకు సంధ్యా సురక్షా యోజన ద్వారా ప్రతి నెల వృద్ధాప్య వేతనం ఇవ్వబడుతోంది.

ఈ విధంగా ప్రభుత్వం చాలా రకాల కార్యక్రమాలను జారీ చేయడం ద్వారా పేద ప్రజలను దారిద్ర్యరేఖనుండి పైకి తీసుకురావడానికి ప్రయత్నిస్తోంది. దాని పరిణామంగా పేదరిక ప్రమాణం క్రమేణా తగ్గుతోంది.

Not to be republished ©KTBS

## అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. జాతీయ మాదరి సమీక్షా సంస్థ (NSSO) ప్రకారం 2004-05లో భారతదేశంలో ____________ శాతం పేదలున్నారు.
2. భారతదేశంలో పేద ప్రజలను గుర్తించడానికి మొట్ట మొదటి సారి దారిద్ర్య రేఖను వినియోగంలోనికి తెచ్చినవారు
3. భారత ప్రభుత్వం ఆహార ధాన్యాలను కొని నిల్వ చేయడానికి ____________ సంస్థను స్థాపించబడింది.
4. పేద ప్రజలకు ఒదిగించిన ఆరోగ్య భీమాను ____________ గా పేర్కొనబడినది.
5. వృద్ధాప్య వేతనం కొరకు జారీయైన యోజనం పేరు ____________
6. ప్రభుత్వం ఆహార ధాన్యాలను కొనెడి దరను ____________ దర అని పిలువబడుతున్నది.

## II కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో సమాధానమివ్వండి.

1. పేదరికానికి అర్థం తెల్పండి.
2. మానవుల కనీస ప్రాథమిక అవసరాలేవి?
3. దారిద్ర్య రేఖ అనగానేమి?
4. ఆకలి ప్రమాణాన్ని కొలవడానికి తయారు చేసిన సూచిక ఏది?
5. ఆహార భద్రత యొక్క అర్థం తెల్పండి.
6. రక్షణ నిల్వ అనగనేమి?

## III కింది ప్రశ్నలకు ఐదారు వాక్యాలలో సమాధానమివ్వండి.

1. భారతదేశంలో పేదరికాన్ని ఎలా గుర్తించబడుతున్నది?
2. పేదరికపు సూచికలేవి?
3. భారతదేశంలో ఆకలి తీవ్రత కొనసాగడానికి కారణాలేవి?
4. భారతదేశంలో పౌర సరఫరాల శాఖ (వ్యవస్థ) యొక్క కార్య నిర్వహణను తెల్పండి.
5. పేదరికం నిర్మూలించడానికి ప్రభుత్వం చేపట్టిన సామాజిక భద్రతా విధానాలు తెల్పండి.
6. పేదలకు ఒదగిస్తున్న సామాజిక భద్రతా విధానాలు తెల్పండి.

## III కార్యాచరణాలు

1. రోడ్డు ప్రక్కల ఖాళీ స్థళాలలో తాత్కాలిక గుడారాలు నిర్మించుకొని, జీవించు సంచార ప్రజలను గమనించి, వారి భోజనం, వసతి, వారి పిల్లల విద్య గురించి చర్చించండి.
2. మీకు సమీపంలోని గ్రామ పంచాయతీని సందర్శించి,పేదలను ఎలా గుర్తించబడుతుందో, తెలుసుకోండి
3. మీరు ఒక రాష్ట్ర ఆహార మంత్రిగా భావించుకొని, పేదరిక నిర్మూలనకు చేపట్టదగు ప్రణాళికలను పట్టి చేయండి.

## IV కార్యయోజనం

మీ గ్రామంలోని చౌకదుకాణాన్ని సందర్శించి, అక్కడి క్రింది అంశాల గురించి వివరాలు సేకరించండి.

1. ఏ ఏ సరుకులు వితరణ చేస్తారు?
2. ఏ దరకు వితరణ చేస్తారు? అక్కడి దరకు కిరాణా అంగడిలో అమ్మెడి అదే సరుకుల దరకు ఎంత వ్యత్యాసం ఉంది?
3. అక్కడి నుండి ఎన్ని కుటుంబాలకు సరుకులు వితరణ చేస్తారు.

Not to be republished ©KTBS

# అధ్యాయం-4

# శ్రమ మరియు ఉద్యోగం

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- శ్రమ - అర్థం.
- భారతదేశ శ్రమశక్తి నిర్మాణం.
- భారతదేశ నిరుద్యోగ సమస్య స్వరూపం
- ఉద్యోగ నిర్మాణ కార్యక్రమాలు.

శ్రమ ఒక మహత్తరమైన మరియు తప్పనిసరి ఉత్పాదనాంగం. అది ఉత్పాదనా ప్రక్రియలో మానవ అంశం. శ్రమలేనిదే ఉత్పాదనా అవకాశం అసాధ్యం ఎందుకనగా శ్రమ మాత్రమే ఉత్పాదనా విలువలో గణనీయమైన పెరుగుదలను తీసుకురావలసిన అవసరం ఉంది.

> సంతోషానికి చేపట్టు పనికి తప్ప సరుకుల ఉత్పాదనా దృష్టితో శరీరం మరియు మనస్సు చేపట్టు ఏదైనా భాగశః లేదా సంపూర్ణ ప్రయత్నాన్ని శ్రమ అని అంటారు.
>
> **-ఆల్ఫ్రెడ్ మార్షల్**

శ్రమయొక్క అర్థం : మానవులు సరుకులు లేదా సేవల ఉత్పాదన కొరకు వేయు భౌతిక లేదా భౌద్ధిక సామర్థ్యాన్ని శ్రమగా పిలువవచ్చు. అది జీవనోపాధి పొందడానికి మానవులు చేయు అన్ని కార్యాలతో కూడి యుంది. అది సరుకులు లేదా సేవల ఉత్పాదనలో పర్యావసానం చెందుతుంది. అయితే, స్వసంతోషం కొరకు లేదా అనుకంపంతో చేసిన పనిని శ్రమగా పరిగణించబడదు. తన సేవలకు వేతనం పొందువారి సేవను శ్రమగా పరిగణించినచో, తన అనారోగ్యపీడిత పిల్లల పాలనకొరకు చేసిన ఒక తల్లి సేవ శ్రమగా పరిగణించబడదు.

శ్రమ మానవునికి సంబంధించినది అయినందువలన తనదే అయిన కొన్ని విశిష్ట లక్షణాలున్నాయి.

1. శ్రమను శ్రామికుని నుండి వేరుచేయడానికి కాదు.
2. శ్రమను సేకరించి ఉంచడానికి కాదు.
3. శ్రమ పూరింపు (సప్లంతు) కాలానుగుణంగా మారుతుంటారు.
4. శ్రమ వలస ప్రమాణం తక్కువ.
5. శ్రమ చైతన్యంలో భిన్నత్వం కల్గియుంది.

**శ్రమ ప్రాముఖ్యత :** శ్రమ ఒక ఉత్పాదక అంగమైయుండి, అది ఇతర ఉత్పాదనాంగాలను చురుకుచేసి, ఉత్పాదననుపెంచడంలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. అందువలన దేశ శ్రమశక్తి ప్రమాణం మరియు నాణ్యత అదేశ అభివృద్ధిని వేగం చేయడంలో చాలా మహత్త్వమైనది. శ్రమశక్తి ఎక్కువగా ఉన్నంత ఆ దేశ ఆర్థిక కార్యాచరణాల ప్రమాణం మరియు అభివృద్ధి స్థాయి అధికమవుతుంది.

©KTBS Not to be republished

సాధారణంగా శ్రమశక్తి పరిమాణాన్ని ఒక దేశంలోని 15 నుండి 60 సంవత్సరాల వయస్సు గలవారి సంఖ్య ఆధారంగా కొలుస్తారు. పదహైదు సంవత్సరాల లోపలి పిల్లలను మరియు అరవై సంవత్సరాలు పైబడిన వృద్ధులను శ్రామికులుగా పరిగణించబడదు.

ప్రస్తుతం భారతదేశం ''జనాభా లాభాంశా''లను పొందుతున్న దేశంగా చెప్పబడుతోంది. యువకులు మరియు పనిచేయదగు ప్రజల సంఖ్య వేరే దేశాల కంటే ఎక్కువగా ఉండటంవలన దేశ ఉత్పాదనా సామర్థ్యం చాలా ఎక్కువ అని నమ్మడమైంది.

**భారతదేశంలో శ్రమశక్తి నిర్మాణం :**

కార్మికులు లేదా శ్రమశక్తి స్వరూపాన్ని దాని పరిమాణం, లింగం, కార్యాచరణం మరియు రంగాల ఆధారిత పంపకం ద్వారా అధ్యయనం చేయవచ్చు. భారతదేశంలో శ్రమశక్తి మరియు కార్మికుల గురించిన వివరాలను జనాభా లెక్కలు మరియు జాతీయ మాదరి సమీక్ష సంస్థలు సేకరిస్తున్నాయి. సదరు వివరాలను ఉపయోగించి, భారతదేశ శ్రమశక్తి స్వరూపాన్ని అభ్యసిద్ధాం.

**1. శ్రమశక్తి పరిమాణం:** 2011 జనాభా లెక్కల ప్రకారం 39.8% మంది పనివారిగా గుర్తించబడ్డారు. మిగిలిన 60% మంది పనివారుకాని ఆధారపడ్డ స్థితిని చూపుతోంది. అది చాలామటుకు ప్రజలు నిరుద్యోగం లేదా తాత్కాలిక ఉద్యోగ సమస్యవలన బాధపడుతున్న వారిని సూచిస్తుంది. అయితే, 2001 మరియు 2011 కాలంలో కార్మికుల సంఖ్య 40.2 కోట్లనుండి 48.2 కోట్లకు పెరగడం వారందరికి సరైన ఉద్యోగావకాశాలను ఒదిగించు ప్రభుత్వబాధ్యతను చూపుతోంది.

**2. శ్రమ శక్తియొక్క లింగ స్వరూపం :** 2001 మరియు 2011 రెండింటి జనాభా లెక్కలలో కూడా మహిళా కార్మిక ప్రమాణం 35% ఉండేది. అనగా, పనిలో పాల్గొంటున్న మహిళల ప్రమాణం పురుషులకంటే తక్కువ ఉంది. మహిళలకు సరైన ఉద్యోగావకాశాలు లేకుండుట మరియు వారి పని-కార్యాలను పనిగా గుర్తించకపోవడాన్ని ఈ వివరాలు చూపుతున్నాయి.

**3. శ్రమ శక్తియొక్క పారిశ్రామిక మరియు రంగం వారు స్వరూపం:** పారిశ్రామిక స్వరూపాన్ని వ్యవసాయం, పరిశ్రమలు, మరియు సేవా రంగాలలో పనిచేస్తున్న కార్మికుల ప్రమాణం ఆధారంగా అభ్యసించవచ్చు. 2011 అంత ఆలస్యంగా భారతదేశంలో చాలా ఎక్కువ ప్రమాణంలో కార్మికులు వ్యవసాయం మరియు వ్యవసాయ సంబంధ కార్యాచరణాలలో పనిచేయుటను చూడవచ్చు. (పట్టిక 1 చూడండి).

**పట్టిక 1: భారతదేశంలో కార్మికుల రంగవారు వర్గీకరణ 2011**

| రంగం | వాస్తవ్య స్థళం | | లింగం | | మొత్తం |
|---|---|---|---|---|---|
| | గ్రామీణ | నగర | పురుషులు | మహిళలు | |
| ప్రాథమిక | 66.6 | 9.0 | 43.6 | 62.8 | 48.9 |
| ద్వితీయ | 16.0 | 31.0 | 25.9 | 20.0 | 24.3 |
| తృతీయ | 17.0 | 60.0 | 30.5 | 17.2 | 26.8 |
| **మొత్తం** | **100.0** | **100.0** | **100.0** | **100.0** | **100.0** |



© KTBS Not to be republished

సుమారు సగభాగం కార్మికులు ప్రాథమిక అనగా వ్యవసాయం మరియు దాని సంబంధ పనులలో భాగస్థులయ్యారు. మిగిలిన సగభాగం కార్మికులు హెచ్చు తక్కువ సమానంగా ద్వితీయ (పారిశ్రామిక) మరియు తృతీయ (సేవా) రంగాలలో పనిచేస్తున్నారు. ముఖ్యమైన అంశం అనగా చాలా సంవత్సరాల వరకు వ్యవసాయంలో నిమగ్నమైన ప్రజలు సగానికంటే తక్కువై సేవలలో పనిచేస్తున్నవారి సంఖ్య కాలు భాగం కంటే ఎక్కువైంది. ఈ పారిశ్రామిక వైవిధ్యీకరణం ఆదాయ వర్గీకరణానికి పోల్చినచో చాలా నిధానం అని చెప్పవచ్చు. అదేవిధంగా గ్రామీణ ప్రదేశాలలో వ్యవసాయమే ప్రముఖ ఉద్యోగం కాగా, నగర ప్రదేశాలలో సేవా రంగం చాలా ముఖ్యమైనది. అదేవిధంగా అధిక ప్రమాణంలో పురుషులు పరిశ్రమలు మరియు సేవలలో పనిచేస్తున్నారు. మహిళలలో ఇంకా ఎక్కువ ప్రమాణంలో వ్యవసాయంలోనే పనిచేస్తున్నారు. ఈ కార్మికులు పంపకం గ్రామీణ ప్రదేశాలలో మరియు మహిళల కొరకు వ్యవసాయేతర ఉద్యోగాలను సృష్టించవలసిన అవసరాన్ని చూపుతోంది. దానివలన మొత్తానికి ఆదాయ సృష్టి అధికమై పేదరికం తక్కువ అవుతుంది.

**4. కార్మికుల సంఘటిత మరియు అసంఘటిత రంగాల పంపకం :** ఉద్యోగ నియమాలాధారంగా కార్మికులుగా విభజించబడుతుంది. దేశ చట్టాల రీత్యా నమోదు చేయబడిన పరిశ్రమలను సంఘటితరంగం అని, ఎటువంటి నమోదు చేయని పరిశ్రమలను అసంఘటిత రంగం అని పిలుస్తారు. నమోదు చేసుకున్న పరిశ్రమలు ప్రభుత్వం విధించు అన్ని షరతులు మరియు నియమాలకు ముఖ్యంగా కూలి మరియు పని భద్రతకు బద్ధంగా ఉండాలి. కార్మికులకు నిర్దిష్ట కూలి మరియు ఇతర నిర్దిష్టపరచిన సౌకర్యాలు లభిస్తాయి. అయితే, అసంఘటిత రంగంలోని కార్మికులు ప్రభుత్వ నియమాలకు లోబడకుండుటవలన అక్కడ కూలి మరియు పని భద్రత ఉండదు. ఉదాహరణకు రిలయన్స్ సముహ పరిశ్రమలు, టాటా ఉక్కు పరిశ్రమ మొదలగునవి నమోదు చేసుకున్న పరిశ్రమలు కాగా, చాలా రకాల చిన్న మరియు చల్లినట్లుగల వ్యాపారస్థులు నమోదు చేయని పరిశ్రమదారులయ్యారు. నిర్మాణ (కట్టడ) కార్మికులు, వీధి వ్యాపారస్థులు, చిన్న అంగళ్ళు కలిగినవారు మొదలగువారు ఈ రంగంలోనికి వస్తారు. వీరందరికి ఉద్యోగ భద్రత ఉండదు. వారి ఉద్యోగ స్థితులు చాలా కఠిణంగా ఉంటాయి. అక్కడ నియమాలు పాటించకుండా ఉండటం వలన మరియు అవి ప్రభుత్వ నియంత్రణకు వెలుపల ఉన్నందున, వాటిని అనౌపచారిక రంగాలు అని కూడా పిలుస్తారు. పట్టిక 2లోని వివరాలు చెప్పునట్లుగా 2011-12లో కేవలం 18 % కార్మికులు నియమిత ఉద్యోగం కల్గియుండి, సంఘటిత రంగంలో ఉన్నారు.

**పట్టిక 2: ఉద్యోగ స్థితి వారిగా కార్మికుల పంపకం (%)**

| ఉద్యోగ స్థితి | 1972-73 | 1993-94 | 2011-12 |
|---|---|---|---|
| స్వయం ఉద్యోగం | 61.4 | 54.6 | 52.0 |
| వేతనం పొందిన నియమిత ఉద్యోగం | 15.4 | 13.6 | 18.0 |
| అనియమిత కూలి (క్యాఝయల్ ) ఉద్యోగం | 23.2 | 31.8 | 30.0 |
| **మొత్తం** | **100.0** | **100.0** | **100.0** |

©KTBS Not to be republished

52% మంది స్వయం ఉద్యోగస్థులయినప్పటికీ చాలాసార్లు ఆ ఉద్యోగం చాలా తక్కువ ఆదాయమిచ్చు పనియైవుండి, వేరే ఏ పర్యాయమూ లేని కుటుంబంలోని అందరూ అందులో పనిచేస్తున్న పరిస్థితి సామాన్యంగా కనబడుతుంది. అనియమిత కూలి లేదా క్యాశుయల్ ఉద్యోగాలు గడచిన కొన్ని సంవత్సరాలలో పెరుగుతూ, ప్రస్తుతానికి 30% మంది కార్మికులు ఈ ఉద్యోగాలలో పనిచేస్తున్నారు.

**భారతదేశంలో నిరుద్యోగ ప్రమాణం:**

ప్రస్తుత కూలి రేటులో పనిచేయడానికి ఇష్టపడు ఒక వ్యక్తికి పని దొరకని స్థితిని నిరుద్యోగం అని అంటారు. భారతదేశంలో పనిలేని మరియు నిరుద్యోగుల సంఖ్య అధిగా ఉండటమేగాక పెరుగుతోంది.

*నిరుద్యోగ రేటును పనిదొరకని కార్మికుల నిష్పత్తి ప్రమాణంగా లెక్కించబడుతుంది.*

భారతదేశం లాంటి బృహత్ దేశంలో మొత్తం నిరుద్యోగుల సంఖ్యను లెక్కించడం అంత సులభం కాదు. భారత ప్రభుత్వం యొక్క బ్యూరో చేసిన సమీక్ష ప్రకారం 1951లో 5 మిలియన్లు ఉన్న నిరుద్యోగుల సంఖ్య 2010 నాటికి 40.47 మిలియన్లకు పెరిగింది. ప్రస్తుతం భారతదేశంలోని నిరుద్యోగ ప్రమాణం మొత్తం శ్రమశక్తిలో 9.4% ఉంది. అది పురుషులలో 8% ఉండగా, మహిళలలో 14.6 ఉంది. అదే విధంగా గ్రామీణ ప్రదేశంలో నిరుద్యోగ రేటు 10.1% ఉండగా, నగర ప్రదేశంలో 7.3% ఉంది.

**భారత దేశంలో నిరుద్యోగ సమస్యకు కారణాలు :**

భారతదేశ నిరుద్యోగ సమస్యకు ప్రముక కారణాలు:

1. **ఉద్యోగ రహిత ఆర్థికాభివృద్ధి** : ఇటీవలి భారతదేశ ఆర్థికాభివృద్ధిని ఉద్యోగ రహితంగా వర్ణించబడుతోంది. 1990 తరువాత జరిగిన పారిశ్రామిక రంగం మరియు సేవా రంగాల అభివృద్ధి పెట్టుబడి సాంద్రత సాంకేతిక జ్ఞానం ఉపయోగించి సాధించిన అభివృద్ధి అయినందువలన తక్కువ ప్రమాణంలో ఉద్యోగ నిర్మాణం జరిగింది. అదేవిధంగా, ప్రాథమిక రంగం చాలా నిధాన గతిలో అభివృద్ధి గ్రామీణ ప్రదేశాలలో నిరీక్షించినంత ఉద్యోగ సృష్టికాలేదు. దానివలన మొత్తానికి అభివృద్ధి ఉద్యోగ రహితం అయింది.
2. **కార్మికుల సంఖ్యలో పెరుగుదల** : పెరుగుతున్న జనాభా కార్మికుల సంఖ్యను రోజు రోజుకూ అధికమవుతోంది. గ్రామీణ ప్రదేశాలలో తాత్కాలిక ఉద్యోగపరిస్థితి ఉండగా, నగర ప్రదేశాలలో అది స్వతంత్ర రూపంలో గోచరిస్తోంది.
3. **అసమంజస సాంకేతిక జ్ఞానం** : ఇదివరకే తెలిపినట్లుగా వ్యవసాయం మరియు పరిశ్రమలలో వినియోగిస్తున్న సాంకేతిక జ్ఞానం పెట్టుబడి సాంద్రత అయివుండి, భారతదేశ పరిస్థితికి అసమంజసంగా చెప్పవచ్చు.

© KTBS Not to be republished

4. **వ్యవసాయం మీద ఆధార పడటం :** వ్యవసాయం ఋతువుల ఆధారిత కార్యాచరణ మైయుంది, అందులో పనిచేస్తున్న వారికి ఏడాదిలోని కొన్ని నెలలు మాత్రమే ఉద్యోగ లభ్యత ఉంటుంది. అందువలన వ్యవసాయం మీద అధికంగా ఆధారపడుట వలన భారతదేశంలో నిరుద్యోగం అధికంగా ఉంది.

5. **చిన్న మరియు కుటీర పరిశ్రమల పతనం:** భారతదేశంలో కావలసినన్ని ఉద్యోగాలు ఒదిగిస్తున్న చిన్న మరియు కుటీర పరిశ్రమల పతనం వలన కూడా నిరుద్యోగం అధికమైంది.

6. **కార్మికుల తక్కువ చలనశీలత :** కార్మికుల కుటుంబ శ్రద్ధ, భాం, మతం, సంస్కృతిలోని భిన్నత్వాలు కార్మికులు దూరపు ఊర్లకు వలస వెళ్ళడాన్ని నిర్బంధిస్తాయి. ఈ కారణం వలన కూడా భారతదేశంలో నిరుద్యోగ ప్రమాణం ఎక్కువైంది.

**భారతదేశంలో ఉద్యోగ నిర్మాణ కార్యక్రమాలు :** దేశంలో అమలు చేసిన ప్రతి పంచవార్షిక ప్రణాళిక నిరుద్యోగాలను తక్కువ చేయు నిర్ధిష్ట గురిని పొందియుండేవి. అంతేగాక కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కూడా ఉద్యోగాలు సృష్టించడానికి చాలారకాల కార్యక్రమాలను జారీ చేశాయి. అవి ప్రజలకు స్వంత పరిశ్రమలు ప్రారంభించి, స్వయం ఉద్యోగాలు పొందడానికి మరియు నైపుణ్య రహిత కార్మికులకు కూలియాధారిత ఉద్యోగం లభించునట్లుచేయు గొప్ప ఆశ కల్గియుండేవి.

ఆయా కాలం మరియు పరిస్థితి ఆధారంగా ప్రభుత్వాలు చాలా రకాల కార్యక్రమాలను అమలు, చేశాయి. అలాంటివాటిలో ముఖ్యమైనవి క్రింది విధంగా ఉన్నాయి.

**గ్రామీణ ప్రదేశం :**

1977 : పనికి ఆహార పథకం

1979 : గ్రామీణ యువకులకు స్వయం ఉద్యోగాల కొరకు శిక్షణా పథకం

1980 : సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం.

1980 : జాతియ గ్రామీణ ఉద్యోగ పథకం

1983 : గ్రామీణ భూరహితులకు ఉద్యోగ ఖాత్రి పథకం

1989 : జవాహర్ రోజ్‌గార్ యోజన.

1993 : ఉద్యోగ భరోసా పథకం.

1999 : స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్‌గార్ పథకం.

2004 : జాతీయ పనికి ఆహార పథకం

2006 : జాతీయ గ్రామీణ ఉద్యోగ ఖాత్రి పథకం.

©KTBS Not to be republished

## నగర ప్రదేశం

1989 : నెహ్రూ రోజ్‌గార్ యోజన

1990 : నగర కూలి ఉద్యోగ పథకం

199 3 : ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన.

1997 : స్వర్ణ జయంతి శహరి రోజ్‌గార్ యోజన.

## మహాత్మాగాంధీ జాతీయ ఉద్యోగ ఖాత్రి పథకం (MGNAREGA)

మహాత్మాగాంధి జాతీయ ఉద్యోగ ఖాత్రి పథకాన్ని 25-08-2005న చట్టంగా పాసుచేసినప్పటికీ అది 02-02-2006 న అమల్లోకి వచ్చింది. ఈ చట్టం గ్రామీణ ప్రదేశంలోని ఏదైనా కుటుంబంలోని ఒక యువ కార్మికునికి ప్రతిసంవత్సరం ఒక వంద రోజుల నైపుణ్య రహిత ఉద్యోగ ఖాత్రిని కనీస కూలి రేటులో ఇచ్చెడి రాజ్యాంగపరమైన భరోసా ఒదిగిస్తున్నది. ఒకవేళ ఉద్యోగం ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైతే, ఆ వ్యక్తికి నిరుద్యోగ భత్యం ఇచ్చెడి నియమాలను ఈ పథకం కలిగియుంది. ప్రస్తుతం ఈ పథకం వందశాతం నగర జనాభాగల జిల్లాలను మినహాయించి, భారతదేశంలోని అన్ని జిల్లాలలో అమలులో ఉంది.

అన్వయిక ఆర్థిక పరిశోధన జాతీయ పరిషత్ (NCAER) యొక్క నివేదిక ప్రకారం యంజినరేగ ప్రపంచంలోని చాలా బృహత్తరమైన పేదరిక నిర్మూలనా కార్యక్రమం అయివుంది, పేదరిక నిర్మూలన మరియు మహిళల సబలీకరణంలో విజయం సాధించింది. సదరు కార్యక్రమ పరిణామాలు మొట్టమొదటి సారి పురుషులకు మరియు మహిళలకు సమాన కూలి ఇవ్వబడింది. సదరు పథకం ప్రయోజనం పొందిన వారిలో పురుషుల కంటే మహిళలు అధిక సంఖ్యలో ఉన్నారు. మహిళలు పాల్గొనడం అధికమయ్యేకొద్దీ కుటుంబ ఆదాయం వృద్ధిచెందింది. పథకం వలన ప్రజలు బ్యాక్ సేవ పొందు ప్రమాణం కూడా పెరిగింది అయితే, వెనుకటి ఉద్యోగ కార్యక్రమాల లాగనే ఈ పథకం కూడా తక్కువ శ్రేణిగా జారీకావడమే గాక, పర్యవేక్షణ కూడా సరిగ్గాలేదు. అందువలన ఈ పథకం కూడా నిరీక్షించిన ప్రమాణంలో ఫలితాలివ్వలేదు.

## మహిళా కార్మికుల స్థితి గతులు

భారతదేశంలో మహిళా కార్మికుల ప్రమాణం తగ్గుతూ, గ్రామీణ ప్రదేశాలలో 31% మరియు నగర ప్రదేశాలలో 20% కార్మికుల ప్రమాణం ఉంది. 1990లో సుమారు 40% ఉండగా 2011-12 నాటికి 22.5% తగ్గింది.

©KTBS Not to be republished

1. **మహిళా పనుల అల్పప్రమాణం :** భారతదేశంలో మహిళల ఉద్యోగాలకు సంబంధించి క్రింది లక్షణాలు గమనించాలి.

2. **ఉద్యోగాలకు అడ్డంకులు :** మహిళల ఉద్యోగాలలో చాలారకాల అడ్డంకులు ఉండి, ఉద్యోగ ఎంపిక, పనియొక్క పరిస్థితులు, పని భద్రత, వేతన తారతమ్యం, ఇల్లు మరియు పనుల బాధ్యతలలో సమతోలనం సాధించడం మొదలగు సమస్యలు మహిళలు ఉద్యోగం చేయడాన్ని కఠిణం చేస్తున్నాయి.

3. **మహిళల ఆర్థిక అవలంబనం :** 2004-05వ సంవత్సరంలో 85% మంది మహిళలు ఆర్థికపరంగా పురుషుల మీద సంపూర్ణంగా ఆధారపడ్డారు. ఆ ప్రమాణం కాలం గడిచేకొద్దీ పెరుగుదల ఏర్పడి, మహిళల ఉద్యోగ రాహిత్య పరిస్థితిని ప్రతిబింబిస్తున్నది.

4. **అనియమిత లేదా క్యాశుయెల్ ఉద్యోగం :** చాలామంది మహిళా కార్మికులు ప్రాథమిక రంగంలో పని చేస్తున్నారు. (63% పురుషులలో 44% మహిళలు) అక్కడ ఉత్పాదకత తక్కువగా ఉంటుంది. అదేవిధంగా 13% మంది మహిళలు నియమిత ఉద్యోగాలలో పనిచేస్తుండగా, పురుషులది 20% ఉంది. నగర ప్రదేశాలలో మహిళలు ఇంటి పని ఉద్యోగం చేస్తూ వారు చాలా హీన స్థితిలో ఉన్నారు.

విద్యతోపాటు సామాజిక సేవల మీద ఎక్కువ ఖర్చు చేయడం వలన మహిళా కార్మికుల భాగస్వామ్యాన్ని పెంచవచ్చు. అదేవిధంగా అత్యున్నత పదవులు (ఐఎఎస్, ఐపిఎస్, కెఎఎస్ మొదలగునవి). అంతేగాకుండా విధాన సభ, విధాన పరిషత్తులు మరియు పార్లమెంటులో మొత్తానికి మహిళల ప్రాతినిధ్యం పెంచడం వలన వారి పని గౌరవం పెంచవచ్చు.

## అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. ఉత్పాదనలో శ్రమ ఉత్పాదనాంగం ________________అవుతుంది.
2. పనిచేయు వయస్సు ________________సంవత్సరాలు.
3. మొత్తం భారతదేశ శ్రమశక్తిలో మహిళల శ్రమ శక్తి ________________ భాగం
4. ఆర్థికాభివృద్ధి చెందేకొద్దీ ________________రంగంలో కార్మికుల భాగం తక్కువ అవుతుంది.
5. యంజినరేగ చట్టాన్ని పాసు చేసిన సంవత్సరం ________________

© KTBS Not to be republished

**II కింది వాటి గురించి గుంపులో చర్చించి సమాధానమివ్వండి.**

1. శ్రమయొక్క అర్థం ఏమిటి?
2. అసంఘటిత రంగం అనగానేమి?
3. నిరుద్యోగాన్ని నిర్వచించండి
4. నిరుద్యోగ రేటును ఎలా కొలుస్తారు?
5. భారతదేశంలోనున్న నిరుద్యోగ సమస్యలను వివరించండి.
6. భారతదేశ మహిళా ఉద్యోగుల లక్షణాలు తెల్పండి.
7. యంజినరేగ పథకం ఉద్దేశ్యాలు మరియు కార్యాచరణ గురించి రాయండి.

**III కార్యయోజనం**

1. నిరుద్యోగా ప్రజలను సందర్శించి, నిరుద్యోగానికి కారణాలు మరియు రకాలు తెలుసుకోవడానికి ప్రయత్నించండి.
2. శ్రమశక్తి యొక్క లింగ లక్షణాల గురించి ఒక నివేదిక తయారు చేయండి.

**IV కార్యాచరణం**

1. ఒక పరిశ్రమను సందర్శించి, అక్కడి పనుల స్థితిగతులు మరియు శ్రమ విభజన గురించి నివేధిక తయారు చేయండి.

©KTBS
Not to be republished

## వాణిజ్య శాస్త్రం

# అధ్యాయం-2

# ఆర్థిక నిర్వహణ

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *వ్యాపారం విత్తం ఆర్థికత అర్థం.*
- *వ్యాపారవిత్తం, పాత్ర మరియు ప్రాముఖ్యత*
- *ద్రవ్య సంస్థలు అల్పావధి మరియు దీర్ఘావది అవరాలు*
- *వ్యాపార సంస్థలకు ఆ డబ్బును సమకూర్చు సంస్థలు, పెట్టుబడి మార్కెట్, షేరు మార్కెట్*

**వ్యాపార సంస్థలలో ద్రవ్యం**

**అర్థం** : ద్రవ్యం అనగా వ్యాపార సంస్థల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ద్రవ్యం ప్రోగుచేసి దానిని లాభదాయకంగా ఉపయోగించుట అని అర్థం.

**గుటమన్** మరియు **డాగల్**ల నిర్వచనం ప్రకారం- ''ఒక వ్యాపార సంస్థ ద్రవ్య కార్యకలాపాలకు సంబందించిన ప్రణాళిక సేకరణ, విస్తరణ మరియు దానిని సమర్థవంతంగా వినియోగించుట''.

పైన పేర్కొన్న నిర్వచనం వలన మనకు అర్థమైనది ఏమనగా వ్యాపార సంస్థల ద్రవ్య కార్యక్రమం అనగా నిధుల సేకరణ, విస్తరణ మరియు లాభదాయకంగా దాన్ని సఉపయోగించటం అని.

**వ్యాపార సంస్థలలో ద్రవ్యం పాత్ర మరియు ప్రాముఖ్యత**

1. **విత్తం:** వ్యాపార విత్తం మానవుని శరీరంలోని రక్తంతో సమానము. ఏవిధంగా అయితే రక్తం మానవుని శరీరంలో వివిధ అంగాలకు కావలసిన ఆక్సిజన్ సరఫరాచేసి అతను ఆరోగ్యవంతంగా జీవించటానికి దోహదం చేస్తుందో ఒక సంస్థలోని ప్రతి విభాగానికి కావలసిన ద్రవ్యాన్ని సరఫరాచేసి సంస్థ తన ధ్యేయాలను సాధించటంలో విత్తం ప్రధాన పాత్రను వహిస్తుంది.

2. **విత్తం:** వ్యాపార విత్తం ఉత్పత్తి కార్యకలాపాలలోనూ మరియు ఉత్పాదక కారకాలను పొందటానికి, మార్కెట్ విశ్లేషణ, వస్తు విశ్లేషణల కొరకు అవసరం అవుతుంది.

3. **విత్తం:** వ్యాపార విత్తం, ఉత్పాదక సంస్థల వివిధ విభాగాలు వాటి ధ్యేయాలు పూరించటానికి మరియు వ్యాపారం కొనసాగించటానికి అవసరమైన దిశలో ముఖ్యమైన పాత్ర వహిస్తుంది.

4. **విత్తం:** వ్యాపార విత్తం పెట్టుబడిని సమకూర్చుకోవటానికి మరియు వినియోగం చేయు దిశలో ఒక క్రమమైన మార్గాన్ని నిర్దేశిస్తుంది.

©KTBS Not to be republished

5. **విత్తం:** వ్యాపార విత్తం సంస్థ ఆధునికీకరణలోను, వైవిధ్యానికి, నవ కల్పనకు పరికల్పనకు, సంస్థ విస్తరణకు, అభివృద్ధికి దోహదం చేయును.

6. **విత్తం:** వ్యాపార విత్తం / పరిశోధనలను చేపట్టటానికి, మార్కెట్ విశ్లేషణకు, ప్రకటనలు మరియు ప్రచారం ద్వారా వారి ఉత్పత్తులకు మార్కెట్లను విస్తరించటానికి ఎంతో సహాయపడును.

7. వ్యాపార విత్తం, అభివృద్ధిలో, వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమల స్థాపనకు ఎంతో దోహదం చేయును.

8. ఆర్థిక స్థిరత్వాన్ని పెంచి, సంస్థ సామర్థ్యాన్ని పెంచటానికి వ్యాపార విత్తం అవసరం.

## వ్యాపార సంస్థలకు విత్తం సమకూర్చడం

వ్యాపార సంస్థ స్వభావాన్ని బట్టి, ఉపయోగించే ఉద్దేశాన్ని బట్టి సాధారణంగా రెండు రకాల వ్యాపార విత్తం అవసరమవుతుంది. ఇది తీర్చగల సమయంపై ఆధారపడి ఉంటుంది. అవి ఏవనగా ఎ) స్వల్పకాలిక విత్తం బి) దీర్ఘకాలిక విత్తం

**స్వల్పకాలిక విత్తం:** రోజువారి కార్య లావాదేవీలకు వ్యాపార సంస్థలకు అవసరమగు డబ్బు అవసరాలను అల్పావధి విత్తం అంటారు. ఈ రకమైన విత్తాన్ని ఒక సంవత్సరంలోపుగా సంస్థకు అవసరమయ్యే రోజువారి కార్యకలాపాలకు నిర్వహణ మూలధనంగా ఉపయోగిస్తారు. ఇది చర మూలధనంగా ఉపయోగిస్తారు. ముడిపదార్థాల కొనుగోలు, వేతనాల, జీతాల చెల్లింపు, ఆఫీసు నిర్వహణ ఖర్చులు, మార్కెటింగ్ ఖర్చులు మొ.నవి.

సంస్థలు వస్తువుల ఉత్పత్తికి, అమ్మకానికి మధ్యగలకాలాన్ని నిర్వహణ వలయం అని అంటారు. ఆ మధ్యకాలంలో సంస్థలకు నిర్వహణ మూలధనం అవసరం ఉంటుంది. ఇటువంటి అవసరాలను స్వల్పకాలిక విత్తం తీర్చును.

**స్వల్పకాలిక విత్తానికి మూలాధారాలు :** వ్యాపార సంస్థలు స్వల్ప కాలిక విత్తాన్ని అనేక విధాలుగా సేకరించును. అవి ఏవనగా :

ఎ) **వ్యాపార ఋణం:** ఈ రకమైన ఋణాన్ని వ్యాపార సంస్థలు వస్తువులను సరఫరా చేసే వారినుండి పొందును. వస్తువులు సాధారణంగా ఋణంపై కొనుగోలుచేయబడి, రెండుమూడు నెలల తరువాత చెల్లింపులు జరుగును.

బి) **బ్యాంకు పరపతిలేక బ్యాంకు ఋణం:** సాధారణంగా వ్యాపార సంస్థల బ్యాంకులనుండి ద్రవ్యాన్ని అప్పుగా తీసుకొనును. ఈ అప్పు మూడునెలలనుండి ఒక సంవత్సరం కాలపరిమితిని కలిగి ఉండును. బ్యాంకులు కూడా వ్యాపార సంస్థలకు ఓవర్ డ్రాఫ్ట్ ద్వారా విత్తాన్ని అందజేయును.

సి) **వినియోగదారుల నుండి సేకరించే అడ్వాన్సులు :** కొన్ని సందర్భాలలో వ్యాపార సంస్థలు తాము సరకులను అమ్మే వినియోగదారులనుండి ముందుగానే ద్రవ్యాన్ని వసూలు చేస్తారు.

©KTBS Not to be republished

**డి) స్వల్పకాలిక పబ్లిక్ డిపాజిట్లు లేక కంతులవారీ పరపతి:** దీని ప్రకారం, వ్యాపార సంస్థలు కొన్ని సార్లు ప్రజలనుండి డిపాజిట్ల రూపంలో ద్రవ్యాన్ని సేకరిస్తారు లేక ప్రాంతీయ వడ్డీ వ్యాపారుల నుండి కంతుల వారీగా ద్రవ్యాన్ని వాపస్ చేసే ఒప్పందంపై ద్రవ్యాన్ని సేకరిస్తారు.

**ఇ) అసంఘటిత బ్యాంకర్ల నుండి సేకరించే ఋణం:** కొన్నిసార్లు అత్యవసర పరిస్థితుల్లో వ్యాపార సంస్థలు అప్రాంతపు వడ్డీ వ్యాపారులు, అసంఘఠిత బ్యాంకర్ల నుండి స్వల్ప కాల ఋణ సేకరణలను చేయును.

**దీర్ఘకాలిక వ్యాపార విత్తం :** సాధారణంగా ఈ అవధి ఋణాల పునర్ చెల్లింపు ఎక్కువ సమయం అనగా ఒక సంవత్సరానికి మించి ఉంటుంది. వ్యాపార సంస్థ దీర్ఘకాలిక ప్రయోజనాలకై వినియోగించే నిధులను దీర్ఘకాలిక విత్తము లేక దీర్ఘకాలిక మూలధనం అంటారు. సంస్థలు దీర్ఘకాలిక మూలధనాన్ని భూమి,క భవనాలు, ప్లాంట్, యంత్రాల కొనుగోలు, వ్యాపార ప్రక్రియ విస్తరణ కొరకు, ఆధునికీకరణకి వినియోగించును.

దీర్ఘకాలిక వ్యాపార విత్తము స్వల్పకాలిక విత్తముకంటే ఖరీదయినది అనగా దీర్ఘకాల విత్తానికి ఎక్కువ వడ్డీ రేటును చెల్లించవలసి ఉంటుంది. దీనిని వాటాల జారీద్వారా డిబెంచర్ల జారీద్వారా బ్యాంకుల నుండి, ఇతర ఆర్థిక సంస్థల నుండి, ప్రభుత్వ గ్రాంటులద్వారా కూడా పొందవచ్చును.

**ఎ) షేర్లను జారీ చేయుట :** జాయింట్ స్టాక్ సంపెనీలోని మూలధనాన్ని చిన్న వాటాలుగా విభజించెదరు. వీటినే షేర్లు అంటారు. జాయింట్ స్టాక్ కంపెనీని ప్రారంభించాలంటే స్థాపకులు షేర్లను జారీ చేస్తారు. అంతేకాక ఈ సంస్థలు ఎప్పుడైనా దీర్ఘకాలిక అవసరాలకు ఎక్కువ మూలధనం కావలసినప్పుడు కూడా ప్రజలకు షేర్లను జారీచేయుట ద్వారా కూడా విత్తాన్ని సేకరించును.

**బి) డిబెంచర్లు :** భారీ వ్యాపార సంస్థలు తమ సంస్థల;కవసరమయిన దీర్ఘకాలిక అవసరాలకు కావలసిన మూలధనాన్ని డిబెంచర్లు లేక బాండ్లు జారీచేయటం ద్వారా సమకూర్చుకొనును. డిబెంచర్లు అనగా ఋణాలు ఈ ఋణాలను కంపెనీలు అప్పుగా పొందును. అప్పును ఒప్పుకుంటూ అధికార ముద్రవేసి కంపెనీ ఇచ్చిన ఋణ పత్రాన్నే డిబెంచరు అంటారు. ఈ పత్రం కంపెనీ తీసుకొన్న అప్పుకు సాక్షంగా ఉంటుంది. ఈ పత్రాలలో నిర్ధష్టమైన కాలపరిమితి తరువాత ఋణం తీర్చబడును అన్న అంశం కూడా ఉండును.

**వ్యాపార సంస్థలకు విత్తాన్ని చౌకగా సమకూర్చే ప్రభుత్వ సంస్థలు :**

**ఆర్థిక సంస్థలు :** సాంఘిక సంస్థలు మరియు పరిశ్రమలకు దీర్ఘకాలిక ఋణాలివ్వడానికి కొన్ని ఆర్తిక సంస్థలు స్థాపించబడ్డాయి. అవి.

1. ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - (IFCI)
2. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (SFC's)
3. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియ (IDBI)
4. ఎగ్సిమ్ బ్యాంకు ( Exim Bank)

©KTBS Not to be republished

5. వాణిజ్య బ్యాంకులు (Commercial Banks)

6. సహకార బ్యాంకులు (Co-operative Banks)

**1) ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియ (IFSC) :** దీనిని పార్లమెంటు శాసనం ప్రకారం పరిశ్రమలకు దీర్ఘకాలిక ఋణం మంజూరు చేయటానికి 1948లో స్థాపించబడినది. ఈ సంస్థ ఋణసౌకర్యాలను ప్రభుత్వ లిమిటెడ్ కంపెనీలకు మరియు సహకార సంస్థలకు మాత్రం మంజూరు చేయును. రాష్ట్ర ప్రభుత్వపు అధ్వర్యంలోని కంపెనీలు కూడా నిధులను ఈ కార్పోరేషను నుడి అప్పుగా పొందవచ్చును.

**2) స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (SFC) :** భారతదేశ పార్లమెంటు 1951లో రాష్ట్ర ప్రభుత్వాలు, రాష్ట్రస్థాయిలో మూలధన లభ్యతకై స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్లను స్థాపించటానికి చట్ట పూర్వకంగా అవకాశం కల్పించినది.

**3) భారత పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు (IDBI):** భారత పరిశ్రమల అభివృద్ధి బ్యాంకులకు సంబంధించిన చట్టాన్ని 1964లో అమలు పరచినారు. ఇది 1976 సం.వరకూ భారతీయ రిజర్వ బ్యాంకు అధీనంలో ఉండి తరువాత కేంద్ర ప్రభుత్వ అధీనంలోనికి వెళ్ళినవి. ప్రస్తుతం ఈ బ్యాంకు స్వతంత్ర్య ప్రతిపత్తిని పొంది స్వంత నిర్వహణలో పనిచేయును, ఈ బ్యాంకు కంపెనీల షేర్లను కొనటంద్వారా కంపెనీలకు దీర్ఘకాలిక మూలధనం అవసరాన్ని తీర్చును. ఈ బ్యాంకు భారతీయ పరిశ్రమల ఫైనాన్స్ కార్పొరేషను మరియు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ల షేర్లను కూడా కొనుగోలు చేయటమేకాక ఈ ఆర్థిక సంస్థలకు ఋణాలను కూడా మంజూరు చేయును.

**4) ఎక్సిమ్ బ్యాంకు (Exim bank) :** ఇది భారతదేశపు ఎగుమతి, దిగుమతుల బ్యాంకు. దీనిని 1982 సం.లో ఏర్పాటు చేయటం జరిగినది. ఇది ప్రభుత్వ అధీనంలో ఉన్న బ్యాంకు మరియు ఇది ఎగుమతిదారులకు మరియు దిగుమతి దారులకు అవసరమైన ఋణసౌకర్యాలను అందించును.

పైన సూచించిన పరపతి సంస్థలతో పాటుగా వ్యాపార సంస్థలు దీర్ఘకాలిక ఋణాలను, వాణిజ్య బ్యాంకులు మరియు షెడ్యూల్డ్ బ్యాంకులు, సహకార పరపతి సంస్థలు, దీర్ఘకాలిక పబ్లిక్ డిపాజిట్లు, సాహసమూలధనం మరియు పరస్పర నిధులు మొ. వాటినుండి పొందును.

**దీర్ఘకాలిక పబ్లిక్ డిపాజిట్లు :** వ్యాపార సంస్థలు వాటికి అవసరమైన దీర్ఘకాలిక ద్రవ్యనిధులను ప్రజలనుండి దీర్ఘకాల డిపాజిట్ల రూపంలో సేకరించును. ఈ విధమైన విత్త సౌకర్యాలను పొందటం సులభతరము మరియు ఎజక్కువ నియమ నిబంధనలు ఉండవు. వ్యాపార సంస్థలు ఈ రకపై ఎన డిపా5 సం. కాల పరిమితితో సేకరించును. ఈ విధమైన ప్రాజిట్లకు భద్రత ఉండదు. మరియు 8% నుండి 10% వరకూ వడ్డీని చెల్లించెదరు. ఈ విధమైన పబ్లిక్ డిపాజిట్ల రూపంలో సేకరించే విత్తం గరిష్టపరిమితి కంపెనీ మొత్తం పూర్తిగా చెల్లించే పెట్టుబడిలో (Paid up capital) 25% కంటే మించరాదు ఈ డిపాజిట్లవలన ప్రజలు తమ ద్రవ్యాన్ని డిపాజిట్ల రూపంలో పెట్టుబడిగా పెట్టి లాభం పొందటానికి వీలుపడుతుంది.

© KTBS Not to be republished

**సాహస మూలధనం (Ventur capital)** : ఈ రకమైన నిధులు నూతన పథకాలు అమలు చేయటానికి కంపెనీలు వినియోగించును. అనగా పరిశోధనల మూలకంగా నూతన సాంకేతిక పద్ధతులను ఉపయోగించి వస్తూత్పత్తిచేస్తారు. ఈ రకమైన వస్తూత్పత్తిలో నష్టభయం ఎక్కువగా ఉన్నాకూడా ఫలవంతమైన హెచ్చు ఆదాయాన్ని సంపాదించే అవాకశం కూడా ఉన్నది. ఈ సాహస మూలధనం ఏర్పరచుకొన్న కంపెనీలు వాటికి కావలసిన పెట్టుబడిని సమకూర్చుకోవటంతో పాటుగా సాంకేతికపరమైన, ప్రత్యేకీకరణకు సంబంధించిన నూతన దృక్పధాన్ని కల్గిఉంటాయి.

**పరస్పర నిధులు (Mutual funds)** : భారతదేశంలో దీర్ఘకాలిక ఋణ సౌకర్యాలు కల్పించు సంస్థలలో పరస్పర నిధి కూడా ఒకటి. ఇవి 1964లో ప్రవేశపెట్టబడినవి. ప్రస్తుతం భారతదేశంలో పెద్దమొత్తంలో ప్రయివేటు మరియు ప్రభుత్వ రంగాలలో ఇవి స్థాపించబడినవి. పరస్పర నిధి అనగా ఒక సంస్థ సమాజంలో ప్రజలు చేసిన పెద్ద పొదుపు మొత్తాలను సేకరించి ఆ మొత్తాన్ని వివిధ రకాలయిన పెట్టుబడి పత్రాలు ఇవి ప్రభుత్వ పెట్టుబడి పత్రాలు, డిపాజిట్ పత్రాలు మొ. వాటిని పెట్టుబడిగా పెట్టు ద్రవ్యనిధి. ఉదా: యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండిట (U.T.I), SBI, మాగ్నమ్ ఈక్విట్ ఫండ్, జీవితభీమా సంస్థ అభివృద్ధినిధి, UTI మార్కెట్ ప్రణాళిక, ICICI ప్రుడెన్సియల్ బ్యాలెన్స్ ఫండు, HDFC ఆదాయనిధి, బజాజ్ అలియన్స్ మొదలగునవి.

అంతర్జాతీయ స్థాయిలో గ్లోబల్ డిపాజిట్స్ రెసెప్ట్స్ (GDR) అమెరికరన్ డిపాజిట్ రెసెప్ట్, (AMD) ముఖ్యమైనవి.

**ఆర్థిక మార్కెట్లు (Financial Markets)** : వీటిలో ముఖ్యంగా రెండు రకాలు ఉన్నవి. అవి

1) ద్రవ్య మార్కెట్ (Money Market) 2) పెట్టుబడి మార్కెట్ (Capital Market)

**1) ద్రవ్య మార్కెట్ (Money Market)** : ఇలాంటి ద్రవ్య మార్కెట్టు రోజువారీ కార్యకలాపాల నిర్వహణ మూలధనాన్ని సమకూర్చును. ఈ ఋణాలపై వడ్డీరేటు పవట్టుబడి మార్కెట్టు సంస్థలు విధించే వడ్డీరేటు కంటే తక్కువగా ఉంటుంది. ఈ మార్కెట్ లో ఋణాలను ఒక రోజునుండి, ఒక వారం, ఒక నెల, 3 నుండి 6 నెలల కాలపరిమితితో పొందవచ్చును. ఈ ఋణాలను వ్యాపార వినిమయ పత్రాలు, స్వల్పకాలిక కో-ఆపరేటివ్ సంస్థల బాండ్లు, ట్రెజరి బిల్లులు మొ.నవి తనఖా పెట్టి పొందవచ్చును. ద్రవ్య మార్కెట్లలో వాణిజ్య బ్యాంకులు, అసంఘటిత వడ్డీవ్యాపారులు కూడా ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నారు.

**2) పెట్టుబడి మార్కెట్ (Capital Market)** : దీర్ఘకాలిక స్థిరమూలధనాన్ని ఫలరూపంలో పొందటానికి, ఇవ్వటానికి అవసరమైన సౌకర్యాలను కల్పించు సంస్థాగత వ్యవస్థలను పెట్టుబడి మార్కెట్లు అంటారు. ఈ మార్కెట్లలోని సంస్థలు మంజూరు చేయు ఋణాలపై వడ్డీరేటు ద్రవ్య మార్కెట్ల సంస్థల వడ్డీరేటు కంటే తక్కువగా ఉండును. సాధారనంగా ఇవి సంస్థలకు అవసరమైన స్థిర మూలధనాన్ని సమకూర్చును. ఇవి 20 నుండి 30 సం.ల కాలపరిమితిగల ఋణాలను మంజూరు చేయును. పెట్టుబడి సంస్థలు (Finance Corporations) ద్రవ్యసంస్థలు, పెట్టుబడి ట్రస్టులు (Investment trusts), పరస్పర నిధులు (mutual funds) మొ. సంస్థలు పెట్టుబడి మార్కెట్లలో ప్రముఖమైనవి.

Not to be republished ©KTBS

**షేరు మార్కెట్ (షేర్ల వినిమయ కేంద్రం (Stock Exchange)** : ఇది మూలధనపు మార్కెట్టులో ఒక అవయవం వంటిది. చలామణిలో ఉన్న షేర్లు మరియు బాండ్లను కొనే వారు అమ్మేవారు లేక వారి తరపున వారి ప్రతినిధులుగా వ్యవహరించేవారు ఉండు స్థలమే షేరు మార్కెట్ అని పిలువబడును. ప్రపంచంలో మొదటిసారిగా షేరు మార్కెట్ 1773లో లండన్ నగరంలో ఏర్పడినది. భారత దేశంలో ప్రథమ షేరు మార్కెట్టు 1875లో బొంబాయి నగరంలో ప్రారంభించబడినది. ప్రస్తుతం మనదేశంలో 24 షేరు మార్కెట్లున్నవి. వీటిలో 13 ప్రభుత్వ అధ్వర్యంలో పనిచేసే కంపెనీలయితే, ఆరు కంపెనీల హామీపై నియమింపబడినవి. మిగిలినవి స్వచ్ఛంద లాభరహిత సంస్థలుగా ఏర్పడినచి. కేవలం ఎనిమిది షేరు మార్కెట్లు మాత్రం శాశ్వత షేరు మార్కెట్లుగా ఉన్నవి. మిగిలినవి కొనసాగాలంటే ప్రతి సంవత్సరం కాలపరిమితిని క్రొత్తగా పొడిగించు (renew) కోవలెను.

షేరు మార్కెట్లు షేర్లను మరియు సెక్యూరిటి పత్రాలను (Securities) కొనుగోలు చేయటాన్ని, విక్రయించటాన్ని నియంత్రిస్తుంది. ఇవి ప్రభుత్వ అదుపులో ఉండును. ఇవి షేర్లను, బాండ్లను అమ్మటము, కొనటమే కాక వీటిని పొందిన షేరు మార్కెట్ల సభ్యులకు తమ వ్యాపారాన్ని కొనసాగించటానికి ఒక ప్రదేశాన్ని ఏర్పాటు చేయును. ఈ సభ్యులు వారి స్వంత నియమాలు, పత్రాలు, సాంకేతిక పదాలు (codes) ఏర్పాటు చేసుకుని పాటించుతూ ఉంటారు.

జాతీయ షేరు వినిమయ కేంద్రాన్ని (NSE) జాతీయ స్థాయిలో షేర్ల వ్యాపారానికి సౌలభ్యం కల్గించటానికి స్థాపించబడినది. ఈ సంస్థ పెట్టుబడిదార్లకు అంతర్జాతీయ పెట్టుబడి మార్కెట్ల దిశలోనే భారతదేశపు ద్రవ్య మార్కెట్టు కూడా వ్యవహరించు విధంగా సహాయపడును. ఇది 1993లో కార్యకలాపాలులను ప్రారంభించినది. ప్రస్తుతం ఇది కంప్యూటర్లు, దూరవాణికి, టెలెక్స్, ఫ్యాక్స్‌ల సహాయంతో దేశవ్యాప్తంగా వ్యాపారాన్ని కొనసాగించుచున్నది. ఈ జాతీయ షేరు వినిమయ కేంద్రంలో బ్రోకర్లకు మాత్రం వ్యాపార లావాదేవీలు చేయటానికి అవకాశం ఉంటుంది.

## అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. వ్యాపార సంస్థలకు రెండు విధాల ఆర్థిక అవసరాలు ఉంటాయి. అవి ఏవనగా __________ మరియు __________.
2. వస్తువులను సరఫరా చేయువారు కొనడం వల్ల అప్పు చేస్తారు, దీనిని __________ అప్పు అంటారు.
3. వ్యవహార సంస్థలు తమ దినసిర పనుల కొరకు __________ విధమైన అప్పు చేస్తారు.
4. అత్యంత త్వరితగత అవసరాల కొరకు వ్యవహార సంస్థలు __________ నుండి అప్పుచేస్తారు.
5. కూడబెట్టిన పెట్టుబడి సంస్థల పవట్టుబడిని చిన్న చిన్న భాగాలుగా విభజిస్తారు. వీటిని __________ అని పిలుస్తారు.

Not to be republished ©KTBS

6. వ్యవహార సంస్థల నిర్ణాయక, అనిర్ణాయకాలకు అప్పు ఇచ్చే బ్యాంకు ____________

7. భారతీయ పారిశ్రామిక ఆర్థిక సంస్థ ____________ సంవత్సరంలో స్థాపించబడింది.

8. భారతదేశంలో మొట్టమొదట షేరు మార్కెట్ ____________ పట్టణంలో ప్రారంభమైంది.

**II కింది వాటి గురించి గుంపులో చర్చించి సమాధానమివ్వండి.**

1. వ్యాపార శాస్త్రంలో విత్తం నిర్వహణ అనగానేమి?
2. వ్యాపార సంస్థలకు అవసరమైన రెండు రకాల ఋణాలు ఏవి?
3. వ్యాపార సంస్థలకు స్వల్పకాలిక ఋణసదుపాయం చేసే నాలుగు మూలాధారముల గురించి తెలుపుము.
4. వ్యాపార సంస్థలకు స్వల్పకాలిక ఋణం అవశ్యకత ఏమి?
5. దీర్ఘకాలిక ఋణం అనగానేమి?
6. పరస్పర నిధులకు సంబంధించి ఏవైనా మూడు సంస్థలను తెలుపండి.

**III కింది వాటి గురించి గుంపులో చర్చించి సమాధానమివ్వండి.**

1. వ్యాపార సంస్థలలో ఋణం ప్రాముఖ్యత మరియు పాత్రను తెలుపుము.
2. వ్యాపార సంస్థల దీర్ఘకాలిక ఋణం పొందటానికి గల కారణాలను క్లుప్తంగా వివరించండి.
3. షేర్లు డిబెంచర్లను జారీచేయుట దీర్ఘకాలిక పరపతిలో ముఖ్యమైన పాత్రను వహిస్తుంది. అవి ఏవి? ఏ విధంగా వ్యాపారంలో సహాయపడును.
4. వ్యాపరాన్ని కొనసాగించుటకు కావలిసిన మూలధనాన్ని సమకూర్చుటలో ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ మరియు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ల పాత్రను వివరించండి?
5. దీర్ఘకాలిక పబ్లిక్ డిపాజిట్లు అనగా నేమి? వాటివలన కలుగు లాభాలు తెలుపుము.
6. ద్రవ్య మార్కెట్ అంటే ఏమి? ఇది పెటుబడి మార్కెట్‌కంటే ఎట్లా భిన్నంగా ఉన్నది?
7. వ్యాపార సంస్థల ద్రవ్య అంశాలకు సంబంధించి షేరు మార్కెట్ల పాత్రను వివరించండి.

**IV కార్యాచరణాలు**

1. మీకు సమీపంలోగల బ్యాంకును సందర్శించి, అక్కడ వ్యాపార సంస్థ, అడ్వాన్సుగా ఇచ్చెడి విషయాల గురించి, మేనేజర్ నుండి వివరాలు సేకరించండి.
2. షేరు మార్కెట్ గురించి దినపత్రికలు మరియు అంతర్జాలంలో వచ్చెడి వివరాలు సేకరించండి. షేరు మార్కెట్ హెచ్చు తగ్గుల గురించి ఉపాధ్యాయులతో చర్చించండి.

©KTBS Not to be republished

# అధ్యాయం-3

# వాణిజ్య శాస్త్రంలో అకౌంటింగ్

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *అకౌంటింగ్ అర్థము మరియు నిర్వచనాలు*
- *వ్యాపార శాస్త్రంలో అకౌంటింగ్ ప్రాముఖ్యత*
- *అకౌంట్ అర్థవివరణ, వివిధరకాలయిన అకౌంట్ల జమలు, ఖర్చుల నియమాలు*
- *వ్యాపార కార్య కలాపాలను రోజువారి పుస్తకం మరియు ఖాతాలలో నమోదు చేయుట*
- *వ్యాపార వ్యవస్థల అస్తులు, బాధ్యతలను అర్థం చేసుకోవటం*
- *చివరిగా ఒక అవధిలో వ్యాపారంలోని సంపూర్ణ ఫలితాలు తెలుసుకోవడం*

©KTBS Not to be republished

## అకౌంటింగ్ అర్థం మరియు నిర్వచనాలు

**అర్థం:** ద్రవ్యం లేక ద్రవ్యానికి పరివర్తన చేయదగు వ్యాపారకార్యకలాపాలను గుర్తించి వాటి ద్రవ్యపు విలువలను తెలుసుకొని వాటిని వర్గీకరించి, తులనం చేసి, అర్థం వివరాలతోపాటు వాటి ఫలితాలను తెలుసుకోవడానికి సాధ్యం అయ్యేటట్లు ఒక నిర్దిష్ట పుస్తకాలలో క్రమబద్ధంగా నమోదు చేయు కళను అకౌంటింగ్ అంటారు.

**నిర్వచనాలు:**

1) అమెరికన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ సర్టిఫైడ్ అకౌంటెంట్స్ సంస్థ (AICPA-American Institute of Certified Public Accountants) ఆర్థిక లక్షణాలు గల వ్యవహారాలను, సంఘటనలను, వాటి ఫలితాలను వివరించడానికి, ద్రవ్య రూపంలో లావాదేవీలను నమోదు చేసి, వర్గీకరించి, సంక్షిప్తపరచే కళ అకౌంటింగ్ అని చెప్పటం జరిగినది.

2) అమెరికన్ అకౌంటింగ్ అసోసియేషన్ (a.A.A. - American Accounting Association) నిర్వచనం ప్రకారం - ఆర్థిక సమాచారం ఉపయోగించేవారు సరి అయిన నిర్ణయాలు తీసుకోవటానికి కావలసిన సమాచారాన్ని గుర్తించి, నమోదుచేసి, వర్గీకరించి మరియు సంక్షిప్తపరచే ప్రక్రియ.

## అకౌంటింగ్ లక్షణాలు (Features of accounting)

1. అకౌంటింగ్ అన్నది ఒక విజ్ఞానం మరియు ఒక కళ కూడా, ఎందుకనగా అకౌంటింగ్ కొన్ని స్పష్టమైన విధానాలను మరియు నియమాలను కల్గిఉన్నది, కనుక అది ఒక విజ్ఞానం అని

చెప్పవచ్చును. అకౌంటింగ్ కొన్ని లక్ష్యాలను నెరవేర్చటానికి కొన్ని విధానాలను పాటించును కనుక అది ఒక కళ అని చెప్పవచ్చును.

2. అకౌంటింగ్ వ్యాపార కార్యకలాపాలను నిర్ణయిస్తుంది.

3. అకౌంటింగ్ వ్యాపార కార్యకలాపాల ద్రవ్యరూప విలువ ఎంత ఉన్నదో వివరిస్తుంది.

4. అకౌంటింగ్ వ్యాపార ఆర్థిక కార్యకలాపాలను వర్గీకరించి క్రమ పద్ధతిలో సరి అయిన ఖాతాలలో నమోదు చేస్తుంది.

5. అకౌంటింగ్ నమోదు చేసిన వ్యవహారాలను వర్గీకరించి ఒకే తరహా వ్యవహారాలను, ఆవరాలోని వాటి సంబంధిత ఖాతాలలో ఒకేచోట నమోదు చేనారు.

6. ఈ విధంగా వర్గీకరించిన వ్యవహారాలను ఆర్థిక నివేధికలు అనగా ముగింపు లెక్కలు తయారీలో పొందుపరుస్తారు.

**అకౌంటింగ్ అవసరం** : W.C.F. హార్ట్‌లిగారి ప్రకారం శరీరానికి ఆహారం ఎంత ముఖ్యమో వ్యాపారానికి లాభం కూడా అంతే ముఖ్యం. ప్రతి వ్యాపారవేత్త కూడా లాభాపేక్షతో వ్యాపారాన్ని ప్రారంభిస్తాడు. వ్యాపార వ్యవహారాలయిన వస్తూత్పత్తి, వస్తువుల కొనుగోలు, వస్తువుల విక్రయం ఆదాయాన్ని పొందటం మొ. వాటి ద్వారా వ్యాపారవేత్త లాభాలు సంపాదించును. అతడు ఒక నిర్ణీత కాలవ్యవధిలో ఎంతలాభాన్ని సంపాదించవచ్చునో తెలుసుకోవాలి అనుకుంటాడు. అతడు అనిర్ణీత సమయంలో తాను చేసిన అన్ని వ్యాపార వ్యవహారాలను తప్పనిసరిగా గుర్తుంచుకోవలెను. వ్యాపార వ్యవహారాలు వ్యాపారానికి సంబందించి అనేకం ఉండును. దాని వలన ఏ వ్యాపారస్థుడుకైనా అన్ని వ్యాపార వ్యవహారాలను గుర్తుంచుకోవటం అసాధ్యం. దాని వలన ప్రతి వ్యాపారవేత్త కూడా అతడి వ్యాపార వ్యవహారాలన్నీ కొన్ని పుస్తకాల సముదాయంలో రాసుకోవలసిన అవసరం ఉన్నది. దీనివలన వ్యాపార సంస్థ సరుకులను ఎంత అమ్మినది, ఎంత కొన్నది దానివలన వచ్చిన లాభమెంత, ఎవరెవరు ఎంతెంత డబ్బు ఇవ్వాలి, తాము ఎంత డబ్బు చెల్లించాలి. మొదలగు వాటిని తెలుసకుని, ఒక అవధిలో సంస్థ పొందిన లాభం లేదా అనుభవించిన నష్టం ఎంతో తెలుసుకోవాలంటే అకౌంటింగ్ అవసరం.

**అకౌంటింగ్ ప్రయోజనాలు లేదా లాభాలు:**

1. ఒక ఆర్థిక సంవత్సరంలో ఒక వ్యాపార సంస్థ నమోదు చేసిన వ్యాపార వ్యవహారాలు ప్రస్తుత మరియు భవిష్యత్తులో పోల్చిచూసుకోవటానికి ఉపయోగపడును.

2. ఒక ఆర్థిక సంవత్సరంలో వ్యాపార సంస్థ లాభం లేక నష్టాన్ని నిర్ధారించటానికి ఉపయోగపడును.

3. వ్యాపార సంస్థయొక్క ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవటానికి ఉపయోగపడును.

4. అకౌంటింగ్ వ్యాపార సంస్థకు వ్యాపార ఫలితాలను, అభివృద్ధిని ప్రతి సంవత్సరం పోల్చిచూచుకోవటానికి ఉపయోగపడును.

©KTBS Not to be republished

5. వ్యాపార సంస్థసక్రమమైన నిర్ణయాలు తీసుకోవటానికి సహకరిస్తుంది.

6. వ్యాపార సంస్థలకు ఇతరుల నుండి పొందవలసిన ఆదాయపు అప్పు, చెల్లించవలసిన అప్పులు తెలుసుకోవటానికి సహకరించును.

7. అకౌంట్సు ప్రభుత్వానికి కట్టవలసిన ఆదాయపుపన్ను, వాణిజ్య పన్ను నిర్ణయించటానికి లిఖిత పూర్వకమైన సాక్యంగా ఉపయోగపడును.

## అకౌంటింగ్ విధాలు

అకౌంటింగ్‌లో క్రెడిట్ మరియు డెబిట్ ముఖ్యమైనవి. ఈ క్రెడిట్ మరియు డెబిట్ వివరాలను వాటికి సంబందించిన అకౌంట్సు పుస్తకాలలో నమోదు చేయు కళను అకౌంటింగ్ నిర్వహణ (book keeping) అని అంటారు. క్రెడిట్ మరియు డెబిట్ ను సంబందించిన అకౌంట్స్‌ను నమోదు చేయు పుస్తకాన్ని ఖాతా (Ledger) అంటారు.

**అకౌంట్స్‌ను రెండు విధాలుగా నమోదు చేయవచ్చును.**

1. ద్వి-నమోదు పద్ధతి (Double - Entry system)
2. ఏక-నమోదు పద్ధతి (Singal - Entry system)

**1. ద్వి-నమోదు పద్ధతి:** ప్రతి వ్యవహారం ఇద్దరు వ్యక్తుల మధ్యకాని, రెండు వ్యాపార సంస్థల మధ్యకాని జరుగుతుంది. ఇటువంటి వ్యవహారాలు జరిగినప్పుడు ఒక వ్యక్తి ప్రయోజనాన్ని పొందితే, మరొక వ్యక్తి ప్రయోజనాన్ని ఇవ్వడం జరుగును. జంట పద్దు విధానంలో వ్యవహారాలన్నింటిని రెండు రకాల ఖాతాలుగా విభజించవచ్చును. అవి వ్యక్తిగత ఖాతాలు, వ్యక్తిగతేతర ఖాతాలు ఈ పద్దతిలో వ్యాపార సంస్థయొక్క అన్ని వ్యవహారాలను నమోదు చేస్తారు ఇది సరైన, కచ్చితమైన సమాచారం అందజేస్తుంది. ఇది అంకణా తయారు చేయడం ద్వారా అంకగణిత కచ్చితత్వాన్ని తెలుసుకోవటానికి సహాయ పడుతుంది. ఉదా: ఇది వ్యాపార సంస్థ యొక్క లాభనష్టాలను, ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవటానికి దోహదపడుతుంది. ఇది మొత్తం డెబిటర్స్, మొత్తం క్రెడిటర్స్ గురించి సమాచారాన్ని అందచేయటమేకాక, ఆస్తులు, అప్పుల వివరాలకు సంబంధించిన చిట్టా పద్దులు (balance sheet) తయారు చేయటానికి దోహద పడుతుంది.

**2. ఏక-నమోదు పద్ధతి** : ప్రతి వ్యాపార వ్యవహారంలో రెండు అంశాలు ఉంటాయి. అందులో ఒక అంశాన్ని మాత్రమే పుస్తకాలలో నమోదు చేసే విధానాన్ని ఒంటి పద్దు విధానం అంటారు. ఈ విధానంలో అకౌంటెంటు కేవలం వ్యక్తిగత ఖాతాలను, నగదు పుస్తకాన్ని మాత్రమే నిర్వహిస్తాడు. అందువలన ఈ పద్దతిని అసంపూర్ణ ఒంటి పద్దు విధానం అంటారు. అంకాణా తయారు చేయటానికి పుర్తి సమాచారం అందుబాటులో ఉండదు. ఈ పుస్తకంలో అన్ని వ్యవహారాలు నమోదు కావు. ముగింపు లెక్కలు తయారుచేసి వ్యాపార సంస్త నిర్వహణ ఫలితాన్ని, ఆర్థిక స్థితిగతులను ఈ పద్దతిలో తెలుసుకొనలేము. కనుక కాలానుగుణంగా నిర్ణయాలు తీసుకొనలేము.

©KTBS Not to be republished

**ఈ రోజులలో ద్వినమోదు పద్ధతిలో బుక్ కీపింగ్ ను అమలు చేస్తున్నారు.**

ఎ) వ్యాపార సంస్థ వ్యవహారాలు ఎప్పుడు జరుగునో అప్పుడు వాటిని నమోదు చేయబడును.

బి) చిత్తుపుస్తకంలోని వ్యాపార వ్యవహారాలను పరిశీలించి ఏ ఖాతా క్రెడిట్‌లో నమోదు కావలెను మరియు ఏ ఖాతా డెబిట్ లో నమోదు కావలెను అన్నవిషయం తెలుసుకుని ఈ క్రింది నమూనా రోజు పుస్తకం (journal) లో నమోదు చేయబడును.

**రోజు వారి పుస్తకం నమూనా (తొలిపద్దు పుస్తకం)**

| తేదీ | వివరాలు | ఖాతా పుట | డెబిట్ (రూ.) | క్రెడిట్ (రూ.) |
|---|---|---|---|---|
| ............ | .................... ఖాత-డెబిట్ | - | * * * * * | |
| | ................... ఖాత క్రెడిట్ | - | | * * * * * |
| | (వివరాలు ................) | | | |

వ్యాపార వ్యవహారాల నమోదు పూర్తి వివరాలతో పాటుగా తొలిపద్దు పుస్తకంలో నమోదు చేయబడును కనుక తొలిపద్దు పుస్తకాన్ని నమోదుల మొదటి పుస్తకం అని అంటారు.

1. రోజువారి పుస్తక నమోదులను సంబంధించిన ఖాతాలకు మార్చబడుతుంది.
2. ప్రతి వ్యవహారానికి ఉంటే డబిట్, క్రెడిట్ అంశాలకు వేరు వేరుగా పట్టీలను ఏర్పాటు చేసి నిర్వహించడం జరిగితే ఆ పట్టీలను ఖాతాలు అంటారు.
3. ఈ నిల్వల పట్టీని ట్రయల్ బ్యాలెన్స్ (Trial Balance) అంటారు.
4. ట్రయల్ బ్యాలెన్స్ తయారు చేసిన తరువాత ముగింపు లెక్కలను తయారుచేయవలెను.
5. ముగింపు లెక్కలు మూడు భాగాలుగా ఉంటాయి.

   ఎ) వ్యాపార ఖాతా( Trading Account)

   బి) లాభ మరియు నష్టం ఖాతా (Profit and Loss Account)
   (సాధారణంగా ఈ రెండు అంకెలను ఒకే దగ్గర రాయటం అలవాటులో ఉన్నది)
   ఉదా: ..........................దారి ....................సమయపు చివరన వ్యాపారం మరియు లాభం మరియు నష్టం ఖాతా.

   సి) ఆస్తి మరియు బాధ్యత పట్టిక (Balance Sheet) దీనిలో వ్యాపారపు అన్ని ఆస్తులు మరియు అప్పులను పట్టిని తయారుచేస్తారు. (ఆస్తులు మరియు బాధ్యతల పట్టికను బ్యాలన్స్ వోట్ అనికూడా అంటారు.

ఈ అన్ని నమూనాలను అకౌంట్స్ వలయాకారపు రేఖాచక్రం అందురు.

©KTBS Not to be republished

## అకౌంటింగ్ Accounting Cycle)




**ఖాతాల వర్గీకరణ:**

వ్యాపార సంస్థలు వ్యవహారాలను రాయటానికి మూడు రకాల ఖాతాలను ఏర్పాటుచేసుకున్నది.

1. వ్యక్తి ఖాతాలు లేక వ్యక్తిగత ఖాతాలు (Personal Accounts)
2. ఆస్తి ఖాతాలు లేక వాస్తవిక ఖాతాలు (Real Accounts)
3. నామ, మాత్రపు ఖాతాలు ( Nominal Accounts)

**వ్యక్తిగత ఖాతాలు** : వ్యాపార సంస్థ ఏఏ వ్యక్తులతో లేదా సంస్థలతో వ్యవహారాలు జరుపుతుందో, ఆయా వ్యక్తుల సంస్థల పేర్లతో ఖాతాలు నిర్వహిస్తుంది. ఆ ఖాతాలనే వ్యక్తిగత ఖాతాలు అని అంటారు. ఉదా: సురేశ్ ఖాతా, బ్యాంకు ఖాతా, రాజన్ ఖాతా ABC భాగస్తుల ఖాతా, X కంపెని ఖాతా మొదలగునవి.

**ఆస్తి ఖాతాలు లేక వాస్తవిక ఖాతాలు** : కనిపించే, కనిపించని ఆస్తులన్నిటికి సంబంధించిన ఖాతాలను వాస్తవిక ఖాతాలు అంటారు. వ్యాపార సంస్థలో ఉన్న ప్రతి ఆస్తికి ఒక ప్రత్యేక ఖాతాను వ్రాస్తారు. ఉదా : భవనాల ఖాతా, నగదు ఖాతా, ఫీతోపకరణాల ఖాతా, యంత్రాల ఖాతా మొదలగునవి.

**నామ మాత్రపు ఖాతాలు(Nominal Accounts)**: ఖర్చులు, నష్టాలు, ఆదాయాలు లాభాలకు సంబంధించిన ఖాతాలను నామ మాత్రపు ఖాతాలు అంటారు. వ్యాపార సంస్థలు ఖర్చులకు, ఆదాయాలకు లాభాలకు విడివిడిగా గల ప్రత్యేక ఖాతాను ఏర్పాటు చేస్తాయి. ఉదా:- జీతాల ఖాతా, వేతనాల ఖాతా, రాని బాకీల ఖాతా, వచ్చిన కమిషన్ ఖాతా, రాని బాకీల వసూలు ఖాతా, ఆస్తి పెరుగుదల ఖాతా మొదలగునవి.

©KTBS Not to be republished

> **మీరు తెలుసుకోండి**
> అకౌంటు పుస్తకంలో డెబిట్ అన్న పదాన్ని Dr. అని, క్రెడిట్ అన్న పదాన్ని Cr. అని రాయటం జరుగును.

**ఖాతాలలో జమ, ఖర్చు నిబంధనలు:** నమోదుల్లో క్రెడిట్, డెబిట్‌ల నియమాలు: వ్యాపార వ్యవహారాలను నమోదు చేయటానికి మూడు రకాల ఖాతాలను వ్యాపార సంస్థలు నిర్వహించును అని తెలుసుకున్నాయి. ఈ మూడు రకాల ఖాతలలో డెబిట్ మరియు క్రెడిట్ లను నమోదు చేయటానికి పాటించ వలసిన నియమ నిబంధనలు:-

**వ్యక్తిగత ఖాతాలకు:** ప్రతిఫలం పుచ్చువకునే వారి కాతాను చేయాలి డెబిట్ / ఇచ్చేవారి ఖాతాను క్రెడిట్ చేయాలి:(Debit- the receiver and credit- the giver)

**వాస్తవిక కాతాలకు:** ఆస్థిలోపలికి వస్తు ఆఖాతాను డెబిట్ చేయాలి. ఆస్తి బయటకు వేళ్తే ఆఖాతాకు- క్రడిట్ చేయాలి. (Debit- what comes in, credit what goest out)

**నామ మాత్రపు ఖాతాలకు :** వ్యయాలను, నష్టాలను డెబిట్ చేయాలి; ఆదాయాలను, లాభాలను క్రెడిట్ చేయాలి. (Debit- all expensess and losses; credit-all income and gains)

**పైన వివరించిన నియమాల ప్రకారం డెబిట్, క్రెడిట్ ల ఉదారహణలు:**

> **గమనించండి**
> వ్యాపారం కోసం హెచ్చించిన డబ్బును పెట్టుబడి అంటారు. ఇది వ్యక్తిగత ఖాతాలోకి చేరుతుంది.

1. రాజన్ 80,000 రూపాయలతో వ్యాపారం ప్రారంభించాడు ఇందులో రెండు ఖాతాలు (ఎ) నగదు ఖాతా- ఆస్తి ఖాతా నగదు వచ్చింది - నగదు ఖాతాలో డెబిట్ వైపు నమోదు చేయవలెను. (బి) పెట్టుబడి ఖాతా- ఇది వ్యక్తిగత ఖాతా నగదు వెళ్తున్నది కాబట్టి పెట్టుబడి ఖాతాలో క్రెడిట్ వైపు నమోదు చేయవలెను.

2. బ్యాంకాకు ద్రవ్యం రవాణా అయినది 50,000/- ఇక్కడ రెండు ఖాతాలు (ఎ) బ్యాంకు ఖాతా - వ్యక్తిగత ఖాతా బ్యాంకు నగదు పొందుతున్నది కనుక - బ్యాంకు ఖాతాలో డెబిట్ వైపు నమోదు కావలెను (బి) నగదు కాతా ఆస్తి ఖాతా నగదు వెళ్తునది కాబట్టి నగదుఖాతాను క్రెడిటగా భావించి నమోదు చేస్తారు.

### ఖాతా

కాతా వ్యాపార సంస్థలలో అకౌంట్స్ పొంది ఉంటుంది. (వ్యక్తిగత ఖాతాలు, ఆస్తి ఖాతాలు మరియు నామమాత్రపు ఖాతాలు) తొలిపద్దు పుస్తకంలో నమోదులను చేసిన తరువాత ప్రతి రోజూ నమోదు చేసిన విషయాలకు సంబందించిన ఖాతాలు వర్గీకరణ చేయవలెను. ఖాతా రెండు వైపుల రాసి ఉండును. ఎడమవైపు డెబిట్ వివరాలు, కుడివైపు క్రెడిట్ వివరాలు నమోదు చేయబడును.

©KTBS Not to be republished

ఖాతా నమూనా ఈ క్రింది విధంగా ఉండును.

క్రెడిట్ ..........................ఖాతా డెబిట్

| తేది | వివరాలు | ఆపు | మొత్తం (రూ. లలో) | తేది | వివరాలు | ఆపు | మొత్తం (రూ. లలో) |
|---|---|---|---|---|---|---|---|
| ఈ కాలమ్‌లో ట్రాన్స్‌క్షన్స్ తారీఖు నమోదు చేయబడును | ఏ ఖాతాలో క్రెడిట్ వేయాలో ఆ ఖాతా పేరును రాయాలి | చిట్టపద్దు పుట నమోదు చేయబడును | వ్యాపార వ్యవహారాల డెబిట్ మొత్తాలు నమోదు చేయబడును | ఈ కాలమ్‌లో ట్రాన్స్‌క్షన్స్ తారీఖు నమోదు చేయబడును | ఏ ఖాతాలో క్రెడిట్ వేయాలో ఆ ఖాతా పేరును రాయాలి | చిట్టపద్దు పుట నమోదు చేయబడును | వ్యాపార వ్యవహారాల డెబిట్ మొత్తాలు నమోదు చేయబడును |

**రోజువారి పుస్తకంలో నమోదులను ఖాతాకు మార్చడం:**

(వివరాలకు సంబంధించిన కాలమ్‌లో డెబిట్ వైపు ఏ ఖాతాలో చేరినది అని మోదించబడినది) అదే విధంగా క్రెడిట్ ఏ ఖాతానుండి డెబిట్ అయినది అని నమోదించబడినది.

**ఉదా:-** నగదు కాతా డెబిట్. ఇక్కడ నగరు ఖాతాలో డెబిట్ వైపు మూలధనం ఖాతా పెట్టుబడి ఖాతా క్రెడిట్ అని రాస్తాము. పెట్టుబడి ఖాతాలో క్రెడిట్ వైపు నగదు ఖాతానుండి అని రాస్తాం.

**ఖాతాల నిల్వతేల్చడం:**

ఏ వ్యాపార సంస్థ అయినా ఒక నిర్ణీతకాల పరిమితి తరువాత అవసరం అనుకున్నపుడు తమ్మ వ్యాపారపు ద్రవ్య పరిస్థితి కాని, లేక స్థిరత్వ ఫలితాలను తెలుసుకోవటం అత్యవసం. వ్యాపార సంస్థలు తమ అన్ని వ్యవహారాలను ఖాతాలలో నమోదు చేయును. ఈ ఖాతాల నిల్వతేల్చటం జరగాలి. కనుక అంకణా తయారు చేసి అంకగణిత ఖచ్చితత్వాన్ని ముగింపు లెక్కలద్వారా ఫలితాలను తెలుసుకొనవలెనన్ను ముందు అన్ని ఖాతా నిల్వలను తేల్చిచూపాలి. ఒక ఖాతాలోని డెబిట్ మొత్తం, క్రెడిట్ మొత్తం విలువల వ్యత్యాసమే ఆ ఖాతాయొక్క నిల్వ అని పిలువబడుతుంది. డెబిట్ వైపు మొత్తం క్రెడిట్ వైపు మొత్తం కంటె ఎక్కువగా ఉంటే అది డెబిట్ నిల్వను, అదే విధంగా కాతా క్రెడిట్ వైపు మొత్తానికంటే డెబిట్ వైపు మొత్తం తక్కువగా ఉంటే క్రెడిట్ నిల్వని సూచిస్తుంది. ఒక వేళ సమానంగా ఉన్నట్లయితే ఆఖాతా ఎట్టి నిల్వను చూపదు.

**మీరు తెలుసుకోండి**

*సరుకుల ఖాతాను విడివిడిగా, సరకు అమ్మకపు ఖాతా మరియు సరుకు కొనుగోలు ఖాతా అని చూపించాలి. అదేవిధంగా సరుకువాపస్ ఇచ్చినది మరియు సరుకు వాపస్ వచ్చినది విడివిడిగా చూపించాలి. ఈ ఖాతాల మొత్తాలను ట్రయల్ బేలెన్స్ (Trial Balance) లో చూపించవలెను. నిల్వలను తేల్చే అవసరము ఉండదు.*

©KTBS Not to be republished

వెనుక తెలిపినట్లుగా సరుకుల అమ్మకాల మొత్తం, పరుకులు కొన్న మొత్తం, సరుకులు వాపసు వెళ్ళి వచ్చిన మొత్తం, సరుకులు వాపసు పంపిన మొత్తలను మాత్రం లెక్కకు తీసుకుంటారు. ఈ ఖాతాబన్నింటి మిగులు పట్టిక తయారు చేయబడుతుంది. ఈ పట్టికను నిర్ధారణా పట్టిక(Trial Balance) అని పిలుస్తారు. నిర్ధారణా పట్టిక రెండు వైపులో సమానంగా ఉన్నప్పుడు మాత్రమే సమోదులు సరిగ్గా ఉన్నట్లుగా పరిగణించవచ్చు.

| *మీరు తెలుసుకోండి* | *గమనించండి* |
|---|---|
| • ప్రతి ఖాతాను, అకౌంటుకు ఎక్కువగా ఆవర్ణ పుటలను వ్యాపార వ్యవహారాలను అనుసరించి కేటాయించబడును.<br>• ఆవర్జా పుట(కాలమ్) ని కేటాయించిన విభాగంలో తొలిపద్దు పుస్తకవు ఏ పుటలో ఈ ఖాతా నమోదు చెయ్యాలో ఆపుట యొక్క సంఖ్య నమోదు చేయవలెను. | జమా ఖర్చుల మొత్తం సమతుల్యమైనప్పుడు రోజువారీ లెక్కలు ఖాతాలలోనికి చేర్చినది సరిగ్గా ఉందని తెలుసుకోవచ్చు. |

**ముగింపు లెక్కలు:**

1. ఆఖరి అకౌంట్సుయు లాభ, నష్టాల ఖాతా 2. ఆస్తి మరియు అప్పుల చిట్టా

వ్యాపారం, లాభనష్టాల ఖాతాలను కొన్నిసార్లు వ్యాపార ఖాతాలు, లాభనష్టాల ఖాతాను అనురెండు భాగాలుగా తయారు చేస్తారు. సాధారణంగా ఈ రెండు ఒకటిగా కలిపి వ్యాపార, సాధారణంగా ఈ రెండు చేయడం రూఢీలో ఉంది.

వ్యాపార ఖాతా వ్యాపారానికి సంబంధించి సరుకుల ప్రారంభ మిగులు, సరుకులు కొన్న, సరుకులు అమ్మిన సరుకులు వాజిపరుఘన పంపిన వాపసు వెళ్ళి వచ్చిన, వ్యాపారానికి సంబంధిచిన వాటి ఖర్చులు ఉదా. రవాణా ఖర్చులు, అమ్మకపు పన్ను, తాయరు చేయడానికి అయ్యే ఖర్చులు, కూలి, వృధా మొదలన వాటితో కూడి ఉంటుంది. వ్యాపార ఖాతా అంతిమ వలన వచ్చిన లాభం లేదా స్థూల నష్టంగా పిలుస్తారు. దీనిని లాభ-నష్టాల ఖాతాకు మార్పు చేస్తారు. లాభ-నష్టాల ఖాతాలో వ్యాపారంలో వచ్చిన లాభం లేదా నష్టాన్ని పరిగణలోనికి తీసుకొని సంస్థం అర్జించిన అన్ని ఆదాయాలు, లాభాలు, ఖర్చులు, నష్టాలు మొదలగు వాటిన చూపించబడుతాయి. అంతిమ ఫలితారోమైన నిఖర లాభం లేదా నష్టాన్ని పైట్టుబడి ఖాతాను(మార్పు) చేస్తారు. ప్రతి సంవత్సరం ప్రతి సంవత్సరం స్థిరాస్తులు తమ ముఖ విలువలో కొద్ది భాగం నష్టపోరాయి. దీనిని దివాలో అంటారు. ఈ దివాలాను స్థిరాస్తులలో తీసి వేయాలి. దివాలాను లాభం-ఆస్తులను, బాధ్యతలుగా చూపుతాయి. ఆస్తులు-బాధ్యతలు వ్యత్యాసం పెట్టుబడి ఆవుతుంది.

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**I క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. వ్యాపార రోజువారీ వ్యవహారాలను రాసే పుస్తకాన్ని _______________ పుస్తకం అంటారు.
2. జీతాల చెల్లింపు వ్యవహారం _______________. ఖాతాలో చేరును.
3. అధునిక, శాస్త్రీయ లెక్కప త్రాలనిచ్చు పద్ధతిని _______________ పద్ధతి అంటారు.
4. ఒక ఖాతా యొక్క క్రెడిట్ మరియు డెబిట్‌ల వ్యత్యాసాన్ని _______________ అంటారు.
5. నగదు సహాయంతో వ్యాపారం ప్రారంభిస్తే రెండు ఖాతాలు మరియు _______________ అయినవి.
6. ముగింపు లెక్కలలో వ్యాపారంలో వచ్చిన లాభాన్ని _______________ ఖాతాలో నమోదు చేస్తారు.
7. స్థిరాస్తులు ప్రతి సంవత్సరమూ ముఖ విలువ కోల్పోయిన కొంత భాగాన్ని _______________ అంటారు.
8. ఒక వ్యాపారి ఆస్తి మరియు అప్పుల మధ్యగల వ్యత్యాసం ఆ వ్యాపారియొక్క _______________ అవుతుంది.

**II ఈ క్రింది ప్రశ్నలకు గుంపుల్లో చర్చించి, సమాధానాలు రాయండి :**

1. అకౌంట్స్‌లో తొలిపద్దు పుస్తకం ఏది? దానిని ఎందుకు తొలిపద్దు పుస్తకం అని అంటారు ?
2. వివిధ రకాల ఖాతాలు పేర్కొని, ఉదాహరణ మివ్వండి.
3. వ్యాపారంలో అకౌంట్సు ప్రాముఖ్యత ఏమి?
4. జంట పద్దు విధానపు అకౌంట్సు అనగా నేమి?
5. ముగింపు లెక్కలు ఏవి? లాభ నష్టాల ఖాతా ఫలితాంశాల ప్రభావమేమిటి?
6. సరుకు మరియు సరుకు ఖరీదులకు సంబంధించి ఖాతాల నిల్వతేల్చడం అవసరం లేదు. ఎందుకు?
7. స్థిరమైన ఆస్తులకు సంబంధించి స్థిరత్వం ప్రభావం ఏమి?

©KTBS Not to be republished